

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


పేజీలు: 18+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

దరి చేర్చని దారి!

- ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ రవాణా సదుపాయం లేక అవస్థలు
- మెట్రో, ఎంఎంటీఎస్, సిటీబస్సుల మధ్య సమన్వయ లేమితో సమస్య
- ప్రజారవాణాను వదిలేసి సొంత వాహనాలతో రోడ్డెక్కుతున్న జనం
- ఇప్పటికే గ్రేటర్‌లో 80లక్షలు దాటిపోయిన వాహనాల సంఖ్య
- భారీగా పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీ.. కాలుష్యం

నగరంలో ప్రజా రవాణాకు కనెక్టివిటీ 'కట్'కట

ఏడేళ్లుగా ఇదే తీరు



సాక్షి, హైదరాబాద్

ఉప్పల్ మెట్రోరైల్‌స్టేషన్‌కు 2 కిలోమీటర్ల దూరంలో సుమారు 1500కుపైగా కాలనీలు ఉంటాయి. ఆ కాలనీల నుంచి ప్రతి రోజూ వేలాది మంది నగరంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తారు. కేవలం 2 కిలోమీటర్ల దూరంలోనే మెట్రో ఉన్నా వినియోగించుకొనే పరిస్థితి లేదు. దానికి కారణం ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ సరిగా లేకపోవడమే. అంటే కాలనీ నుంచి మెట్రో స్టేషన్‌కు.. రైలు దిగాక మెట్రోస్టేషన్ నుంచి ఆఫీసుకో, మరేదైనా చోటికో వెళ్లడానికి సరైన ప్రజా రవాణా సదుపాయాలు లేకపోవడమే. మెట్రోలో అయితే త్వరగా వెళ్లగలిగినా.. ఇంటి నుంచి స్టేషన్‌కు, స్టేషన్ నుంచి ఆఫీసుకు వెళ్లడానికి ఆటో ఎక్కితే ఖర్చు అడ్డగోలుగా పెరిగిపోతోంది. దీంతో జనం సొంత వాహనాలతో రోడ్డెక్కుతున్నారు. ఇది నగరంలో భారీగా ట్రాఫిక్, పొల్యూషన్ పెరిగిపోవడానికి కారణమవుతోంది.

ఉదాహరణకు..:

ఉప్పల్ సమీపంలోని కాలనీ వ్యక్తి రాయదుర్గంలోని ఆఫీసుకు వెళ్లాలంటే.. కాలనీ నుంచి మెట్రోస్టేషన్‌కు వెళ్లేందుకు రూ.75 నుంచి రూ.100 చార్జీతో ఆటోలో ప్రయాణించాలి. అక్కడి నుంచి మెట్రోలో రాయదుర్గం వరకు రూ.55 చార్జీ ఉంటుంది. రైలు దిగి ఆఫీసుకు చేరేందుకు మరో రూ.50 వెచ్చించాలి. తిరిగి ఇంటికి వెళ్లడానికి మళ్లీ ఖర్చు తప్పదు. ఉప్పల్ మెట్రోస్టేషన్‌కు ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల వచ్చిన దుస్థితి ఇది. ఒక్క ఉప్పల్ మెట్రోస్టేషన్ మాత్రమే కాదు. మూడు మెట్రో కారిడార్లలోని అన్ని మెట్రో స్టేషన్లు, ప్రధాన రైల్వే స్టేషన్లు, బస్‌స్టేషన్లు, ఎంఎంటీఎస్ స్టేషన్లకు సరైన కనెక్టివిటీ లేకపోవడం వల్ల ప్రయాణం భారంగా మారుతోంది. దీంతో నగరవాసులు సొంత వాహనాల వినియోగానికే మొగ్గుచూపుతున్నారు.

గ్రేటర్‌లో మొదటి నుంచీ ప్రజారవాణా సదుపాయాల మధ్య సమన్వయం లేదు. సిటీబస్సులు, ఎంఎంటీఎస్ రైళ్లు, మెట్రో రైళ్ల సేవలు ఇప్పటికీ విడివిడిగానే ఉన్నాయి. 2017లో మెట్రో సేవలను ప్రారంభించినప్పుడు అన్ని స్టేషన్లకు చేరేందుకు బస్సులను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. చుట్టుపక్కల కాలనీలకు చెందిన ప్రయాణికులను స్టేషన్లకు చేరవేసేందుకు ఆర్టీసీ

సవాల్‌గా మారిన సమన్వయం..

మినీ బస్సులను ప్రతిపాదించింది. ఫీడర్ చానళ్లను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. కానీ ఇప్పటివరకు అవేవీ అమల్లోకి రాలేదు. గతంలో ఎంఎంటీఎస్ స్టేషన్లకు అనుసంధానంగా ప్రత్యేకంగా సిటీబస్సులను ప్రవేశపెట్టినా ఎంతో కాలం కొనసాగలేదు. దీంతో ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ సమస్య అలాగే ఉండిపోయింది.

మెట్రోకు అనుసంధానం లేక..

నాగోల్–రాయదుర్గం, ఎల్బీనగర్–మియాపూర్, జేబీఎస్–ఎంజీబీఎస్ మధ్య ప్రస్తుతం ప్రతిరోజూ 5 లక్షల మంది మెట్రో రైళ్లలో ప్రయాణం చేస్తున్నారు. రోజుకు 1,000 ట్రిప్పులకుపైగా మెట్రో రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. కానీ ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ లేక ఇంకా లక్షలాదిమంది మెట్రోకు దూరంగానే ఉంటున్నారు. మెట్రోస్టేషన్‌కు కనీసం 5 కిలోమీటర్ల పరిధిలో ఫీడర్ చానల్స్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన పూర్తిగా అటకెక్కింది.

ఓలా, ఉబర్, ర్యాపిడో, యారీ వంటి యాప్ ఆధారిత క్యాబ్‌లు, ఆటోలు మినహాయిస్తే మెట్రోస్టేషన్ల నుంచి ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ చాలా తక్కువ. 16 ఆర్టీసీ సైబర్ లైనర్ బస్సులు, 135 మెట్రో సువిధ (12 సీట్లవి) వాహనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. హైటెక్‌సిటీ, రాయదుర్గం స్టేషన్ల నుంచి ఐటీ కారిడార్‌లోని ప్రాంతాలకు వెళ్లే సైబర్ లైనర్లు, సువిధ వాహనాలకు డిమాండ్ ఉంది.

జనాభా పెరుగుతున్నా.. సదుపాయాలు అంతే!

గ్రేటర్ హైదరాబాద్ జనాభా సుమారు 2 కోట్లకు చేరువైంది. ఏటా లక్షలాది మంది నగరానికి వచ్చి స్థిరపడుతున్నారు. అన్ని వైపులా పెద్ద సంఖ్యలో కొత్త కాలనీలు ఏర్పడుతున్నాయి. కానీ ఇందుకు తగినట్టుగా ప్రజారవాణా సదుపాయాలు పెరగడం లేదు. బెంగళూరు వంటి నగరాల్లో సుమారు 6,000 బస్సులు అందుబాటులో ఉంటే.. గ్రేటర్ హైదరాబాద్‌లో 2,550 బస్సులే ఉన్నాయి. ఇక 70 ఎంఎంటీఎస్ సర్వీసులు మాత్రమే నడుస్తున్నాయి. నగర అవసరాల మేరకు మరో 100 ఎంఎంటీఎస్ రైళ్లను నడపాల్సి ఉంది. మెట్రో రైళ్లు కూడా మూడు కోచ్‌లతోనే నడుస్తున్నాయి. అన్ని సర్వీసులు కిటకిటలాడుతున్నాయి.


కనెక్టివిటీ అరకొర..



కోవిడ్ అనంతరం 2022 నుంచి ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ అవసరం బాగా పెరిగింది. మొదట 15 రూట్లలో ఈ సదుపాయాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 58 స్టేషన్లకు విస్తరించినట్లు అధికారులు చెప్తున్నారు. మెట్రో రైడ్ ఆఫ్ ఇండియా (ఎంఆర్ఐ), ఈవీ ఆటోలు నడుపుతున్నట్టు పేర్కొంటున్నారు. కానీ ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ సదుపాయం ఉన్న మెట్రో స్టేషన్లు చాలా తక్కువ. కనెక్టివిటీ పెరిగితే మరో 5 లక్షల మందికిపైగా మెట్రోలో ప్రయాణం చేసేందుకు అవకాశం ఉంది.

'వాహన విస్ఫోటనం'!

హైదరాబాద్ నగరంలో వాహన విస్ఫోటనం ఆందోళన కలిగిస్తోంది. ఏటా 2 లక్షలకు పైగా కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. ప్రస్తుతం వాహనాల సంఖ్య 80 లక్షలకుపైనే ఉంది. వీటిలో 70 శాతానికి పైగా వ్యక్తిగత వాహనాలే కావడం గమనార్హం.



నగరంలో ప్రతి కిలోమీటర్‌కు 1,732 ద్విచక్రవాహనాలు, మరో 1,000 కార్లు ప్రయాణిస్తున్నాయి. అన్ని మార్గాల్లో కలిపి ఒకే సమయంలో సుమారు 55,000 బైకులు, మరో 30,000 కార్లు వెళ్తున్నాయి. రవాణా నిపుణుల అంచనా మేరకు రోడ్లపై వాహనాల సంఖ్య 25,000 దాటితే అత్యధిక వాహన సాంద్రత ఉన్నట్లుగా పరిగణించాలి.

సొంత బండితోనూ.. తప్పని కష్టాలు



మెట్రోలు, ఎంఎంటీఎస్‌లలో ప్రయాణించలేక.. చాలా మంది సొంత కారు, ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. దీనితో వాహనాల రద్దీ భారీగా పెరిగిపోతోంది. గంటల తరబడి రోడ్లపైనే ఉండాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో మెట్రోలో

మిగతా IIవ పేజీలో ▶



hi నాన్న

నాన్న ప్రేమను అర్థం చేసుకున్న వారికి ఆయనే నిజమైన హీరో. అయితే నాన్న ప్రేమను అర్థం చేసుకోవడమూ అంత తేలికేం కాదు... మన కోసం తన కోర్కెలను, ఆశయాలను, ఆలోచనలను, ప్యాషన్‌ను, ఇష్టాలను అన్నీ త్యాగం చేస్తాడు. అలాంటి నాన్నలను ఫాదర్స్ డే సందర్భంగా సాక్షి పలకరించింది.. వారు పంచుకున్న విశేషాలు

- 11లో

BE ALERT

మీ డేటా జరభద్రం!

ఆన్‌లైన్‌లో పొంచి ఉంటున్న హ్యాకర్లు

సాక్షి, హైదరాబాద్

హ్యాకర్‌గా మారిన యూపీకి చెందిన 20 ఏళ్ల విద్యార్థి జతిన్‌కుమార్ ఏకంగా పోలీసు వెబ్‌సైట్లు హ్యాక్ చేయడం ద్వారా ఆ విభాగానికే సవాల్ విసిరి ఎట్టకేలకు అరెస్టయ్యాడు. ఇలా ఇతనొక్కడే కాదు... ఆన్‌లైన్‌లో చాలామంది కేటుగాళ్లు అదను కోసం వేచి చూస్తున్నారు. కంప్యూటర్లకు తోడుగా ట్యాబ్‌లు, స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగిన తర్వాత సైబర్ అటాక్స్ గణనీయంగా పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత డేటాను భద్రంగా ఉంచుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఇలాంటి కొన్నింటిని నగర సైబర్‌క్రైమ్ నిపుణులు సూచిస్తున్నారు.

జియో లొకేషన్‌ను ట్యాగ్ చేయొద్దు

సోషల్ మీడియా ప్రపంచంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్స్, పోస్టింగ్స్ మామూలైపోయాయి. లైక్‌ల కోసం వ్యక్తిగత విషయాలను నెట్‌లో పడేస్తున్నారు. ఇది అనేక సందర్భాల్లో దుర్వినియోగం అవుతోంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాల్లో ఎక్కువగా పోస్ట్ చేసినప్పుడు జియో లొకేషన్‌ను ట్యాగ్ చేయకుండా ఉండాలి. వివిధ సర్వేల పేరుతో ఆన్‌లైన్‌లో వచ్చే ఫామ్స్ అనాలోచితంగా నింపొద్దు. ప్రధానంగా ఫోన్ నెంబర్లు, పూర్తి పేర్లు రాయకూడదు.

ఆ 'పాస్‌వర్డ్‌లు' వద్దే వద్దు

ఇటీవల అంతర్జాతీయంగా జరిగిన అనేక సర్వేలు పాస్‌వర్డ్స్ విషయంలో వినియోగదారుల వీక్‌నెస్ బయటపెట్టింది. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది '1234తో తమ పేరు/ఇంటి పేరు', 'పాస్‌వర్డ్స్ అనే పదం'తదితరాలు పెట్టుకుంటున్నారని, పిన్‌ల విషయంలో '1234', '1111', '0000' వంటివే ఎక్కువగా వాడుతున్నారని గుర్తించింది. దీనికి భిన్నంగా ఊహించడం కష్టంగా ఉండే, డ్యూయల్ అథెంటికేషన్ తదితరాలను ఎంపిక చేసుకోవాలి. పాస్‌వర్డ్‌లో కచ్చితంగా క్యాపిటల్, సంఖ్య, గుర్తు (హ్యాష్‌ట్యాగ్, స్టార్, ఎట్ వంటివి) ఉండేలా చూసుకోవాలి.

'ఎక్స్‌టెన్షన్'లను తొలగించండి

కంప్యూటర్, ల్యాప్‌టాప్‌ల్లో మీరు ఉపయోగించిన... తరచూ వినియోగించే యాప్‌లు, బ్రౌజర్లకు ఎక్స్‌టెన్షన్లను అనేక మంది అలానే ఉంచుకుంటారు. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం అవుతుంది. ఈ నేపథ్యంలో కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఆయా ఎక్స్‌టెన్షన్స్‌ను తొలగించాలి. అధీకృత మినహా ప్రతి యాప్‌ను అనుమానించాల్సిందే. అనేక యాప్స్ వినియోగదారు డేటాను సేకరించి, విక్రయించడం ద్వారా డబ్బు సంపాదిస్తాయి. ఏదైనా ఫైల్ డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడు అధికారిక యాప్ స్టోర్స్ మాత్రమే వినియోగించాలి.

నెటిజన్‌ల నిర్లక్ష్యమే ఆ కేటుగాళ్లకు వరం

అవగాహన రాహిత్యమే అసలు ప్రమాదం

నిపుణులు సూచిస్తున్న జాగ్రత్తలివి..



'చరిత్ర'ను తుడిచేయాల్సిందే

ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరూ చిన్న చిన్న అనుమానాలు నివృత్తి చేసుకోవడం నుంచి వ్యక్తిగత విషయాల కోసమూ వివిధ సెర్చ్ ఇంజన్లను ఆశ్రయిస్తున్నారు. అయితే 95% మందికి సెర్చ్ హిస్టరీని డిలీట్ చేయాలన్న విషయం తెలియట్లేదు. ఇలా చేయకపోతే కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత డేటా ఇతరుల చేతికి చేరుతుంది. కొన్ని సెర్చ్ ఇంజన్లలో ఈ డిలీట్ ఆప్షన్ ఉండదు. అందుకే కచ్చితంగా సురక్షితమైన సెర్చ్ ఇంజన్, వెబ్‌సైట్లను మాత్రమే వినియోగించాలి.

అధీకృత అప్‌డేట్స్ చేసుకోవాల్సిందే

ఫోన్ల నుంచి కంప్యూటర్ల వరకు వాడే యాప్స్ నిత్యావసర వస్తువులుగా మారిపోయాయి. వీటిలో బగ్ లేదా లోపాలను గుర్తించడానికి తయారీదారులు నిత్యం పరిశోధన, అభివృద్ధి చేస్తూనే ఉంటారు. ఇలాంటివి గుర్తిస్తే 'ప్యాచ్' చేయడానికి సాఫ్ట్‌వేర్స్ అప్‌డేట్స్ విడుదల చేస్తుంటారు. ఇలా అధీకృత సంస్థ నుంచి వచ్చే అప్‌డేట్స్‌ను కచ్చితంగా వినియోగించుకోవాలి. అలా చేయకపోతే డేటాను యాక్సెస్ చేయడానికి సైబర్ నేరగాళ్లకు అవకాశం ఇచ్చినట్లే అవుతుంది.

లాగిన్ వివరాలు వేరుగా ఉండాలి

థర్డ్ పార్టీ యాప్‌ల వినియోగం వీలున్నంత వరకు తగ్గించాలి. అంటే... వేర్వేరు యాప్‌లను లాగిన్ చేయడానికి ఒకే ఖాతాను ఉపయోగించకూడదు. ఇన్‌స్టాగామ్, ఎక్స్ ఖాతాలను లాగిన్ చేసేందుకు చాలా మంది ఫేస్‌బుక్ ఖాతాను వినియోగిస్తారు. అలాగే అనేక అంశాల్లో గూగుల్ వివరాలు పెడుతూ ఉంటారు. ఇలా చేయడం వల్ల ఒక్క పాస్‌వర్డ్ సంగ్రహించే హ్యాకర్లు మిగిలిన అన్నింటినీ హ్యాక్ చేసే ప్రమాదం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే వీటి లాగిన్స్ అన్నీ వేర్వేరుగా ఉండేలా చూసుకోవాలి.

'పబ్లిక్'ని వాడుకోవడం ఇబ్బందికరమే

ఆన్‌లైన్‌లో బ్రౌజ్ చేసేప్పుడు వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌లను (వీపీఎన్) వినియోగించడం మంచిది. అత్యవసర సమయాల్లో పబ్లిక్ వైఫై వంటివి వినియోగించాల్సి వస్తే జాగ్రత్తగా వాడాలి. వ్యక్తిగత సమాచారం ఇతరులకు చేరకుండా చూసుకోవాల్సిందే. ఇలాంటి సురక్షితం కాని నెట్‌వర్క్స్ వాడుతున్నప్పుడు బ్యాంకు లావాదేవీలు వంటి ఆర్థిక కార్యకలాపాలు చేయొద్దు. అలాగే ఓటీపీలు, పాస్‌వర్డ్స్, పిన్ నంబర్లు తదితరాలు ఎంటర్ చేయొద్దు.



దరి చేర్చని దారి!

▶ మొదటి పేజీ తరువాయి

నాగోల్ నుంచి రాయదుర్గం చేరుకొనేందుకు 45 నిమిషాల సమయం పడితే.. బైక్ జర్నీకి గంటన్నర, కారులో 2 గంటలకుపైగా సమయం పడుతుంది. పైగా టెన్షన్, పొల్యూషన్ సమస్య. ముంబైలో కనెక్టివిటీ బాగుండటంతో.. ఎక్కువ దూరం ప్రయాణించేవారిలో చాలా మంది రైళ్లలోనే వెళ్తారు.

కామన్ మొబిలిటీ టికెట్ ప్రవేశపెట్టాలి

ప్రజారవాణా సదుపాయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకొనేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి. నేషనల్ కామన్ మొబిలిటీ టికెట్ (ఎన్‌సీఎంటీ)ను ప్రవేశపెట్టాలి. సిటీ బస్సులు, మెట్రో, ఎంఎంటీఎస్, క్యాబ్‌లు, ఆటోలు, బైక్ ట్యాక్సీలు తదితర అన్ని రవాణా సదుపాయాలను ఒకే కార్డుతో వినియోగించుకొనే అవకాశం ఉండాలి. దాని వల్ల ప్రయాణికులు ఒక రవాణా సదుపాయం నుంచి మరో రవాణా సదుపాయానికి ఈజీగా మారుతారు. ప్రస్తుతం మెట్రో కనెక్టివిటీ లేని ఎల్‌బీనగర్–నాగోల్ వంటి రూట్లలో ఆర్టీసీ ఉచిత బస్సులను ప్రవేశపెడితే ప్రయాణికులకు ఎంతో సదుపాయంగా ఉంటుంది.

– మురళి వరదరాజన్, ఎల్‌అండ్‌టీ మెట్రో చీఫ్ స్ట్రాటజీ అధికారి



రవాణా అవసరాలు తేల్చేందుకు ఇంటింటి సర్వే..

గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజారవాణా అవసరాలపై హుమ్టా సంస్థ ప్రత్యేక అధ్యయనం చేపట్టింది. లీ అసోసియేషన్ ద్వారా ఈనెల 18 నుంచి ఇంటింటి సర్వే నిర్వహించనున్నాం. ప్రతి ఇంటి రవాణా అవసరాలు,వినియోగిస్తున్న వాహనాలపై ఈ అధ్యయనం ఉంటుంది. అలాగే ఏయే ప్రాంతాల్లో ఏవిధమైన ట్రాఫిక్ రద్దీ ఉత్పన్నమవుతోందనేదీ పరిశీలిస్తాం. లీ అసోసియేషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ఏ ప్రాంతంలో ఏ రకమైన రవాణా సదుపాయాలను అభివృద్ధి చేయాల్సి ఉందనేదానిపై స్పష్టత వస్తుంది. తదనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. 3 నెలల్లో లీ అసోసియేషన్ నివేదిక ఇచ్చే అవకాశం ఉంది.

– జీవన్‌బాబు, హుమ్టా ఎండీ

ఢిల్లీలో కనెక్టివిటీ సూపర్

→ ఫస్ట్‌మైల్, లాస్ట్‌మైల్ కనెక్టివిటీ సదుపాయం మెరుగ్గా ఉన్న నగరాల్లో ఢిల్లీ మెట్రో ముందంజలో ఉంది. మొదటి, రెండో దశ కింద ఢిల్లీలో 300 కిలోమీటర్ల వరకు మెట్రో సేవలను విస్తరించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులు తేలిగ్గా మెట్రో స్టేషన్‌కు చేరుకొనేవిధంగా 500 మీటర్ల పరిధిలో విశాలమైన ఫుట్‌పాత్‌లు అభివృద్ధి




చేస్తున్నారు. సైకిల్ లైన్‌లు, ఆటో, బస్టాపుల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పబ్లిక్ బైస్కిల్ షేరింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఢిల్లీలోని కన్నాట్‌ప్లేస్‌ను మోడల్ స్టేషన్‌గా అభివృద్ధి చేశారు. ఢిల్లీ తరువాత పుణే, ముంబై నగరాల్లో కనెక్టివిటీ సదుపాయాలు బాగున్నాయి. ప్రయాణికులు మెట్రోస్టేషన్ నుంచి బయటికిరాగానే ఎక్కడికైనా సులువుగా వెళ్లేందుకు ప్రజారవాణా సదుపాయాలను విస్తరించారు.

ప్రజా రవాణా విస్తరించకపోవడం వల్లే..

ప్రజారవాణా విస్తరించకపోవడం వల్ల కూడా సొంత వాహనాల వినియోగం పెరిగింది. బ్యాంకుల నుంచి తేలిగ్గా రుణాలు లభించడం, వడ్డీరేట్లు తక్కువగా ఉండటం వల్ల కూడా వాహనాల కొనుగోళ్లు పెరిగాయి. సొంత కారు, సొంత బైక్ సిటీ కల్చర్‌లో ఒక భాగంగా మారింది. ఒకప్పుడు సైకిళ్ల నగరంగా పేరొందిన హైదరాబాద్ ఇప్పుడు బైక్‌ల నగరంగా మారింది.

– ఎం.చంద్రశేఖర్‌గౌడ్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, రంగారెడ్డి





నయా నగరి

మారనున్న గ్రేటర్ ముఖ చిత్రం

విస్తరించనున్న నగరం..

శివారు స్థానిక సంస్థలు జీహెచ్ఎంసీలో విలీనం

జోన్ల స్వరూపమూ మారే అవకాశం

బల్దియా కొత్త పాలకమండలి ఎన్నికల్లోగానే

7లో

విమానాల్లో ఘరానా దొంగ..




ఫ్లైట్లలో తిరుగుతూ ఓ ఢిల్లీ వాసి చోరీలు

110 రోజుల్లో 200 సార్లు విమాన ప్రయాణం.. పదికేసుల్లో 2 కేజీల బంగారం, విలువైన వస్తువులు చోరీ

కటకటాల్లోకి పంపిన ఆర్‌జీఐఏ పోలీసులు

వివరాలు -7లో



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 18+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 సంచిక: 85

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



బిడ్డకు తండ్రి సెల్యూట్

శిక్షణలో భాగంగా రాష్ట్ర పోలీసు అకాడమీ సందర్శనకు వచ్చిన తన కుమార్తె, ప్రొబేషనరీ ఐపీఎస్ ఎన్. ఉమాహారతికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి ఆనందంగా సెల్యూట్ చేస్తున్న అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు


- వివరాలు 16లో

నాన్న ఇచ్చిన రెక్కలు

నేడు ఫాదర్స్ డే

దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్న మహిళా ఫ్లయింగ్ ఆఫీసర్ల విజయగాథలు

- వివరాలు 13లో



న్యూస్‌రీల్

కూరగాయలకు ధరల మంట



వేసవి ముగిసినా కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. టమాటా, ఆలు, ఉల్లిగడ్డ ధరలు ఈ వారం రోజుల్లోనే దాదాపుగా రెట్టింపయ్యాయి. బీర, కాకర కాయ, చిక్కుడు, దొండకాయ, సొరకాయ మొదలైన వాటి ధరలూ భారీగా పెరిగాయి.

- వివరాలు 3లో

రమేశ్ కార్తీక్ నాయక్‌కు సాహిత్య అకాడమీ అవార్డు



నిజామాబాద్ జిల్లాకు చెందిన బంజారా రచయిత రమేశ్ కార్తీక్ నాయక్ సాహిత్య అకాడమీ యువ పురస్కారానికి ఎంపికయ్యారు. 2021లో రమేశ్ తెలుగులో రాసిన 'ఢావ్లో గోర్ బంజారా కతలు'కు ఈ అవార్డు లభించింది.

- వివరాలు 16లో

కమిషన్ నుంచి తప్పుకోండి

మీ విచారణలో నిష్పాక్షికత కనిపించడం లేదు

'విద్యుత్' కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డికి మాజీ సీఎం కేసీఆర్ లేఖ

- రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ విచారణ కమిషన్
- నన్ను అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నాలు
- వ్యతిరేక రిపోర్టు ఇవ్వాలన్నదే మీ అభిప్రాయం
- పరిధి దాటి వ్యవహరిస్తూ బద్నాం చేస్తున్నారు
- మీ తీరు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం
- 15లోగా హాజరై సమాధానం ఇవ్వాలనుకున్నా
- నిష్పక్షపాతంగా విచారణ జరగట్లేదని తేలిందని వ్యాఖ్య



సాక్షి, హైదరాబాద్: విద్యుత్ అంశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ విచారణలో నిష్పాక్షికత కనిపించడం లేదని బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కె.చంద్రశేఖర్ రావు ఆరోపించారు. విచారణ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని కమిషన్ చైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాజకీయ కక్షతో గత ప్రభుత్వాన్ని, తనను అప్రతిష్ట పాలు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చేసిందని విమర్శించారు. ఈ మేరకు కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ జస్టిస్ నరసింహారెడ్డికి శనివారం సుదీర్ఘ లేఖ రాశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు

మిగతా 2వ పేజీలో ▶

అసాధారణ పరిస్థితుల్లోనే నిర్ణయాలు

- విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకే యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్లు: కేసీఆర్
- ప్రాంతీయ సమతుల్యత కోసమే దామరచర్లలో ప్లాంట్
- నిబంధనల మేరకే ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు
- ఇరు రాష్ట్రాల ఈఆర్సీల ఆమోదంతోనే ఒప్పందం

2లో

గత ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ధోరణి

జస్టిస్ నరసింహారెడ్డిగారూ.. మీరు కూడా తెలంగాణ బిడ్డ. 2014కు ముందు తెలంగాణలో కరెంటు పరిస్థితి ఎట్లుండేదో, తర్వాత ఎట్లున్నదో అందరితోపాటు మీకూ తెలుసు. చీకటి రోజుల గతాన్ని వెలుగు జిలుగుల భవిష్యత్తుగా మార్చడానికి అప్పటి ప్రభుత్వం ఏం చేసిందో మీరు కూడా చూశారు. అయినా మీ పరిధి దాటి వ్యవహరించి మాట్లాడటం గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే మీ ధోరణికి నిదర్శనంగా కనిపిస్తోంది. తెలంగాణ నిర్ణయాన్ని ఎలాగైనా తప్పుబట్టాలనే తీరులో మీరు కనిపిస్తున్నారు. అందువల్ల విచారణ కమిషన్ చైర్మన్ బాధ్యతల్లో మీరు ఉండటం ఎంత మాత్రం సమంజసం కాదు. స్వచ్ఛందంగా విరమించుకోండి" అని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

ఆగస్టు 1 నుంచి భూముల విలువ పెంపు



- ఈనెల 18 నుంచి పెంపు ప్రక్రియ మొదలు... జూలై 24న తుది ఆమోదం... అభ్యంతరాల నమోదుకు ప్రజలకు 15 రోజుల గడువు
- బహిరంగ మార్కెట్ విలువల సేకరణలో తప్పులు జరగొద్దు... జాతీయ, రాష్ట్ర రహదారులు వెళ్లే గ్రామాలకు ప్రాధాన్యం
- అర్బన్ ప్రాంతాల్లో నివాస, వాణిజ్య ప్రదేశాల విలువలు వేర్వేరుగా నిర్ణయించాలి
- మున్సిపాలిటీల్లో కలిసిన గ్రామాల విషయంలో క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగా విలువలు
- మాస్టర్‌ప్లాన్, జోనల్ ప్లాన్‌ల ఆధారంగానే పట్టణ ప్రాంతాల్లో విలువల నిర్ధారణ... మార్కెట్ విలువల సవరణ మార్గదర్శకాలు విడుదల

సాక్షి, హైదరాబాద్: ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి రాష్ట్రంలోని భూములు, ఆస్తులకు కొత్త ప్రభుత్వ విలువలు అమల్లోకి రానున్నాయి. ఈనెల 18 నుంచి ప్రభుత్వ విలువల సవరణ ప్రక్రియ ప్రారంభం కానుండగా, జూలై 31 నాటికి పూర్తి కానుంది. అనంతరం ఆగస్టు 1 నుంచి కొత్త ప్రభుత్వ విలువల ప్రకారం రాష్ట్రంలోని వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరగనున్నాయి. భూములు, ఆస్తుల విలువలను మరోమారు సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేసేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విలువల నిర్ధారణకు అనుసరించాల్సిన పద్ధతులు, ఇరు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన ప్రాతిపదికలు, విలువల సవరణ ప్రక్రియ షెడ్యూల్‌తో కూడిన ఈ మార్గదర్శకాలను ఆ శాఖ కమిషనర్ నవీన్‌మిత్తల్ సంబంధిత అధికారులకు పంపారు. వీటి ప్రకారం సవరించిన విలువలను ప్రజలకు అందుబాటులో ఉంచి వారి అభిప్రాయాలు, అభ్యంతరాలు తీసుకునేందుకు

మిగతా 3వ పేజీలో ▶



శనివారం హైదరాబాద్‌లో మంత్రులతో కలసి పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలిస్తున్న సీఎం రేవంత్. చిత్రంలో పొన్నం, శ్రీధర్‌బాబు, పొంగులేటి, ఉత్తమ్, హైదరాబాద్ సీపీ కె. శ్రీనివాసరెడ్డి

ఓఆర్ఆర్ యూనిట్‌గా విపత్తు నిర్వహణ

- వర్షాకాలంలో పటిష్ట చర్యలు చేపట్టాలి: సీఎం రేవంత్‌రెడ్డి
- ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి హోంగార్డుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలి
- మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్ సందర్శన

2లో

26 మంది ఐఏఎస్‌ల బదిలీ

18 జిల్లాలకు కొత్త కలెక్టర్లు



- ప్రస్తుతం కలెక్టర్లుగా పనిచేస్తున్న వారిలో 8 మందికి నో పోస్టింగ్... జీఏడీలో రిపోర్టు చేయాలని పేర్కొనని వైనం
- ఒకట్రెండు రోజుల్లో జిల్లా ఎస్పీలకూ స్థానచలనం
- త్వరలో కీలక కార్యదర్శులు బదిలీ?

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ, లోక్‌సభ సాధారణ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాలనా వ్యవస్థ ప్రక్షాళనపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టిసారించారు. ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా పని చేసే అధికారులతో సొంత జట్టు కూర్పుపై వారం పది రోజులుగా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవిగుప్తాతోపాటు ఆయా జిల్లాల మంత్రులతో చర్చించిన అనంతరం శనివారం భారీ సంఖ్యలో జిల్లా కలెక్టర్లను బదిలీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయంలో సంయుక్త కార్యదర్శులుగా కీలక స్థానాల్లో పనిచేస్తున్న 26 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఒకేసారి 18 జిల్లాల

మిగతా 3వ పేజీలో ▶



ఇదండీ సంగతి



ఉన్న ఫొటోలన్నీ తీయించి ఇది పెట్టుకున్నార్సార్!

ఛత్తీస్‌గఢ్‌లో భీకర ఎన్‌కౌంటర్

8 మంది మావోయిస్టులు మృతి


- ఒక ఎస్టీఎఫ్ జవాను కూడా.. ఇద్దరు జవాన్లకు గాయాలు.. హెలికాప్టర్‌లో రాయ్‌పూర్‌కు తరలింపు
- ఘటనాస్థలం నుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలు స్వాధీనం
- బస్తర్ డివిజన్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 131 మంది మావోయిస్టులు మృతి

- వివరాలు 6లో

చినబాబు బ్యాచ్ చిత్రహింసలు!

- మోకాళ్లపై మోకరిల్లి లోకేశ్ ఫ్లెక్సీ ఎదుట క్షమాపణ చెప్పాలని బెదిరించారు
- సీజేఐ, హైకోర్టు సీజే, మానవ హక్కుల కమిషన్‌కు బాధితుడు పాలేటి రాజ్‌కుమార్ ఫిర్యాదు
- నన్ను కిడ్నాప్ చేసి రాత్రంతా చిత్రహింసలకు గురి చేశారు
- మానవ హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడాలని విన్నపం

- వివరాలు 12లో



సృజనాత్మక దృశ్యీకరణ. *రోజుకి రెండు సార్ల బ్రషింగ్‌తో క్యావిటీలు, చిగుళ్ళ సమస్యలు, ప్లాక్, నోటి దుర్వాసన ఇంకా పళ్ళ పచ్చదనం వంటి సాధారణమైన పళ్ళ సమస్యలను ఎదుర్కొంటుంది.

క్లుప్తంగా...

'కేసీఆర్‌పై బురద జల్లేందుకే కమిషన్ ఏర్పాటు'



సాక్షి, హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ కీర్తికి మసి పూయాలనే రాజకీయ దురుద్దేశంతోనే ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపై విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆరోపించారు. కళ్లముందు వాస్తవాలు కనిపిస్తున్నా కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు కమిషన్ పనితీరు సాగుతోందని ఎద్దేవా చేశారు. అది విచారణ కమిషన్ కాదని, రాజకీయ కమిషన్ అని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చీకటి నిండిన తెలంగాణకు వెలుగులు నింపిన దార్శనికుడు కేసీఆర్ అని ప్రశంసించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆడుతున్న రాజకీయ డ్రామాలో జస్టిస్ నరసింహారెడ్డి పావుగా మారారని స్పష్టం చేశారు. తెలంగాణ పసికూనగా ఉన్నప్పుడే రాజ్యాంగ సంక్షోభం సృష్టించాలని ఆంధ్ర పాలకులు విసిరిన పాచిక రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. అధికార పీఠం మీద కూర్చొని తెలంగాణ అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నారని విమర్శించారు. విచారణ కమిషన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి ప్రవర్తన అనుమానాస్పదంగా, ఆక్షేపణీయంగా ఉందని క్రాంతికిరణ్ పేర్కొన్నారు.

కేసీఆర్ బడులు మూసేసి బార్లు తెరిచారు

టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్



సాక్షి, హైదరాబాద్: కేసీఆర్ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు పాతరేసి కార్పొరేట్‌మయం చేశారని, ప్రభుత్వ పాఠశాలలు మూసేసి బార్లకు అనుమతించారని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ విమర్శించారు. గత పదేళ్లలో సర్కారు పాఠశాలలు మూత పడుతుంటే రాక్షసానందం పొందారని, పేద విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోలేదని, అందుకే వారి ఉసురు తగిలిందని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో 12 ప్రైవేటు వర్సిటీలకు అనుమతులిచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలకు మాత్రం నిధులు, నియామకాలు లేకుండా నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే కృషి జరుగుతోందని, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. విదేశాల్లో ఉండే తెలంగాణ వాసులు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థల అభివృద్ధికి తోడ్పాటునందించాలని దయాకర్ కోరారు.

కమిషన్‌ను మరో వారం పొడిగించాలి

బీజేపీనేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో జరిగిన అక్రమాలపై విచారణ కమిషన్ గడువును మరొక వారం పొడిగించాలని బీజేపీనేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై జస్టిస్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విచారణను మరింత పారదర్శకంగా, సమగ్రంగా చేయాలన్నారు. గతంలో వీటిపై ఆరోపించిన నేతలు జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌డ్డి, రేవంత్‌రెడ్డితో పాటు, అప్పటిమంత్రి జగదీశ్‌రెడ్డిని కమిషన్ ఎదుట హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. శనివారం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ...విద్యుత్ కొనుగోళ్లతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై విచారణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వవైఖరి అవలంబిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి..వాటాలు, కోటాలు, గప్పాల కోసం కాంట్రాక్టర్లకు పెండింగ్, అడ్వాన్స్ బిల్లులను చెల్లించి ఖజానాను ఖాళీ చేశారని ఆరోపించారు. గాడితప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై రేవంత్‌రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రభాకర్ సవాల్ విసిరారు. ఈ నెల 10న ట్యాక్స్ డివల్యూషన్ కింద రాష్ట్రానికి రూ.2,937.58 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేసిందని తెలిపారు.

'బీజేపీపై భక్తితోనే బాబుపై ప్రశంసలు'



సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రశంసించడం వెనుక.. బీజేపీపై ఉన్న భక్తి మాత్రమేనని టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. బీజేపీ పాలిత ఒడిశా రాష్ట్రంలో ధాన్యం క్వింటాకు రూ.100 బోనస్ ఇస్తున్నారంటూ బీజేపీని పొగుడుతూ హరీశ్ చెబుతున్న అబద్ధాలు ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఆయన శనివారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన అవినీతి నుంచి కాపాడుకునేందుకు బీజేపీతో కలవాలనే ఎత్తుగడలో హరీశ్ ఉన్నారని తెలిపారు. నిజంగా ప్రజలపై ఆయనకు ప్రేమ ఉంటే తెలంగాణ హక్కుల గురించి కొట్లాడాలని డిమాండ్ చేశారు.

పోరాటం.. ఆరాటమే!



భారత్‌లోని ఉద్యోగుల్లో 86% ఇబ్బందులు, కష్టాల్లోనే..

40% మంది బాధ, విషాదాల్లో ఉన్నట్టుగా వెల్లడి

భావోద్వేగాల పరంగా ప్రతిరోజూ కోపగ్రస్తులవుతున్న వారు 35 శాతం

దక్షిణాసియాలోనే రెండో పెద్ద వర్క్‌ఫోర్స్ భారత్‌లో ఉద్యోగులకు తప్పని ఇబ్బందులు

గ్యాలప్ స్టేట్ ఆఫ్ ద గ్లోబల్ వర్క్‌ఫోర్స్-2024 నివేదికలో వెల్లడి

సాక్షి, హైదరాబాద్: భారత్‌లోని ఉద్యోగుల్లో అత్యధికులు తమ జీవితం సాగుతున్న తీరు పట్ల సంతోషంగా లేరని ఓ సర్వేలో వెల్లడైంది. వారి ఉద్యోగ, వ్యక్తిగత జీవితం మానసికంగా, భావోద్వేగాల పరంగా, సామాజిక అంశాల పరంగా సంతోషంగా సంతృప్తికరంగా సాగడం లేదని స్పష్టమైంది. దేశంలోని 86 శాతం మంది ఉద్యోగులు ఇబ్బందులు లేదా కష్టాల్లో సాగుతున్నట్టుగా గ్యాలప్ స్టేట్ ఆఫ్ ద గ్లోబల్ వర్క్‌ఫోర్స్- 2024 వార్షిక నివేదిక తెలిపింది. మొత్తం ఉద్యోగుల్లో 14 శాతం మంది మాత్రమే తాము అన్ని విధాలుగా పురోగతి సాధిస్తూ సంతృప్తిగా, పూర్తి ఆశావాహ దృక్పథంతో ముందుకు అడుగు వేస్తున్నట్టుగా ఈ అధ్యయనం వెల్లడించింది.

అధ్యయనం ఇలా...

దక్షిణాసియాలోనే రెండో పెద్ద వర్క్‌ఫోర్స్‌గా ఉన్న మన దేశంలోని ఉద్యోగుల పరిస్థితులపై రూపొందించిన ఈ నివేదికలో భాగంగా..ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల మానసిక స్థితి, శ్రేయస్సు, అభ్యున్నతి ఎలా ఉందనే అంశంపై ఈ సంస్థ అంచనా వేసింది. ప్రధానంగా గ్యాలప్ కేటగిరీల వారీగా జీవన మూల్యాంకన సూచీ.. సంతృప్తి-పురోగతి, కష్టాలు ఎదుర్కోవడం (స్ట్రగులింగ్), బాధ-కుంగుబాటు (సఫరింగ్) మూడు గ్రూపులుగా ఉద్యోగులను వర్గీకరిస్తోంది. ఉద్యోగులు తాము సాగిస్తున్న జీవనం, భవిష్యత్ పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారా లేదా ? అనే అంశంపై పది పాయింట్లకు గాను కనీసంగా ఏడు, ఆ పై స్థాయిలో పాయింట్లు సాధించే వారిని 'థ్రైవింగ్'(సంతృప్తితో) కేటగిరీలోని వారిగా ఈ సంస్థ లెక్కిస్తోంది. ఉద్యోగులు తమ జీవితం పట్ల అభద్రతా భావంతో అగమ్యగోచరంగా లేదా ప్రతికూలతతో ఉన్న వారిని, రోజువారి ఒత్తిళ్లు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వారిని 'స్ట్రగులింగ్'(కష్టాలు ఎదుర్కోవడం)గా పరిగణిస్తోంది. 'సఫరింగ్' (బాధ-ఇబ్బందులు) గ్రూపులో ఉన్న వారిని...వ్యక్తులుగా వారి ప్రస్తుత జీవనం, భవిష్యత్ దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నట్టుగా, కనీస అవసరాలను కూడా తీర్చుకోలేక, శారీరకంగా, భావోద్వేగపరంగా బాధను అనుభవిస్తున్న వారిగా వర్గీకరిస్తోంది.

ఏమిటీ గ్యాలప్ సంస్థ ?

ప్రపంచవ్యాప్తంగా 80 ఏళ్లుగా వివిధ కంపెనీలు, సంస్థలు ఎదుర్కొనే ముఖ్యమైన సమస్యలపై అధ్యయనం చేసి, అవసరమైన విశ్లేషణలు అందిస్తూ ఆయా సమస్యలను అధిగమించేందుకు 'గ్యాలప్'కృషి చేస్తోంది. ఉద్యోగులు, వినియోగదారులు, విద్యార్థులు, పౌరుల వైఖరులు, వారి ప్రవర్తన తీరు తెన్నులపై ఈ సంస్థ పూర్తి అవగాహన కలిగి ఉండడంతో ఈ వర్గాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను సరిగ్గా ఎత్తిచూపగలుగుతోంది. ఉద్యోగి చేస్తున్న ఉద్యోగం, నిర్వర్తిస్తున్న విధులు, పనిలో భాగంగా ఎదురయ్యే అనుభవాలు, ఇబ్బందులను మాత్రమే కాకుండా.. జీవితంలో థ్రైవింగ్, స్ట్రగులింగ్, సఫరింగ్‌ను తాము పరిశీలించినపుడు రోజువారీ భావోద్వేగాలు, కెరీర్ ముందడుగు వంటివి ప్రాథమికంగా ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్టుగా వెల్లడైందని గ్యాలప్ వరల్డ్ పోల్ గ్లోబల్ రీసెర్చ్ డైరెక్టర్ రాజేశ్ శ్రీనివాసన్ చెబుతున్నారు. ఉద్యోగం చేసే చోట్ల, పని ప్రదేశాల్లో సవాళ్లను, కష్టమైన పరిస్థితులను ఎదుర్కొనే వారికి... ఆయా అంశాలు వారి ఆరోగ్యం, సంతోషాలను ప్రభావితం చేస్తున్నట్టు స్పష్టమైందని తెలిపారు.

'స్టేట్ ఆఫ్ ద గ్లోబల్ వర్క్‌ఫోర్స్' నివేదికలో ఏముందంటే..?

- ప్రతీరోజు భావోద్వేగ పరంగా ఎదురవుతున్న అనుభవాలు, మనస్థితిని బట్టి 35 శాతం మంది భారతీయులు రోజూ కోపానికి, ఆగ్రహానికి గురవుతున్నారు. ఇది దక్షిణాసియాలోనే అత్యధికం
- భారత్‌లో రోజువారీ ఒత్తిళ్లు అనేవి అత్యల్పంగా ఉన్నట్టు తేలింది. దక్షిణాసియాలో చూస్తే... శ్రీలంకలో ఇది 62 శాతంగా, ఆఫ్ఘనిస్తాన్‌లో 58 శాతంగా ఉండగా, భారత్‌లో 32 శాతం ఉంది
- తాము ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగాలు విడిచిపెట్టి కొత్త వాటిని కోరుకుంటున్నవారు 58 శాతం కాగా,.. భారత్‌లో మాత్రం 52 శాతంగా ఉన్నారు.



ఓఆర్ఆర్ యూనిట్‌గా విపత్తు నిర్వహణ

- వర్షాకాలంలో పటిష్ట చర్యలు చేపట్టాలి: సీఎం రేవంత్‌రెడ్డి
- ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు హోంగార్డుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలి
- మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి



సాక్షి, హైదరాబాద్: ఔటర్ రింగ్‌రోడ్డు యూనిట్‌గా తీసుకొని విపత్తు నిర్వహణ జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తాతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేశారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. వానల వల్ల తలెత్తే సమస్యల పట్ల అత్యవసర పరిస్థితుల్లో స్పందించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిజికల్ పోలీసింగ్ విధానం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎఫ్ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ హైదరాబాద్ ప్రజలకు అందించేలా ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా హోమ్ గార్డుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలని కూడా ఆదేశించారు. జంటనగరాల్లో ఇప్పటికే వరద తీవ్రత ఎక్కువగా ఉండే 141 ప్రాంతాలను గుర్తించామని, వరద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అధికారులు సీఎంకు వివరించారు. నీరు వచ్చి చేరే ప్రాంతాల నుంచి వరద నీరు వెళ్లేలా వాటర్ హార్వెస్టింగ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

కమిషన్ నుంచి తప్పుకోండి

▶ మొదటి పేజీ తరువాయి

సంబంధించిన అంశాలపై వివరణ ఇవ్వాలని కేసీఆర్‌ను గతంలో ఎంక్వైరీ కమిషన్ కోరింది. దీనికి కమిషన్ ఇచ్చిన గడువు శనివారంతో ముగుస్తున్న నేపథ్యంలో కేసీఆర్ ఈ లేఖ రాశారు. అందులో పేర్కొన్న వివరాలు ఆయన మాటల్లోనే..

''విద్యుత్ రంగంలో గణనీయ మార్పు చూపించిన మా ప్రయత్నాన్ని తక్కువ చేసి చూపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. విచారణ కమిషన్ చైర్మన్‌గా మీడియా సమావేశంలో మీరు (జస్టిస్ నరసింహారెడ్డి) ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం నాకెంతో బాధ కలిగించింది. మీ పిలుపు మేరకు లోక్‌సభ ఎన్నికల తర్వాత 2024 జూన్ 15లోగా నా అభిప్రాయాలను మీకు సమర్పించాలని అనుకున్నాను. కానీ ఒక ఎంక్వైరీ కమిషన్ సంప్రదాయాలకు విరుద్ధంగా, విచారణ పూర్తికాక ముందే మీరు మీడియా సమావేశం పెట్టి నా పేరును ప్రస్తావించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నేను వ్యవధి అడిగితే దాన్ని కూడా ఏదో దయతలచి ఇచ్చినట్టు మాట్లాడటం నాకెంతో బాధ కలిగించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి రిటైరైన ప్పటికీ మీ తీరు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉంది. విచారణ పూర్తికాక ముందే తీర్పు ప్రకటించినట్టుగా మీ మాటలున్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంత మాత్రం కనిపించడం లేదు. అందువల్ల ఇప్పుడు నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని స్పష్టమవుతున్నది.

చట్టవిరుద్ధంగా ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు..

విచారణ ఒక పవిత్రమైన బాధ్యత, మధ్యవర్తిగా నిలిచి నిజాన్ని నిగ్గుతేల్చాల్సిన విధి. అన్ని విషయాలను పరిశీలించి పూర్తి నిర్ధారణకు వచ్చిన తర్వాత, డాక్యుమెంటరీ సాక్ష్యాలతో బాధ్యులకు మాత్రమే నివేదిక ఇవ్వాల్సిన గురుతరమైన పని. కమిషన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలనే అభిప్రాయంతోనే మీరు మాట్లాడుతున్నట్టు స్పష్టమవుతోంది. తప్పు జరిగిందని, తద్వారా జరి గిన ఆర్థిక నష్టాన్ని లెక్కించడం మాత్రమే మిగిలి ఉందన్నట్టుగా మీ మాటలు ఉంటున్నాయి. రాష్ట్రంలో జరిగిన రాజకీయ మార్పులతో సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి.. గత ప్రభుత్వానికి దురుద్దేశాలు ఆపాదిస్తూ అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేతపత్రాలపై చర్చలు జరిగాయి. అంతటితో ఆగకుండా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ సంస్థలు వెలువరించిన తీర్పులపై విచారణ జరపకూడదనే ఇంగితం లేకుండా రేవంత్‌రెడ్డి ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చేశారు. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్టవిరుద్ధమని సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించి జూన్ 11న మీడియా సమావేశంలో మీరు అసంబద్ధ వ్యాఖ్యలు చేశారు.

విచారణ అర్హత కోల్పోయారు.. విరమించుకోండి

భద్రాద్రి పవర్ ప్లాంటును రెండేళ్లలో పూర్తి చేస్తామనే బీహెచ్ఈఎల్ లిఖిత పూర్వక హామీ మేరకు పనులు అప్పగించాం. ఎన్జీటీ స్టే, కరోనాతో కలిగిన అంతరాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఆలస్యానికి ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్టుగా మీరు మాట్లాడారు. ఉభయ రాష్ట్రాల మధ్య ఒప్పందాలను ఎస్ఈఆర్సీ పరిశీలించకూడదని, ఏదో తప్పు జరిగిందనే భావన కలిగేలా మాట్లాడారు. న్యాయ నిపుణులైన మీరు చట్టాల్లో పొందుపరచబడిన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా న్యాయ ప్రాధికార సంస్థలపై వ్యాఖ్యానాలు చేశారు. దీంతో మీరు విచారణార్హత కోల్పోయినందున ఈ బాధ్యతల నుంచి విరమించుకోవాలి. తమిళనాడు, కర్ణాటక టెండర్ పద్ధతిలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకున్న మొత్తంతో పోలిస్తే ఛత్తీస్‌గఢ్ నుంచి నామినేషన్ పద్ధతిలో తెలంగాణ కొనుగోలు చేసిన యూనిట్ విద్యుత్ ధర తక్కువ. కానీ ఎక్కువ ధర చెల్లించారని మీరు చెప్పినందున విచారణ అర్హత కోల్పోయారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలన్నీ ప్లాంట్ల నిర్మాణం ప్రారంభించడానికి ముందే జరుగుతాయన్న వాస్తవాన్ని విస్మరించారు. భద్రాద్రి సబ్ క్రిటికల్ థర్మల్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసినా అప్పటి ప్రభుత్వం ఏదో తప్పు చేసిందనే దురుద్దేశాలు ఆపాదించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటు నిర్మాణానికి ప్రాంతీయ మౌలిక సదుపాయాల సమతుల్యత, ఆర్థికాభివృద్ధి, లోడ్ డిస్ట్రిబ్యూషన్, విద్యుత్ సరఫరా నష్టాలు తగ్గించడం, విపత్తుల నివారణ అనేవి కూడా ప్రధాన ప్రాతిపదికలుగా ఉంటాయనే వాస్తవాన్ని విస్మరించారు.

అసాధారణ పరిస్థితుల్లోనే నిర్ణయాలు

విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకే యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్లు: కేసీఆర్

- ప్రాంతీయ సమతుల్యత కోసమే దామరచర్లలో ప్లాంట్ నిర్మాణం
- నిబంధనల మేరకే పారదర్శకంగా ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు
- ఇరు రాష్ట్రాల ఈఆర్సీల ఆమోదంతోనే ఒప్పందం జరిగిందని వెల్లడి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో ఇక్కడ నెలకొన్న అసాధారణ విద్యుత్ సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకునే కొన్ని అసాధారణ నిర్ణయాలు తీసుకున్నట్టు బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. ఈ మేరకు విద్యుత్ కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డికి రాసిన లేఖలో వివరాలను వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ల నిర్మాణం వెనుక ఉన్న అంశాలను వివరించారు. ఆ అంశాలు కేసీఆర్ మాటల్లోనే..

''మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్లే తెలంగాణలో అన్ని రంగాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా జరిగి.. వ్యవసాయ, ఐటీ, పారిశ్రామిక ప్రగతి సాధించాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో సుమారు 5వేల మెగావాట్ల విద్యుత్ కొరత ఉండగా.. మా ప్రభుత్వ కఠోర శ్రమతో విద్యుత్ రంగంలో స్వయంవృద్ధి సాధించింది. 2014 నాటికి దేశంలో 90శాతం సబ్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్లే ఉంటే.. తెలంగాణ ప్రభుత్వం ఒక్కటే ఆ తరహాలో భద్రాద్రి ప్లాంట్ చేపట్టినట్టు చెప్పడం సరికాదు. బీహెచ్ఈఎల్‌తో సంప్రదింపులు జరిపి పెట్టుబడి వ్యయం రూ.400 కోట్లు తగ్గించినందునే భద్రాద్రి ప్లాంటు పనులు ప్రారంభమయ్యాయి. రెండేళ్లలోనే ప్లాంట్ సిద్ధం చేస్తామని బీహెచ్ఈఎల్ లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చినందునే.. అధిక ధరల భారం రాష్ట్రం మీద పడకుండా నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించాం.

ఆర్థికాభివృద్ధి కోసమే యాదాద్రి ప్లాంట్

తెలంగాణలో ప్రభుత్వం నిర్మించిన థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నీ గోదావరి నది తీరంలోనే ఉన్నాయి. రాష్ట్ర దక్షిణ ప్రాంతంలోని మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో ఒక్క భారీ విద్యుత్కేంద్రం లేదు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మధ్య మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాంతీయ సమతుల్యత సాధించడం ప్రభుత్వాల ప్రాథమిక కర్తవ్యం. వీటిన్నింటినీ పరిగణనలోకి తీసుకుని అప్పటి ప్రభుత్వం నల్లగొండ జిల్లాలోని దామరచర్లను ఉద్దేశపూర్వకంగానే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటు నిర్మాణానికి ఎంపిక చేసింది. దామరచర్లకు సమీపంలో ఉన్న కృష్ణపట్నం, బందరు (మచిలీపట్నం) రేవుల నుంచి అత్యవసర పరిస్థితుల్లో బొగ్గును దిగుమతి చేసుకునే అవకాశం ఉంది. దామరచర్లకు జాతీయ రహదారి, రైల్వే లైన్ సమీపంలో ఉన్నందున రవాణా సమస్యలు ఉండవు. నాగార్జున సాగర్ టెయిల్ పాండ్ నుంచి ప్లాంటుకు అవసరమయ్యే నీరు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాంటు నుంచి వెలువడే ఫ్లైయాష్‌ను స్థానిక సిమెంటు పరిశ్రమలు వినియోగించుకుంటాయి. ప్రభుత్వ రంగ సంస్థ బీహెచ్ఈఎల్ మేలును కోరే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటును పనులను నామినేషన్ పద్ధతిపై అప్పగించాం.

తీవ్ర సంక్షోభం ఉన్నందునే ఛత్తీస్‌గఢ్ విద్యుత్

2014లో తెలంగాణ ఏర్పాటుతో ఎదుర్కొన్న కరెంటు సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకుని ఛత్తీస్‌గఢ్ నుంచి వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు తెలంగాణ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. నాటి పరిస్థితుల్లో ఛత్తీస్‌గఢ్ విద్యుత్ సంస్థలతో ఒప్పందాలు (పీపీఏ) చేసుకోవడం, వాటిని సమర్పించి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వద్ద 2 వేల మెగావాట్ల కారిడార్ బుక్ చేసుకోవడం తప్ప తెలంగాణ ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థలకు మరో మార్గం లేదు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ సరఫరా ప్రారంభమైన తర్వాత వెయ్యి మెగావాట్ల కారిడార్ ఉపయోగించుకుని, మరో వెయ్యి మెగావాట్ల కారిడార్ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నాం. ఈ రద్దు ద్వారా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలకు ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుకు సంబంధించి అధికారిక ప్రక్రియను రెండు రాష్ట్ర ప్రభుత్వాలు, ఇరు రాష్ట్రాల విద్యుత్ సంస్థలు నిర్వహించాయి. అయినప్పటికీ రెండు రాష్ట్రాల ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్సీ)లు పారదర్శకంగా పబ్లిక్ హియరింగ్ నిర్వహించి ఆమోదించిన తర్వాతే కొనుగోలు జరిగింది. న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు ఆమోదించినా ఎంక్వైరీ జరపాలనే ఆలోచన దురదృష్టకరం. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలుపై అప్పట్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి ఈఆర్సీకి అభ్యంతరాలు తెలిపారు. ఆ అభ్యంతరాలు, ఆక్షేపణలపై అప్పీలుకు వెళ్లే అవకాశమున్నా రేవంత్‌రెడ్డి ఆ ప్రయత్నం చేసిన దాఖలా లేదు'' అని కేసీఆర్ లేఖలో వివరించారు.

జస్టిస్ నర్సింహారెడ్డిని వైదొలగాలనడం ముమ్మాటికీ ధిక్కరణే

- వెంటనే కేసీఆర్‌ను అరెస్ట్ చేసి విద్యుత్ కొనుగోలు అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి
- తప్పిదాలను ఈఆర్సీపై నెట్టేసి తప్పించుకోవాలనుకుంటున్నారా?
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



సాక్షి, హైదరాబాద్/ ఢిల్లీ: చట్టబద్ధ విచారణ కమిషన్‌నే తప్పుపట్టేలా, కమిషన్ చైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి వైదొలగాలని మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన రాతపూర్వక వివరణ, బెదిరింపులతో కూడిన లేఖ ముమ్మాటికీ ధిక్కరణకు నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కమిషన్ నోటీసులకు వివరణ ఇస్తే సరిపోయేదని, అందుకు భిన్నంగా కమిషన్ నియామకాన్ని తప్పుబట్టి చైర్మన్ బాధ్యతల నుంచి వైదొలగాలంటూ సూచించడం దారుణమన్నారు. 'ఇది ముమ్మాటికీ ధిక్కరణ కిందకే వస్తుంది. తక్షణమే కేసీఆర్‌ని అరెస్ట్ చేసి విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది' అని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కేసీఆర్‌తో సహా విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం, గొర్రెల పంపిణీ స్కాంలలో అవినీతికి పాల్పడ్డ వారిని అరెస్ట్ చేయడంతోపాటు వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నారు. సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషన్‌కు కనీస గౌరవం ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేకపోవడం శోచనీయమన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కమిషన్ ఏర్పాటే తప్పు అని అనుకుంటే...దీనిపై ముందే కేసీఆర్ కోర్టుకు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు.

అత్యున్నత న్యాయస్థానం చీవాట్లు మరిచారా?

తెలంగాణ ఉద్యమ సమయంలో జస్టిస్ నర్సింహారెడ్డి నిజాయితీ, ధైర్యసాహసాలను కేసీఆర్ ప్రశంసించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన తప్పిదాలను ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్సీ)పై నెట్టేసి కేసీఆర్ తప్పించుకోవాలని చూస్తున్నారా అని నిలదీశారు. 'ఈఆర్సీ నిర్ణయాలను నర్సింహారెడ్డి కమిషన్ ఇంతవరకు ఎక్కడా ప్రశ్నించలేదు. నాటి కేసీఆర్ సర్కార్ విధానపరమైన నిర్ణయాలు, వాటి ఆధారంగా జరిగిన అవినీతి, అక్రమాలపైనే విచారణ జరుపుతున్నారు తప్ప ఈఆర్సీపై కాదు. ఈ విషయం తెలిసి కూడా కేసీఆర్ తన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ఈఆర్సీ ని వివాదంలోకి లాగి బదనాం చేయడం సిగ్గు చేటు'అని బండి సంజయ్ మండిపడ్డారు. తెలంగాణ బిడ్డ జస్టిస్ నర్సింహారెడ్డి అని సంబోధిస్తూనే ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా కేసీఆర్ పేర్కొనడం దుర్మార్గమన్నారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన ఉంటూ ఉస్మానియా వర్సిటీలో వేసిన ముళ్ల కంచెను తీసివేయాలంటూ పోలీసులకు ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ ముద్దుబిడ్డ నర్సింహారెడ్డి అని తెలిపారు. తన తప్పులు, అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్ ఎందాకైనా వెళతారనే దానికి ఈ ఉదంతం ఒక నిదర్శనమన్నారు. నాడు ఎమ్మెల్యేల కొనుగోళ్ల డ్రామా వ్యవహారం కోర్టు పరిధిలో ఉండగా... ప్రెస్‌మీట్ నిర్వహించి న్యాయస్థానాలను ప్రభావితం చేసేలా ఇదే తరహాలో ఎదురుదాడి చేసి బీజేపీపై అభాండాలు మోపి రాజకీయ లబ్ధి పొందాలనుకుని భావిస్తే... కోర్టు పరిధిలో ఉన్న అంశంపై ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడతారా ? అంటూ అత్యున్నత న్యాయస్థానం చివాట్లు పెట్టిన సంగతి కేసీఆర్ మర్చిపోయినట్లున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి, అక్రమాలపై ఆధారాలున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యులను అరెస్ట్ చేయకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటి? అని సంజయ్ ప్రశ్నించారు.

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తప్పదు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నూతనకల్ (సూర్యాపేట)/శాలిగౌరారం(నల్లగొండ): బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీన ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ఎప్పుడైనా విలీనంకాక తప్పదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో పదవులు అనుభవించిన వారంతా అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయారన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలులో, యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని, అప్పటి విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సారథ్యంలో రూ.10వేల కోట్లు చేతులు మారాయని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు తమ అవినీతి, తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు ఢిల్లీలో బీజేపీ నాయకులతో అంటకాగుతూ చర్చలు జరుపుతున్నారని చెప్పారు.

బీఆర్ఎస్ మెడకు ఫోన్ ట్యాపింగ్ కేసు

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్.. నేడు ఆ పార్టీ మెడకే చుట్టుకుందని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. అంతకుముందు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామంలో ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, నోటుబుక్స్ పంపిణీ చేశారు.

కేసీఆర్ లేఖలతో భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌గౌడ్



సాక్షి, హైదరాబాద్: తన తప్పులకు శిక్ష పడుతుందేమోనని భయపడ్డ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేజీలకు పేజీలు లేఖలు రాసి భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. విద్యుత్ ప్రాజెక్టులు, కొనుగోళ్ల విషయంలో విచారణ జరుపుతున్న కమిషన్‌కు 12 పేజీల లేఖ రాసే బదులు కమిషన్ ముందుకు వెళ్లి తాను ఎలాంటి తప్పు చేయలేదని నిరూపించుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేసీఆర్ చేసిన తప్పులు ఒప్పుకుని విచారణకు సహకరించాలని, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన కుంభకోణం, అక్రమాలు ప్రజలకు తెలియాలని శనివారం విలేకరులతో మాట్లాడుతూ మహేశ్‌గౌడ్ అభిప్రాయపడ్డారు.

బీఆర్ఎస్‌పై ఇంత విద్వేషమా?

- కేసీఆర్ ఫొటో ఉందని పుస్తకాలు వెనక్కి పంపిస్తారా?
- ఇదేం పాలన: బీఆర్ఎస్ నేత బాల్క సుమన్



సాక్షి, హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, బీఆర్ఎస్ పార్టీపై విద్వేషంతో వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. స్వయంగా సీఎం నిర్వహిస్తున్న విద్యాశాఖలోనే గందరగోళ పరిస్థితి ఉంటే ఎలా అని నిలదీశారు. కేసీఆర్ ఫొటోలు, పేర్లు ఉన్నాయని స్కూలు పిల్లల పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం వెనక్కి తెప్పించడం దారుణమని వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ రాకేశ్ కుమార్‌తో కలిసి బాల్క సుమన్ శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతు బంధు పంపిణీని ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించిన బీఆర్ఎస్ నేతలు.. హోం శాఖ స్వయంగా సీఎం అధీనంలో ఉన్నా ఆయన సొంత జిల్లాలో పట్ట పగలు వ్యక్తిని కొట్టి చంపారని గుర్తు చేశారు. రాష్ట్రంలో గంజాయి మూకలు స్వైర విహారం చేస్తున్నాయని, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. మద్యం, ఇసుక, ఫ్లై యాష్ రవాణాలో కమీషన్లు తీసుకోవడంలో సీఎం బిజీగా వున్నారని బాల్క సుమన్ విమర్శించారు.

కూరగాయలకు ధరల మంట

సాక్షి, హైదరాబాద్: వాతావరణ ప్రతికూల పరిస్థితులకు తోడు దేశవ్యాప్తంగా తగ్గిన కూరగాయల సాగుతో వేసవి కాలం ముగిశాక వంటింట్లో అగ్గి రాజుకుంది. పెరిగిన కూరగాయల ధరలతో పేద, మధ్య తరగతి కుటుంబాలు గగ్గోలు పెడుతున్నాయి. సాధారణంగా వేసవిలో కాయగూరల ధరలు పెరిగే అవకాశం ఉండగా, ఈసారి వేసవి ముగిసిన తరువాత ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. వంటింట్లో తప్పనిసరిగా వినియోగించే టమోటా, ఆలు, ఉల్లిగడ్డ ధరలు ఈ వారం రోజుల్లోనే దాదాపుగా రెట్టింపయ్యాయి. బీర, కాకరకాయ, చిక్కుడు, దొండకాయ, సొరకాయ మొదలైన వాటి ధరలూ భారీగా పెరిగాయి.

పది రోజుల క్రితం రూ.20... ఇప్పుడు రూ.50

మహారాష్ట్రలోని నాగపూర్ ప్రాంతంలో ఉల్లిగడ్డ ఉత్పత్తి భారీగా పెరగడంతో అక్కడ ఉల్లిరైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. తక్కువ ధరకే ఉల్లిగడ్డను మార్కెట్‌కు తేవడంతో దేశవ్యాప్తంగా ఉల్లిగడ్డ రేటు తగ్గింది. రిటైల్‌లోనే కిలో ఉల్లిగడ్డ రూ. 20 వరకు లభించింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో అక్కడి అధికార బీజేపీ కూటమికి తక్కువ ఎంపీ సీట్లు రావడానికి కూడా ఉల్లిగడ్డల ధర తగ్గడమేనని అక్కడి ప్రభుత్వ పెద్దలు వివరణ ఇచ్చారు. ఉల్లిగడ్డకు ధర రాకపోవడంతో వేసవిలో అక్కడి రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగుచేశారని తెలిసింది. దీంతో వర్షాకాలం ప్రారంభమైన తరువాత ఉల్లిగడ్డకు డిమాండ్ ఏర్పడింది. దీంతో పదిరోజుల క్రితం వరకు కిలో రూ.20–25 ఉన్న ఉల్లి ధర ప్రస్తుతం రూ.45–50కి చేరింది.

10 రోజుల్లోనే రెట్టింపు అయిన ఉల్లిగడ్డ, టమాటా

- ఉల్లిగడ్డ 50కి కిలో, టమాటా 60 పైనే..
- పచ్చిమిర్చి, బీన్స్, చిక్కుడు, బెండకాయ, బీరకాయ ఏదైనా కిలో రూ. 80 పైనే
- ఇతర రాష్ట్రాల్లోనూ తగ్గిన కూరగాయల ఉత్పత్తి
- ఏటా అవసరమైన కూరగాయలు 38.54 లక్షల టన్నులు..
- రాష్ట్రంలో ఉత్పత్తి 20 లక్షల టన్నుల లోపే



అన్ని కూరగాయల ధరలు పైపైకే..

హైదరాబాద్ కూరగాయల హోల్‌సేల్ మార్కెట్ అయిన బోయినపల్లి మార్కెట్‌కు ప్రస్తుతం 22–24 వేల క్వింటాళ్ల కూరగాయలు వస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే మూడు నుంచి నాలుగువేల క్వింటాళ్లు తక్కువ. ఇక్కడి నుంచి కూరగాయలను చిల్లర వర్తకులు కొనుగోలు చేసి జంట నగరాల్లో విక్రయిస్తుండటంతో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక ధరలను పెంచే పరిస్థితి ఏర్పడింది. మాల్స్, సూపర్‌మార్కెట్లతోపాటు ఆన్‌లైన్ షాపింగ్ యాప్స్‌లోనూ కూరగాయల ధరలు భారీగానే ఉన్నాయి. రైతుబజార్లలోని ధరలతో పోలిస్తే బహిరంగ మార్కెట్‌లో 30–50 శాతం వరకు ధరలు అధికంగా ఉన్నాయి. టమోట కిలో రూ.60–70, ఆలుగడ్డ రూ. 45–50, పచ్చిమిర్చి రూ.80–100 మధ్య ఉన్నాయి. బీన్స్ ధరలు చెప్పలేనంతగా పెరిగాయి. వీటిని కిలోకు రూ. 110–120 మధ్య విక్రయిస్తున్నారు. బీరకాయ గత వారంలో కేజీ రూ.60 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.100కి చేరింది. చిక్కుడు నాణ్యతను బట్టి కిలోకు రూ.100పైనే ఉంది. క్యాప్సికం, క్యారెట్, క్యాబేజీలతో పాటు పుదీనా, కొత్తిమీర తదితర ఆకుకూరల ధరలు కూడా రెట్టింపయ్యాయి. ఈ నెలలోనే ఉల్లిగడ్డల ధరలు 21 శాతం, టమాటా ధరలు 36 శాతం, ఆలుగడ్డల ధరలు 20 శాతం, వంట నూనెల ధరలు 15 శాతం పెరిగినట్టు ఓ ఆర్థిక అధ్యయనం తెలిపింది.

భారీగా తగ్గిన ఉత్పత్తి

రాష్ట్రంలో ఏటా 38.54 లక్షల టన్నుల కూరగాయలు అవసరమవుతాయని ఓ అంచనా. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో 20 లక్షల టన్నుల లోపే కూరగాయలు ఉత్పత్తి అవుతున్నట్లు వ్యవసాయ శాఖ చెబుతోంది. రాష్ట్రంలో 1.30 కోట్లకు పైగా ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగవుతుండగా, కూరగాయల పంటలు మాత్రం 3.11 లక్షల ఎకరాలకే పరిమితమయ్యాయి. ఈ కారణంగా 19 లక్షల టన్నుల కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఆంధ్రప్రదేశ్‌తోపాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హరియాణా వంటి రాష్ట్రాల నుంచి వివిధ రకాల కూరగాయలు తెలంగాణకు దిగుమతి అవుతున్నాయి. వేసవి నేపథ్యంలో ఆ రాష్ట్రాల్లోనూ దిగుబడి తగ్గడంతో ధరలు ఆకాశాన్నంటే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు.

రానున్న రెండ్రోజులు ఉత్తర జిల్లాల్లో వర్షాలు

- పశ్చిమ, మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి

సాక్షి, హైదరాబాద్: రాయలసీమ నుంచి పశ్చిమ, మధ్య బంగాళాఖాతం మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 3.1 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల మధ్యలో ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో రానున్న రెండ్రోజులు రాష్ట్రంలోని ఉత్తర, తూర్పు ప్రాంత జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని సూచించింది. శనివారం రాష్ట్రంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థితిలోనే నమోదయ్యాయి. గరిష్ట ఉష్ణోగ్రత నల్లగొండలో 39.5 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 22.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. రానున్న రెండ్రోజులు కూడా రాష్ట్రంలో సాధారణ ఉష్ణోగ్రతలే నమోదవుతాయని వాతావరణ శాఖ సూచించింది.

వైద్యశాఖలో 755 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం

సాక్షి, హైదరాబాద్: వైద్యారోగ్యశాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా 531 సివిల్ అసిస్టెంట్ సర్జన్, 193 ల్యాబ్ టెక్నీషియన్, 31 స్టాఫ్ నర్సుల భర్తీకి సన్నాహాలు చేస్తోంది. వర్షాకాలం కావడంతో రాష్ట్రంలో డెంగీ, ఇతర విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ల విడుదలకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కొరతను అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు 531 భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు (ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బీ) త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనుంది. నియామకాల అనంతరం ఆయా పీహెచ్‌సీల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు. అదేవిధంగా 193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్, 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బీ నోటిఫికేషన్ జారీ చేయనుంది.

ఎక్సైజ్‌లో 116 సూపర్ న్యూమరరీ పోస్టులు

- ఆరు నెలల కాలపరిమితికి అనుమతినిచ్చిన ప్రభుత్వం

సాక్షి, హైదరాబాద్: ఎక్సైజ్ శాఖలో 116 సూపర్‌న్యూమరరీ(కానిస్టేబుల్) పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. గతంలో నిర్వహించిన రిక్రూట్‌మెంట్‌లో భాగంగా 614 పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, కొన్ని జిల్లాల్లో పోస్టులు అందుబాటులో లేనందున సూపర్‌న్యూమరరీ పోస్టులకు అనుమతినివ్వాలని ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన మేరకు ఆరు నెలల కాలపరిమితిలో 116 కానిస్టేబుల్ భర్తీకి అనుమతినిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

MBBS
Ministry Of Health Of Russia
SMOLENSK STATE MEDICAL UNIVERSITY, RUSSIA
Invites Indian students for direct Government Admissions
Recognized by India, WHO, USA & UK, Min. Qual. 50% in XII in PCB
Satisfies all requirements of NMC of India
UNIVERSITY 104 years old Medical University. Smolensk city is situated 380 km west of Moscow. Very high standards of education, strict disciplinary system. 2050 Indian students (900 Girls) studying, 329 got degree in 2024. Duration 6 years including internship and License. English Medium in all years. Closed type campus system, 8 attached hospitals (9000 Beds).
MCI SCREENING TEST – Our graduates of 2008 to 2023 have given BEST results among graduates of all foreign medical colleges (Official web sites of Indian Embassy, Moscow and NBC conducting Screening Test confirm this). Dr. Aadi Morakhia, our graduate of 2023, has topped Screening Test 2023.
SPECIAL HOSTELS ONLY FOR INDIAN STUDENTS WITH INDIAN MESS
Fee (Tuition+Hostel+Med.Ins.) USD 6000 (Approx. Rs. 4,94,000/-) per year and one time payment of Rs.1,50,000/- (By Bank Draft only) which includes – Admission procedure, invitation letter, student visa, air ticket Delhi - Moscow.
Scholarship to all Indian students. Loans from Indian banks are available.
Contact Foreign advisor to Chancellor: Dr.Alok Aaron+79605005555(Russia)
Official web site: www.sgmu.info DM us on insta: @sgmu.info
Admission details: admission.sgmu.live
INFORMATION CENTER FOR TELANGANA:
MS. ISHRAT BEGUM QURESHI – 9146857714
DR. RANJANEESH MUCHELI – 8286032849
MR. NONGBARI - 7085150959

ఎస్‌హెచ్‌జీలకు రూ.20 వేల కోట్లు

బ్యాంక్ లింకేజీ వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరించిన మంత్రి సీతక్క



సాక్షి, హైదరాబాద్: 2024–25లో రాష్ట్రంలోని 3,56,273 స్వయం సహాయక మహిళా సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) రూ.20,000.39 కోట్లు అందించే లక్ష్యంగా బ్యాంక్ లింకేజీ వార్షిక రుణ ప్రణాళికను పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆవిష్కరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ–గ్రామీణాభివృద్ధి సంస్థ ఎస్‌హెచ్‌జీ- బ్యాంక్ లింకేజీ వార్షిక ఋణ ప్రణాళికలో భాగంగా శనివారం దీనిని విడుదల చేశారు. ఎస్‌హెచ్‌జీ వార్షిక ఋణ ప్రణాళికను ఆవిష్కరించిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.20 వేల కోట్లకు వార్షిక రుణ ప్రణాళికతో పాటు అదనంగా 2,25,000 మహిళలకు వివిధ జీవనోపాధి కార్యక్రమాల నిమిత్తం రూ.4,500 కోట్లు బ్యాంకుల నుంచి సహాయం అందించనున్నట్టు తెలియజేశారు. మహిళాశక్తి క్యాంటీన్లను త్వరలోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక మహిళల ఆర్థిక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనివ్వడంతో పాటు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణాలు ఇప్పిస్తున్నట్టు తెలిపారు. మహిళా సంఘాలకు ఏ పూచీకత్తు లేకుండా ఇతోధికంగా ఋణాలు అందిస్తున్నందుకు మహిళల తరపున, ప్రభుత్వం తరపున బ్యాంకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో పీఆర్‌శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నాబార్డ్ సీజీఎం సుశీల చింతల తదితరులుపాల్గొన్నారు.

'మంత్రి పదవి ఆశించడంలో తప్పులేదు'



మహబూబ్‌నగర్ రూరల్/దేవరకద్ర: మంత్రి పదవి ఆశించడంలో తప్పులేదని, కూటమి సమష్టి నిర్ణయాల ప్రకారమే పదవులు ఇచ్చారని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఎంపీగా విజయం సాధించిన తర్వాత తొలిసారిగా శనివారం మన్యంకొండ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, చిన్నరాజమూర్ ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధితో పాటు దేశ రక్షణ కూడా ముఖ్యమని దాని కోసం బీజేపీ పని చేస్తుందన్నారు. మంత్రి పదవి వచ్చినా, రాకున్నా ప్రజల కోసం పని చేస్తామన్నారు. ఎంపీగా పాలమూరు అభివృద్ధికి, ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు శక్తి సామర్థ్యాలను ఇవ్వాలని ఆంజనేయస్వామికి మొక్కుకున్నానని ఆమె తెలిపారు.

క్లుప్తంగా...

కాట్నపల్లి ఘటనపై 'బాలల' కమిషన్ సీరియస్

సాక్షి, హైదరాబాద్: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో మైనర్ బాలిక లైంగిక వేధింపులకు గురైన ఘటనపై తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (టీజీఎస్సీపీసీఆర్) చైర్మన్ జె.శ్రీనివాసరావు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరిస్తున్నట్లు ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అంశంపై పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌ను ఆయన ఆదేశించారు. యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్)ను వేగంగా కమిషన్‌కు సమర్పించాలని సూచించారు.

వీఆర్వోలను రెవెన్యూలోకి తీసుకోండి

- ధరణి పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు కోదండరెడ్డికి వినతి

సాక్షి, హైదరాబాద్: వివిధ ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేసిన గ్రామ రెవెన్యూ అధికారుల(వీఆర్వో)ను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని రీడెప్లాయిడ్ వీఆర్వోల సంఘం కోరింది. ఈ మేరకు సంఘం నేతలు వింజమూరి ఈశ్వర్, మాన్‌సింగ్, నరేశ్‌లు శనివారం ధరణి పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు, ఏఐసీసీ కిసాన్ సెల్ వైస్ చైర్మన్ ఎం.కోదండరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. వివిధ శాఖల్లోకి పంపిన వీఆర్వోలు వేతనాల నుంచి పదోన్నతుల వరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించేలా ప్రభుత్వాన్ని కోరాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తికి కోదండరెడ్డి సానుకూలంగా స్పందించారని, రెవెన్యూ మంత్రితో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఈశ్వర్ వెల్లడించారు.

మాపై దాడులకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోండి

- కొండా సురేఖకు జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: అటవీ భూముల రక్షణ విధులకు భంగం కలిగిస్తూ, తమపై దాడులకు దిగుతున్న వారిపై చర్యలు చేపట్టాలని అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖకు తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రిని కలిసి సంఘనాయకులు వినతి పత్రాన్ని సమర్పించింది. తమ ప్రాణాలకు రక్షణ కల్పించి, ఆదుకోవాలని అసోసియేషన్ సభ్యులు మంత్రిని కోరారు. ఉద్యోగుల రక్షణ దిశగా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామని, అటవీ అధికారులు, సిబ్బందికి ఏ సాయం కావాలన్నా సిద్ధంగా ఉంటామని మంత్రి వారికి హామీనిచ్చారు.



శేరిలింగంపల్లి గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

మండలానికో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

- ఒక్కో పాఠశాల 20 నుంచి 25 ఎకరాల్లో ఏర్పాటు: భట్టి

రాయదుర్గం: రాష్ట్రంలో ప్రతీ మండలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో పాఠశాలను 20 నుంచి 25 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రస్తుతం ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు దీటుగా వీటిని అందుబాటులోకి తెస్తామని, వీటి ఏర్పాటుకు ఇప్పటికే బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించామని చెప్పారు. శనివారం ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని శేరిలింగంపల్లిలోని గౌలిదొడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. 'మిమ్మల్ని మీ తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు. వారి ఆశలను తీర్చేందుకు ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రభుత్వం మీపై పెట్టుకున్న కలలను నిజం చేయడానికి కష్టపడి చదువుకొని మీ లక్ష్యాలను సాధించండి'అని చెప్పారు.

విద్యా, వైద్య రంగాల్లో సమూల ప్రక్షాళన

విద్యా, వైద్యరంగాల్లో సమూల ప్రక్షాళన చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క చెప్పారు. గత ప్రభుత్వం మాదిరిగా ప్రజల సమస్యలను ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గాలికి వదిలేయదన్నారు. సంక్షేమం, విద్యకు బడ్జెట్ సమస్య కాదని, ఎన్ని నిధులైనా వెచ్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆడంబరాలకు పోయే నాయకులకు భిన్నంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరాడంబరంగా విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకోవడం ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి, సహకార్యదర్శి సక్రూనాయక్, రీజినల్ కోఆర్డినేటర్ శారద పాల్గొన్నారు.

ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు

సాక్షి, హైదరాబాద్: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినం సందర్భంగా శనివారం ఉదయం నుంచే పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజాభవన్‌కు తరలివచ్చారు. పోచమ్మ తల్లి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సతీమణి నందినితో కలిసి అభిమానుల సమక్షంలో 50 కేజీల కేక్‌ను కట్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌తోపాటు ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ ఉద్యోగులు కేక్ కట్ చేయించి భట్టికి శుభాకాంక్షలు తెలియజేశారు. గాంధీభవన్‌లోనూ పార్టీ నేతలు కేక్ కట్ చేసి భట్టి జన్మదిన వేడుకలను నిర్వహించారు.

రేవంత్ శుభాకాంక్షలు

ఉప ముఖ్యమంత్రి భట్టికి సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా 'భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను, ప్రజలకు మరింత సేవచేసే శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'అని పోస్ట్ చేశారు.

26 మంది ఐఏఎస్‌ల బదిలీ

▶ మొదటి పేజీ తరువాయి

కలెక్టర్లకు స్థానచలనం కల్పించి వారి స్థానంలో కొత్త అధికారులను నియమించారు. బదిలీ అయిన 8 మంది జిల్లా కలెక్టర్లకు కొత్త పోస్టింగ్‌పై ఉత్తర్వుల్లో ఎలాంటి ప్రస్తావన లేదు. తదుపరి పోస్టింగ్ కోసం సాధారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేయాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొనకపోవడంతో వారిని త్రిశంకు స్వర్గంలో ఉంచినట్టు అయిందని చర్చ జరుగుతోంది. పమేలా సత్పతి, సిక్తా పట్నాయక్, యాస్మిన్ బాషా, హరిచందన దాసరి, అశీష్ సంగ్వాన్, భవేష్ మిశ్రా, రవి, ప్రియాంక అలా వీరిలో ఉన్నారు. వీరందరికి పోస్టింగ్ ఇవ్వాలంటే మరోసారి భారీస్థాయిలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేయనున్నట్లు స్పష్టం అవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ట్రాన్స్‌కో జేఎండీగా కీలకమైన పోస్టులో సందీప్‌కుమార్ ఝాను నియమించగా, ఆ సంస్థ సీఎండీ సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి ఎలాంటి బాధ్యతలు అప్పగించకుండా ఖాళీగా కూర్చోబెట్టారు. తాజాగా ఝా సైతం బదిలీకావడం గమనార్హం. గత బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో పోస్టింగ్‌లు పొందిన అధికారులందరికీ స్థానచలనం కల్పించాలనే భావనతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేసేందుకు కొన్ని రోజులుగా కసరత్తు చేస్తోంది. ఒకట్రెండు రోజుల్లో జిల్లా ఎస్పీల బదిలీలపై సైతం ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది. కీలక ప్రభుత్వ శాఖల కార్యదర్శులను సైతం బదిలీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు నిర్వహిస్తోంది. త్వరలో దీనిపై ఉత్తర్వులు రానున్నాయి.

	ప్రస్తుత పోస్టింగ్	బదిలీ అయిన స్థానం
ముజమ్మిల్‌ఖాన్	కలెక్టర్(పెద్దపల్లి)	కలెక్టర్(ఖమ్మం)
బదావత్ సంతోష్	కలెక్టర్(మంచిర్యాల)	కలెక్టర్(నాగర్‌కర్నూల్)
సందీప్‌కుమార్ ఝా	జేఎండీ(ట్రాన్స్‌కో)	కలెక్టర్(రాజన్న సిరిసిల్ల)
అనురాగ్ జయంతి	కలెక్టర్(రాజన్న సిరిసిల్ల)	కలెక్టర్(కరీంనగర్)
పమేలా సత్పతి	కలెక్టర్(కరీంనగర్)	----
అశీష్ సంగ్వాన్	కలెక్టర్(నిర్మల్)	----
జితేష్ వి పాటిల్	కలెక్టర్(కామారెడ్డి)	కలెక్టర్(కొత్తగూడెం)
ప్రియాంక అలా	కలెక్టర్(కొత్తగూడెం)	----
రాహుల్‌శర్మ	అదనపుకలెక్టర్(వికారాబాద్)	కలెక్టర్(జయశంకర్‌భూపాలపల్లి)
భవేష్‌శర్మ	కలెక్టర్(జయశంకర్‌భూపాలపల్లి)	----
సిక్తాపట్నాయక్	కలెక్టర్(హనుమకొండ)	కలెక్టర్(నారాయణపేట)
కోయ శ్రీహర్ష	కలెక్టర్(నారాయణపేట)	కలెక్టర్(పెద్దపల్లి)
పి. ప్రావీణ్య	కలెక్టర్(వరంగల్)	కలెక్టర్(హనుమకొండ)
బుడుమజ్జి సత్యప్రసాద్	అదనపు కలెక్టర్(ఖమ్మం)	కలెక్టర్(జగిత్యాల)
యాస్మిన్ బాషా	కలెక్టర్(జగిత్యాల)	----
జిజి విజేంద్ర	స్పెషల్ సెక్రటరీ(టీఆర్ అండ్ బి)	కలెక్టర్(మహబూబ్‌నగర్)
రవి	కలెక్టర్(మహబూబ్‌నగర్)	----
కుమార్ దీపక్	అదనపు కలెక్టర్(నాగర్‌కర్నూల్)	కలెక్టర్(మంచిర్యాల)
ప్రతీక్ జైన్	పీవో(ఐటీడీఏ)	కలెక్టర్(వికారాబాద్)
నారాయణరెడ్డి	కలెక్టర్(వికారాబాద్)	కలెక్టర్(నల్లగొండ)
హరిచందన దాసరి	కలెక్టర్(నల్లగొండ)	----
ఆదర్శ్ సురభి	మునిసిపల్ కమిషనర్(ఖమ్మం)	కలెక్టర్ (వనపర్తి)
సత్యశారదా	జాయింట్ సెక్రటరీ(వ్యవసాయం)	కలెక్టర్(వరంగల్)
దివాకర టీఎస్	అదనపు కలెక్టర్(జగిత్యాల)	కలెక్టర్(ములుగు)
ఈలా త్రిపాఠి	కలెక్టర్(ములుగు)	----
అభిలాష్ అభినవ్	జోనల్ కమిషనర్ (జీహెచ్ఎంసీ)	కలెక్టర్ (నిర్మల్)

ఆరు గ్యారంటీలకు బదులుగా ఆరు స్కాములు

ఫ్లైయాష్ అక్రమ రవాణాపై మంత్రి పొన్నం స్పందించాలి: మన్నె క్రిశాంక్

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు స్కాములుగా చేస్తుందని బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బియ్యం, లిక్కర్, ఫ్లైయాష్, ఆర్టీసీ టికెట్ స్కామ్‌లకు ప్రభుత్వం తెరదీసిందని, ఆర్టీసీ టికెట్ కమీషన్ నేరుగా మొబిలిటీ అనే కంపెనీ ఖాతాలోకి వెళ్తుందని విమర్శించారు. రవాణా శాఖలో జరుగుతున్న అవినీతిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు గురించి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎందుకు గోప్యత పాటించారో చెప్పాలని నిలదీశారు.

ఆగస్టు 1 నుంచి భూముల విలువ పెంపు

▶ మొదటి పేజీ తరువాయి

15 రోజులు గడువు ఇవ్వనున్నారు. ఈ అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాతే అధికారికంగా కొత్త విలువలను నమోదు చేయనున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో సవరణ ప్రక్రియ ఇలా...

- వ్యవసాయేతర వినియోగానికి అనువుగా (ప్లాట్లు, ఇళ్ల నిర్మాణం, పరిశ్రమలు, సెజ్‌లు, వినోద సౌకర్యాల ఏర్పాటు) జాతీయ, రాష్ట్ర రహదారులకు ఆనుకుని ఉన్న గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాల్లోని భూముల విలువను అధికంగా పెంచాలి.
- ఈ క్రమంలో గ్రామపటాలను తీసుకుని ఇప్పటికే ఇంటి స్థలాలుగా మారిన సర్వే నంబర్లు, మారే యోగ్యత ఉన్న సర్వే నంబర్లు, జాతీయ, రాష్ట్ర రహదారులకు ఆనుకుని ఉన్న సర్వే నంబర్లను వేర్వేరుగా గుర్తించాలి.
- సబ్‌రిజిస్ట్రార్, జిల్లాల రిజిస్ట్రార్లు ఈ గ్రామాలకు ప్రత్యేకంగా వెళ్లి సమాచారం సేకరించాలి. ఆయా గ్రామాల్లోని పెద్దలు, రెవెన్యూ పంచాయతీ అధికారులతో మాట్లాడి ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో భూములు, ఆస్తులకు ఉన్న విలువను గుర్తించాలి.
- బహిరంగ మార్కెట్ విలువలను సేకరించే విషయంలో ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దు. రియల్ ఎస్టేట్ కంపెనీల బ్రోచర్లు, భూసేకరణ పరిహారం, బ్యాంకులు, రెవెన్యూ వర్గాలు నిర్వహించిన వేలం లాంటి వివరాలను విలువల నిర్ధారణకు వాడుకోవచ్చు. బహిరంగ మార్కెట్ విలువలను సేకరించిన తర్వాత ప్రస్తుతమున్న ప్రభుత్వ విలువలతో పోల్చుకుని సవరించాల్సిన విలువలను ప్రతిపాదించాలి.
- 5–6 కిలోమీటర్ల రేడియస్‌లోని గ్రామాల్లో ఉండే తేడాలను జాగ్రత్తగా గమనించాలి. ఆ వ్యాసార్థంలోని గ్రామాల్లో ఏ పాయింట్‌లో ఎంత విలువ ఉంది, ఏయే పాయింట్‌కు ఎంత మారుతోందనే అంశాలను జాగ్రత్తగా గమనించాలి.
- ఒకే గ్రామంలో ఉన్నా వేర్వేరు చోట్ల ఉన్న భూములు, ఆస్తులకు రెండు కంటే ఎక్కువ విలువలను కూడా ప్రతిపాదించవచ్చు.
- వ్యవసాయ భూముల విషయంలో ప్రస్తుత బహిరంగ మార్కెట్ విలువలను రెవెన్యూ, పంచాయతీ అధికారుల నుంచి తీసుకోవాలి.
- గతంలో పొరపాటుగా బహిరంగ మార్కెట్ విలువల కంటే ప్రభుత్వ విలువలను ఎక్కువగా నమోదు చేసి ఉంటే వాటిని వ్యక్తిగతంగా డీఐజీ స్థాయి అధికారులు పరిశీలించి కమిటీ ముందు పెట్టి నిర్ణయం తీసుకోవాలి. వ్యవసాయ భూముల విషయంలోనూ ఇదే వర్తిస్తుంది.

పట్టణ ప్రాంతాల్లో ఇలా...

- ➤ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు అధికారికంగా నిర్ధారించిన ప్రాంతాల వివరాలను సేకరించి నివాస ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాలకు వేర్వేరుగా ఆ ప్రాంతం మొత్తానికి ఒకే విలువ నిర్ధారించాలి. సదరు ప్రాంతాల్లో కొన్ని కాలనీలు, వీధులను కలపాల్సి వచ్చినా విలువలు మాత్రం ఒకేలా ఉండాలి.
- ➤ రోడ్డుకిరువైపులా ఉన్న ఆస్తులకు ఒకే విలువ ప్రతిపాదించాలి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి తాజా డోర్ నంబర్ల వివరాలను ఫామ్–2లో పొందుపరచాలి.
- ➤ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కొత్తగా విలీనం చేసిన గ్రామాల్లో విలువల ప్రతిపాదన కసరత్తు క్షేత్రస్థాయి పరిస్థితులకు తగినట్టు ఉండాలి. ఈ గ్రామాలను ఆనుకుని ఇప్పటికే వార్డులు, బ్లాక్‌లుగా ఉన్న మున్సిపల్ ప్రాంతాల్లో విలువలు ఆయా గ్రామాలకు సమీపంగా ఉంటే వాటిని పరిగణనలోకి తీసుకోవచ్చు.
- ➤ నివాస ప్రాంతాల్లో ఉన్న డోర్ నంబర్లను వాణిజ్య ప్రాంతాలుగా పొరపాటున నమోదు చేసినా, వాణిజ్య ప్రాంతాల డోర్ నంబర్లను నివాస ప్రాంతాలుగా నమోదు చేసినా వాటిని సవరించాలి.
- ➤ గ్రౌండ్ ఫ్లోర్, ఇతర ఫ్లోర్‌లకు వేర్వేరు విలువలు నిర్ధారించే అంశాన్ని కేవలం ప్రధాన రహదారుల పక్కన ఉండే నివాస సముదాయాలకే వర్తింపజేయాలి.


సాధారణ మార్గదర్శకాలు

- ◆ భారత స్టాంపుల చట్టం–1899లోని సెక్షన్ 47(ఏ) ప్రకారం ఆస్తుల విలువలను సవరించే సమయంలో క్రమానుగుణంగా జరిగిన ప్రక్రియ, విలువలను పరిగణనలోకి తీసుకుని సవరణ విలువలను ప్రతిపాదించాలి. (అంటే ఒకేసారి పెద్ద ఎత్తున పెంపు, తగ్గింపు ఉండకూడదు.)
- ◆ గ్రామీణ ప్రాంతాల డేటా, రికార్డులను తహసీల్దార్లు, గ్రామపంచాయతీల నుంచి తీసుకోవాలి.

భూములు, ఆస్తుల విలువల సవరణ షెడ్యూల్

అంశం	గడువు
రెవెన్యూ, పంచాయతీ, సర్వే, మున్సిపల్ శాఖల అధికారులతో ప్రాథమిక స్థాయి సమావేశం	జూన్ 18
మార్కెట్ విలువల సవరణ ప్రతిపాదనలు	జూన్ 23
ప్రతిపాదనలపై సమీక్ష	జూన్ 25
ప్రతిపాదనలకు కమిటీల ఆమోదం	జూన్ 29
వెబ్‌సైట్‌లో అందుబాటులోకి	జూలై 1
అభిప్రాయాలు, అభ్యంతరాల నమోదు	జూలై 15
అభ్యంతరాల పరిష్కారం	జూలై 20
విలువల సవరణకు తుది ఆమోదం	జూలై 24
సవరించిన విలువల అధికారిక నమోదు	జూలై 31
సవరించిన విలువలు అందుబాటులోకి వచ్చేది	ఆగస్టు 1

- ◆ ప్రస్తుతమున్న ప్రభుత్వ విలువల కంటే ఎక్కువ విలువలతో ఒక ప్రాంతంలో పలు లావాదేవీలు జరిగి ఉంటే ఆ విలువను సవరణకు ప్రాతిపదికగా తీసుకోవచ్చు.
- ◆ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, యాదాద్రి, ఖమ్మం, సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో జోనల్ అభివృద్ధి మ్యాప్‌లను, మిగిలిన పట్టణ ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల మాస్టర్ ప్లాన్‌లను విలువల సవరణకు ప్రాతిపదికగా తీసుకోవాల్సి ఉంటుంది.





నా మాట విని నన్ను పంపినవాని యందు
విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ మాసం,
తిథి: శు.దశమి రా.2.47 వరకు, తదుపరి ఏకాదశి, **నక్షత్రం:** హస్త ఉ.10.10 వరకు, తదుపరి చిత్త, **వర్జ్యం:** రా.6.58 నుండి 8.43 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.48 నుండి 5.41 వరకు, **అమృతఘడియలు:** తె.5.31 నుండి 7.16 వరకు(తెల్లవారితే సోమవారం).

సూర్యోదయం : 5.29
సూర్యాస్తమయం : 6.31
రాహుకాలం : సా.4.30 నుండి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుండి 1.30 వరకు

నరేంద్ర మోదీ (ప్రధాని)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఇటలీ నుంచి వచ్చినప్పట్నుంచీ కాస్త అలసటగా అనిపిస్తోంది. అతిథిగా వెళ్లిన నాకే ఇలా అనిపిస్తుంటే, జి–7 సభ్య దేశాలకు గొప్ప ఆతిథ్యం ఇచ్చిన జార్జియా మెలోనీని ఏమనుకోవాలి?!

ఇటలీ తొలి మహిళా ప్రధాని మెలోనీ. చలాకీగా, నవ్వుతూ ఉంటారు. గత డిసెంబరులో క్లైమేట్ సదస్సుకు దుబాయ్ వెళ్లినప్పుడు ఆమె నాతో కలిసి సెల్ఫీ తీసుకుని ఆ సెల్ఫీకి మెలోడి (మెలోని + మోడీ) అని హ్యాష్‌ట్యాగ్ ఇచ్చి 'గుడ్ ఫ్రెండ్స్' అనే క్యాప్షన్‌తో ఆ ఫొటోను ట్విట్టర్‌లో పోస్ట్ చేయడం నాకొక మరపురాని అనుభూతి. ఈసారి కూడా అలాగే సెల్ఫీ తీసుకుని 'హాయ్ ఫ్రెండ్స్'... ఫ్రమ్ 'మెలోడీ' అనే హ్యాష్‌ట్యాగ్‌తో వీడియోను ట్వీట్ చేశారు.

ప్రధానిగా మొన్న మూడోసారి ప్రమాణ స్వీకారం చేశాక నేను తొలిసారి వెళ్లి వచ్చిన దేశం ఇటలీనే! తిరిగి జూలైలో ఖజకిస్తాన్, సెప్టెంబర్‌లో థాయ్‌లాండ్, అక్టోబర్‌లో రష్యా, నవంబర్‌లో బ్రెజిల్ పర్యటనలు ఉన్నాయి.



ఐరాస సదస్సు కోసం న్యూయార్క్ వెళ్లవలసి రావచ్చు. ఇంకా ఈ ఏడాదిలోనే జపాన్, ఆఫ్రికా ప్రయాణాలు కూడా ఉన్నాయి.

నిజానికి ప్రయాణాలు అలసటను ఇవ్వవు. ప్రయాణం చేసి వచ్చాక, ఇక రోజంతా ఇక్కడ ఈ ఇష్టం లేని సంకీర్ణ బంధాలతో పెనవేసుకుని ప్రయాణించాలన్న భావనే నా అలసటకు కారణం అనుకుంటాను.

బంధాలు అవసరమే. ఒకరి మీద ఒకరు ఆధారపడి ఉన్నప్పుడే బంధాలు నిలుస్తాయి. కానీ బంధం నిలుపుకోవడం కోసమే ఒకరిపై ఆధారపడవలసి రావటం అన్నది మాత్రం నిస్సహాయమైన పరిస్థితి. ఈ పరిస్థితి నాకు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న పన్నెండున్నరేళ్లలో ఎదురవలేదు. ఇప్పుడు ప్రధానిగా మూడోసారి కొనసాగేందుకు ఎదురవుతుందనీ అనుకోలేదు.

నడిచేందుకు, నిలుచునేందుకు, కూర్చునేందుకు, కూర్చుని లేచేందుకు రెండు కాళ్లూ నేలను తాకాలి. రెండిట్లో ఒక కాలు నేలనంటక పోయినా చేతుల కిందకు కర్రలు వస్తాయి. అలా నాకిప్పుడు ఏపీ, బిహార్ అటొకటి, ఇటొకటిగా రెండు చేతికర్రలయ్యాయి. దేశాన్ని నడిపేది బీజేపీ అయినా, ఇకపై బీజేపీని నడిపించేది మాత్రం టీడీపీ, జేడీ(యు)లేనా అనే ఆలోచన నాకు అలసటను తెప్పిస్తున్నట్లుంది !!

మన మీద ఆధారపడిన వాళ్లు మనకు భారంగా అనిపించటం సహజమే. మనం ఆధారపడిన వాళ్లు కూడా మనకు భారంగా అనిపించటం అనే అసహజం మాత్రం ఒక్క రాజకీయాల్లో కావచ్చు!

ప్రజాతీర్పు కొన్నిసార్లు భలే చిత్రంగా ఉంటుంది. ఎవర్ని ఎవరి మీద ఆధారపడేలా చేస్తుందో తెలియని విధంగా ఉంటుంది.

కేంద్రంలో మెజారిటీకి తక్కువ పడిన సీట్లు 32. యూపీలో బీజేపీకి మునుపటి కన్నా తగ్గిన సీట్లు 29. అక్కడ తగ్గకుండా ఉంటే ఇక్కడ బీజేపీ ఇప్పుడు ఆధారం కోసం ఏపీ వైపో, బిహార్ వైపో చూడవలసి వచ్చేదే కాదు.

"యూపీలో ఎందుకిలా జరిగింది అమిత్ జీ?" అన్నాను. ఆయన పక్కనే జె.పి. నడ్డా ఉన్నారు. ఆ పక్కనే రాజ్‌నాథ్ సింగ్ ఉన్నారు.

"అయోధ్య ఏమంత ప్రభావం చూపినట్లు లేదు మోదీజీ..." అన్నారు అమిత్.

"మీరేమంటారు నడ్డాజీ?" అన్నాను.

"యూపీలో సీట్లు మనం పోగొట్టుకోవలసినవి కాదు మోదీజీ. యోగి బాగానే కష్టపడ్డారు. అయినా సీట్లు తగ్గాయి..." అన్నారు నడ్డా.

"యోగి కష్టపడినా సీట్లు తగ్గాయంటే, యోగి కంటే ఎక్కువగా ఇంకెవరైనా కష్టపడి ఉంటారా..." అన్నారు రాజ్‌నాథ్ సింగ్!


నవ్వాన్నేను.

"మనకెందుకు సీట్లు తగ్గాయి అనే ప్రశ్నకు... వాళ్లకెందుకు సీట్లు పెరిగాయన్న దాంట్లో సమాధానం ఉందంటున్నారా రాజ్‌నాథ్‌జీ..." అన్నాను.

ఆ మాటకు అంతా నవ్వారు.

నా అలసట కాస్త తగ్గినట్లనిపించింది.

రెడ్‌బుక్ రాజ్యాంగం చెల్లదు!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



ఇండోనేషియాలో లక్షలాదిమందిని ఊచకోత కోసిన సుహార్తో పాలన ఆదర్శంగా కనిపిస్తున్నదా? కాంబోడియాలో నెత్తుటేరులు పారించిన పోల్‌పాట్ మీకు రోల్‌మోడల్‌గా కనిపిస్తున్నాడా? చిలీ ప్రజల ప్రాథమిక హక్కులను తొక్కిపారేసిన ఆగస్టో పినోచెట్ ఉక్కుపాదం మీద మోజుపుట్టిందా? మరెందుకు మీ చేతిలోని ఆ రెడ్ బుక్? ఆ పుస్తకానికి హోర్డింగులెందుకూ... హారతులెందుకు?

ఏముందా రెడ్‌బుక్‌లో? మీ విధానాలను బలంగా విరోధించే మీ రాజకీయ ప్రత్యర్థుల పేర్లు, మీ విమర్శకుల పేర్లు, మీ అభీష్టానికి అనుగుణంగా వ్యవహరించని అధికారుల పేర్లు... అంతేగా! ఎన్నికలకు ముందు లోకేశ్‌బాబు జారీ చేసిన హెచ్చరికల తాత్పర్యం ఇదే కదా! ఒక ప్రమాణపూర్వక ప్రతీకార పొత్తానికి వీరపూజలు చేయడం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? ఇటువంటి చర్యల వలన రాజ్యాంగబద్ధ పరిపాలనకు ప్రమాదం దాపురించదా? రాజ్యాంగబద్ధమైన పరిపాలన విఫలమైతే ఏం చేయాలనే విరుగుడు మంత్రం కూడా మన రాజ్యాంగంలో ఉన్న సంగతి తమకు తెలియనిదా?

బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏలో షరీకైన దగ్గర్నుంచీ తెలుగుదేశం శ్రేణులు చెలరేగిపోతున్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఎన్డీఏ విధేయ ఎన్నికల సంఘం ఆసరాతో పాలనా యంత్రాంగంపై పట్టు బిగించిన ఆ పార్టీ శ్రేణులు యథేచ్ఛగా ప్రవర్తించిన తీరు కూడా తేటతెల్లమైంది. ఆంధ్రప్రదేశ్ పోలింగ్‌కు ముందు మూడు దశల ఎన్నికలు దేశవ్యాప్తంగా జరిగాయి. అప్పటికే ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి అతి పెద్ద రాష్ట్రాల ప్రజానాడి కూటమి పెద్దలకు అర్థమైపోయింది. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి బలమైన బీజేపీ స్థావరాల్లో దాదాపుగా పోలింగ్ ఘట్టం పూర్తయింది. అయినా కనాకష్టంగానే ఎన్డీఏ హాఫ్ మార్క్‌ను దాటగలుగుతున్నదని నేతలకు రూఢీ అయింది.

ఫలితాలు కూడా వారి అంచనాలకు తగినట్టుగానే వచ్చాయి. మూడు దశల్లోని 285 స్థానాల్లో ఎన్డీఏ 150 మార్క్‌ను దాటలేదు. మిగిలిన నాలుగు దశలు ఎన్డీఏ దశను మార్చాలి. మిగిలిన దశలు అంతగా అనుకూల ప్రాంతాలు కానప్పటికీ కూటమి గట్టెక్కగలిగింది. కానీ మాయమైపోయిన 20 లక్షల ఈవీఎమ్‌ల గురించి స్పష్టమైన సమాధానం ఇప్పటివరకూ రాలేదు. 140 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లు ఎక్కువ సంఖ్యలో ఎందుకున్నాయనే సందేహాన్ని తీర్చే నాథుడు కనిపించడం లేదు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కూటమి ఇచ్చిన జాబితా ప్రకారం ఎన్నికల సంఘం అధికారుల బదిలీలు ఎందుకు చేసిందో అర్థం కాలేదు.

అధికార యంత్రాంగాన్ని కూటమి గుప్పెట్లోకి తీసుకోవడానికీ, తమ కంచుకోటల్లో సైతం వైసీపీ అభ్యర్థులు ఓడిపోవడానికీ మధ్యన గల సంబంధం ఏమిటో తేలవలసి ఉన్నది. ఈ అంశంపై లోతైన అధ్యయనం జరగాలి. ఈలోగా రెడ్‌బుక్ స్ఫూర్తితో రాష్ట్రంలో మొదలైన బీభత్స పాలన ఫలితంగా అటువంటి అధ్యయనాలు ఇంకా టేకాఫ్ కాలేదు. కానీ ఆలస్యమైనా అవి జరుగుతాయి. నిజానిజాలను నిగ్గుతేలుస్తాయి. భవిష్యత్తు రాజకీయాలకు పాఠాలను అందజేస్తాయి.

ఫలితాలను ప్రకటించి పది రోజులు దాటింది. అయినా రెడ్‌బుక్ బీభత్స పాలన తగ్గుముఖం పట్టలేదు. ఇళ్లపైనా, కార్యాలయాలపైనా దాడులు జరిగినా, ప్రత్యర్థులను చితక్కొట్టినా, అర్ధనగ్నంగా మార్చి కాళ్లు పట్టించుకుంటున్నా పోలీసులు ఫిర్యాదులు స్వీకరించడం లేదు. ఇకముందు కూడా రెడ్‌బుక్ రాజ్యాంగమే అమలు కానుందా అనే అనుమానాలకు సాక్షాత్తూ ఉన్నతస్థాయిలోని వారే ఊతమిస్తున్నారు. 1970వ దశకం నాటి బెంగాల్ రాజకీయ పరిణామాలను నేటి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గుర్తుకు తెస్తున్నాయి.

1972లో జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు బూటకపు ఎన్నికల పేరుతో ప్రచారంలోకి వచ్చాయి. పోలీసుల సహకారంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టారాజ్యంగా బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్ చేసుకున్నారు. కౌంటింగ్ ప్రక్రియలోనూ అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. ఓటమెరుగని జ్యోతిబసు సైతం ఓడిపోయినట్టు ప్రకటించారు. కేవలం 14 మంది మాత్రమే సీపీఎం నుంచి గెలిచినట్టు లెక్క తేల్చారు. దీంతో ఐదేళ్లపాటు ఆ పార్టీ అసెంబ్లీని బహిష్కరించింది. ఈ ఐదేళ్లలో సిద్ధార్థ శంకర్‌రే ప్రభుత్వం ప్రతిపక్షాల అణచివేతకు తెగబడని దాష్టీకం లేదు. ఇప్పటి మాదిరిగా రెడ్‌బుక్‌ను పూజించలేదు కానీ

మాయమైపోయిన 20 లక్షల ఈవీఎమ్‌ల గురించి స్పష్టమైన సమాధానం ఇప్పటివరకూ రాలేదు. 140 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల కంటే లెక్కించిన ఓట్లు ఎక్కువ సంఖ్యలో ఎందుకున్నాయనే సందేహాన్ని తీర్చే నాథుడు కనిపించడం లేదు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కూటమి ఇచ్చిన జాబితా ప్రకారం ఎన్నికల సంఘం అధికారుల బదిలీలు ఎందుకు చేసిందో అర్థం కాలేదు.

అధికార యంత్రాంగాన్ని కూటమి గుప్పెట్లోకి తీసుకోవడానికీ, తమ కంచుకోటల్లో సైతం వైసీపీ అభ్యర్థులు ఓడిపోవడానికి మధ్యన గల సంబంధం ఏమిటో తేలవలసి ఉన్నది. ఈ అంశంపై లోతైన అధ్యయనం జరగాలి. ఈలోగా రెడ్‌బుక్ స్ఫూర్తితో రాష్ట్రంలో మొదలైన బీభత్స పాలన ఫలితంగా అటువంటి అధ్యయనాలు ఇంకా టేకాఫ్ కాలేదు. కానీ ఆలస్యమైనా అవి జరుగుతాయి. నిజానిజాలను నిగ్గుతేలుస్తాయి. భవిష్యత్తు రాజకీయాలకు పాఠాలను అందజేస్తాయి. ఫలితాలను ప్రకటించి పది రోజులు దాటింది. అయినా రెడ్‌బుక్ బీభత్సపాలన తగ్గుముఖం పట్టలేదు. ఇళ్లపైనా, కార్యాలయాలపైనా దాడులు జరిగినా, ప్రత్యర్థులను చితక్కొట్టినా, అర్ధనగ్నంగా మార్చి కాళ్లు పట్టించుకుంటున్నా పోలీసులు ఫిర్యాదులు స్వీకరించడం లేదు. ఇకముందు కూడా రెడ్‌బుక్ రాజ్యాంగమే అమలు కానుందా అనే అనుమానాలకు సాక్షాత్తూ ఉన్నతస్థాయిలోని వారే ఊతమిస్తున్నారు.

ఇదే తరహా బీభత్స పాలనను ఐదేళ్లు కొనసాగించారు. పాలక పార్టీ ఫలితాన్ని అనుభవించింది. 1977లో దారుణంగా ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ బెంగాల్‌లో ఇప్పటి దాకా కోలుకోనేలేదు.

హింసాకాండతో, భయోత్పాతాలు సృష్టించడం ద్వారా ప్రత్యర్థులను కట్టడి చేయవచ్చనుకునే పాలకులు ఇటువంటి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవడం అవసరం. కానీ అటువంటి లక్షణాలైతే ఈ పది రోజుల్లో కనిపించలేదు. దేశంలోనే సీనియర్ రాజకీయవేత్తల్లో ఒకరైన చంద్రబాబుకు సుదీర్ఘమైన రాజకీయ, పాలనా అనుభవం ఉన్నది. కానీ, గడచిన రెండు మూడు రోజులుగా ఆయన అధికార యంత్రాంగంపై చేస్తున్న వ్యాఖ్యలు, చేపడుతున్న చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. అధికారుల మీద, ఉద్యోగుల మీద ఆయన రాజకీయ ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు.

పోలీస్ స్టేషన్‌లో నేరస్థుల ఫోటోలు పెట్టినట్టుగా శనివారం నాటి 'ఈనాడు' పత్రికలో ఓ పదిహేనుమంది డీఎస్పీల ఫోటోలను వేశారు. వారి వ్యక్తిత్వాన్ని హననం చేసే విధమైన రాతలు రాశారు. ఉద్యోగుల పనితీరును మదింపు చేయవలసింది ఎవరు? 'ఈనాడు'కు ఈ బాధ్యతను ఎవరు అప్పగించారు? ఇలా ప్రతిరోజూ 'ఈనాడు'లో ఓ జాబితా రావడం, దానిపై చర్యలకు పూనుకోవడం జరుగుతుందనుకోవాలా? ఈ విధంగా రాజ్యాంగ, రాజ్యాంగేతర వ్యవస్థలు హద్దులు మీరి వ్యవహారాలు నడిపితే పరిపాలన గాడి తప్పదా? ఆదిలోనే గాడి తప్పుతున్న సూచనలు కనిపించడం శుభసంకేతమైతే కాదు.

ఎన్డీఏ కూటమికి పెద్దన్నగా ఉన్న బీజేపీకి గానీ, దాని మాతృసంస్థ ఆరెస్సెస్‌కు గానీ భారత రాజ్యాంగం పట్ల అంతగా విశ్వాసం లేదన్న అభిప్రాయం ఉన్నది. ముఖ్యంగా రాజ్యాంగ పీఠికలోని 'సెక్యులర్', 'సోషలిస్టు' పదాలను తొలగించాలన్న తహతహ వారిలో ఉండవచ్చు. మూడింట రెండొంతుల మెజారిటీ కోసం బీజేపీ వెంపర్లాడింది కూడా రాజ్యాంగ సవరణ కోసమేననే వాదన కూడా ఉన్నది. బీజేపీ భావజాలానికి చంద్రబాబు సహజ మిత్రుడని భావించవలసి ఉంటుంది. ఎందుకంటే ఎన్టీఆర్ మరణం తర్వాత టీడీపీ అధికారంలోకి వచ్చిన మూడు సార్లూ చంద్రబాబు కాషాయ పార్టీ సహకారంతోనే నెగ్గుకొచ్చారు. బీజేపీ 'మ్యాజిక్' తోడవకుండా ఎన్నికల్లో గెలిచిన రికార్డు ఆయనకు లేదు.

వైఎస్ జగన్ ప్రభుత్వం కోనసీమ జిల్లాకు రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్ బాబాసాహెబ్ అంబేడ్కర్ పేరును పెట్టినప్పుడు కొన్ని శక్తులు పెద్ద ఎత్తున అల్లర్లకు పాల్పడ్డాయి. ఈ శక్తులకు తోడ్పాటును అందించిన రాజకీయ రూపాలేమిటనేది స్థానిక ప్రజలందరికీ తెలిసిన విషయమే. రాజ్యాంగ రచయిత మీద వీరికి ఉన్న వ్యతిరేకత రాజ్యాంగం మీద ఏమేరకున్నదో తెలియవలసి ఉన్నది. బీజేపీ కోరుకుంటున్నట్టుగా పీఠికలోని సెక్యులర్, సోషలిజం అనే రెండు పదాలను తొలగించినా కూడా మొత్తం రాజ్యాంగ స్వభావంలోంచి వాటి స్ఫూర్తిని తొలగించడం సాధ్యం కాదు. ఎటువంటి వివక్ష లేని స్వేచ్ఛ, సమానత్వాలకు, సమాన అవకాశాలకు రాజ్యాంగం పూచీపడుతున్నది. సమాన అవకాశాలను వినియోగించుకోగలిగే స్థాయికి వెనుకబడిన శ్రేణులను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయాలని కూడా ప్రభుత్వాలను రాజ్యాంగం ఆదేశిస్తున్నది.

ఈ శతాబ్దంలోని ఆధిపత్య రాజకీయ వ్యవస్థలకూ, మన రాజ్యాంగం స్ఫూర్తికీ మధ్యన సైద్ధాంతిక విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పుడున్న ఆధిపత్య రాజకీయపక్షాల్లో ఎక్కువ భాగం 'ట్రికిల్ డౌన్' ఆర్థిక విధానాలను అవలంబిస్తున్నవే. ఈ విధానాలను ఔదలదాల్చడంలో ఛాంపియన్ నెంబర్‌వన్ బీజేపీ, ఛాంపియన్ నెంబర్ టూ టీడీపీ. అందుకే ఇవి రెండూ సహజ మిత్రపక్షాలు. పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలు, మెగా రిచ్ వ్యక్తుల అనుకూల విధానాలను ట్రికిల్ డౌన్ ఎకనామిక్స్ ప్రోత్సహిస్తుంది. వీరు ఖర్చు చేయడం ద్వారా అంటే పెట్టుబడులు పెట్టడం ద్వారా అంతో ఇంతో బతుకుతెరువు అడుగు వర్గాలకు కూడా లభిస్తుంది. ఆ విధంగా ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.

సంపన్నులు పెట్టుబడులు పెట్టడం కోసం సహజ వనరులను వారి పరం చేయాలి. వారికి శ్రమ శక్తి చౌకగా లభించాలి. వ్యవసాయ రంగం లాభసాటిగా ఉంటే అది సాధ్యం కాదు. విద్య, వైద్య రంగాల్లో కూడా ప్రైవేట్ పెట్టుబడులకే పెద్దపీట వేయాలి. విద్య ప్రభుత్వ బాధ్యత కాదని స్వయంగా చంద్రబాబు చేసిన ప్రకటనలే మన ముందున్నాయి. ప్రైవేట్ విద్యావ్యవస్థలో నాణ్యమైన చదువు సంపన్న శ్రేణికి మాత్రమే లభిస్తుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ రకమైన ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచే పార్టీలు పేదలకోసం కొన్ని సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తాయి. కానీ, అవి సాధికారతకు బాటలు వేసే చర్యలు మాత్రం కాదు.



Elon Musk @elonmusk Subscribe
We should eliminate electronic voting machines. The risk of being hacked by humans or AI, while small, is still too high.
Robert F. Kennedy Jr @RobertKen... · 13h
Puerto Rico's primary elections just experienced hundreds of voting irregularities related to electronic voting machines, according to the Associated Press.
19:28 · 15 Jun 24 · 20.7M Views

ఈవీఎమ్‌లను నిషేధించాలి!
– ఎలాన్ మస్క్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను పూర్తిగా నిషేధించాలని వ్యాపార దిగ్గజం ఎలాన్ మస్క్ సైతం అభిప్రాయపడ్డారు. సామాజిక వేదిక 'ఎక్స్'లో ఆ మాట ఆయన నిర్ద్వంద్వంగా తేల్చేశారు. "ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను తొలగించాలి. ఎందుకంటే, మనుషులతోనో, కృత్రిమమేధ (ఏఐ) సాయంతోనో యంత్రాలను హ్యాక్ చేసే ప్రమాదం చిన్నదే అయినా, చాలా ఎక్కువ ఉంది" అని ఆయన పేర్కొన్నారు. యునైటెడ్ స్టేట్స్‌లో చేరనప్పటికీ దాని ప్రాదేశిక ప్రాంతంగా గుర్తింపు పొందిన కరేబియన్ ద్వీపం ప్యూర్టో రికోలో ఇటీవలి ప్రైమరీ ఎన్నికలు రచ్చ రేపాయి. అక్కడ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు అండగా వందలకొద్దీ అవకతవకలు జరిగినట్టు తాజా కథనం. ఈ నేపథ్యంలో మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్ష పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాబర్ట్ ఎఫ్ కెనడీ జూనియర్ (హత్యకు గురైన అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడీ సోదరుడి కుమారుడు) "తాము వేసిన ప్రతి ఓటూ లెక్కలోకి వస్తోందనీ, ఎన్నికలు హ్యాకింగ్‌కు గురి కాలేదనీ నిర్ధారించుకొనే హక్కు ప్రతి అమెరికా పౌరుడికీ ఉంది" అని పేర్కొన్నారు. దాన్ని మస్క్ పూర్తిగా సమర్థించారు. కెనడీ జూనియర్ ట్వీట్‌ను ప్రస్తావిస్తూ, ఈవీఎమ్‌ల నిషేధానికి పిలుపునిచ్చారు. మన దేశంలోనూ ఈవీఎంల అదృశ్యం సహా అనేక మాటలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు గమనార్హం.

రాజ్యాంగ లక్ష్యాలను అందుకోవడానికి ఎంపవర్‌మెంట్ ఎకనామిక్స్ అవసరమవుతాయి. వ్యక్తులను సాధికార శక్తులుగా మలచడంతో పాటు వారిలో ఆత్మగౌరవాన్ని ఉద్దీపింపజేయడానికి ఈ విధానాలు అవసరం. అయితే సమాజంలోని ఆధిపత్య వర్గాలు ఈ విధానాలను వ్యతిరేకిస్తాయి. వీటిని ప్రబోధించే రాజకీయ శక్తులను నిరోధిస్తాయి. ఏపీలో జరిగిన ఎన్నికలను ఈ నేపథ్యంలోంచి కూడా పరిశీలించాలి. ఈ విధానాల ఘర్షణను ప్రజలకు వివరించి చెప్పడం అంత సులభసాధ్యమేమీ కాదు. అనేక సామాజిక – సాంస్కృతిక సంక్లిష్టతల కారణంగా నిట్టనిలువునా వర్గ విభజన చేయడం కూడా కష్టమైన పని.

నెలకు రెండు లక్షలు సంపాదించేవాడూ, నెలకు పదివేలు సంపాదించేవాడూ కూడా మన దగ్గర మధ్యతరగతిగానే చలామణీ కావడానికి ఇష్టపడతారు. పదివేలవాడు పేదవాడిగా ఒప్పుకోడు. పేదరికం అంటే కూటికి లేకపోవడమనే అభిప్రాయం నుంచి మనం ఇంకా బయటపడలేదు. నాణ్యమైన విద్య దొరక్కపోవడం పేదరికం, సమాన అవకాశాలు లభించకపోవడం పేదరికం, హస్తిమశకాంతరం పెరిగిన ఆర్థిక వ్యత్యాసాల్లో అడుగుభాగాన నిలవడం పేదరికం, కోరుకున్న జీవన గమనాన్ని సాధించుకోలేకపోవడం పేదరికమనే స్పృహ మనకింకా రాలేదు.

వెనుకబడిన వర్గాలుగా గుర్తింపు పొందిన వారిలోని క్రీమీ లేయర్ కూడా తన సాటి సామాజిక శక్తులతో జతకూడటానికి బదులు సవర్ణ హిందూ సమాజంతో స్నేహం చేయడాన్నే గౌరవంగా భావించుకుంటారు. గ్రామాల్లో పదిహేనెకరాలున్న ఆసామి కూడా జీవన ప్రమాణాల రీత్యా పేదవాడికిందే లెక్క. కానీ, తన సామాజిక స్థానం దృష్ట్యా తనను తాను పెత్తందారుగా భావించుకునే విచిత్ర పరిస్థితి ఉన్నది. ఈ సంక్లిష్టతలను ఆధిపత్య వర్గాలు తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నాయి.

కానీ పరిపాలనా ప్రాధమ్యాల వల్ల అనుభవ పూర్వకంగా మిత్రుడెవరో శత్రువెవరో జనం తెలుసుకుంటారు. అన్ని కులాలు, మతాల్లోని ప్రజలంతా తాము పోగొట్టుకున్నదేమిటో గ్రహిస్తారు. ఈ గ్రహింపే సాధికారతను కోరుకునే ప్రజలందరినీ ఏకం చేస్తుంది. సిద్ధాంతరీత్యా, విధానాల రీత్యా చంద్రబాబు ప్రభుత్వం ప్రజా సాధికారతకు వ్యతిరేకం. కనుక సాధికారతా శక్తులు బలపడకుండా అది బలప్రయోగానికి దిగుతూనే ఉంటుంది. రెడ్‌బుక్‌తో బెదిరిస్తూనే ఉంటుంది. కానీ అణచివేతలు, భయోత్పాతాలు అంతిమ విజయాలు సాధించిన దాఖలాలు లేవు. రెడ్‌బుక్ రాజ్యాంగం చెల్లదు.

vardhelli1959@gmail.com

సమాజానికి ఎదురీదిన తొలి వైద్యురాలు



డా॥ నాగసూరి వేణుగోపాల్

ఆధునిక భారతదేశంలో పాశ్చాత్య వైద్య శాస్త్రపు పట్టా పొంది, ప్రాక్టీస్ చేసి, విజయం సాధించిన తొలి భారతీయ మహిళ కాదంబినీ బోస్ గంగూలీ. వీరు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశాల్లో మాట్లాడిన తొలి మహిళ కూడా! అమెరికన్ చరిత్రకారుడు డేవిడ్ కోఫ్ ప్రకారం... కాదంబినీ గంగూలీ చాలా ఆధునికంగా ఆలోచించిన, తొలి తరం బ్రహ్మ సమాజపు భారతీయ మహిళ.

భారతదేశానికి సంబంధించి మహిళల తొలి సంస్థ 'భాగల్పూర్ మహిళా సమితి'ని ప్రారంభించినవారిలో ఒకరైన బ్రజా కిషోర్ బసుకు కాదంబిని 1861 జూలై 18న జన్మించారు. తండ్రి ప్రోత్సాహంతో కాదంబిని ఢాకాలోని బ్రహ్మో ఈడెన్ ఫిమేల్ స్కూల్, అటు తర్వాత కలకత్తాలోని హిందూ మహిళా విద్యాలయలో చదువుకున్నారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో 1879లో విద్యార్థినులకు ప్రవేశం కల్పించగా, మరుసటి సంవత్సరం కలకత్తా విశ్వవిద్యాలయంలో మహిళా విద్యార్థులకు డిగ్రీ చదువుకు అవకాశం లభించింది. అలా భారతదేశంలో పట్టభద్రులైన తొలి ఇద్దరు మహిళల్లో ఒకరు కాదంబినీ గంగూలీ కాగా, మరొకరు చంద్రముఖీ బసు.

డిగ్రీ చదువు పూర్తి అయ్యాక 1883 జూన్ నెలలో ద్వారకానాథ్ గంగూలీతో కాదంబిని వివాహమైంది. ద్వారకానాథ్ మనదేశంలో మహిళల కోసం తొలి పత్రిక 'అబలా బంధోబ్'ను నిర్వహించిన అభ్యుదయవాది. బహుభార్యాత్వానికి, అంధ విశ్వాసాలకు, పరదా పద్ధతికి, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి. ద్వారకానాథ్ గంగూలీ తొలి భార్యను కోల్పోయిన తర్వాత, కాదంబినిని వివాహమాడారు. వారిద్దరి మధ్య 20 ఏళ్ల వయసు తేడా ఉంది. ద్వారకానాథ్ పోరాడిన తర్వాత కానీ కాదంబినికి కలకత్తా మెడికల్ కళాశాలలో ప్రవేశం లభించలేదు. దాంతో కాదంబినీ గంగూలీ భారతీయ విశ్వ విద్యాలయపు వైద్యవిద్యలో ప్రవేశించిన తొలి మహిళ అయ్యారు.

విద్యాలయాల్లో మహిళల ప్రవేశం గురించి చాలామంది వ్యతిరేకిస్తూ కూడా పోరాడారు. అలాంటి వారిలో ఆ విశ్వవిద్యాలయపు ప్రొఫెసర్ ఆర్‌సీ చంద్ర కూడా ఉన్నారు. కనుకనే కాదంబినీ గంగూలిని ప్రాక్టికల్ ఎగ్జామ్‌లో ఫెయిల్ చేయగా బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ పట్టా లభించలేదు. వివక్ష ఆ స్థాయిలో ఉండేది. నెలకు 20 రూపాయల చొప్పున ఉపకార వేతనం కాదంబినీ గంగూలికి జారీ చేసి, 1883 నుంచి ఒకేసారి పెద్ద మొత్తం ఇచ్చారు. దాంతో భర్త ప్రోత్సాహంతో 1892లో ఇంగ్లాండ్ వెళ్లి ఎడిన్‌బరో నుంచి ఎల్‌ఆర్‌సీ (లైసెన్షియేట్ ఆఫ్ రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్), గ్లాస్కో నుంచి ఎల్‌ఆర్‌సీ ఎస్ (లైసెన్షియేట్ ఆఫ్ ది రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్), ఇంకా డబ్లిన్ నుంచి జీఎఫ్‌పీఎస్ పట్టాలు పొందారు. భారతదేశం తిరిగి వచ్చిన తర్వాత కలకత్తాలోని లేడీ డఫ్రిన్ హాస్పిటల్‌లో నెలకు 300 రూపాయల జీతంతో ప్రసూతి శాస్త్రం, గైనకాలజీ విభాగాలలో సేవలందించారు.

డాక్టర్ వృత్తిలో బిజీగా ఉన్నా పిల్లలను శ్రద్ధగా పెంచారు. ఆమె కుమార్తె జ్యోతిర్మయి స్వాతంత్ర్య సమర యోధురాలు కాగా, కుమారుడు ప్రభాత్ చంద్ర జర్నలిస్టుగా తండ్రి నడిపిన 'అబలా బంధోబ్' పత్రికలో గొప్పగా రాణించారు. ఆమె సవతి కూతురు మనవడే ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు సత్యజిత్ రే!

వైజ్ఞానిక వేగుచుక్కలు



కాదంబినీ బోస్ గంగూలీ

ఆగ్నేయాసియాలోనే యూరోపియన్ వైద్యశాస్త్రాన్ని అభ్యసించి, పట్టా పొంది, ప్రాక్టీస్ చేసిన తొలి మహిళ కాదంబినీ గంగూలీ. ఇంగ్లాండ్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కాదంబిని మహిళల హక్కులకు సంబంధించి విశేషంగా పోరాడారు కనుకనే ఆనాటి సమాజం నుంచి చాలా తీవ్రమైన విమర్శలు ఎదుర్కొన్నారు. 'బంగభాషి' అనే పత్రిక 'కులట' అంటూ ఆమెను పరోక్షంగా విమర్శించే దాకా వెళ్ళింది. అయితే భర్త ద్వారకానాథ్ పోరాడి ఆ పత్రికా సంపాదకుడు మహేష్ పాల్‌ను కోర్టుకీడ్చి ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించేలా విజయం సాధించారు.

అరవై రెండేళ్ల వయసులో 1923 అక్టోబర్ 3వ తేదీన కన్నుమూసిన కాదంబినీ గంగూలీ నేటికీ భారతీయ మహిళా లోకానికే కాదు, అందరికీ ప్రాతఃస్మరణీయులు. కనుకనే ఇటీవల అంటే 2020లో 'స్టార్ జల్సా'లో వచ్చిన 'ప్రోతోమా కాదంబిని' అనే బెంగాలీ టెలివిజన్ సీరియల్; జీ బంగ్లాలో 'కాదంబిని' అనే బెంగాలీ సిరీస్ చాలా ప్రజాదరణ పొందాయి.

వ్యాసకర్త ఆకాశవాణి విశ్రాంత అధికారి
9440732392

భూ సంరక్షణే మార్గం

నేడు ఎడారీకరణ, భూమి క్షీణత, కరవులు అత్యంత ప్రధానమైన పర్యావరణ సవాళ్లు అని చెప్పవచ్చు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం భూభాగంలో 40 శాతం వరకు ఇప్పటికే క్షీణించినట్లు సర్వేలు చెబుతున్నాయి. ఒక ప్రాంతంలోని ఎడారీకరణ, కరవు బలవంతపు వలసలకు దారితీస్తాయి. వీటి వలన ప్రతి సంవత్సరం పది లక్షల ప్రజలు స్థానభ్రంశం చెందే ప్రమాదం ఉందని నిపుణుల హెచ్చరిక. భూమి మానవుని సామాజిక, ఆర్థిక కార్యకలాపాలకు అత్యంత ఆధారభూతమైనది. ప్రస్తుతం అభివృద్ధి పేరుతో జరుగుతున్న మానవ కార్యకలాపాలు సహజ వనరుల విధ్వంసానికి కారణమవుతున్నాయి. తద్వారా జరిగే పర్యావరణ మార్పుల వల్ల భూమి ఎడారిగా రూపాంతరం చెంది కరవుకు దారి తీస్తోంది. దీని పట్ల ప్రజలకు అవగాహన కలిగించి, వారి వైఖరిలో మార్పు తీసుకురావడానికి 1995వ సంవత్సరం ఐక్యరాజ్యసమితి ఎడారీకరణ, కరవుపై పోరాట దినోత్సవానికి శ్రీకారం చుట్టింది. ఈ సంవత్సరం 'యునైట్ ఫర్ లాండ్, అవర్ లెగసీ, అవర్ ఫ్యూచర్' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఎడారీకరణ, భూ క్షీణతలకు గల కారణాలను పరిశీలిస్తే... మానవ జనిత కారణాలైన జనాభా విస్ఫోటం, అశాస్త్రీయ వ్యవసాయ కార్యక్రమాలు, పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, గనుల తవ్వకం, అటవీ నిర్మూలన వంటివాటితో నేలపై ఒత్తిడి పెరుగుతోంది. అదేవిధంగా ప్రకృతి విపత్తులైన కరవులు, వరదలతో నేల నిస్సారంగా మారి ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇది అంతిమంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, పర్యావరణ సమస్యలకు దారి తీస్తోంది.

ఈ నేపథ్యంలో సమర్థమైన భూ నిర్వహణకు మెరుగైన ప్రణాళికలు రూపొందించి అమలు పరచాలి. వ్యవసాయ భూమి గట్లపై చెట్లను నాటి నేల కోతను అరికట్టాలి. విరివిగా ఖాళీ భూముల్లో మొక్కలు నాటి వాతావరణ మార్పులను అరికట్టాలి. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పర్యావరణ హిత చర్యలు చేపట్టి భూ క్షీణతకు అడ్డుకట్ట వేయాలి. రసాయన ఎరువుల స్థానంలో జీవ ఎరువులను వినియోగించాలి. పంటల మార్పిడి విధానాలను పాటించాలి. ఉపగ్రహ సేవల ద్వారా శాస్త్రీయ భూమి నిర్వహణ చర్యలు చేపట్టాలి. నిరుపయోగమైన భూములనే పరిశ్రమలకు కేటాయించాలి. అప్పుడే భూమి మానవాళికి రక్షణగా నిలుస్తుంది.

– సంపతి రమేష్ మహారాజ్, జన విజ్ఞాన వేదిక తెలంగాణ కార్యదర్శి
(రేపు 'ప్రపంచ ఎడారీకరణ, కరవులపై పోరాట దినోత్సవం')

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

డబ్బుల కోసం తల్లిదండ్రుల హత్య

- నిద్రిస్తుండగా గొంతు నులిమి చంపిన కుమారుడు
- ఆపై మృతదేహాలపై పెట్రోల్ పోసి తగలబెట్టిన వైనం
- నిందితుడి అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు


కిష్టయ్య


నర్సమ్మ

నర్సాపూర్: డబ్బుల కోసం తల్లిదండ్రులను హత్య చేశాడో కిరాతకుడు. వారు నిద్రిస్తున్న సమయంలో గొంతునులిమి చంపి.. అనంతరం మృతదేహాలను పెట్రోల్‌పోసి తగుల బెట్టాడు. ఈ సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్‌లో చోటుచేసుకుంది. తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సాదుల్లానగర్‌కు చెందిన చాకలి కిష్టయ్య (75), నర్సమ్మ (70) దంపతులు. గ్రామంలో ఉన్న భూమిని అమ్మగా వచ్చిన డబ్బును పిల్లలకు సమానంగా ఇచ్చారు. తన వాటా కింద వచ్చిన రూ.4 లక్షలను చిన్న కుమారుడు లక్ష్మణ్ ఫైనాన్స్‌లో కారు రుణం కోసం చెల్లించాడు. అయినా రుణం తీరలేదు. ఫైనాన్స్ వాయిదాలు చెల్లించేందుకు అతను పలు మార్లు తల్లిదండ్రులను డబ్బు కావాలని ఒత్తిడి చేయగా.. కొంత డబ్బు ఇచ్చారు. ఈ క్రమంలో గత నెలలో మళ్లీ డబ్బుల కోసం ఒత్తిడి చేయగా తల్లిదండ్రులు నిరాకరించారు. దీంతో ఎలాగైనా వారిని హతమార్చి వారి వద్ద ఉన్న బంగారు నగలు తీసుకోవాలన్న దురాశతో హత్యకు పథకం రచించాడు. గుమ్మడిదల మండలం బొంతపల్లిలో నివాసం ఉంటున్న లక్ష్మణ్.. గత నెల 17న సాదుల్లానగర్‌కు వెళ్లి తల్లిదండ్రులను మరుసటి రోజు తనతో పాటు కారులో తాను నివాసం ఉంటున్న బొంతపల్లికి తీసుకెళ్లాడు. మర్నాడు డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను మరోసారి అడిగినా వారు నిరాకరించడంతో కోపంతో లక్ష్మణ్ అదేరోజు రాత్రి నిద్రిస్తున్న తల్లిదండ్రులను గొంతు నులిమి చంపాడు. తల్లి వద్ద ఉన్న 3 తులాల నగలు తీసుకున్నాడు. అనంతరం మృతదేహాలను కారులో తీసుకుని నర్సాపూర్ చెరువు వద్దకు తెచ్చి శవాలపై పెట్రోల్ పోసి తగలపెట్టి వెళ్లిపోయాడు.

వాట్సాప్ గ్రూపుల్లో పోలీసుల ప్రచారం: గుర్తు తెలియని జంట శవాలు దొరికిన విషయాన్ని వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా తమ సిబ్బంది ప్రచారం చేశారని డీఎస్పీ వెంకట్‌రెడ్డి చెప్పారు. రెండు శవాలు దొరికిన విషయం సాదుల్లానగర్ గ్రామస్తులకు తెలియడంతో వారు అనుమానంతో లక్ష్మణ్‌ను నిలదీయగా అసలు విషయం బయటకు వచ్చిందని డీఎస్పీ వివరించారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ప్రియుడి మోజులో భర్తను చంపించింది

- వీడిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి హత్య మిస్టరీ
- భార్య, ప్రియుడు, మరో ఇద్దరు నిందితుల అరెస్టు
- రూ. 6 లక్షల సుపారీకి ఒప్పందం
- వివరాలు వెల్లడించిన ఉట్నూర్ డీఎస్పీ


భర్త జాదవ్ గజేందర్, కుమారుడు నిరంజన్‌తో విజయలక్ష్మి (ఫైల్)


వైరల్ అవుతున్న ప్రియుడితో విజయలక్ష్మి ఫొటో

నార్నూర్: ప్రియుడిపై మోజులో ఓ మహిళ భర్తను కిరాతకంగా హత్య చేయించింది. పథకం ప్రకారం ఆమె తన ప్రియుడు, మరో ఇద్దరితో కలిసి భర్తను దారుణంగా కొట్టి చంపించింది. తర్వాత తనకేమీ తెలియనట్లు భర్తను ఎవరో చంపారని నమ్మించే ప్రయత్నం చేసింది. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం అర్జునికొలాంగూడ గ్రామ శివారులో జరిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజేందర్ (40) హత్య కేసు మిస్టరీని 24 గంటల్లో ఛేదించారు. మృతుని భార్య విజయలక్ష్మి, ఆమె ప్రియుడు రాథోడ్ మహేశ్, మరో ఇద్దరు నిందితులను పోలీసులు శనివారం రిమాండ్‌కు తరలించారు. ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, నార్నూర్ సీఐ రహీంపాషా శనివారం డీఎస్పీ కార్యాలయంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. నార్నూర్ మండలం నాగల్‌కొండ గ్రామానికి చెందిన గజేందర్ జైనథ్ మండలం మేడిగూడ కే జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో తెలుగు పండిట్‌గా పని చేస్తున్నాడు. ఈయనకు గాదిగూడ మండలం ఖాండోరాంపూర్ గ్రామానికి చెందిన విజయలక్ష్మితో 2017లో వివాహమైంది. వీరికి ఓ కుమారుడు (7) ఉన్నాడు. విజయలక్ష్మి నిజామాబాద్‌లో డిగ్రీ చదువుతున్న రోజుల్లో నార్నూర్ మండలం తాడిహత్నూర్ గ్రామానికి చెందిన రాథోడ్ మహేశ్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. గజేందర్ స్వల్పంగా దివ్యాంగుడు కావడంతో ఇష్టపడని ఆమె.. మహేశ్‌తో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలియడంతో పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించి ఆమెకు నచ్చజెప్పారు. క్షమాపణ చెప్పి ఇక నుంచి ప్రియుడికి దూరంగా ఉంటానని నమ్మించింది. కానీ ఆమె మారకుండా ప్రియుడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ వచ్చింది. ఆదిలాబాద్‌లో ఉంటూ విధులకు వెళుతున్న గజేందర్ సొంత మండలానికి బదిలీ చేయించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. వేసవి సెలవులు కావడంతో భార్య, కుమారుడితో స్వగ్రామం నాగల్‌కొండలోనే ఉంటున్నారు. ఈ క్రమంలో ఇక్కడే ఉంటే సంబంధం కొనసాగించడం కష్టమని భావించి మహేశ్‌తో కలిసి గజేందర్‌ను చంపాలని విజయలక్ష్మి పథకం పన్నింది.

సుపారీ ఇస్తామని..

బేల గ్రామానికి చెందిన బండే సుశీల్, ఉర్వేత కృష్ణలతో కలిసి చెరో రూ.3 లక్షలు సుపారీ ఇస్తామని గజేందర్ హత్యకు విజయలక్ష్మి, మహేశ్ ఒప్పందం చేసుకున్నారు. ఈ నెల 11న విజయలక్ష్మి మహేశ్‌కు ఫోన్ చేసి భర్త హత్యకు ప్రణాళిక రచించింది. 12న పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో స్వగ్రామం నుంచి గజేందర్ ఉదయం 7.30 గంటలకు స్కూల్‌కు బయల్దేరాడు. ఈ విషయాన్ని విజయలక్ష్మి మహేశ్‌కు ఫోన్ చేసి చెప్పింది. పథకం ప్రకారం అర్జునికొలాంగూడ గ్రామ శివారు వద్ద ముగ్గురూ కాపు కాశారు. గజేందర్‌ను మొదట వెనుక నుంచి బైక్‌తో ఢీకొట్టడంతో అతను కింద పడిపోయాడు. అతడిని కొద్ది దూరం లాక్కెళ్లి బండలతో తల, ఇతర శరీర భాగాలపై కొట్టి హత్య చేశారు. ఈ విషయం ప్రియుడి ద్వారా తెలుసుకున్న విజయలక్ష్మి ఉదయం గజేందర్ బీపీ మందులు వేసుకోలేదని, ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తుందని ఇంట్లో చెప్పి తన బావ కొడుకు అంకిత్‌ను వెంటబెట్టుకుని హుటాహుటిన ద్విచక్ర వాహనంపై హత్య జరిగిన స్థలానికి వెళ్లింది. మహేశ్, మిగతా ఇద్దరు నిందితులు అక్కడే ఉండడం చూసి వెళ్లిపోవాలని సైగ చేయడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం తన మామకు ఫోన్ చేసి భర్తను ఎవరో చంపేశారని సమాచారం ఇచ్చింది. మృతుడి తండ్రి జాదవ్ భిక్కు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు హత్య కేసును 24 గంటల్లో ఛేదించారు. విజయలక్ష్మి, మహేశ్, సుశీల్, కృష్ణలను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

సంబంధానికి అడ్డొస్తున్నాడని..

- కొడుకు గొంతు నులిమి హత్య చేసిన తల్లి


నిందితులు

పటాన్‌చెరు టౌన్: వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని కన్నకొడుకునే హత్య చేసిందో తల్లి. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. డీఎస్పీ రవీందర్ రెడ్డి, పటాన్‌చెరు సీఐ ప్రవీణ్‌రెడ్డి కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా పుల్కంపేటకు చెందిన స్వాతి కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చింది. గతేడాది అక్టోబర్‌లో భర్త కుమార్ మృతి చెందాడు. వీరికి విష్ణువర్ధన్ (8)అనే కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో స్వాతి ఆరు నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు చెందిన అనిల్‌తో కలసి ఉంటోంది. మూడు నెలల నుంచి వీరు పాత రామచంద్రపురంలో నివాసం ఉంటున్నారు. అయితే తల్లి వ్యవహార శైలిపై కొడుకు నిలదీసేవాడు. ఈ క్రమంలో 10వ తేదీన తల్లీకొడుకుల మధ్య గొడవ జరిగింది. దీంతో కొడుకు తమకు అడ్డుగా ఉన్నాడని కోపం పెంచుకున్న స్వాతి తాగిన మైకంలో కొడుకు గొంతు నులిమి హత్య చేసింది. అనిల్‌కు తన కుమారుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని నమ్మబలికింది. ఇద్దరూ కలసి మృతదేహాన్ని అదేరోజు రాత్రి పటాన్‌చెరు మండలం ముత్తంగి సర్వీస్ రహదారి పక్కన పడేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. మృతుడు పాత రామచంద్రపురానికి చెందిన బాలుడని తేలడంతో పోలీసులు స్వాతి ఇంటికి వెళ్లి చూడగా ఇంటికి తాళం వేసి ఉంది. పోలీసుల భయంతో స్వాతి, అనిల్ శుక్రవారం రాత్రి వారు ఉంటున్న గదిని ఖాళీ చేసేందుకు రాగా పటాన్‌చెరు పోలీసులు అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించారు. దీంతో కొడుకును తానే హత్య చేసినట్లు విచారణలో స్వాతి ఒప్పుకోవడంతో నిందితులు ఇద్దరినీ అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు.

చిన్నపొర్ల ఘటనలో ఐదుగురి అరెస్టు

నారాయణపేట/మక్తల్: ఊట్కూరు మండలం చిన్నపొర్లలో జరిగిన భూతగాదా ఘటనలో ఓ వ్యక్తిని కొట్టి చంపిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ వెల్లడించారు. శనివారం ఊట్కూర్‌లో ఎస్పీ మీడియాతో మాట్లాడారు. 'ఈ నెల 13 చిన్నపొర్ల గ్రామ శివారులోని పొలంలో పెద్దసవారప్ప, చిన్న సవారప్ప, సంజీవ్ వెళ్లి భూమిని దున్నుతున్న సమయంలో దాయాదులు చిన్న వెంకటప్ప, గువ్వలి సంజీవ్, ఆటో సంజీవ్, వెంకటప్ప నట్బాల్, గుడ్డిశప్ప, గువ్వలి శ్రీను, గువ్వలి కిష్టప్పతో పాటు మరికొందరు అక్కడికి వెళ్లి పొలంలోకి అక్రమంగా చొరబడ్డారు. 2 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో భూమిని దున్నవద్దని ట్రాక్టర్‌కు అడ్డుగా ఉన్నారు. వారి మధ్య మాటామాటా పెరగడంతో కర్రలు, రాళ్లతో దాడి చేయడంతో సంజీవ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనతో పాటు పెద్ద సవారప్ప, చిన్నసవారప్ప, కవితకు కూడా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన సంజీవ్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దాడికి పాల్పడిన చిన్న వెంకటప్ప, గువ్వలి సంజీవ్, ఆటో సంజీవ్, వెంకటప్ప, గుడ్డిశప్ప, గువ్వలి శ్రీను, గువ్వలి కిష్టప్పపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. వీరిలో చిన్న వెంకటప్పకు తీవ్రంగా గాయాలు కావడంతో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆటో సంజీవ్ పరారీలో ఉన్నాడు'అని తెలిపారు. గువ్వలి సంజీవ్, వెంకటప్ప, గుడ్డిశప్ప, గువ్వలి శ్రీను, గువ్వలి కిష్టప్పలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఊట్కూర్ ఎస్ఐ శ్రీనివాసులును సస్పెండ్ చేసినట్లు చెప్పారు.

భార్య, అత్తామామల దాడిలో వ్యక్తి మృతి

- కామారెడ్డి జిల్లాలో ఘటన

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): పొలం విషయంలో భార్యతో పాటు అత్తమామలు దాడి చేయడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం సాతెల్లి గ్రామంలో శనివారం ఈ ఘటన జరిగింది. సాతెల్లికి చెందిన కుర్మ దుర్గయ్య (35)కు అదే గ్రామానికి చెందిన లక్ష్మితో 15 సంవత్సరాల క్రితం వివాహమైంది. కొన్నేళ్లుగా భార్యాభర్తల మధ్య తీవ్రమైన గొడవలు జరగడంతో పెద్ద మనుషుల పంచాయితీలో ఇరువురికి విడాకుల ఒప్పందం కుదిరింది. లక్ష్మికి కొంత పొలం ఇవ్వాలని పెద్ద మనుషులు సూచించడంతో దుర్గయ్య అంగీకరించాడు. అయితే విడాకుల కాగితాలపై లక్ష్మి సంతకాలు చేయకపోవడంతో దుర్గయ్య పొలం ఇవ్వడానికి నిరాకరించినట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం దుర్గయ్య తన పొలంలో పనులు చేసుకుంటుండగా భార్య లక్ష్మి, ఆమె తండ్రి సాయిలు, తల్లి తులశవ్వలు వచ్చి పొలంలో వరి నారు వేస్తుండడంతో దుర్గయ్య వారిని ప్రశ్నించాడు. దీంతో ఆగ్రహం చెందిన లక్ష్మి, సాయిలు, తులశవ్వలు దుర్గయ్యపై పార, కొంకులతో దాడి చేయడంతో దుర్గయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం దుర్గయ్యను అత్తామామలు అతని ఇంట్లో పడేసి బయటకు వెళ్తుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి దుర్గయ్యను అంబులెన్సులో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు కామారెడ్డి ఆస్పత్రికి రిఫర్ చేశారు. కామారెడ్డి ఆస్పత్రికి తరలించేలోగా దుర్గయ్య మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

- ఇటీవల అనారోగ్యానికి గురైన ఎమ్మెల్సీ తాత మధును తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. హైదరాబాద్‌లోని మధు నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తాత మధును పరామర్శించిన వారిలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, బీఆర్ఎస్ఎల్పీ సెక్రెటరీ రమేశ్‌రెడ్డి ఉన్నారు.

కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, తెలంగాణ, వరంగల్
అటోనగర్ రోడ్, వరంగల్ - 506 002. ఫోన్ నం. 0870-2454555,
ఇ-మెయిల్ ఐడి : knruhswgl15@gmail.com

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

No. 02/KNRUHS/TG/2024 తేది : 15.06.2024

కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, తెలంగాణ, వరంగల్ యొక్క కార్యకలాపాల డిజిటలైజేషన్ పని కోసం 15.06.2024 నుండి 25.06.2024 వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా ఇ-టెండర్లు కోరబడుచున్నవి. ఇ-టెండర్ పూర్తి వివరాలను వెబ్‌సైట్ : tender.telangana.gov.in లో చూడవచ్చును.

సం/- రిజిస్ట్రార్, KNRUHS, TG, వరంగల్

DIPR Ro No. 762-PP/CL/Advt/1/2024-25, Dt. 15.06.2024

తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్
5వ అంతస్తు సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాద్ - 500004

బహిరంగ ప్రకటన

హైదరాబాద్, కల్యాణ్‌నగర్‌లోని విద్యుత్తు నియంత్రణ భవనం వద్ద ఇంటిగ్రేటెడ్ ఆడియో మరియు వీడియో ఎక్విప్‌మెంట్ సరఫరా, స్థాపన మరియు పనిచేయించుట కోసం ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ లేదా వారి అధీకృత డీలర్ల నుండి TGERC సీల్డ్ కొటేషన్లు కోరుతోంది. వివరాలకు దర్శించండి వెబ్‌సైట్: **www.tserc.gov.in.** టెండర్ల దాఖలుకు గడువు తేది: 22.06.2024 మ.12:00 గం.లోగా.

సం/- కమిషన్ సెక్రటరీ

DIPR RO No.743-PP/CL/Advt/1/2024-25, Dt: 15.06.2024

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, బొల్లారం (సంగారెడ్డి జిల్లా)

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఇ-ప్రొక్యూర్‌మెంట్ NIT No: E1/01/2024 to E1/10/2024

మొత్తం పనుల సంఖ్య : MGF 2023-24 (10 నంబర్లు) 1వ పిలుపు. బిడ్ దాఖలు ప్రారంభ తేది మరియు సమయం : 18.06.2024న ఉ. 11.00 గం. బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం : 25.06.2024న ఉ. 11.00 గం. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ tender.telangana.gov.in లో చూడవచ్చును. AE, బొల్లారం మున్సిపాలిటీ, ఫోన్ నం. : 7569034801.

సం/- మున్సిపల్ కమిషనర్, బొల్లారం మున్సిపాలిటీ

DIPR Ro No.747-PP/CL/Advt/1/2024-25, Dt. 15.06.2024

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ

సంక్షిప్త టెండరు ప్రకటన

Rc.No. 1483/2024/S1 తేది : 14-06-2024

దిగువ పనుల కొరకు ఇ-టెండరు ప్లాట్‌ఫారంపై సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. 1) పనిపేరు: హైదరాబాద్, KBR నేషనల్ పార్క్‌లో సుమారు వాచర్స్ (8 నం.లు) మరియు స్వీపర్స్ (4 నం.లు) ఏర్పాటు. 2) టెండరుకు ఉంచిన పని అంచనా కాంట్రాక్టు విలువ : రూ.30,68,208/-. 3) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 18-06-2024. 4) బిడ్ల స్వీకరణకు ఆఖరి తేది, సమయం : 25.06.2024 మ. 1.00 గం. 5) సాంకేతిక / ఆర్థిక బిడ్ తెరుచుట : 25.06.2024 మ. 3.00 గం. 6) టెండర్ల తెరుచుట : 25.06.2024 సా. 4.00 గం. 7) సంప్రదించుట కొరకు చిరునామా : జిల్లా అటవీ అధికారి, హైదరాబాద్, 3వ అంతస్తు, అరణ్య భవన్, సైఫాబాద్, హైదరాబాద్, పిన్ : 500 004.

సం/- జిల్లా అటవీ అధికారి, హైదరాబాద్

DIPR RO No.749-PP/CL/Advt/1/2024-25, Dt: 15.06.2024

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (ఎల్ఎ) శాఖ
ఫారం - సి
ప్రకటన
(చట్టంలోని సెక్షన్ 11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు గలదు)
(రూల్ 6/12 చూడండి)

గెజిట్ నెం.జిహెచ్ఎంసి-121 తేది: 27-05-2024
నెం.ఎ/200/ఎస్ఆర్‌డిపి/2023 తేది: 25-05-2024

తెలంగాణ ప్రభుత్వము / స్పెషల్ కలెక్టర్ (ఎల్ఎ) మరియు కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్ వారు హైదరాబాద్ జిల్లా, సైదాబాద్ మండలం & గ్రామములో ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా ఎస్ఆర్‌డిపి క్రింద సంతోష్‌నగర్ జంక్షన్ నుండి సైదాబాద్ ఎసిపి కార్యాలయం మీదుగా మాదన్నపేట శ్మశానవాటిక వరకు ప్రతిపాదిత 100'0" అడుగుల వెడల్పు రోడ్డు కోసం మొత్తం **440.50** చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవసరమై ఉందని భావిస్తున్నారు.

కావున హైదరాబాద్ జిల్లా, సైదాబాద్ మండలం & గ్రామంలో సుమారు **440.50** చ.గ.ల ప్రామాణిక కొలతలు గల భూమి కొద్దిగా ఎక్కువ లేదా తక్కువగా పైన తెల్పిన పనుల ప్రాజెక్టు కొరకు ప్రతిపాదించబడినది. సేకరణ కొరకు ప్రతిపాదించిన దాని యొక్క వివరణాత్మక వివరణ ఈ దిగువ విధంగా ఉన్నది.

క్రమ సంఖ్య	అవరణలు నెం.	సర్వే నెం.	భూమి రకం	అవసరం ప్రకారం చ.గ లలో సేకరణ క్రింద ఉన్న విస్తీర్ణం	ఆసక్తి గల వ్యక్తి పేరు	నిర్మాణాలు				చెట్లు		కట్టడాలు	
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	16-1-490	-	-	440.50	హనుమాన్ దేవాలయం	స్టేజ్ ప్రకారం				-	-	-	-
	మొత్తం			440.50									

భూసేకరణ, పునరావాస, రీసెటిల్‌మెంట్ (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21 ఆఫ్ 2017)లో సముచిత పరిహారం, పారదర్శకత కొరకు హక్కు ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరావాస, రీసెటిల్‌మెంట్ చట్టం 2013 (కేంద్ర చట్టం 30/ 2013)లో సముచిత పరిహారం మరియు పారదర్శకత కొరకు హక్కు యొక్క సెక్షన్ -11(1)లో నిబంధనల క్రింద సంబంధితులందరికీ ఈ ప్రకటన చేయబడినది.

భూమి షెడ్యూల్ స్పెషల్ కలెక్టర్ (భూ.సే) మరియు కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్ కార్యాలయంలో ఏ పని రోజునైనా పనివేళల్లో పరిశీలించుకోవచ్చును. తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్-కం-సముచిత ప్రభుత్వం వారు సదరు చట్టంలోని సెక్షన్-12లో తెలిపిన మరియు నిర్దేశించిన విధంగా తమ పని తను విధంగా నిర్వహించుటకు అవసరమైన అన్ని ఇతర చర్యలను చేయుటకు, భూమిలోనికి ప్రవేశించి భూమి సర్వే చేయుటకు, ఏ భూమి ఎత్తుపల్లాలను తీసుకొనుటకు, సబ్ సాయిల్ త్రవ్వుటకు లేదా బోర్ వేయుటకు అధీకృత అధికారి అనగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ, జిహెచ్ఎంసి, హైదరాబాద్ మరియు ఇతర సర్వే సిబ్బందికి అందుమూలంగా అధికారమిస్తున్నారు.

చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద స్పెషల్ కలెక్టర్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి ఏ వ్యక్తి కూడా అట్టి భూమి యొక్క ఏదేని లావాదేవీలు లేదా లావాదేవీలకు కారణమయ్యే దేనిని అంటే అమ్మకం/ కొనుగోలు వగైరాలు చేయరాదు లేదా అట్టి భూములపై ఎటువంటి శాశ్వత రుణభారాలు కల్పించరాదు.

పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారానికి అభ్యంతరాలు / ప్రాధాన్యమయ్యే వ్యక్తుల నుండి క్లెయింలు, సేకరణ కోసం అభ్యంతరాలు ఏమైనా ఉంటే భూమిలో ఆసక్తి గల వ్యక్తులు చట్టంలోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి 60 (అరవై రోజులు) లోగా స్పెషల్ కలెక్టర్ / అధీకృత అధికారి వారి సమక్షంలో దాఖలు చేయవచ్చును.

సం/- స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, ఎల్ఎ, జిహెచ్ఎంసి, హైదరాబాద్

సం/- స్పెషల్ కలెక్టర్ (ఎల్ఎ) & కమిషనర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్

DIPR Ro.No.45/LA-PP/Agency/advt-1/2024-25

SECUNDERABAD CANTONMENT BOARD
Sardar Patel Road, Court Compound, Secunderabad-500 003

PUBLIC NOTICE

This is for the information of the general public that the following transferees have applied for transfer of property as mentioned against their names. Their requests have been processed and the names of the transferees are to be recorded in the tax register as maintained by this office, as per Section 81 of the Cantonments Act., 2006.

Sr. No.	Name of the existing owner as per the tax records. Shri/Smt.	Name of the Transferee. Shri / Smt.	Locality	Sale Deed Doc.No. & Date
1	SHRI T VISHWANATHAN	SHRI T GURUNATH S/o T VISHWANATHAN	PNO 97/GF TRIMURTHY WEAKER SECTION-I MAHENDRA HILLS	PARTITION DEED NO 101/2024 DT 24/12/2024 DEATH CERTIFICATE OF T VISHWANATHAN
2	SHRI JAGJIT SINGH	SHRI A VENKATESHWAR S/o LATE DATTATREYA SARMA	PNO 27-A/GF/FF PAO ADC.EC.CHS KARKHANA	SALE DEED NO 2111/2023 DT 01/12/2023 (LINK DOCUMENT)
3	K SUDHAKAR REDDY	SHRI KANDUKURI RAJESH S/o KANDUKURI NARENDAR CHARY	FNO G-2 SAI SAI HOMES BOWENPALLY	SALE DEED NO 34/2024 DT 06/01/2024 (LINK DOCUMENT)
4	SMT C LAKSHMI	SMT LELLAPALLI MARY MERCY SARADA W/o LELLAPALLI ASEERVADAM	PNO 6/FF/BLK- A ARCHANA ENCLAVE EAST MARREDPALLY	SALE DEED NO 497/2023 DT 09/03/2023 (LINK DOCUMENT)
5	1.KAILASH CHANDER MAHESHWARI 2.MALADEVI	1.SMT Y VISALA W/o Y VENUGOPAL 2.SHRI Y VENUGOPAL S/o LATE Y MUKUNDA RAO	PNO 9/FNO 101/FF PRIYA C H S KAKAGUDA	SALE DEED NO 877/2005 DT 25/05/2005 (LINK DOCUMENT)
6	1.SHRI NARSIMHA CHARY 2.SHRI VENKATESH 3.SHRI RAMESH	1.SHRI RAMESH GOLKONDA S/o LATE VEERACHARY G 2.SMT GOLKONDA SANDHYA RANI W/o RAMESH GOLKONDA	PNO 8/GF RASOOLPURA BHEL COLONY	SALE DEED NO 1054/2023 DT 08/05/2023 (LINK DOCUMENT)
7	SHRI SHAYAMASUNDER	SMT VAYUVEGULA ARUNA W/o A VENKATA SATEESH KUMAR	FNO A-2/9/TF STATE BANK COLONY MARREDPALLY	PARTITION DEED NO 2022/2023 DT 14/11/2023 (LINK DOCUMENT)
8	SHRI SHAYAMASUNDER	SMT VAYUVEGULA APARNA W/o A SHIVA KUMAR	FNO A-2/6/SF STATE BANK COLONY MARREDPALLY	PARTITION DEED NO 2022/2023 DT 14/11/2023 (LINK DOCUMENT)
9	SMT N PREMALATHA	SMT SOMANABOINA SUMALATHA S/o S SRIKANTH	FNO G-3 SAI SRI HOMES BOWENPALLY	SALE DEED NO 1470/2023 DT 09/08/2023 (LINK DOCUMENT)
10	SHRI K SUDHAKAR	1.SMT ABHA KUMARI W/o AJIT KUMAR SINGH 2.SHRI AJIT KUMAR SINGH S/o SURESH CHANDRA SINGH	PNO 4/1/GF RUKMINI DEVI COLONY MARREDAPLLY	SALE DEED NO 950/2024 DT 31/05/2024 (LINK DOCUMENT)
11	SMT K LAXMI KUMARI	SHRI DR VINOD KUMAR YADAV S/o RAM BALI YADAV	FNO 134/SF PICKE CASTLES RAM NAGAR PICKET	SALE DEED NO 732/2023, DT 26/04/2023 (LINK DOCUMENT)
12	SHRI KRUPESH	1.SMT KALERU SHIVANI W/o KALERU AMAR 2.SHRI MAYANK KALERU S/o KALERU AMAR	PNO 12/NE SHOBANA CO-OP HS MARREDPALLY	SALE DEED NO 448/2024 DT 07/03/2024 (LINK DOCUMENT)
13	SMT CHOODAMANI	SMT BHARGAVI SAKETH D/o VENKATRAMAN SRINIVASAN	FNO B-202/SF ICRISAT COLONY HASMATHPET	RELEASE DEED NO 1386/2019 DT 12/07/2019 DEATH CERTIFICATE OF CHOODAMANI, SUCCESSION CERTIFICATE
14	SHRI DUPALLY SHANTAIAH	SHRI SATKURI GOPINATH S/o LATE SATKURI BABU RAO	FNO G-3/GF SAI DWARAKAMAI APRTS BOWENPALLY	SALE DEED NO 1197/2021 DT 01/07/2021 (LINK DOCUMENT)
15	SHRI BATTU SAIDA REDDY	SHRI G MAHENDER KUMAR S/o GISULAL	HNO 2-4-68/A KUMMERAGUTTA CHANDULALA BOWLI	SALE DEED NO 1340/2021 DT 19/07/2021 (LINK DOCUMENT)
16	SHRI BATTU SAIDA REDDY		HNO 2-4-68/A/FF KUMMERA GUTTA CHANDULALA BOWLI	
17	SHRI BATTU SAIDA REDDY		HNO 2-4-68/A/SF KUMMERA GUTTA CHANDULALA BOWLI	
18	SHRI D SATYANANDA RAO	SMT KONETI LATHA W/o KONETI PRASAD	PNO 7/F-201/FF L.I.C COLONY BOOSAREDDYGUDA	SALE DEED NO 644/2024 DT 10/04/2024 (LINK DOCUMENT)
19	SHRI RAMNUJAM MOHAN	SMT TRIKONA NAGAMANI W/o T KESHAVA RAO	FNO F-7, HNO 1-9-19 TO 28 AHALYA APRTS BOWENPALLY	SALE DEED NO 815/2024 DT 09/05/2024 (LINK DOCUMENT)

Any person having any objection to the above transfer/mutation in the name of the transferee in tax records of this office are required to inform this office in writing within (21) twenty one days of publication of this notice. If no objection is received within this stipulated time, this office will take necessary decision to enter the name of transferee in the tax register of this office .

No. SCB/Tax branch/1114, Office of the Cantonment Board,
Court House Compound, S.P. Road, Secunderabad - 500 003.
Date : 15-06-2024

Sd/-
Chief Executive Officer,
Secunderabad Cantonment Board.

Pharmaceuticals & Medical Devices Bureau of India (PMBI)
(Set up under the Department of Pharmaceuticals, Govt. of India)
B-500, Tower – B, 5th Floor, World Trade Center, Nauroji Nagar, New Delhi – 110029
Telephone: 011-49431800 | Website: janaushadhi.gov.in

VACANCY CIRCULAR

Advt. No. 03 / 2024

Pharmaceuticals & Medical Devices Bureau of India (PMBI) is the implementing agency for **Pradhan Mantri Bhartiya Janaushadhi Pariyojana of Department of Pharmaceuticals, Ministry of Chemicals & Fertilizers, Government of India.** PMBI invites applications from eligible candidates for the following posts on contractual basis.

S. No.	Name of Posts	No. of Vacancy	Department	Place of Posting
1.	Assistant Manager	6	Sales & Marketing	All India
2.	Senior Marketing Officer	12	Sales & Marketing	All India
3.	Executive	4	Procurement	Delhi & NCR
4.	Senior Executive	3	Procurement	Delhi & NCR
5.	Executive	2	Procurement	Delhi & NCR
6.	Senior Executive	3	Quality	All India
7.	Executive	2	Quality	All India
8.	Senior Executive	4	Logistics & Supply Chain	All India
9.	Executive	3	Finance & Accounts	Delhi & NCR
10.	Assistant Manager	3	IT & MIS	Delhi & NCR
11.	Assistant Manager	1	HR & Admin.	Delhi & NCR
12.	Executive	1	Legal	Delhi & NCR

Interested, eligible candidates can send their applications at **recruitment@janaushadhi.gov.in** or can send their applications (Hard Copies) by post/courier to **CEO, PMBI at B-500, Tower B, 5th Floor, World Trade Center, Nauroji Nagar, New Delhi-110029** up to **08.07.2024 (Till 10:00 AM).** Application form along with terms & conditions etc. of appointment are available at **website: janaushadhi.gov.in.**

CEO, PMBI

Government of India
Department of Atomic Energy
Indira Gandhi Centre for Atomic Research
KALPAKKAM.

ADVERTISEMENT NO. IGCAR/01/2024

"GOVERNMENT STRIVES TO HAVE A WORKFORCE WHICH REFLECTS GENDER BALANCE AND WOMEN CANDIDATES ARE ENCOURAGED TO APPLY"

OPENING DATE: 01-06-2024 FROM 10:00 AM **CLOSING DATE: 30-06-2024 TILL 11:59 PM**

Online applications are invited for Direct Recruitment from eligible Indian Citizens for appointment to following posts in different Constituent Units of Department of Atomic Energy (DAE) situated across the country:

Group of Post	Post Code	Name of the Post	Discipline	Initial Pay* (Rs.)	Age Limit	Vacancy Details: UR	OBC	SC	ST	EWS	Total
A	SOE-01	Scientific Officer/E (Medical)	General Surgery	78,800+NPA (Level-12)	50	1	0	0	0	0	1
A	SOE-02	Scientific Officer/E (Medical)	Nuclear Medicine	78,800+NPA (Level-12)	50	1	0	0	0	0	1
A	SOD-01	Scientific Officer/D (Medical)	Dental Prosthodontics	67,700+NPA (Level-11)	40	1	0	0	0	0	1
A	SOD-02	Scientific Officer/D (Medical)	Anaesthesia	67,700+NPA (Level-11)	40	1	0	0	0	0	1
A	SOD-03	Scientific Officer/D (Medical)	Ophthalmology	67,700+NPA (Level-11)	40	2	0	0	0	0	2
A	SOD-04	Scientific Officer/D (Medical)	Gynaecology	67,700+NPA (Level-11)	40	2	0	0	0	0	2
A	SOD-05	Scientific Officer/D (Medical)	Radiology	67,700+NPA (Level-11)	40	4	0	0	0	0	4
A	SOD-06	Scientific Officer/D (Medical)	Paediatrics	67,700+NPA (Level-11)	40	2	0	0	0	0	2
A	SOD-07	Scientific Officer/D (Medical)	ENT	67,700+NPA (Level-11)	40	1	0	0	0	0	1
A	SOD-08	Scientific Officer/D (Medical)	Nuclear Medicine	67,700+NPA (Level-11)	40	2	0	0	0	0	2
A	SOD-09	Scientific Officer/D (Medical)	General Surgery	67,700+NPA (Level-11)	40	1	0	0	0	0	1
A	SOD-10	Scientific Officer/D (Medical)	Human / Medical Geneticist	67,700+NPA (Level-11)	40	1	0	0	0	0	1
A	SOC-01	Scientific Officer/C (Medical)	General Duty / Casualty Medical Officer	56,100+NPA (Level-10)	35	10	2	1	1	1	15#
B	TOB-01	Technical Officer/B	Physiotherapy	47,600 (Level-8)	30	0	1	0	0	0	1
B	SAC-01	Scientific Assistant/C	Medical Social Worker	44,900 (Level-7)	30	1	0	0	0	0	1
B	NUR-01	Nurse/A	-	44,900 (Level-7)	30	10	7	4	2	4	27
B	SAB-01	Scientific Assistant/B	Pathology	35,400 (Level-6)	30	3	1	1	0	1	6
B	SAB-02	Scientific Assistant/B	Radiography	35,400 (Level-6)	30	0	1	0	0	0	1
B	SAB-03	Scientific Assistant/B	Nuclear Medicine Technologist	35,400 (Level-6)	30	0	2	0	0	2	4
C	PHM-01	Pharmacist/B	-	29,200 (Level-5)	25	8	5	1	0	0	14
C	TNB-01	Technician/B	Orthopaedic Technician	21,700 (Level-3)	25	2	1	0	0	0	1
C	TNB-02	Technician/B	ECG Technician	21,700 (Level-3)	25						1
C	TNB-03	Technician/B	Cardio Sonography Technician	21,700 (Level-3)	25						1
										TOTAL	91

Non-Practicing Allowance (NPA) is admissible to Central Health Service Officers at the rate of 20% of Basic Pay.
* Initial Pay plus allowances as due and admissible to Central Government servants.
\# One post reserved for Persons with Benchmark Disability viz. Partially Deaf (PD); One leg (OL) and One Arm (OA).

For details, please visit IGCAR website using the following link: **https://www.igcar.gov.in/recruitment.html.**

30 లక్షలకు నీట్ ప్రశ్నాపత్రం!



బిహార్‌లో అభ్యర్థులకు విక్రయించిన బ్రోకర్లు

- రహస్య స్థావరానికి తరలించి ప్రశ్నాపత్రం అప్పగింత
- పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడి
- నిందితుల్లో ప్రభుత్వ జూనియర్ ఇంజనీర్
- ఇప్పటిదాకా 14 మంది అరెస్టు
- మరో 9 మందికి నోటీసులు

పట్నా: దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష–అండర్ గ్రాడ్యుయేట్(నీట్–యూజీ)లో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రశ్నపత్రం లీక్ అయ్యిందని, పరీక్షలో రిగ్గింగ్ జరిగిందని కొందరు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ కోర్టులను సైతం ఆశ్రయించారు. నీట్–యూజీని రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలని చాలామంది డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు గ్రేసు మార్కుల వ్యవహారం తీవ్ర దుమారం సృష్టించింది. బిహార్‌లో నీట్ అక్రమాలపై జరుగుతున్న దర్యాప్తులో సంచలనాత్మక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నీట్ అక్రమాలకు సంబంధించి బిహార్ పోలీసులు ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో ప్రభుత్వ జూనియర్ ఇంజనీర్ కూడా ఉండడం గమనార్హం. రూ.30 లక్షలు ఇచ్చి నీట్ ప్రశ్నపత్రం కొనుగోలు చేశామని ప్రాథమిక విచారణలో పలువురు అభ్యర్థులు అంగీకరించినట్లు పోలీసులు చెబుతున్నారు.


పకడ్బందీగా స్కెచ్

బిహార్‌లో పేపర్ లీక్ చేసి, అభ్యర్థులకు విక్రయించి సొమ్ము చేసుకున్న వ్యక్తులు తెలివిగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. లీకేజీ వ్యవహారం బయటకు పొక్కకుండా పకడ్బందీగా వ్యవహరించారు. తమకు డబ్బులు ముట్టజెప్పిన అభ్యర్థులను తొలుత సురక్షిత స్థావరాలకు తరలించారు. వారికి అక్కడే ప్రశ్నపత్రం అప్పగించారు. జవాబులు సైతం చెప్పేశారు. తర్వాత నేరుగా పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లారు. మధ్యలో ఎవరినీ కలవనివ్వలేదు. ఇదంతా ప్రాథమిక దర్యాప్తులో బయటపడింది. నీట్ పేపర్ లీకేజీపై బిహార్ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం (ఈఓయూ) దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇప్పటికే పలువురు అభ్యర్థులను, అనుమానితులను ప్రశ్నించింది. శనివారం మరో 9 మంది అభ్యర్థులకు నోటీసులు జారీ చేసింది. సోమవారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. వీరంతా బిహార్‌లో వేర్వేరు జిల్లాలకు చెందినవారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నుంచి అభ్యర్థుల వివరాలు తెలుసుకొని, నోటీసులు ఇచ్చామని ఈఓయూ డీఐజీ మనవ్‌జీత్ సింగ్ ధిల్లాన్ చెప్పారు.

కన్సల్టెన్సీలు, కోచింగ్ సెంటర్ల ముసుగులో..

నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ ఫిర్యాదులు రాగానే బిహార్ పోలీసులు వేగంగా స్పందించారు. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేశారు. అనుమానిత అభ్యర్థులు, పేపర్ లీక్ చేసిన బ్రోకర్లను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో అభ్యర్థులు నోరు విప్పారు. బ్రోకర్లకు రూ.30 లక్షలకుపైగా ఇచ్చి నీట్ ప్రశ్నాపత్రం కొనుగోలు చేశామని ఒప్పుకున్నారు. బిహార్ ప్రభుత్వ జూనియర్ ఇంజనీర్ సికిందర్ కుమార్ యాదవేందు(56)ను పోలీసులు అరెస్టు చేసి, ప్రశ్నించారు. పేపర్ లీక్ ముఠాతో తాను చేతులు కలిపినట్లు అంగీకరించాడు. కొందరు అభ్యర్థుల కుటుంబ సభ్యులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపానని చెప్పాడు. ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ సంస్థను నడిపిస్తున్న నితీశ్, అమిత్ ఆనంద్ అనే వ్యక్తులను తన ఆఫీసులో కలిశానని, వారు మే 4వ తేదీన నీట్ ప్రశ్నాపత్రం తీసుకొచ్చారని వెల్లడించారు. పట్నాలోని రామకృష్ణానగర్‌లో అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేశామని, బేరసారాలు అక్కడే జరిగాయని పేర్కొన్నాడు. నితీశ్, అమిత్ ఆనంద్ అరెస్టయ్యారు. అభ్యర్థుల నుంచి రూ.30 లక్షల నుంచి రూ.32 లక్షల దాకా వసూలు చేశామని పోలీసుల విచారణలో వెల్లడించారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్ష కుంభకోణంలో నితీశ్ కుమార్ ఇప్పటికే ఒకసారి జైలుకు వెళ్లొచ్చాడు. పేపర్ లీకేజీలో ఆరితేరాడు. లీకేజీ ముఠా సభ్యులు ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీలు, కోచింగ్ సెంటర్ల ముసుగులో అభ్యర్థులను సంప్రదించి, ప్రశ్నాపత్రాలు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిజానికి ఇలాంటి కన్సల్టెన్సీలు, కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు ఉండదు. ఇదిలా ఉండగా, బిహార్‌లో బయటపడిన నీట్ అక్రమాలపై కేంద్ర విద్యా శాఖ గానీ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ గానీ ఇంతవరకు స్పందించలేదు.

ఎన్డీఏ సర్కారు త్వరలోనే కూలుతుంది: ఖర్గే



బెంగళూరు: కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం పొరపాటున మూడోసారి అధికారంలోకి వచ్చిందని, త్వరలోనే కుప్పకూలుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. బెంగళూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఎన్డీఏ ప్రభుత్వం పొరపాటున అధికారంలోకి వచ్చింది. ప్రజల తీర్పు మోదీకి అనుకూలంగా లేదు. ఈయనది మైనారిటీ ప్రభుత్వం. ఈ ప్రభుత్వం అతి త్వరలో కుప్పకూలుతుంది' అని పేర్కొన్నారు.

'దేశ క్షేమం కోసం ఈ ప్రభుత్వం కొనసాగాలనే కోరుకుంటున్నాం. దేశాన్ని బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తాం. కానీ, మన ప్రధానికి సవ్యంగా కొనసాగే ఏ పనికైనా అవాంతరం కల్పించడం అలవాటు. అయినప్పటికీ దేశం కోసం మేం సహకారం అందిస్తూనే ఉంటాం' అని ఖర్గే అన్నారు.

భాగస్వామ్య పక్షాలను ఏకతాటిపై ఉంచడంలో బీజేపీ ఇబ్బందులను ఎదుర్కొంటోందంటూ వస్తున్న వార్తలపై కాంగ్రెస్ చీఫ్ పైవిధంగా వ్యాఖ్యానించారు.

ఖర్గే వ్యాఖ్యలపై ఎన్డీఏ పక్షాలైన జేడీయూ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎ), హిందుస్తానీ అవామ్ మోర్చా(హెచ్ఏఎం) తీవ్రంగా స్పందించాయి. గతంలో కాంగ్రెస్ సారథ్యంలో పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్‌ల ప్రభుత్వాలు ఎలా కొనసాగాయో చరిత్ర చెబుతోందని ఖర్గేను ఎద్దేవా చేశాయి. కాంగ్రెస్ సారథ్యంలో ఏర్పడిన మైనారిటీ ప్రభుత్వం పీవీ నరసింహారావు రాజకీయ చతురతతో రెండేళ్లలోనే మెజారిటీ ప్రభుత్వంగా మారిందని జేడీయూ తెలిపింది. ఇటీవలి ఎన్నికల్లో ఇండియా కూటమి పక్షాలు పొరపాటున కొంత బలం పుంజుకున్నాయని, ప్రతిపక్ష పోషించాలని రిపబ్లికన్ పార్టీ, హెచ్ఏఎంలు ఖర్గేకు సలహా ఇచ్చాయి.

చైనా అండతోనే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం

- ఉమ్మడి ప్రకటన విడుదల చేసిన జీ7 దేశాల అధినేతలు
- యుద్ధానికి మద్దతివ్వడం మానుకోవాలని చైనాకు హితవు

రోమ్: 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఉక్రెయిన్–రష్యా యుద్ధం ఇంకా కొనసాగుతోంది. ఉక్రెయిన్‌పై రెండేళ్లకుపైగా దాడులు కొనసాగించే శక్తి రష్యాకు ఎలా వచ్చింది? అమెరికాతోపాటు పశ్చిమ దేశాలు డ్రాగన్ దేశం చైనా వైపు వేలెత్తి చూపిస్తున్నాయి. చైనా అండదండలతోనే ఉక్రెయిన్‌పై రష్యా సైన్యం క్షిపణులు, డ్రోన్లతో భీకర దాడులు చేస్తోందని, సాధారణ ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోందని జీ7 దేశాలు ఆరోపించాయి. ఇటలీలో సమావేశమైన జీ7 దేశాల అధినేతలు తాజాగా ఈ మేరకు ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. చైనా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనా అండ చూసుకొని రష్యా రెచ్చిపోతోందని ఆరోపించారు. రష్యా యుద్ధ యంత్రానికి చైనానే ఇంధనంగా మారిందని జీ7 దేశాలు మండిపడ్డారు. రష్యాకు మిస్సైళ్లు డ్రోన్లు చైనా నుంచే వస్తున్నాయని ఆక్షేపించారు. జీ7 దేశాలు సాధారణంగా రష్యాను తమ శత్రుదేశంగా పరిగణిస్తుంటాయి. ఈ జాబితాలో ఇప్పుడు చైనా కూడా చేరినట్లు కనిపిస్తోంది. మారణాయుధాలు తయారు చేసుకొనే పరిజ్ఞానాన్ని రష్యాకు డ్రాగన్ అందిస్తోందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ విమర్శించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం మొదలైన తర్వాత రష్యాకు చైనా నేరుగా ఆయుధాలు ఇవ్వకపోయినా ఆయుధాల తయారీకి అవసరమైన విడిభాగాలు, ముడి సరుకులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సరఫరా చేస్తోందని ఆక్షేపించారు.

చైనాలో మానవ హక్కుల ఉల్లంఘన

ఉక్రెయిన్‌లో మారణహోమం సృష్టించేలా రష్యాకు సహకరిస్తున్న దేశాలపై, సంస్థలపై కఠిన చర్యలు తీసుకోకతప్పదని జీ7 దేశాల అధినేతలు తేల్చిచెప్పారు. ఉక్రెయిన్‌పై చట్టవిరుద్ధమైన యుద్ధానికి మద్దతివ్వడం మానుకోవాలని హితవు పలికాయి. ఉక్రెయిన్‌పై దాడుల తర్వాత రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో తమకు అవసరమైన సరుకులను చైనా నుంచి రష్యా దిగుమతి చేసుకుంటోంది. అలాగే రష్యా నుంచి చైనా చౌకగా చమురు కొనుగోలు చేస్తోంది. ఇరుదేశాలు పరస్పరం సహరించుకుంటున్నాయి. టిబెట్, షిన్‌జియాంగ్‌తోపాటు హాంకాంగ్‌లో చైనా దూకుడు చర్యలను జీ7 సభ్యదేశాలు తప్పుపట్టాయి. చైనా మానవ హక్కుల ఉల్లంఘన కొనసాగుతోందని ఆరోపించాయి. మరోవైపు డ్రాగన్ దేశం అనుసరిస్తున్న వ్యాపార విధానాలను అమెరికాతోపాటు యూరోపియన్ యూనియన్(ఈయూ) దేశాలు తప్పుపడుతున్నాయి. ఎలక్ట్రికల్ వాహనాలు, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తులు, సోలార్ ప్యానెళ్ల తయారీకి చైనా ప్రభుత్వం భారీగా రాయితీలిస్తోంది. దీంతో ఇవి చౌక ధరలకే అందుబాటులో ఉంటూ విదేశీ మార్కెట్లను ముంచెత్తుతున్నాయి. ఫలితంగా ఆయా దేశాల్లో వీటిని తయారు చేసే కంపెనీలు గిరాకీ లేక మూతపడుతున్నాయి. ఫలితంగా ఉద్యోగాల్లో కోతపడుతోంది. చైనా దిగుమతులతో పశ్చిమ దేశాలు పోటీపడలేకపోతున్నాయి. చైనా ఎత్తుగడలను తిప్పికొట్టడానికి చైనా ఉత్పత్తులపై అమెరికాతోపాటు ఈయూ దేశాలు భారీగా పన్నులు విధిస్తున్నాయి.

సార్వత్రిక పోరులో గెలుపు ఆరంభం మాత్రమే

అసెంబ్లీ ఎన్నికల్లోనూ మాదే విజయం: ఉద్ధవ్ ఠాక్రే

ముంబై: ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో తమ కూటమి మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ) గెలుపు ఆరంభం మాత్రమేనని శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. ఎంవీఏ విజయయాత్ర రాష్ట్రంలో మరికొద్ది నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 48 సీట్లకుగాను ఎంవీఏ పార్టీలు 30 సీట్లను గెల్చుకోవడం తెల్సిందే. ఉద్ధవ్ శనివారం ఎన్సీపీ (ఎస్పీ)చీఫ్ శరద్ పవార్, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. బీజేపీ అజేయమనే అపోహ ఎంత బూటకమైనదో లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు రుజువు చేశారని ఉద్ధవ్ అన్నారు. ఎన్డీఏ సర్కారుగా మారిన మోదీ సర్కారు ఎంతకాలం కొనసాగుతుందో చూడాలని వ్యాఖ్యానించారు.

కర్ణాటకలో పెరిగిన పెట్రో ధరలు

బెంగళూరు: కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను శనివారం పెంచింది. రాష్ట్ర పరిధిలోని పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్‌ను అధికంచేసింది. దీంతో పెట్రో ధరలు కాస్తంత పైకి ఎగిశాయి. ఈ ధరల పెంపు నిర్ణయం జూన్ 15వ తేదీ నుంచే అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ఆర్థిక శాఖ శనివారం ఒక నోటిఫికేషన్‌లో పేర్కొంది. పెట్రోల్‌పై సేల్స్ ట్యాక్స్‌ను 25.92% నుంచి 29.84 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్‌ను 14.34% నుంచి 18.44 శా తానికి పెంచింది. ఈ తాజా పెంపుతో కర్ణాటక రాష్ట్రంలో పెట్రోల్ ధర లీటర్‌కు రూ.3, డీజిల్ ధర లీటర్‌కు రూ.3.5 మేర పెరిగింది. తాజా పెంపుతో కర్ణాటక రాష్ట్ర ఖజానాకు ఏటా దాదాపు రూ.2,800 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందని తెలుస్తోంది.

త్వరలో వందేభారత్ స్లీపర్ రైళ్ల ట్రయల్స్

న్యూఢిల్లీ: త్వరలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి వీటి ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్ల కంటే ఇవి మెరుగ్గా ఉంటాయని భావిస్తున్నారు. ఇవి త్వరలో ట్రయల్ రన్ పూర్తి చేసుకుని పట్టాలెక్కే అవకాశాలున్నాయని రైల్వే వర్గాలు అంటున్నాయి. వీటితోపాటుగా, తక్కువ దూరంలో ఉండే నగరాల మధ్య ప్రయాణాల కోసం వందే మెట్రో లేదా వందే భారత్ మెట్రోగా పిలిచే ఈ రైళ్ల ట్రయల్ రన్ త్వరలోనే మొదలవనుందని చెబుతున్నారు.

థాయిలాండ్‌లో అద్భుతం: కవల గున్న ఏనుగులు



- ఆడ, మగ గున్నలకు జన్మనిచ్చిన గజరాణి
- ఇది అత్యంత అరుదైన విషయమని ప్రకటించిన వెటర్నరీ వైద్యులు

అయుథలా: గజరాజును అత్యంత పవిత్రంగా భావించే థాయిలాండ్‌లో ఒక అద్భుతం జరిగింది. అరుదుగా సంభవించే కవలల జననానికి వేదికై ంది. కవలలకు ఏనుగు జన్మనివ్వడం అరుదైన విషయమయితే అందులోనూ 36 ఏళ్ల ఒక ఏనుగు ఒక ఆడ, ఒక మగ గున్నలకు ఒకేసారి జన్మనివ్వడం అత్యంత అరుదైన సందర్భమని వెటర్నరీ వైద్యులు ప్రకటించారు. థాయిలాండ్‌లోని అయుథలా ప్రావిన్స్‌లోని అయుథలా ఏనుగుల ప్యాలెస్‌లో ఇటీవల జరిగిన ఈ ఘటన వివరాలను అక్కడి సిబ్బంది వెల్లడించారు. 36 ఏళ్ల ఛామ్‌చూరీ శుక్రవారం ఒక మగ గున్నకు జన్మనిచ్చింది. ప్రసవం సాఫీగా జరిగిందనుకుని సంతోషపడి ఆ గున్నను నిలబెట్టే ప్రయత్నం చేస్తుండగా ఛామ్‌చూరీ మళ్లీ నొప్పులు పడటం అక్కడి మావటి, సిబ్బందిని ఆశ్చర్యంలో పడేసింది. అతి కష్టమ్మీద ఆడ గున్న బయటకురావడం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. అప్పటికే మగ గున్నకు జన్మనిచ్చి బాగా నీరసించిపోయిన ఏనుగు వెంటనే మరో ఏనుగుకు జన్మనివ్వడంతో డీలాపడి కింద పడబోయింది. అప్పటికి ఆడ గున్నను కింద నుంచి తీయలేదు. ''పెద్ద ఏనుగు మీద పడితే ఏమైనా ఉందా?. అందుకే వెంటనే ప్రాణాలకు తెగించి వెంటనే తల్లిఏనుగు కిందకు దూరి గున్న ఏనుగును బయటకు లాగేశా. కానీ అంతలోనే ఏనుగు పడిపోవడంతో నా కాలు విరిగింది. పసికూనను కాపాడాను అన్న ఆనందంలో నాకు కాలు విరిగిన బాధ కూడా తెలీలేదు. ఆస్పత్రికి వెళ్లాకే నొప్పి తెలిసింది' అని 31 ఏళ్ల మావటి చరిన్ సోమ్‌వాంగ్ నవ్వుతూ చెప్పారు. '' నేనూ ఇదే ఏనుగుల ప్యాలెస్, రాయల్ ప్రాంగణంలో పుట్టి పెరిగా. కవలల జననాన్ని చూడాలని ఎప్పటి నుంచో అనుకున్నా. ఇంతకాలానికి ఇలా కుదిరింది. ఏనుగుల్లో కవలల జననం కేవలం ఒక్క శాతం మాత్రమే. ఇక ఆడ,మగ ఒకేసారి జననం అత్యంత అరుదైన విషయం'' అని అక్కడి వెటర్నరీ మహిళా డాక్టర్ లార్డ్‌థోంగ్‌టేర్ మీపాన్ చెప్పారు. డాక్టర్ మీపాన్‌కు కూడా కవల పిల్లలున్నారు. కవల గున్నల జననం వార్త తెలిశాక స్థానికులు తండోపతండాలుగా ఏనుగుల పార్క్‌కు క్యూ కట్టారు. 60 కేజీల మగ, 55 కేజీల ఆడ గున్నలతో ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటున్నారు.

రష్యా ప్రతిపాదన.. ఓ ఎత్తుగడ

ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ ప్రకటనపై మెలోనీ



బోర్గో ఎగ్నాజియా(ఇటలీ): సరిగ్గా జీ7 శిఖరాగ్ర భేటీ మొదలైన రోజే షరతులు ఒప్పుకుంటే ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ తక్షణం అమలుచేస్తానని రష్యా అధ్యక్షుడు పుతిన్ చేసిన ప్రకటనను ప్రచార ఎత్తుగడగా అని ఇటలీ మహిళా ప్రధాని జార్జియా మెలోనీ అభివర్ణించారు. ఇటలీ సారథ్యంలో ఈ ఏడాది జీ7 భేటీ జరిగాక శనివారం విలేకరుల సమావేశంలో మెలోనీ మాట్లాడారు. '' కుదిరితే జపాన్, లేదంటే అమెరికా, బ్రిటన్, కెనడాలు సంయుక్తంగా ఉక్రెయిన్‌కు 50 బిలియన్ డాలర్లమేర రుణాలు ఈ ఏడాది చివరికల్లా అందిస్తాయి. యూరప్‌లో స్తంభింపజేసిన రష్యా ఆస్తులను వాడుకుని తద్వారా ఈ రుణాలను చెల్లిస్తాయి. యురోపియన్ యూనియన్ సభ్య దేశాలకు ఈ రుణాలతో ఎలాంటి సంబంధం లేదు. అమెరికా, బ్రిటన్ వంటి జీ7 దేశాలే ఈ రుణ అంశాలను చూసుకుంటాయి' అని స్పష్టంచేశారు. గాజా స్ట్రిప్‌పై భీకర దాడులతో వేలాది మంది అమాయక పాలస్తీనియన్ల మరణాలకు కారణమైన ఇజ్రాయెల్‌ను జీ7 దేశాలు ఎందుకు శిఖరాగ్ర సదస్సులో తీవ్రంగా మందలించలేదు? అని మీడియా ప్రశ్నించింది. '' అసలు ఈ యుద్ధాన్ని మొదలుపెట్టింది ఎవరు అనేది మీరొకసారి గుర్తుచేసుకోండి. హమాస్ మిలిటెంట్లు మెరుపుదాడి చేసి 1,200 మందిని పొట్టనపెట్టుకున్నారు. హమాస్ పన్నిన ఉచ్చులో ఇజ్రాయెల్ పడింది' అని మెలోనీ వ్యాఖ్యానించారు. '' అక్రమ వలసలకు వ్యతిరేకంగా జీ7 కూటమి స్పందించడాన్ని స్వాగతిస్తున్నాం. ఆఫ్రికా దేశాలకు నిధుల మంజూరు, పెట్టుబడులు పెంచడం ద్వారా ఆయా దేశాల నుంచి ఐరోపాకు వలసలను తగ్గించవచ్చు' అని చెప్పారు. ఐరోపా దేశాలకు వలస వస్తున్న ఆఫ్రికా పేదలకు ఇటలీ ముఖద్వారంగా ఉన్న విషయం విదితమే.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- 8 మంది మావోయిస్టులు, ఒక ఎస్టీఎఫ్ జవాను మృతి
- మరో ఇద్దరు జవాన్లకు గాయాలు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు, స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్టీఎఫ్) జవాను నితీశ్ ఎక్కా మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. లేఖారామ్ నేతమ్, కైలాశ్ నేతమ్ అనే మరో ఇద్దరు జవాన్లు గాయపడినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో పెద్ద సంఖ్యలో ఆయుధాలు, బ్యారెల్ గ్రనేడ్ లాంచర్‌తోపాటు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అబూజ్‌మడ్ అడవిలో ఈ నెల 12న ప్రారంభమైన ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా శనివారం ఉదయం భద్రతా సిబ్బంది గాలింపు కొనసాగిస్తుండగా, మావోయిస్టులు తారసపడ్డారని, ఇరువర్గాల మధ్య చాలాసేపు కాల్పులు కొనసాగాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ పోలీసులతోపాటు ఐటీబీపీ, బీఎస్ఎఫ్ సిబ్బంది సైతం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని వివరించారు. మావోయిస్టుల వైపునుంచి కాల్పులు ఆగిపోయిన తర్వాత వెళ్లి పరిశీలించగా 8 మృతదేహాలు కనిపించాయని స్పష్టం చేశారు. గాయపడిన ఇద్దరు జవాన్లను చికిత్స కోసం హెలికాప్టర్‌లో రాయ్‌పూర్‌కు తరలించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇటీవలి కాలంలో భద్రతా సిబ్బంది దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్నారు. కాంకేర్, కొండగావ్, నారాయణపూర్, బస్తర్, బీజాపూర్, దంతెవాడ, సుక్మా జిల్లాలో కూడిన బస్తర్ డివిజన్‌లో ఈ ఏడాది ఇప్పటివరకు జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 131 మంది మావోయిస్టులు మరణించారు. ఏప్రిల్ 16న కాంకేర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఏకంగా 29 మంది మావోయిస్టులు మృతిచెందిన సంగతి తెలిసిందే. నక్సలైట్లను పూర్తిగా ఏరివేయడమే తమ లక్ష్యమని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి ప్రకటించారు.

ప్రజల ముందుకు కేట్ మిడిల్టన్



లండన్: క్యాన్సర్‌తో బాధపడుతూ బాహ్య ప్రపంచానికి దూరంగా గడుపుతున్న బ్రిటన్ యువరాణి, యువరాజు విలియం భార్య కేట్ మిడిల్టన్ చాలా నెలల తర్వాత ప్రజల ముందుకు వచ్చారు. బ్రిటన్ రాజు ఛార్లెస్–3 జన్మదినోత్సవాల్లో భాగంగా లండన్‌లో శనివారం అధికారికంగా సైనిక పరేడ్ నిర్వహించారు. 'ట్రూపింగ్ ది కలర్' పేరిట జరిగే ఈ కార్యక్రమానికి బ్రిటన్ రాజకుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. ప్రఖ్యాత బకింగ్‌హామ్ ప్యాలెస్ బాల్కనీలో భర్త విలియం, పిల్లలతో పాటు నిల్చున్న కేట్‌ను చూసేందుకు జనం ఆసక్తిచూపించారు. గత ఏడాది డిసెంబర్ తర్వాత కేట్ బయటకు రావడం ఇదే తొలిసారి. క్యాన్సర్ సోకి చికిత్స చేయించుకుంటున్నట్లు ఈ ఏడాది మార్చి నెలలో కేట్ ప్రకటించాక ఆమె ఆరోగ్యపరిస్థితిపై ఆందోళన వ్యక్తమైన విషయం తెల్సిందే. ఆమె కోమాలోకి వెళ్లారని, రాచరిక విధులు నిర్వర్తించలేరని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో 42 ఏళ్ల కేట్ ఎట్టకేలకు ప్రజల ముందుకు రావడంతో బ్రిటన్ రాజకుటుంబ అనుకూల వర్గాల్లో ఆనందం వెల్లివిరిసింది. చికిత్స నుంచి మెల్లిగా కోలుకుంటున్నానని, శనివారం జరిగే జన్మదిన వేడుకలకు హాజరవుతానని కేట్ శుక్రవారమే ప్రకటించారు.

మరో 'మెలోడీ' క్షణం



బరి(ఇటలీ): జీ7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఆత్మీయ భేటీని ఇటలీ మహిళా ప్రధాని జార్జియా మెలోనీ సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు. మూడు సెకన్ల సెల్ఫీ వీడియోను తీసి 'ఎక్స్'లో షేర్‌చేశారు. మెలోనీ, మోదీ పేర్లను కలిపి మెలోడీ అనే కొత్త పదాన్ని సృష్టించి దానికి హ్యాష్‌ట్యాగ్‌ను తగిలించి గతంలోనే ఆమె విస్తృత ట్రెండింగ్ చేసిన విషయం తెల్సిందే. అదే పంథాలో మరోసారి కొత్త వీడియోను తీసి అందరితో పంచుకున్నారు. శుక్రవారం జీ7 శిఖరాగ్ర సదస్సు జరిగిన ఇటలీలోని అపూలియాలో ఉన్న రిసార్ట్ ఇందుకు వేదికైంది. మోదీని మెలోనీ సాదరంగా ఆహ్వానించినపుడు నమస్కారంతో ఇరువురూ పలకరించుకున్న విషయం తెల్సిందే. తర్వాత ద్వైపాక్షిక చర్చలు జరిపాక ఆయనతో కలిసి మెలానీ 'హలో ఫ్రమ్ ది మెలోడీ టీమ్' అంటూ ఒక సెల్ఫీ వీడియోను తీసుకున్నారు. ఈ వీడియోను శనివారం ఆమె 'ఎక్స్'లో షేర్‌చేయడంతో అది తెగ వైరల్ అయింది. 'భారత్–ఇటలీ స్నేహబంధం శాశ్వతంగా కొనసాగాలి' అని ఆ వీడియోను మోదీ మళ్లీ షేర్ చేశారు. గతేడాది డిసెంబర్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్28' సదస్సు సందర్భంగా మెలోనీ, మోదీ తీసుకున్న సెల్ఫీ ఆనాడూ తెగ వైరల్ అయిన విషయం విదితమే.

ఇందిరాగాంధీ.. భారతమాత: సురేశ్ గోపీ



త్రిసూర్: ఇటీవలి ఎన్నికల్లో బీజేపీ తరఫున కేరళ నుంచి గెలిచిన ఏకైక ఎంపీ, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలపై ప్రశంసలు కురిపిస్తూ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. కాంగ్రెస్‌కు చెందిన మాజీ ప్రధాని ఇందిరను ఆయన భారత మాత(మదర్ ఆఫ్ ఇండియా)గాను, కేరళ దివంగత సీఎం కె.కరుణాకరన్‌ను సాహసోపేతుడైన పాలకుడిగాను అభివర్ణించారు. త్రిసూర్ జిల్లా పుంకున్నమ్‌లో ఉన్న కరుణాకరన్ సమాధి 'మురళి మందిరం'ను సురేశ్ గోపీ ఇటీవల సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తన గురువుకు నివాళులర్పించేందుకే ఇక్కడికి వచ్చానని, దీనిని రాజకీయం చేయొద్దంటూ కోరారు.

దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా మళ్లీ రామఫోసా



జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్(ఏఎన్‌సీ)కు చెందిన సిరిల్ రామఫోసా(71) మళ్లీ ఎన్నికయ్యారు. ఇటీవలి ఎన్నికల్లో దాదాపు 30 ఏళ్ల తర్వాత ఏఎన్‌సీ పార్లమెంట్‌లో మెజారిటీ కోల్పోయింది. దీంతో, డెమోక్రాటిక్ అలయెన్స్, ఇతర చిన్న పార్టీలతో కలిసి ఏఎన్‌సీ సారథ్యంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. శుక్రవారం పార్లమెంట్‌లో జరిగిన ఎన్నికలో రామఫోసాకు 283 ఓట్లు పడగా, ప్రత్యర్థి మలేమాకు 44 ఓట్లే దక్కాయి. రామఫోసా బుధవారం అధ్యక్షునిగా ప్రమాణం చేయనున్నారు.

18న పీఎం కిసాన్ నిధుల విడుదల

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా అందజేసే పీఎం కిసాన్ పథకం నిధులు ఈ నెల 18న విడుదల కానున్నాయి.ప్రధాని మోదీ తన సొంత నియోజకవర్గం వారణాసిలో జరిగే కార్యక్రమంలో ఆన్‌లైన్‌లో నిధులను విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.26 కోట్ల రైతుల ఖాతాల్లోకి నేరుగా రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ శనివారం ఈ విషయం వెల్లడించారు.

బెంగాల్‌లో హింసపై బీజేపీ కమిటీ

సాక్షి, న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల అనంతరం జరిగిన హింసాత్మక ఘటనలపై దర్యాప్తు చేసేందుకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో ఎంపీలు బిప్లబ్ కుమార్ దేబ్ కన్వీనర్‌గా, రవిశంకర్ ప్రసాద్, బ్రిజ్ లాల్, కవితా పటీదార్ సభ్యులుగా ఉన్నారు. ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉత్తరాఖండ్‌లో బస్సు ప్రమాదం: 14 మంది మృతి.. 12 మందికి గాయాలు

రుద్రప్రయాగ్: ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ జాతీయ రహదారిపై జరిగిన బస్సు ప్రమాదంలో 14 మంది చనిపోయారు. ఢిల్లీకి చెందిన సుమారు 26 మంది ఉత్తరాఖండ్‌లోని చోప్తాలో పంచ్‌కేదార్ ఆలయాల దర్శనానికి వెళ్తున్నారు. వీరి టెంపో ట్రావెలర్ వాహనం అదుపుతప్పి 500 మీటర్ల లోతులో ఉన్న అలకానంద నది ఒడ్డున పడిపోయింది. ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోగా 12 మంది గాయాలపాలయ్యారని గఢ్వాల్ ఐజీ కేఎస్ నగ్న్యాల్ చెప్పారు.

లోక్‌సభ స్పీకర్ పదవికి విపక్షాల పోటీ?

న్యూఢిల్లీ: 18వ లోక్‌సభలో స్పీకర్ పదవిపై ప్రతిపక్షాలు కూడా దృష్టిపెట్టాయి. డిప్యూటీ స్పీకర్ పదవి తమకు అప్పగించకపోతే స్పీకర్ పదవికి పోటీ పడతామని సంకేతాలిస్తున్నాయి. లోక్‌సభ సమావేశాలు ఈ నెల 18న ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26న స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. 17వ లోక్‌సభలో బీజేపీ ఎంపీ ఓంబిర్లా స్పీకర్‌గా వ్యవహరించారు. డిప్యూటీ స్పీకర్‌గా ఎవరినీ నియమించలేదు. ఈసారి డిప్యూటీ స్పీకర్ పోస్టును తమకు కేటాయించాలని విపక్ష ఇండియా కూటమి కోరుతోంది. అందుకు ప్రభుత్వం అంగీకరించకపోతే ఏకంగా స్పీకర్ పదవికి పోటీ పడాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

కేజ్రీవాల్ వీడియోను తొలగించండి

సామాజిక మాధ్యమ వేదికలకు ఢిల్లీ హైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: మద్యం కుంభకోణం కేసులో దిగువ కోర్టులో విచారణ సమయంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చేసిన ప్రసంగం వీడియోను తొలగించాలని సామాజిక మాధ్యమ వేదికలను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. శనివారం జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ, జస్టిస్ అమిత్ శర్మల ధర్మాసనం ఈ మేరకు సునీతా కేజ్రీవాల్ సహా ఆరుగురితోపాటు, సామాజిక మాధ్యమ వేదికలు ఎక్స్, మెటా, ఇన్‌స్టా, యూట్యూబ్‌లకు నోటీసులు పంపింది. 'ఢిల్లీ హైకోర్టు వీడియో కాన్ఫరెన్సింగ్ రూల్స్–2021లోని రూల్ 3(6)కు విరుద్ధంగా కోర్టు కార్యకలాపాలను రికార్డు చేసినట్లు ప్రాథమికంగా గుర్తించాం. ఆ వీడియోను ప్రజలకు అందుబాటులో ఉంచడాన్ని అనుమతించబోం' అని ధర్మాసనం తన 6 పేజీల ఉత్తర్వులో పేర్కొంది.

యూపీలో మహిళా చోరులు!

లక్నో: ముసుగులు ధరించిన మహిళలు ఆయుధాలు చేతబూని భారీ దొంగతనానికి పూనుకున్నారు. తాళం వేసి ఉన్న ఓ ఇంట్లోకి దర్జాగా ప్రవేశించి కేవలం 50 నిమిషాల్లో ఉన్నదంతా ఊడ్చేసి గోతాముల్లో నింపుకుని వెళ్లిపోయారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన ఈ ఘటన సీసీటీవీలో రికార్డయింది. ఈ నెల ఏడో తేదీన తెల్లవారుజామున 3 గంటలకు ఆషియానా పోలీస్‌స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ సందీప్ గులాటి ఇంట్లో ఈ మహిళా దొంగలు చొరబడ్డారు. ఒకరిద్దరు ఆయుధాలతో బయట కాపలాగా ఉండిపోగా మిగతా వారు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్లు సహా ప్రతి వస్తువు తీసుకుని ఐదు బస్తాల నిండా దర్జాగా నింపుకుని నెమ్మదిగా వెళ్లారు. సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

సాక్షి
హైదరాబాద్

ఆదివారం । 16 । జూన్ । 2024

17న ప్రజావాణి రద్దు

హిమాయత్‌నగర్: ఈ నెల 17న జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. ఆ రోజు బక్రీద్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.



రేపు మ్యూజియం బంద్

చార్మినార్: బక్రీద్ పండగను పురస్కరించుకుని ఈ నెల 17న (సోమవారం) సాలార్‌జంగ్ మ్యూజియంనకు సెలవు ప్రకటించినట్లు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

గరిష్టం/కనిష్టం
34.0/24.0

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు. ఈదులు గాలులు వీచే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రత 34 డిగ్రీల సెల్సియస్ వరకు. కనిష్ట ఉష్ణోగ్రత 24 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండవచ్చు.



నాన్న.. గర్వపడ్డ వేళ

ఓ నాన్న.. నీ మనసే వెన్న.. అమృతం కన్నా.. అది ఎంతో మిన్న.. అన్న చందాన్ని గుర్తుకు తెస్తోంది ఈ చిత్రం. దుండిగల్‌లో జరిగిన యువ ఫ్లయింగ్ ఆఫీసర్ల పాసింగ్ ఔట్ పరేడ్ సందర్భంగా ఓ తండ్రి కేడెట్ అయిన కుమారుడికి ప్రేమతో ఇలా బ్యాడ్జీ పెట్టి పితృ వాత్సల్యాన్ని చాటుకున్న అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. అక్కడి వారి హృదయాలను ద్రవింపజేసింది.





పాసింగ్ ఔట్ పరేడ్ అదుర్స్

దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శనివారం కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. వైమానిక గగనతల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. యువ ఫ్లయింగ్ ఆఫీసర్ల పాసింగ్ ఔట్ పరేడ్‌కు హాజరైన తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులతో ఎయిర్ ఫోర్స్ అకాడమీ పరిసరాలు సందడిగా మారాయి.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవు



సాక్షి, సిటీబ్యూరో: ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ హెచ్చరించారు. సర్వేనంబర్ 179, సెవెన్ టూంబ్స్ రోడ్, టోలీచౌకి వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేశారు. ప్రభుత్వ భూమిలో ఉన్న కాంపౌండ్ వాల్‌ను అక్రమంగా కూల్చివేసిన వ్యక్తి వెంటనే ప్రభుత్వ కాంపౌండ్ వాల్‌ను తన సొంత డబ్బులతో నిర్మాణం చేపట్టాల్సిందిగా ఆక్రమణదారుకు ఆదేశించారు. ప్రభుత్వ భూములు, స్థలాలను ఆక్రమణలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా శిక్షించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్ సింగ్,, షేక్‌పేట్ తహసీల్దార్ అనితారెడ్డి, సర్వేయర్ సాయి కాంత్ పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయండి

ఆషాఢం బోనాల ఉత్సవాలపై మంత్రుల సమీక్ష



సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

బంజారాహిల్స్: వచ్చే నెల 7 నుంచి ప్రారంభం కానున్న ఆషాఢ మాసం బోనాల జాతర నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో ఆషాఢ మాసం బోనాల జాతరపై శనివారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి, మొబైల్ టాయిలెట్స్, దేవాలయాల వద్ద ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యం, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా తోపులాటలకు ఎలాంటి ఆస్కారం లేకుండా చూడాలన్నారు. అన్ని దేవాలయాలకు రంగులతో పాటు విద్యుత్ అలంకరణ చేయాలన్నారు. ప్రతి ఆది, గురువారాల్లో నెల రోజుల పాటు నగరమంతటా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్న దృష్ట్యా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయి పర్యటనతో సమస్యల పరిష్కారం

- జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి
- 'డయల్ యువర్ ఎండీ' పునఃప్రారంభం



సాక్షి, సిటీబ్యూరో: తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణపై ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాలను తక్షణమే సంబంధిత డీజీఎంలు, మేనేజర్లు సందర్శించి.. వాటిని పరిష్కరించాలని జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో శనివారం 'డయల్ యువర్ ఎండీ' కార్యక్రమాన్ని ఆయన పునఃప్రారంభించారు. వినియోగదారుల నుంచి నేరుగా ఫోన్ కాల్స్ స్వీకరించి సమస్యల్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన సమస్యల్ని అత్యవసరంగా పరిష్కరించాలన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు

స్పందన భేష్

డయల్ యువర్ ఎండీ కార్యక్రమాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకున్నారు. శనివారం సాయంత్రం సరిగ్గా 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. 5.30 గంటల వరకు కొనసాగింది. సుమారు 36 మంది వినియోగదారులు ఫోన్ చేసి తమ సమస్యల్ని నివేదించారు. ప్రధానంగా నగరంలోని ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, నాగోల్, షేక్‌పేట్, ఓల్డ్ సిటీ, గౌలిపుర, బాలానగర్, జూబ్లీ హిల్స్, పంజగుట్ట, నాంపల్లి తదితర ప్రాంతాల నుంచి ఫోన్ చేసి వారి సమస్యల్ని వివరించారు. సమస్యల్లో ఎక్కువగా తాగునీటి సరఫరా, కలుషిత నీరు, లోప్రెజర్, సీవరేజి ఓవర్ ఫ్లో, పైపు లైన్ల నుంచి లీకేజీలు, డ్రైనేజీ సమస్యలున్నాయి. జీహెచ్‌ఎంసీ అవతల, ఓఆర్ ఆర్ లోపలి ప్రాంతాల నుంచి కొత్త కనెక్షన్ల కోసం ఫోన్ చేశారు. వినియోగదారుల నుంచి వచ్చిన సమస్యలు, ఫిర్యాదుల్ని సంబంధింత జీఎం, సీజీఎంలు నోట్ చేసుకుని.. వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

రేపు ఖైరతాబాద్ మహాగణపతి

విగ్రహ తయారీకి కర్రపూజ

ఖైరతాబాద్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అనగానే వెంటనే గుర్తుకు వస్తాడు ఖైరతాబాద్ మహా గణపతి. ఇక్కడి విగ్రహానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. ప్రతి సంవత్సరం వివిధ రూపాల్లో దర్శనమిచ్చి భక్తుల కోర్కెలు తీర్చే మహాగణపతి.. అందరి హృదయాల్లో నిల్చిపోతున్నాడు. మహాగణపతి వేడుకల నిర్వహణ ఈ సంవత్సరం నూతనంగా ఏర్పాటైన 'ఖైరతాబాద్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ' ఆధ్వర్యంలో జరగనున్నాయి. స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ సమక్షంలో సింగరి కుటుంబ సభ్యులు సంగరి రాజ్‌కుమార్ నేతృత్వంలో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు శనివారం ఖైరతాబాద్ మహాగణపతి మంటపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ్యులు తెలిపారు. ఈ నెల 17న (సోమవారం) సాయంత్రం 6 గంటలకు ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ తయారీ పనులకు కర్రపూజ నిర్వహించనున్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ లోగోను ఆవిష్కరించారు.



ఉత్సవ కమిటీ నూతన లోగో ఆవిష్కరణ

నూతన కార్యవర్గం ఇదీ..


కమిటీ చైర్మన్‌గా సింగరి రాజ్‌కుమార్, అధ్యక్షుడిగా దానం నాగేందర్, ఉపాధ్యక్షుడిగా ఎ.రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహేందర్‌బాబు, కోశాధికారిగా మహేష్‌యాదవ్‌లతో పాటు ఇతర సభ్యులతో కార్యవర్గం ఏర్పాటైంది. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది వినాయక ఉత్సవాలకు ఘనంగా నిర్వహిస్తామన్నారు. భక్తులకు, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

నయా నగరి

మారనున్న గ్రేటర్ ముఖచిత్రం

విస్తరించనున్న నగరం

- శివారు స్థానిక సంస్థలు జీహెచ్‌ఎంసీలో విలీనం
- జోన్ల స్వరూపమూ మారే అవకాశం
- బల్దియా కొత్త పాలకమండలి ఎన్నికల్లోగా..



సాక్షి, సిటీబ్యూరో: రానున్న రోజుల్లో హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ(జీహెచ్‌ఎంసీ) రూపురేఖలు మారిపోనున్నాయి. గ్రేటర్‌ను ఆనుకొని ఉన్న శివారుల్లోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు జీహెచ్‌ఎంసీ పరిధిలోకి రానున్నాయి. నగరాన్ని ఆనుకొనే ఉన్నప్పటికీ శివారు ప్రాంతాల్లో తగిన మౌలిక సదుపాయాల్లేవు. వాటిని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో సమాలోచనల సందర్భంగా సూచించినట్లు తెలిసింది. దాంతో అధికారులు ఆ దిశగా చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం.

బల్దియా ఎన్నికల్లోగా..

- ఈ ప్రక్రియ మొత్తం ముగిసేందుకు దాదాపు ఏడాదిన్నర సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. శివార్లలోని స్థానిక సంస్థల పదవీకాలం వచ్చే జనవరి వరకు ఉండటంతో వాటి పదవీకాలం ముగిశాక, స్పెషలాఫీసర్లను నియమించి విలీన ప్రక్రియ ప్రారంభించాల్సిందిగా సీఎం సూచించినట్లు తెలిసింది. దాదాపుగా 2025వ సంవత్సరాంతానికి ఆ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. జీహెచ్‌ఎంసీ పాలకమండలి పదవీకాలం 2026 ఫిబ్రవరిలో ముగుస్తుంది. అంటే కొత్త పాలకమండలి ఎన్నికలలోగా గ్రేటర్ హైదరాబాద్ ముఖచిత్రం మారిపోనుంది.
- శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేస్తుండటంతో పెరిగే జనాభాకనుగుణంగా డివిజన్ల సంఖ్య సైతం పెరిగే అవకాశం ఉంది. అన్ని డివిజన్లలో జనాభా సమానంగా ఉండేలా, డివిజన్ మొత్తం ఒకే నియోజకవర్గంలో ఉండేలా తగిన చర్యలు తీసుకోనున్నారు. ప్రస్తుతం కొన్ని డివిజన్లలో 30వేల జనాభా మాత్రమే ఉండగా, కొన్ని డివిజన్లలో లక్షకు పైగా జనాభా ఉంది. ఆయా సదుపాయాల కోసం అన్ని డివిజన్లకు ఒకే విధంగా నిధుల కేటాయింపులతో కొన్నింటికి లాభం జరుగుతుండగా, కొన్నింటికి నష్టం జరుగుతోంది. ఈ పరిస్థితి నివారించడంతో పాటు అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి జరిగేందుకు శివారు మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలన్నది సీఎం ఆలోచనగా ఉంది.

ప్రస్తుతం 6 జోన్లు ఇలా..

జోన్	విస్తీర్ణం (చ.కి.మీ.)
ఖైరతాబాద్	76.10
ఎల్బీనగర్	128.21
సికింద్రాబాద్	61.37
కూకట్‌పల్లి	113.15
చార్మినార్	98.61
శేరిలింగంపల్లి	132.22



ఢిల్లీ తరహాలో..

దేశ రాజధాని ఢిల్లీలో రెండేళ్ల క్రితం వరకు మూడు కార్పొరేషన్లుండగా, వాటన్నింటినీ విలీనం చేసి ఒకే కార్పొరేషన్‌గా మార్చారు. అక్కడ విలీన విధానాన్ని పరిశీలించి నగరానికి యోగ్యమైన విధానాన్ని అనుసరించాల్సిందిగా సీఎం సూచించినట్లు సమాచారం. విలీనం చేశాక పరిధి కార్పొరేషన్ మరింత పెరగనుండటంతో ఒకే కార్పొరేషన్‌గా ఉంచడమా లేక నలు దిక్కుల్లో నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడమా అన్నది పరిశీలించాల్సిందిగా సీఎం అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. విస్తరిస్తున్న నగర జనాభాకు అనుగుణంగా శివార్లలోనూ రోడ్లు, డ్రైనేజీలు వంటి సదుపాయాలు కల్పించాల్సి ఉంది.వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, తగిన అధ్యయనం చేశాకే పునర్విభజన పనులకు శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించినట్లు తెలిసింది.

ఓఆర్ఆర్ దాకా..

హెచ్‌ఎండీఏ పరిధి వరకున్న ప్రాంతాన్ని మొత్తం గ్రేటర్‌లో విలీనం చేయడం సాధ్యమయ్యేలా లేదు. ఓఆర్ఆర్ వరకున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. వాటిల్లోనూ కొన్ని ఓఆర్ఆర్‌కు అవతల ఉన్నప్పటికీ వాటిని విలీనం చేసే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జవహర్‌నగర్, పీర్జాదిగూడ, బోడుప్పల్, బడంగ్‌పేట, మీర్‌పేట, బండ్లగూడ, నిజాంపేట కార్పొరేషన్లు, దుండిగల్, కొంపల్లి, మేడ్చల్, తూంకుంట, నార్సింగి, మణికొండ, పెద్ద అంబర్‌పేట, తుర్కయాంజాల్, ఆదిబట్ల, ఇబ్రహీంపట్నం, జల్‌పల్లి, శంషాబాద్, తుక్కుగూడ, నాగారం, పోచారం, శంషాబాద్ పురపాలికలు విలీనమయ్యే అవకాశాలున్నాయని అధికారులు భావిస్తున్నారు.

మెగా మాస్టర్ ప్లాన్-2050కి అనుగుణంగా..

ఓఆర్ఆర్ వరకు ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీలో కలపాలన్నది సీఎం ఆలోచన. రాష్ట్రాభివృద్ధికి మెగా మాస్టర్‌ప్లాన్-2050 రూపొందిస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఓఆర్ఆర్ వరకు అర్బన్‌గా, తర్వాత ఆర్ఆర్ఆర్ వరకు సెమీ అర్బన్‌గా పరిగణిస్తామన్నారు. విపత్తు నిర్వహణ సైతం ఓఆర్ఆర్ వరకు ఉండాలని ఆదేశించారు. అందుకనుగుణంగా జీహెచ్‌ఎంసీలోని ఈవీడీఎం విభాగం వద్ద ప్రస్తుతమున్న 30 డీఆర్ఎఫ్ టీమ్స్‌కు తోడు అదనంగా మరో 30 డీఆర్ఎఫ్ టీమ్స్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుంటే ఓఆర్ఆర్ వరకు లక్ష్యంగానే వివిధ పనులు చేస్తున్నట్లు అవగతమవుతోంది.

ఇంతింతై..

సిటీ విస్తీర్ణం 73 చదరపు కిలోమీటర్ల నుంచి మొదలై, 170 చ.కి.మీలకు, అక్కడి నుంచి 625 చ.కి.మీ.కు విస్తరించింది. ప్రస్తుతమది 650 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. జోన్ల వారీగా లెక్కిస్తే విస్తీర్ణం కొంత తగ్గుతోంది. జనాభా 40 లక్షల నుంచి కోటిని దాటింది. అందుకనుగుణంగా ప్రజలకు సదుపాయాలు మెరుగవలేదు. జోన్లలోని అధికారులకు పని భారం పెరిగింది. కొన్ని జోన్లలో ఎక్కువ సర్కిళ్లు, కొన్ని జోన్లలో తక్కువ సర్కిళ్లు ఉండటం, అక్రమ కట్టడాల నిరోధం, ఆస్తిపన్ను వసూళ్లు తదితరమైన వాటిల్లో ఇబ్బందులు ఎదురవుతుండటంతో సర్కిళ్లు, జోన్లను పెంచుతూ పోయారు. ప్రస్తుతం 6 జోన్లలో 30 సర్కిళ్లున్నాయి. ఈ నేపథ్యంలో శివారుల్లోని స్థానిక సంస్థల్ని విలీనం చేసినా ఒకే కార్పొరేషన్‌గా ఉంచాలా, లేక పరిపాలన సౌలభ్యం కోసం నాలుగు కార్పొరేషన్లుగా మార్చాలా అనేది కూడా ఆలోచించాలని సీఎం అధికారులకు సూచించినట్లు తెలిసింది. గత ప్రభుత్వ హయాంలోనూ జీహెచ్‌ఎంసీని పోలీస్ కమిషనరేట్ల మాదిరిగా మూడు కార్పొరేషన్లు చేస్తారనే ప్రచారం జరిగింది.

విమానాల్లో ఘరానా దొంగ

ఫ్లైట్లలో తిరుగుతూ ఓ ఢిల్లీ వాసి చోరీలు

- 110 రోజుల్లో 200 సార్లు విమాన ప్రయాణం
- పది కేసుల్లో 2 కేజీల బంగారం, విలువైన వస్తువుల చోరీ



రాజేష్ కపూర్



వివరాలు వెల్లడిస్తున్న శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి

శంషాబాద్: బస్సులు.. రైళ్లలోనే కాదు.. ఫ్లైట్లలో కూడా మీ పక్కనే ఉన్న అపరిచిత ప్రయాణికుల పట్ల కాస్త జాగ్రత్తగా ఉండాలి! విమానాల్లో మహిళా ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని వారి లగేజీల్లోని బంగారం ఇతర విలువైన వస్తువులను చోరీ చేస్తూ కొంతకాలంగా అటు ప్రయాణికులు.. ఇటు పోలీసులను ఉక్కిరిబిక్కిరి చేసిన ఓ ఘరానా దొంగ ఎట్టకేలకు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు.

రైళ్లలో చోరీలతో మొదలుపెట్టి

శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. న్యూఢిల్లీ పహాడ్ గంజ్ ప్రాంతానికి చెందిన రాజేష్ కపూర్ (40) వ్యాపార కుటుంబానికి చెందిన వాడు. జల్సాలకు అలవాటు పడిన ఇతగాడు సులువుగా డబ్బు సంపాదించేందుకు చోరీల బాట పట్టాడు. కొన్నేళ్ల కిందట వరకు రైళ్లలో చోరీలు చేస్తూ గడిపేవాడు. ఆ తర్వాత రైళ్లలో చోరీలు మానేసిన రాజేష్ కపూర్.. ఢిల్లీకి చెందిన దినేష్ గుప్తా సహకారంతో విమానాల్లో చోరీలు చేసేందుకు పథకం వేశాడు. ఈ మేరకు రిషి కపూర్, యశ్‌పాల్ కపూర్, మహదేవ్ పేర్లతో నకిలీ ఐడీ కార్డులు తయారు చేయించుకుని ఆ పేర్ల మీదే ప్రయాణాలు చేస్తూ చోరీలు చేయడం మొదలెట్టాడు.

కనెక్టివిటీ ఫ్లైట్లలోనే..
మహిళలు, వృద్ధులే టార్గెట్

విదేశాల నుంచి నేరుగా ఎయిర్‌పోర్టులకు వచ్చే ప్రయాణికులు వాటి కనెక్టివిటీ (అనుసంధానం) ఉన్న విమానాల్లో దేశీయంగా ఆయా గమ్యస్థానాలకు వెళ్తుండటం పరిపాటి. ఇలా కనెక్టివిటీ ఉన్న విమానాల్లో టికెట్ తీసుకునే రాజేష్ కపూర్ అదే విమానంలో ప్రయాణించే మధ్యవయస్సు, వృద్ధ మహిళలను గమనించి వారి లగేజీ పక్కనే తన లగేజీని సర్దుతాడు. మహిళలు నిద్రపోయే సమయాల్లో లేదా వారు పరిశుభ్రత గదులకు వెళ్లిన సమయంలో లగేజీలను సర్దినట్లుగా చేస్తూ వారి లగేజీల్లో ఉన్న బంగారం, లేదా ఇతర విలువైన వస్తువులను తన లగేజీలోకి వేసేసుకుంటాడు. దొంగిలించిన బంగారాన్ని తీసుకెళ్లి తన సహచరుడు దినేష్ గుప్తాకు అందజేస్తాడు. ఆ చోరీ బంగారాన్ని తాకట్టు పెట్టి దాని ద్వారా వచ్చిన డబ్బులతో విలాసవంతంగా గడుపుతున్నారు.

దేశంలోని అన్ని నగరాలను చుట్టేస్తూ..

గత 110 రోజుల్లో రాజేష్ కపూర్ ప్రధానంగా ఢిల్లీ, చండీగఢ్, అమృత్‌సర్, హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు తదితర ప్రధాన నగరాల్లో ఏకంగా 200 సార్లు విమాన ప్రయాణం చేశాడు. ఇలా విమానాల్లో తిరుగుతూ ఏకంగా రెండు కేజీల బంగారాన్ని చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్‌లో ఐదు చోరీ కేసులు, వనస్థలిపురంలో ఒకటి, ఢిల్లీలో నమోదైన నాలుగు కేసుల్లో రాజేష్ కపూర్‌ను నిందితుడిగా గుర్తించారు. వివిధ సాంకేతిక ఆధారాలతో గుర్తించిన ఇతడిని ఢిల్లీ విమానాశ్రయం పోలీసులు ఈ నెల 10న అరెస్ట్ చేశారు. ఆర్‌జీఐఏ పీఎస్‌లో నమోదైన కేసుల్లో కూడా నిందితుడు కావడంతో ఆర్‌జీఐఏ పోలీసులు ట్రాన్సిట్ వారెంట్ ద్వారా అరెస్ట్ చేసి తీసుకొచ్చారు. నిందితుడి నుంచి ఒక కేజీ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. సదరు నిందితుడికి విమాన ప్రయాణం నిరాకరించే విధంగా ఎయిర్‌లైన్స్ సంస్థలు చర్యలు తీసుకునేందుకు లేఖలు కూడా రాస్తున్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసులను డీసీపీ అభినందించారు.

అప్రమత్తంగా ఉండాలి

విమానాల్లో అపరిచిత ప్రయాణికులతో అప్రమత్తంగా ఉండాలి. లగేజీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి. విలువైన వస్తువులు తాళం ఉన్న బ్యాగుల్లో మాత్రమే భద్రపర్చుకోవాలి. ఒంటరి, వృద్ధ మహిళలతో పాటు ప్రయాణికులందరూ జాగ్రత్తలు పాటించాలి.
– నారాయణరెడ్డి, శంషాబాద్ డీసీపీ

బీటెక్ విద్యార్థి బలవన్మరణం

ఆర్థిక ఇబ్బందులా..
మరేదైనా కారణామా..?

ఇబ్రహీంపట్నం: బీటెక్ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐలు రామకృష్ణ, మైబెల్లి తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా అరుపాలెం మండలం, మామునూర్ గ్రామానికి చెందిన సంగెపు నరేంద్ర (27) ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఆదిబట్ల ఏరోస్పేస్‌లో పార్ట్ టైం జాబ్ చేస్తూ ఇబ్రహీంపట్నం ఎంబీఆర్ నగర్‌లోని ఎస్‌వీ బాయ్స్ హాస్టల్ ఉంటున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి హాస్టల్ రెండో అంతస్తులోని తన గదిలో బెడ్ షీట్‌తో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. షాపింగ్ కోసం నగరానికి వెళ్లిన రూంమేట్స్ వచ్చి చూసేసరికి విగతజీవిగా మారి కనిపించాడు. దీంతో వారు హాస్టల్ యజమాని వేణుకు సమాచారం ఇచ్చారు. వెంటనే మృతుని కుటుంబసభ్యులు, పోలీసులకు విషయాన్ని తెలియజేశారు. మృతుని తండ్రి రాంబాబు, బంధువులు శనివారం ఉదయం హాస్టల్‌కు చేరుకుని బోరున విలపించారు. తమకు ఎవరిపైనా అనుమానం లేదని, ఆర్థిక ఇబ్బందులు కారణం కావచ్చని తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని స్థానిక ప్రభుత్వాస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కాగా నరేంద్ర మొబైల్ ఫోన్ లాక్ ఓపెన్ కాలేదు. కాల్ డేటాను పరిశీలిస్తే ఆత్మహత్యకు ప్రేరేపించిన కారణాలు ఆర్థిక ఇబ్బందులా లేక మరేమైనా ఉన్నాయా అనేది స్పష్టమయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.



సంగేపు నరేంద్ర (ఫైల్)



రక్తపు మడుగులో రవి

హాస్టల్ భవనంపై నుంచి దూకి...

లాలాపేట: తార్నాకలోని ఓయూ ఇంటర్నేషనల్ హాస్టల్ విద్యార్థి హాస్టల్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం జరిగింది. ఓయూ పోలీసులు తెల్పిన మేరకు.. వికారాబాద్ జిల్లాకు చెందిన ముల్కగల్ల రవి (25) నిజాం కళాశాలలో ఎంఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తార్నాకలోని స్టూడెంట్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. శనివారం రెండంతస్తుల హాస్టల్ భవనంపై నుంచి దూకాడు. పెద్ద శబ్దం రావడంతో గమనించిన తోటి విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది 108కు ఫోన్ చేశారు. అక్కడి నుంచి వెంటనే ఆర్టీసీ ఎక్స్ రోడ్డులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. తలకు, ముక్కుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆత్మహత్యాయత్నానికి ప్రేమ వ్యవహారమే కారణమని తెలుస్తోంది. ఈమేరకు పోలీసులకు సూసైడ్ నోట్ లభించిందని తెలిసింది.

అతి వేగమే ప్రాణం తీసింది..

- ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న బైక్
- ఇద్దరు మైనర్లు అక్కడికక్కడే మృతి
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరొకరు



మృతిచెందిన ఉదయ్‌కుమార్, సోనూ

మూసాపేట: అతి వేగంగా వెళ్తూ ఆగిఉన్న డీసీఎంను బైక్‌తో ఢీకొనడంతో ఇద్దరు మైనర్లు మృతి చెందగా ఒకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూరారంలోని రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన మైనర్లు ఉదయ్‌కుమార్(17), సోనూ(17), గాజులరామారం ప్రాంతానికి చెందిన మైనర్ షఫీ(17) స్నేహితులు. వారు కొత్త డియో బైక్‌పై సూరారం నుంచి కేపీహెచ్‌బీకి అతి వేగంగా వెళ్తున్నారు. కూకట్‌పల్లిలోని సూపర్‌మార్కెట్ సమీపంలో రోడ్డు పక్కన నిలిపి ఉన్న డీసీఎం వ్యాన్‌ను వెనుక నుంచి వేగంగా ఢీకొట్టారు. ఉదయ్‌కుమార్, సోనూ అక్కడికక్కడే మృతి చెందగా, షఫీ తీవ్ర గాయాలతో కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని మాసాబ్ ట్యాంక్ మురదాబాద్, చాచా నెహ్రూనగర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతులు, మరమ్మతు పనులను పరిశీలించి, విద్యార్థులకు నోటుబుక్కులు అందించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంను పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అందంగా, ఆదర్శంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. పాఠశాలకు కావలసిన బెంచీలను అందించాలని, ఒక టీచర్‌ను డిప్యూటేషన్‌పై వేయాలని డీఈఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు, షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ యాదయ్య, డిప్యూటీ ఈఈ వెంకటేశ్వర్లు, ప్రధాన ఉపాధ్యాయులు అబ్దుల్ సాజిద్, వసుధ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందిస్తున్న కలెక్టర్ అనుదీప్

ఘర్షణకు దారితీసిన వివాహేతర సంబంధం

భర్తను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని చితకబాదిన భార్య

అంబర్‌పేట: కట్టుకున్న భర్త పరాయి మహిళతో సహజీవనం చేయడాన్ని ఓ భార్య తట్టుకోలేకపోయింది. ప్రియురాలితో ఉంటున్న భర్త ఇంటి చిరునామా తెలుసుకొని..పిల్లలు, కుటుంబసభ్యులతో కలిసి వెళ్లి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని ఇద్దరిని చితకబాదింది. ఈ సంఘటన శనివారం అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీస్‌ల కథనం ప్రకారం..రాంనగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్‌కు అదే ప్రాంతానికి చెందిన మెర్సీతో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు. ప్రవీణ్‌కుమార్ జీఎస్‌టీ, ఇన్‌కంటాక్స్ కన్సల్‌టెంట్ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నాడు. ఇతని వద్ద పనిచేసే మహిళతో సన్నిహితంగా వ్యవహరించాడు. ఆ మహిళతకు సైతం భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రవీణ్ ఆ మహిళతో కలిసి బాగ్ అంబర్‌పేట డీడీ కాలనీలో సహజీవనం చేస్తున్నారు. అప్పటినుంచి భార్య మెర్సీ భర్తతో గొడవ పడుతోంది. ఇతని ప్రవర్తనపై మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అయినా మారకపోవడంతో శనివారం డైరెక్టుగా వారిద్దరు నివాసం ఉంటున్న ప్రాంతానికి వెళ్లి చితకబాదింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను సముదాయించారు. ప్రవీణ్‌కుమార్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఒకరిపై ఒకరు అంబర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. మహిళా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు కోర్టు పరిధిలో ఉండడంతో న్యాయ సలహా తీసుకొని కేసు విచారిస్తామని ఇన్‌స్పెక్టర్ అశోక్ తెలిపారు.

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలి

సాక్షి, సిటీబ్యూరో: ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యతను మరింతగా పెంపొందించుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శనివారం నగర శివారులోని ఇబ్రహీంపట్నంలోని శ్రీదత్త విద్యాసంస్థల్లో ప్లేస్‌మెంట్ ఎచీవర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్టీనేషనల్ కంపెనీ కాగ్నిజెంట్ ఏపీ అండ్ తెలంగాణ హెచ్‌ఆర్ మేనేజర్ జితేందర్ సింగ్, వర్చుసా క్యాంపస్ ఇండియా మేనేజర్ అభిషేక్ తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచి మూడవ సంవత్సరం వరకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రణాళికతో పరిశ్రమలకు కావల్సిన సాంకేతిక నైపుణ్యాలకు తగట్టుగా తీర్చిదిద్దబడుతారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ పాండురంగా రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ జీఎస్‌వీ విభవ్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సెంథిల్‌కుమార్, చంద్రశేఖర్, డీన్స్ అచ్యుత రావు, రమేష్ తదితరులు ప్రసంగించారు. సుమారు 500 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, 100 మందికి పైగాపూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

'అవగాహన లేకనే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆరోపణలు'

పంజగుట్ట: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి ఫ్లైయాష్‌పై కనీస అవగాహన లేనందునే మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఫ్లైయాష్ ట్రాన్స్‌పోర్టర్స్ నేత సమద్ నవాబ్ ఎద్దేవా చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి ఎన్‌టీపీసీకి వెళ్లి ఫ్లైయాష్ గురించి పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. పొన్నంపై ఆరోపణలు సరికావన్నారు.

నేడు దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ

సుల్తాన్‌బజార్: ఉదయ్‌పూర్ నారాయణా సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో కోఠి ఇసామియాబజార్ ఈడెన్‌గార్డెన్‌లో ఆదివారం 800 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేయనున్నారు. ముందుగా గుర్తించి కొలతలు తీసుకున్న దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.


సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న ఆభరణాల పట్టివేత

చిలకలగూడ: అక్రమంగా తరలిస్తున్న బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్న ఘటన చిలకలగూడ ఠాణా పరిధిలో జరిగింది. నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాళ్ వివరాల ప్రకారం..సికింద్రాబాద్ మెట్టుగూడలోని అపర్ణ అస్మాన్స్ ఎవరెస్ట్ అపార్ట్‌మెంట్ నుంచి కారులో బంగారు, వెండి ఆభరణాలు తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు పథకం ప్రకారం దాడి చేసి వివరాలు అడగగా..సరైన పత్రాలు లేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించారు. ఆభరణాలను తరలిస్తున్న మెట్టుగూడకు చెందిన బజ్జూరి పూర్ణచందర్, వరంగల్ వాసి సయ్యద్‌బాబాషరీఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. రెండు బాక్స్‌ల్లో 2.5 కిలోల బంగారు, డైమండ్, కిలో వెండి ఆభరణాలు ఉన్నాయని, వీటి విలువ మార్కెట్‌లో రూ.2 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. కాగా సదరు బంగారు ఆభరణాలు పద్మారావు నగర్‌లోని ఓ జ్యువెలరీ షాపునకు చెందినవిగా తెలిసింది.

రాష్ట్ర వ్యాప్తంగా 500కు పైగా ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లు

రాయదుర్గం: తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు 500కు పైగా ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయని, మరో ఏడాదిన్నరలో కొత్తగా 3 వేలకు పైగా చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పాలని భావిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ, ఆటోమోటివ్ ఈవీ సెక్టార్ డైరెక్టర్ వి.సి.గోపాల కృష్ణన్ పేర్కొన్నారు. టీహబ్ ప్రాంగణంలో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో ఈవి (ఎలక్ట్రిక్ వెహికిల్స్) చార్జింగ్ అప్ ఫర్ ఈ–మొబిలిటీ సదస్సు–2024ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చార్జింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలిపారు. టీజీఆర్‌ఈడీసీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామకృష్ణ, ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు మీలా జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో బీఎండబ్ల్యూ కారు దగ్ధం



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని రోడ్ నం.45లోని నందగిరి హిల్స్ చౌరస్తాలో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు ఓ బీఎండబ్ల్యూ కారు అగ్నికి ఆహుతి అయింది. ఈ కారులో ఎవరున్నారు..? కారు ఎవరిది..? అనే వివరాలు తెలుసుకోడానికి జూబ్లీహిల్స్ పోలీసులు ఆరా తీస్తున్నారు. టీఎస్ 09 ఎఫ్‌ఎఫ్ 1880 నంబరు బీఎండబ్ల్యూ కారు జూబ్లీహిల్స్ రోడ్ నం–45లోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి ఫ్లైఓవర్ మీదుగా సినీ హీరో బాలకృష్ణ నివాసం వైపు నుంచి ఫిలింనగర్ వైపు వెళ్తుండగా ఒక్కసారిగా కారులో పొగలు రావడంతో అందులో ఉన్న వ్యక్తి కిందకు దిగారు. క్షణాల్లోనే ఇంజన్‌లో నుంచి మంటలు రావడం, కారు మొత్తం మంటలు వ్యాపించడంతో కారు నడుపుతున్న వ్యక్తి భయంతో అక్కడి నుంచి పరుగులు తీశాడు. ఘటన స్థలంలో వాహనదారులు ఫైర్ ఇంజన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ అక్కడికి చేరుకునేలోగానే కారు పూర్తిగా దగ్ధమైంది. నడిరోడ్డుపై కారులో మంటలు వ్యాపించడంతో అసలే ట్రాఫిక్ రద్దీతో కిటకిటలాడే రహదారులన్నీ వాహనాలతో స్తంభించిపోయాయి. ఫలితంగా స్తంభించిన ట్రాఫిక్‌ను దాటుకొని ఫైర్ ఇంజన్ రావడం చాలా కష్టతరమైంది. ఎట్టకేటకు ఫైర్ ఇంజన్ ఘటన స్థలానికి చేరుకున్నా.. అప్పటికే కారు పూర్తిగా కాలిపోవడంతో ఉపయోగం లేకుండా పోయింది. ఈ కారు ఎవరిది, ఎవరు నడుపుతున్నారు.. ఎందుకు కాలిపోయింది.. అనే వివరాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటన స్థలాన్ని జూబ్లీహిల్స్ ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు పరిశీలించి, రెండు గంటలు శ్రమించి కొంతమేర ట్రాఫిక్‌ను అదుపులోకి తీసుకువచ్చారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

■ శంకర్‌పల్లి, చేవెళ్ల, పరిగి, షాద్‌నగర్, శంషాబాద్, తాండూర్, మహబూబ్‌నగర్, ల్యాండ్స్ & ప్లాట్స్, విల్లాస్ అన్ని రకాల ప్రాపర్టీస్ అమ్మ / కొనబడును. ఫైనాన్స్ కలదు. ఫోన్: 9440571029 [H-778865]

■ యాదగిరిగుట్టలోని మాసాయిపేట్ ఊరిలో కుబేర వెంచర్‌లో ప్లాట్లు అమ్మదలిచినవారు సంప్రదించండి. ఫోన్: 6305383040, 9059691433 [HA-14388]

■ తూప్రాన్, చేగుంట, శంకర్‌పేట NH-44 ఏరియాలలో ఓపెన్ ప్లాట్లు మరియు భూములు (ల్యాండ్స్) అమ్మబడును. సంప్ర: 8143225006 [H-799886]

■ గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్, ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సం॥ 9399955545 [G-9215]

AGRI LAND FOR SALE

■ బాపట్ల జిల్లా, కొరిశపాడు (మం) మేదరమెట్ల దగ్గర, దైవాలరావూరు గ్రామంలో షుమారు 19 ఎకరాల వ్యవసాయ భూమి (Agriland) అమ్మబడును. సం॥ ✆ 99891 57441, 99088 62323. [O-192143]

BULDING CONSTRUCTION

■ D&D Constructions, We undertaking all types of construction & Interiors Indp. Houses, Buildings, Industrial Sheds, Renovation Ph: 7978509880 [H-778741]

BUILDING MATERIAL

■ భవన నిర్మాణ కూల్చివేత వ్యర్థాలను GHMC వారి అధికారిక అనుమతి పొందిన సంస్థ ద్వారా సేకరించి తరలించబడును. సంప్ర: 18002030033, 7330000203. [H-778862]

FOR SALE

■ మంచి రన్నింగ్‌లో ఉన్న Pickles Shop అమ్మకానికి కలదు. Including all Setup at లక్ష్మీనగర్, రామాలయం రోడ్, వివేకానంద నగర్, కూకట్‌పల్లి. ఫోన్: 9182617937 [H-799892]

FLAT FOR SALE

■ Flat for Sale 3BHK Flat GHMC Permission Registered near Urdu Hall, Hyderguda. Ph: 9849092979 [HA-13683]

■ Ameerpet, Yellareddyguda, 2 BHK, East Face, 845 Sft. G+3, 3rd Floor Bike Parking, Car Parking. Avail. For Rent 49L. No lift. Ph:7386868635 [HA-14342]

■ OU Colony, Lanco Hills Road, Aditya Athena, Gated Community, N/F, 12 th Floor, 3 BHK, 2435 sft, Ready To Occupy, 2 Spacious Car Parking. Ph: 9848456899 [HA-219]

■ SALE - 2 BHK Flat at CBR Estate, Miyapur Bombay Highway, Hyderabad, Please Contact Mobile No: 9969703979 [HA-1169]

■ Fully Furnished & Ready To Occupy Brand New 3 BHK Flats For Sale @ Uppal - Pocharam Before Ramky Orion 2 min Drive from National Highway & 5 min Drive to ORR. Contact: 8019821555 [HA-97622]

■ Ready to Occupy New 3 BHK 1575 & 1675 Sq.Ft Super Deluxe Flats For Sale at Mallapur, Nacharam. Rathi Constructions Mahesh: 9848577552, 6302946914 [H-778922]

■ Brand New Flats For Resale. Gated Communities. Near Habsiguda, ECIL, Cherlapally, Yapral. Many Options For Every Budget. Call Now Ph: 08069045555 [HA-242]

HOUSE FOR SALE

■ హయత్‌నగర్ మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 గజాలు S/F, 1600 Sft. కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. బ్రాగునీరు, డ్రైనేజీ కూడా కలదు. కేవలం 97 లక్షలు మాత్రమే. ఫోన్: 9849688626. [HA-1598]

LAND FOR LEASE

■ శ్రీశైలం హైవేకి ఆనుకొని ముచ్చెర్ల క్రాస్‌లో 3000 గజాలు DTCP 95x288 ft, 3 పక్కల BT రోడ్డు E/F వ్యాపారాలకు అనుకూలం. సంప్ర॥ 9441922102 [HA-1927]

LAND FOR SALE

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 6309413937 [V-1988]



2 & 3 BHK FLATS FOR SALE at Hayath Nagar - Injapur Road, Venkateshwara Nagar Colony with all Amenities Ph: 9441 85 6864, 9848 98 8033

■ Srisailam Hiway facing 2 Acres commercial land for Sale near Tollgate Dindi project usefull for Daba, Hotel, Farm House. 9502266888, 9440147855 [H-14394]

■ One Acre Agriculture Land For Sale In Aziznagar Near APPA Junction East & South Road Contact 9000149777, 9000149888 [H-796219]

PLOT FOR SALE

■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 18,500/- సంప్ర: ✆ 63028 55524 [B-23]

■ బాలానగర్, IDPL క్వార్టర్స్ వెనుక, HYD 300 గజాలు W/F 45x60, LRS ఉంది, Reg అవుతుంది. లోను వస్తుంది. No Slum. ఫోన్: 9441922102 [HA-1926]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్ లేఅవుట్‌లో 40 Ft. BT రోడ్డు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥రూ. 6500/– లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1987]

■ 600 చ॥గ॥ ప్లాట్ తుర్కపల్లి, శామీర్‌పేట్ దగ్గర North ఫేసింగ్, ప్లాట్ నం. 711 సుచీర్ ఇండియా వెంచర్. R. రాజేంద్రప్రసాద్ సంప్ర: 9989149032 [H-796116]

■ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు. సంప్ర: 9949695027 [H-796168]

■ E/ F Open plot 172 Sq.Yards HUDA approved Layout in Engineer's Colony, Phase - I, Chantalkunta, LB Nagar near Jahangir Colony, 9866222055 [QA-1104]

■ Total 800 sq.yrd, Plot can be given Divided 200 sq.yrd , Each Party. at Sai Nagar Colony, Balapur, Saroor nagar, R.R. Dist. Ph: 9493650994 [H-97646]

■ Tukkuguda & Maheshwaram Lands Available 1 acre to 40 Acres Plots 200 to 1000 Yard For Buy & Sale. Call 9908224832 [HA-1829]

■ Manikonda Panchavati Colony 400 Sq.Yds, N/F, 30' Road, per Sq.Yard Rs.1,55,000/- for Sale. Ph: 9246546336 (10am to 9pm) [HA-4327]

■ HMDA Villa Open Plots in Vijayawada High Way 50 Acres, Under Choutuppal Municipality A Big Growth Fully Developed C.C Roads and Special 150 Road in Future RRR Connectivity. Pl Contact: 6301831616 [HA-3958]

■ TLR Ventures Villa Plots With DTCP & 5 Years Oldmangolress @ Shadnagar Beside Bangalore Highway Bank Loan. 8501881336 [HA-62]

Services

■ కోర్టు కేసులతో బాధపడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. (Party in Person) మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B. Nagar, HYD. ఫోన్: 7893011777, 7702771626 [HA-14378]

■ R2 INTERIORS Carpentry Wooden Work, Sofa, Doors, Cupboards, Fall Celling, Wooden Polish, Modular Kichen, Wall Painting Water Proofing Ph: 9949360297 [HA-13678]

సహృదయ వృద్ధ ఆశ్రమం A/c & Non A/c ఉప్పల్, కూకట్‌పల్లి (HYD), వరంగల్ మంచానపడ్డ వృద్ధులకు, పేషంట్లకు విశాలమైన భవనంలో ప్రశాంత వాతావరణంలో సేవలు అందించబడును 24 గం॥ ఆయాలు, నర్సులు, డాక్టర్ సేవలు కలవు 9701046223

ASTROLOGY

■ ప్రముఖ వాస్తు సిద్ధాంతి డాక్టర్ కంచాల హనుమంతరావు గారు మీ ఇల్లు, ఇంటి స్థలాలు, ఆఫీసులు మరియు కమర్షియల్ కాంప్లెక్స్‌లకు వాస్తు చూసి వాస్తు లోపాలు సరిచేయుదురు. సంప్ర : 92466 24248 [V-823805]

BEAUTY CARE

■ Women Care: Obesity, Depression, Physically & Fitness, Body Pains, other Health Problems. Ayur & Herbal, Trmt. Avail. Counciling at your home for appt. Cont: Dr Ram 9346931006 [HA-14370]

WANTED

■ టీన్స్ బ్యూటీ పార్లర్‌లో పనిచేయుటకు అడ్వాన్స్ కోర్స్ తెలిసి, అనుభవం గల బ్యూటీషియన్స్ అర్జెంట్‌గా కావలెను. మంచి జీతం. నేరేడ్‌మెట్. సంప్ర॥ 9392321226 [H-778818]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్:9100329739 [H-800419]

BUSINESS OFFER

■ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం Mutual Funds లో SIP / LUMSUM పెట్టుబడుల కోసం కాల్ చేయండి 9247837147 [HA-13663]

HEALTH CARE

PHYSIOTHERAPY

■ Full Body Oil Massage & Physiotherapy Services: Spondylitis, Paralysis, Knee Pain & Body Pains etc Home service (Ladies Only) Cell: 9347222072 [H-796212]

HOME NEEDS

PEST CONTROL

■ ప్రభుత్వ గుర్తింపుగల వి.శారద పెస్ట్ కంట్రోల్ చెదలు, 2BHK 3000, 3BHK 4000, బొద్దింకలు, బల్లులు వాసనలేని జెల్ స్ప్రే. ఫోన్: 7993180649. [HA-97485]

PERSONAL CARE

CHANGE OF NAME

■ నేను అనగా మదన సత్యమ్మ భర్త Late మదన యాదగిరి, R/o H.No.13-17-80, సింధూ నియో నేట్ అపార్ట్‌మెంట్, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం.4, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500060 అడ్రస్‌లో ఉంటాను. నా పేరు మదన లక్ష్మమ్మ నుండి మదన సత్యమ్మ గా మార్చబడినది. [H-801635]

MISSING



CHHAYA (48 yrs) Any Information Please Contact: 9490694475, 9133138538

■ I, Upadrasta Venkata Naga Pardha Saradhi S/o Upadrasta Srirama Chandra Murthy R/o 2-22-161/21, F-202, Saikrupa Residency, Madhavi Nagar, Kukatpally, Hyderabad, Telangana, 500072. Changed My Daughter Name from UPADRASTA VENKATA NAGA SAI SRI HASINI to UPADRASTA HASINI for all Purposes [H-796222]

■ I, Manne Venkatesham S/o Manne Rangaiah R/o: H.No. 3-62, Ramachandra puram, Tellapur, Medak. Changed My Name MANEY VENKATESHAM to MANNE VENKATESHAM for All Purpose. [H-796221]

LOST

■ I, K. Shekar babu S/o Deva Dass, R/o. H. No.9-9-122/104, Pooja apts, Reddy colony, Saidabad, Hyd. I, While I went to Xerox shop at Xerox shop near SRO office champapet, I lost first page of my original sale deed Document No:8046/1990. if any body found Ph:6281342647 [HA-801636]

■ I, Kuchimanchi Narsimha S/o. Late K.Subramanyam. I lost my Original sale deed Doc. No:12580/1991, SRO Hayathnagar, R.R.Dist. While travelling near Chaitanya puri on 05/6/2024. If found call 9515238853 [H-796117]

OLD AGE HOME

■ ఈశ్వర్ హోంకేర్ సర్వీస్ 24 గంటలు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను, చూసుకోవడానికి ఇంటి / వంట పనికి కేర్ టేకర్స్‌ను మీ ఇంటికి పంపించబడును. ఫోన్: 8374551099/ 9704723300 [H-796079]

■ వృద్ధులు & భార్యాభర్తలు, Rtd ఎంప్లాయీస్, సింగిల్ & షేరింగ్ రూమ్స్, మేడిపల్లి / ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. Ecil, చీర్యాల్ 'x' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్:7981467036, 9391039990, 8074327715 [H-778817]

■ ఒమేగా హోంకేర్ వంట / ఇంటిపని చేయుటకు, వృద్ధులను, పేషెంట్స్‌ను, చిన్న పిల్లలను 24 గం॥లు చూసుకొనుటకు మీ ఇంటికే కేర్‌టేకర్స్‌ను పంపబడును. హైదరాబాద్. ఫోన్ 8977639664 / 8977639665 [H-799891]

TOURS & TRAVELS

■ సాయిటూర్స్: జూలై 2 రాజస్థాన్ టూర్, జూలై 13 మహారాష్ట్ర టూర్ అష్టవినాయకులు, షిరిడి, జూలై - 21 కర్ణాటక టూర్, జూలై 22 రామేశ్వరం టూర్, ఆగస్టు - 24. కాశీ 9 నిద్రలు. 16 Sep గుజరాత్ టూర్. ఫోన్ 9848664831 [H-796077]

■ SVS Tours: అమర్‌నాథ్, చార్‌ధామ్, వైష్ణోదేవి, గుజరాత్, ఉజ్జయిని, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, మరిన్ని వివరాలకై. సంప్ర: 9030123243, 7386579123 [H-189658]

Wanted

■ Hyd ఇంట్లో 9 సం॥ల బాబుని చూసుకోవడానికి 25/40 సం॥లోపు స్త్రీలు కావలెను. జీతం + ఫుడ్ + రూమ్ మాదే. అర్జెంటుగా కావలెను. సంప్ర॥ Vaddi Kasulu 8686383840, Durga 9290033368 [H-796223]

■ రిసెప్షన్, టెలికాలర్స్ Bi PC, ల్యాబ్స్, టెక్నీషియన్స్, ఆఫీస్ బాయ్, డ్రైవర్లు, సూ॥వైజర్స్, ఆయాలు, కుక్స్, హెల్పర్స్, గార్డెన్ వర్కర్లు, వాచ్ మెన్, Qly: 7th - డిగ్రీ, Age: 16–72, జీ॥ 15–18, ఫ్రీ రూం మీల్స్. 9505288777 [H-778739]

■ గైనకాలజిస్ట్ & OT టెక్నీషియన్ కావలెను. అన్ని సదుపాయాలు గల ములుగు, వరంగల్ లోని ఒక హాస్పిటల్‌లో ఫుల్ టైమ్ కొరకు సంప్రదించండి నెం. 9949015656. [Z-1080589]

WANTED TELECALLERS
ప్రముఖ హెల్త్‌కేర్ సర్వీస్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. మంచి జీతం కలదు.
@ అమీర్‌పేట్
9121092999, 7995362999

■ ప్రముఖ విద్యాసంస్థకు మేల్ ప్రిన్సిపాల్ కావలెను. Age below 50 Years, Salary: 40000/- పనిచేయు స్థలం: అమీర్‌పేట, హైదరాబాద్. Please Contact: 92487 33323 [G-5445]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 04040123376 [H-800420]

■ RTC x రోడ్స్, HYD హాస్టల్‌లో వంట మాస్టర్‌గా స్త్రీ / పురుషులు, భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉచిత వసతి+ భోజనం. ఫోన్: 9618940159, 8897150850 [HA-14393]

■ నైట్ వాచ్ మెన్, ఒంటరి మగవారు Hyd బాలానగర్ అపార్ట్‌మెంట్‌లో వసతి వంటలేదు. సా॥7 గం॥ - ఉ॥7 గం॥వరకు. డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. 10 వేలు జీతం. ఫోన్: 9440329097 [HA-1902]

■ అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు, ANM/ GNM నర్సులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-788094]

■ వంట, ఇంటి పనికి, పిల్లలను, వృద్ధులను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-800416]

■ 30 to 60 Yrs వారికి రియల్‌ఎస్టేట్ రంగంలో భారతదేశం లోనే ప్రథమస్థానంలో గల ఒక పెద్ద సంస్థలో మేనేజర్స్ కావలెను. నె॥ 2 Lac. సంపాదన, GV Reddy. ఫోన్: 9491337309 [H-778733]

■ ఉప్పల్ డిపో వద్ద మాఫార్మా కంపెనీకి ఆఫీస్ అనుభవం గల క్లర్క్ విత్ కంప్యూటర్ ఆపరేటర్, హెల్పర్ బాయ్స్, ప్యాకింగ్ గార్ల్స్ కావలెను. ఫోన్: 9515906315 [H-778816]

■ సికింద్రాబాద్‌లో ప్రముఖ కార్పొరేట్ కంపెనీ భువనగిరి దగ్గర ప్లాట్లు మార్కెటింగ్ చేయుటకు (M/F) BDE కావలెను పార్ట్/ఫుల్ టైం (LIC, VRS, ఫ్రెషర్స్/EXP) నెలకు 1 లక్ష పైన సంపాదించుకోనే అవకాశం. సంప్ర: 9866845031 [H-778857]

■ డ్రైవర్స్ కావలెను: LB నగర్‌లో గల Concord డ్రగ్స్ Ltd కంపెనీకి అనుభవం గల డ్రైవర్స్ అర్జెంటుగా కావలెను. ఫోన్: 7032640251 [HA-1540]

■ Wanted Urgently Business Partner Male/ Female for Tea & Snacks at Abids for Details. Contact: 8341108720 WP only [H-778923]

FACULTY TEACHERS

■ SVR High School Req: 6-10th All Sub (Tel, Hindi, Eng, Maths, Science, Social) & Lady Incharges. B.Hills. 7032972345, 7032962345 [HA-796218]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : జాకెపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం
వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell :9912225453

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పలి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

కూరగాయల ధరలు

శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డ రైతుబజార్‌లో వివిధ కూరగాయల ధరలు ఈ విధంగా ఉన్నాయి. టమాట కిలో రూ. 47, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 60, బజ్జీమిర్చి 65, క్యాప్సికమ్ 70, పచ్చకాకర 47, పందిరి బీర 75, క్యాబేజీ 23, క్యారెట్ 40, దొండ 28, గుండుబీన్స్ 135, గింజ చిక్కుడు 55, గోకరకాయ 50, కీర 32, దోసకాయ 25, రూట్‌రూట్ 19, ఉల్లిగడ్డ 35, ఆలుగడ్డ 35, చామగడ్డ 40, మొరంగడ్డ 40, కందగడ్డ 45, సొరకాయ 13, పొట్లకాయ 18, అరటికాయ 11, మునగకాయ 3-4, ముల్లంగి రూ. 4-5 ప్రకారం ధర పలుకుతున్నాయి. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

లిబర్టీ: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ పేదలకు పండ్లు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం భట్టివిక్రమార్క అవిరళ కృషి చేశారని అన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపతున్నారని పేర్కొన్నారు. నేతలు యాదయ్య, మల్లయ్య, డేవిడ్, భాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పుట్టినరోజు



శుభాకాంక్షలు తెలుపుతున్న వర యాళ్ల

శ్రీనగర్‌కాలనీ: అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు రవణం స్వామినాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వ్యాపారవేత్త వర యాళ్ల, చిరంజీవి అభిమానులు పూలమాలలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కోయ హరిమోహన్, నల్ల పవన్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వరదనీటి మళ్లింపు పనులు ముమ్మరం

- పలుచోట్ల కొత్తగా పైప్‌లైన్లు
- నాలుగైదు రోజుల్లో పూర్తి చేసే అవకాశం



బంజారాహిల్స్ కేబీఆర్ పార్కును అనుకుని నిర్మిస్తున్న వరదనీటి పైప్‌లైన్

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-11లోని ఉదయ్‌నగర్‌లో నెల క్రితం కురిసిన భారీ వర్షానికి నాలాకు ఒకవైపు నిర్మించిన రాతి కట్టడం కూలిపోయింది. దీనిపై నిర్మించిన ఫెన్సింగ్ కూడా గాలి దుమారానికి కుప్పకూలింది. ఘటనాస్థలాన్ని అదేరోజు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్‌రోస్ సందర్శించి వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. దీంతో జీహెచ్ఎంసీ సర్కిల్-18 ఇంజినీర్లు ఈ నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. సిమెంటుతో నిర్మాణ పనులు ముమ్మరం జరుగుతున్నాయి. వర్షాకాలం నేపథ్యంలో ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వరదలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఈ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి.

- బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-2లోని కేబీఆర్ పార్కును ఆనుకుని క్రీమ్‌స్టోన్ ఎదురుగా తరచూ వరదనీటితో పార్కు పక్కన ఫుట్‌పాత్‌తో పాటు పార్కింగ్ స్థలం అంతా వరదతో నిండిపోయి ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతుండడంతో సమస్య పరిష్కారం కోసం ఇక్కడ ఒక ఫీట్ వరదనీటి పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టారు.
- ప్రస్తుతం నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. మరో నాలుగైదు రోజుల్లో ఈ పైప్‌లైన్ నిర్మాణం పూర్తి చేసి వరదనీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.
- రూ. 9 లక్షల వ్యయంతో ఇక్కడ, జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్ 39, 45లలో, మంగోలియా బేకరీ ముందు కూడా వరదనీటి పైప్‌లైన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వాన వచ్చిందంటే ఆత్మకూరు రామారావు స్కూల్‌కు ఇవతల మంగోలియా బేకరీ ముందు ఫ్లైఓవర్ పిల్లర్ల మధ్య భారీగా వరద, మురుగు చేరి స్థానికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి.
- సమీపంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసం ఉంటుండడంతో సర్కిల్-18 ఇంజినీర్లు ఇక్కడ కూడా పైప్‌లైన్ నిర్మాణం చేపట్టారు. ఇప్పటికే ఈ పనులు పూర్తయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలోనే గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జీహెచ్ఎంసీ ఇంజినీర్లు వరదనీరు నిలిచే ప్రాంతాలపై దృష్టిపెట్టారు.
- వరద నిల్వకుండా మ్యాన్‌హోల్‌లోకి వెళ్లేవిధంగా, కాలువల్లోకి చేరేలా కొత్తగా పైప్‌లైన్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయితే పలుచోట్ల వరదనీటి సమస్య పూర్తిగా తగ్గుముఖం పడుతుందని ఇంజినీర్లు పేర్కొంటున్నారు.



బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-11 ఉదయ్‌నగర్‌లో నిర్మిస్తున్న నాలా పైకప్పు

అప్రమత్తతతో సైబర్ నేరాలకు చెక్

- సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం
- ఎఫ్ఎన్ సైబర్ సంస్థ వ్యవస్థాపకుడు శంషేర్ ఖాన్



అవగాహన కల్పిస్తున్న శంషేర్ ఖాన్

పంజగుట్ట: సైబర్ క్రైంపై ప్రజల్లో ఎంతో అవగాహన పెరగాల్సి ఉందని ప్రతి సంవత్సరం సైబర్ నేరాలు పెరుగుతూనే ఉన్నాయని ఇది ఇలానే కొనసాగితే రాబోయే తరాలకు ఎంతో ప్రమాదమని ఎఫ్ఎన్ సైబర్ సంస్థ వ్యవస్థాపకుడు శంషేర్ ఖాన్ అన్నారు. 2019లో సైబర్ నేరాలపై 26వేల ఫిర్యాదులు రాగా 2023లో 15 లక్షల 56 వేల ఫిర్యాదులు అందాయని, ఈ సంవత్సరం ఇప్పటికే 8 లక్షల ఫిర్యాదులు వచ్చాయని, ఇవి కేవలం ఫిర్యాదు చేసిన వారి సంఖ్య అని ఇంకా సిగ్గుతో ఫిర్యాదు చెయ్యనివారు ఎందరో మోసపోయి ఉంటారని ఆయన పేర్కొన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. అనవసరమైన జాబ్ యాప్‌లు, మనీ యాప్‌లు, మీరు లక్షలమందిలో ఒక్కరు గిఫ్ట్‌కు ఎంపికయ్యారని ఫోన్‌లు చేసి ఓటీపీ అడగడం లాంటివి చెయ్యడంవల్ల మన ప్రైవసీ మొత్తం వారికి వెళ్లిపోతుందని మనం ఎవరితో మాట్లాడుతున్నాం, ఫోన్‌లో ఏం చూస్తున్నాము, మన బ్యాంకులో ఎంతడబ్బు ఉంది, డబ్బులు కాచెయ్యడం అవుతుంటాయన్నారు. వీటిపై ప్రజల్లో అవగాహన చాలా తక్కువఅని, స్కూల్స్‌ల్లో, కాలేజీల్లో వీటిపై ఎలాంటి పాఠాలు లేవన్నారు. మనం ఏదైనా యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే అందులో మైక్ ఆప్షన్‌ను మనం ఎంపికచేసుకుంటామని దీంతో మనం మాట్లాడిన ప్రతీ కాల్ వారికి వెలుతుందన్నారు. మన దేశంలో సుమారు 20 కోట్లమంది ఆధార్‌కార్డుల డేటా సైబర్ నేరస్థుల వద్ద ఉన్నాయన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో, కాలేజీల్లో, బహిరంగ ప్రదేశాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

శోభాయమానం.. శ్రీవారి శాంతి కల్యాణం

- గజవాహనంపై స్వామివారి దర్శనం
- మూడవరోజు ఘనంగా టీటీడీ బ్రహ్మోత్సవాలు



గజవాహనంపై భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు

హిమాయత్‌నగర్: లిబర్టీ టీటీడీ దేవాలయంలో వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శనివారం స్వామివారు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడ వీధుల్లో గజ వాహనసేవను నయనానందకరంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. వేంకటేశ్వర స్వామి శాంతి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవీలను పెళ్లి కూతుర్లుగా, వేంకటేశ్వర స్వామిని పెండ్లి కొడుకుగా ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలతో అలంకరించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, అగ్నిప్రతిష్ఠాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మహాసంకల్పం, మంగళసూత్రధారణ ఘట్టాలతో వేదమంత్రాలు పఠిస్తూ శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరిగా నక్షత్రహారతి, మంగళహారతి కార్యక్రమంతో కల్యాణం దిగ్విజయంగా ముగిసింది.

'రక్తదానం ఎవరికైనా ఇవ్వగలిగే విలువైన బహుమతి'



రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువత

బంజారాహిల్స్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా టెంపెస్ట్ అడ్వర్టయిజింగ్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్, సాయినగర్ హైట్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో బేగంపేటలోని ప్రకాష్‌నగర్ సాయిసాగర్ హైట్స్‌లో నిర్వహించిన విరాళాల సేకరణతో బంజారాహిల్స్ ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. వివిధ కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, సమాజం కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్న టెంపెస్టియన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ చల్లా బ్లడ్ సెంటర్ ఆపరేషన్ హెడ్ అర్చన మాట్లాడుతూ... భారత్‌లో ప్రతి రెండు సెకన్లకు ఒక రోగికి రక్తమార్పిడి అవసరమన్నారు. అంతేకాక శస్త్ర చికిత్స, కేన్సర్ చికిత్స, బాధాకరమైన గాయాల నుంచి అవసరమైన రోగులకు రక్తదానం ఎంతో అవసరమన్నారు. రక్తం అనేది ఏ వ్యక్తికైనా ఇవ్వగలిగే అత్యంత విలువైన బహుమతిగా ఆమె అభివర్ణించారు. టంపెస్ట్ అడ్వర్టయిజింగ్ మేనేజింగ్ డైరెక్టర్ తురబ్ లక్డావాలా మాట్లాడుతూ... యువత రక్తదాన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా...

బంజారాహిల్స్: వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన దృష్ట్యా జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఒకరినొకరు పలకరించుకున్నారు. యాజమాన్యం, ఉపాధ్యాయులు సంతోషకరమైన వాతావరణాన్ని సృష్టించారు. పాఠశాల ఆవరణను స్ఫూర్తిదాయకమైన, ఆలోచింపజేసే శీర్షికలతో రూపొందించిన చార్టులు, పోస్టర్లను ఏర్పాటు చేశారు. చిన్న చిన్న స్కిట్స్, కథలు, సంగీతం, ఉపాధ్యాయుల నృత్య ప్రదర్శనలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాంచనవల్లి మాట్లాడుతూ... అందుబాటులో ఉన్న వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. హెచ్ఎం విధుమోహన్ మాట్లాడుతూ... నూతనోత్సాహం, ఉల్లాసంతో కొత్త విద్యా సంవత్సరం గడవాలని ఆకాంక్షించారు. విద్యా సంబంధమైన నైపుణ్యం కలిగి సమర్థతతో ముందుకుసాగాలని విద్యార్థులకు సూచించారు.

బ్రాహ్మణులను ఆర్థికంగా బలోపేతం చేయాలి

లిబర్టీ: అన్నింటా వెనుకబడిన బ్రాహ్మణులకు ప్రభుత్వాలు చేయూతనివ్వాలని భారతీయ ధార్మిక సేవా సమితది జాతీయ అధ్యక్షుడు కె.వి.ఎన్.శర్మ కోరారు. బ్రాహ్మణులు ఆర్థికంగా చితికిపోయి దయనీయ జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. శనివారం భారతీయ ధార్మిక సేవా సమితి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అర్చకత్వం చేసుకుంటూ బ్రాహ్మణులు సాధారణ జీవితం వెల్లదీస్తున్నారన్నా. సంప్రదాయ కుటుంబం నుంచి వచ్చిన బ్రాహ్మణులు ఆర్థికంగా దెబ్బ స్థాయిలో ఉన్నారని ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసినా బ్రాహ్మణులు ఆర్థికంగా అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ ఇతర రంగాల్లో బ్రాహ్మణులకు సముచిత స్థానం ప్రభుత్వాలు కల్పించాలని ఆయన కోరారు. అఖిల భారత బ్రాహ్మణ సంఘాల ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు ఉమాశంకర్ మాట్లాడుతూ... బ్రాహ్మణులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆందోళన వెల్లిబుచ్చారు. పేరుకు మాత్రమే ఉన్నత సామాజిక వర్గం అయినప్పటికి అత్యంత పేదరికంలో బ్రాహ్మణులు జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు వారికి ఆర్థికంగా చేయూతనివ్వాలని కోరారు.



చిన్నారులు విద్యలో రాణించాలి

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్
- సొంత డబ్బులతో 1500 మంది విద్యార్థులకు షూస్, సాక్స్ పంపిణీ



విద్యార్థులకు స్కూల్ యూనిఫాం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దానం

ఫిలింనగర్: ఫిలింనగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్కూల్ యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన స్కూల్ యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం తన సొంత డబ్బులు రూ. 3 లక్షలతో కొనుగోలు చేసిన షూస్, సాక్స్‌లను అందజేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 1500 మంది విద్యార్థులకు ఆయన షూస్, సాక్స్‌లు అందజేసిన అనంతరం మాట్లాడుతూ... ప్రభుత్వం పేద, మధ్య తరగతి పిల్లల చదువుల కోసం యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు ఉచితంగా అందజేస్తుందని, ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఆడుకుంటూ మృత్యు ఒడికి చిన్నారి!

- టెర్రస్ పైనుంచి పడిన బాలుడు
- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

రహమత్‌నగర్: టెర్రస్ పైన ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బాలుడు కింద పడి చనిపోయిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్ఎఫ్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... హెచ్ఎఫ్‌నగర్ ఫేజ్-1 బస్తీకి చెందిన మహ్మద్ ఇమ్రాన్ ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తుంటాడు. నాలుగవ తరగతి చదువుతున్న ఇతని పెద్ద కుమారుడు మహ్మద్ ఫయాజ్(9) శుక్రవారం రాత్రి సుమారు 8.30 గంటల ప్రాంతంలో తాను ఉంటున్న భవనం రెండవ అంతస్తులోని టెర్రస్‌లో ఆడుకుంటున్నాడు. పక్కనే అనుకుని ఉన్న మరో భవనం టెర్రస్‌లోని దూకే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఫయాజ్ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

ఉద్యోగం ఇప్పిస్తానని నగదుతో పరార్

వెంగళరావునగర్: ఉద్యోగం ఇప్పిస్తానని నగదు తీసుకుని ఇరువురు యువకులు తప్పించుకుని తిరుగుతున్న సంఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల సమాచారం మేరకు... కర్నాటక ప్రాంతానికి చెందిన వినోద్‌కుమార్, అతని సోదరి ప్రియాంకలు తల్లిదండ్రులతో కలిసి స్థానికంగా నివాసం ఉంటున్నారు. ఇరువురు ఉద్యోగ ప్రయత్నంలో ఉండగా బి.నవీన్, కె.నరేష్ అనే వ్యక్తులు పరిచయం అయ్యారు. అంతేగాకుండా తాము ఉద్యోగం ఇప్పిస్తామని వినోద్‌కుమార్, ప్రియాంకలను నమ్మించి వారి వద్ద రూ. 6.50 లక్షలు తీసుకున్నారు. అనంతరం వారికి ఫేక్ లెటర్ ఇచ్చారు. ఆ లెటర్ తీసుకుని సంబంధిత ఆఫీసు వద్దకు వెళ్లి విచారించగా అది ఫేక్ లెటర్ అని సదరు కంపెనీ ఉద్యోగులు తెలియజేశారు. నగదు తీసుకున్న వ్యక్తులు తప్పించుకుని తిరుగుతున్నారు. దాంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బెదిరింపు కాల్స్‌పై మహిళ ఫిర్యాదు

గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఓ మహిళ మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసుల సమాచారం మేరకు... ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉండే కె.శైలజకు ఈ ఏడాది మే 27న, ఈ నెల 13వ తేదీన గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. అకారణంగా తనను బెదిరిస్తున్న వారిపై శనివారం శైలజ మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం



మాట్లాడుతున్న యాదయ్య

రహమత్‌నగర్: షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాల కింద నిధులు మంజూరైనా లబ్ధిదారులకు చెక్కులను అందించడంలో ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారులు అలసత్వం వహిస్తున్నారని పీజేఆర్ ఎస్పీఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల కమిటీ నాయకులు ఆరోపించారు. ఎస్పీఆర్‌హిల్స్ ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం అధ్య క్షుడు వేముల యాదయ్య మాట్లాడుతూ... పేదలు దరఖాస్తులు చేసుకుని ఏడాది గడుస్తున్నా చెక్కులు మాత్రం అందలేదన్నారు. ప్రస్తుతం 500 వరకు చెక్కులు సిద్ధంగా ఉన్నాయని అందులో ఎస్పీఆర్‌హిల్స్ చెందిన లబ్ధిదారుల చెక్కులు సైతం ఉన్నాయన్నారు. వాటి కోసం లబ్ధిదారులు మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికే చెక్కులు అందించడంలో ఆలస్యం జరిగిన దృష్ట్యా వెంటనే చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్కులు అందించడంలో జరుగుతున్న జాప్యంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు యాదయ్య స్పష్టం చేశారు. నాయకులు ఎల్లయ్య, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో అగ్నిప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్



లక్డీకాపూల్: నిమ్స్ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాల నివారణపై సెక్యూరిటీ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించింది. శనివారం నిమ్స్ మిలీనియం బ్లాక్ వద్ద సెక్యూరిటీ విభాగం ఏఎస్ఓ రామారావు, నిమ్స్ ఎలక్ట్రికల్ జేఈ జగదీష్‌ల ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో నివారణ చర్యలను ప్రయోగాత్మకంగా చేపట్టారు. ఈ క్రమంలో మంటలను అదుపు చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించారు. నిజంగా నిమ్స్‌లో అగ్ని ప్రమాదం జరిగిందా అనే వాతావరణాన్ని కల్పించారు. ఈ క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది ప్రమాద నివారణకు పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది సుబ్బారావు, శంకర్, ఎలక్ట్రికల్ ఇంజినీర్ అశోక్, నాగులు, ప్రైవేట్ సెక్యూరిటీ ఎస్ఓ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుపై క్రిమినల్ కేసు నమోదు



ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

బంజారాహిల్స్: ఫోర్జరీ డాక్యుమెంట్లతో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి స్కెచ్ వేసిన నిందితుడిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. వివరాలివీ.... బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-5లోని దేవరకొండ బస్తీకి వెళ్లే రోడ్డులో ఖరీదైన ఖాళీ ప్లాట్‌ను మహ్మద్ మిదత్ మీర్జా కబ్జా చేసి పోర్జరీ డాక్యుమెంట్లతో ఆన్‌లైన్‌లో ఇంటి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నాడు. సుమారు 415 గజాల ఈ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి చుట్టూ బ్లూషీట్స్ నిర్మించి ఇంటి నెంబర్ వేసి కబ్జా చేసి అప్పటికే ఇక్కడ ఉన్న ప్రభుత్వ హెచ్చరిక బోర్డుపై ముసుగు వేసి ఎవరికీ కనిపించకుండా గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణాలకు శ్రీకారం చుట్టాడు. ఫిర్యాదు అందుకున్న షేక్‌పేట మండల తహసీల్దార్ సర్వేయర్‌తో కలిసి అక్కడకు వెళ్లి తనిఖీ చేయగా ఇది ప్రభుత్వ సీలింగ్ సర్ప్లస్ ల్యాండ్‌గా తేలింది. దీంతో ఆమె కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నకిలీ డాక్యుమెంట్లతో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించిన కేకే కన్‌స్ట్రక్షన్స్ అధినేత మహ్మద్ మిదత్ మీర్జాపై బంజారాహిల్స్ పోలీసులు ఐపీసీ సెక్షన్ 447, 427, 420, 468 కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. రెవెన్యూ అధికారులు ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ స్థలమని హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేశారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తెలుగు సాహిత్యానికి శ్రీశ్రీ దిక్సూచి

చిక్కడపల్లి: తెలుగు సాహిత్యానికి శ్రీశ్రీ దిక్సూచిలా వెలుగొందారని ప్రభుత్వ మైన్స్ విశ్రాంత అధికారి డాక్టర్ వీడీ రాజగోపాల్ అన్నారు. సాహితీ సాంస్కృతిక సంస్థ రాగరాగిణీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి త్యాగరాయగానసభలో మహాకవి శ్రీశ్రీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అభ్యుదయ కవితావాదిగా అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించారన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి మాట్లాడుతూ.. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి మాట్లాడుతూ శ్రీ శ్రీ సినీగీతాలతో పాటు సాహితీ ప్రక్రియలన్నింటిని స్పృశించి సుసంపన్నం చేసారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నేను సైతం శ్రీశ్రీ గీత విభావరిలో గీత విభావరిలో గాయనీగాయకులు పాల్గొని ఎంపిక చేసుకున్న గీతాలను ఆలపించారు.

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న కార్పొరేటర్ దేదీప్య

వెంగళరావునగర్: రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసినట్టు వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ తెలిపారు. జవహర్‌నగర్‌లోని భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నుంచి స్వామివారికి వివిధ ప్రత్యేక పూజలను చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నేతలు కార్పొరేటర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ నేతలు శ్రీనివాస్, దామోదర్, పూజారి బాలు, బాలు రజక, కట్టా లక్ష్మి, వాణి, అనిత, బీఆర్ఎస్ సీనియర్ నేతలు విజయ్‌కుమార్, కిట్టు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న వ్యక్తి అరెస్టు

వెంగళరావునగర్: అక్రమంగా గ్యాస్‌ను రీఫిల్లింగ్ చేస్తున్న వ్యక్తిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల సమాచారం మేరకు... బోరబండకు చెందిన కొంతమంది రహమత్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గ్యాస్‌ను రీఫిల్లింగ్ చేస్తున్నారు. శుక్రవారం రాత్రి బోరబండలోని సుల్తాన్‌నగర్‌కు చెందిన షేక్ గౌస్ అనే వ్యక్తి రహమత్‌నగర్‌లో అక్రమంగా గ్యాస్‌ను పెద్ద సిలిండర్ నుంచి చిన్న సిలిండర్‌కు నింపుతూ కనిపించాడు. ఇందుకు అతని వద్ద లైసెన్స్ లేదని తెలిసింది. దాంతో పోలీసులు అతనిని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న హెచ్‌పీ గ్యాస్ పెద్ద సిలిండర్ ఒకటి, చిన్న గ్యాస్ సిలిండర్లు 13 (10 ఖాళీ సిలిండర్లు, మూడు ఫుల్ సిలిండర్లు), గ్యాస్ నింపే కిట్టు, వేయింగ్ మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203




బక్రీద్ పొట్టేళ్లు

నగరంలో బక్రీద్ మార్కెట్ జోరందుకుంది. బక్రీద్ పండుగ కోసం ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున మేకపోతులు, పొట్టేళ్లను కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నగరంలోని అత్తాపూర్ రోడ్డు వద్ద జరిగిన సంతకు పలు ప్రాంతాల నుంచి అమ్మకానికి వచ్చిన మేకపోతులు, పొట్టేళ్లు వేలాది రూపాయల ధర పలికాయి.

రోడ్డురోలర్‌తో తొక్కించి... ఏరులై పారించి..

- 10 వేల లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు
- రోడ్డురోలర్ కింద నలిగిన 15 వేల సీసాలు
- ఉప్పర్‌పల్లి పోలీసుస్టేషన్ ఆవరణలో ఘటన

రాజేంద్రనగర్: ఒకటి కాదు.. రెండు కాదు... 15 వేలకుపైగా మద్యం బాటిళ్లు.. ఈ బ్రాండు.. ఆ బ్రాండు అని కాదు.. ఖరీదైనవి కూడా రోడ్డురోలర్ కింద ముక్కలయ్యాయి. 10 వేలకు పైగా లీటర్ల మద్యం ఏరులై పారింది. రూ.800 మద్యం బాటిళ్ల నుంచి రూ.26 వేల రాయల్ సెల్యూట్ మద్యం బాటిల్ వరకు ఇందులో ఉన్నాయి. కోటి 83 లక్షల 42,763 మద్యం బాటిళ్లను శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు ఉప్పర్‌పల్లిలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం నిమిషాల వ్యవధిలో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి.దశరథ, సూపరింటెండెంట్ కృష్ణప్రియ, ఇన్‌స్పెక్టర్ దేవేందర్‌రావు మాట్లాడుతూ... గతేడాది మే నెల మొదటి వారం నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో గోవా, హర్యానా, ఢిల్లీ, మధ్యప్రదేశ్, వెస్ట్ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి సుంకం చెల్లించని మద్యాన్ని కొందరు అక్రమంగా తీసుకొచ్చారన్నారు. వారిపై 686 కేసులను నమోదు చేసి, 10,222 వివిధ బ్రాండ్‌ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ మద్యం విలువ రూ.కోటి 83 లక్షల 42,763 విలువ ఉంటుందన్నారు. విదేశాల నుంచి వచ్చే వారు కేవలం 2 లీటర్ల మద్యాన్ని తీసుకొచ్చేందుకు మాత్రమే అనుమతి ఉంటుందని, అంత కన్న ఎక్కువ తీసుకొస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు.


రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేస్తున్న మద్యం బాటిళ్లు

కాస్ట్‌లీ మేకపోతు.. ఖరీదు లక్షన్నర


టోలిచౌకీ వద్ద అమ్మకానికి మేకపోతు

గోల్కొండ: ఈ మేకపోతును చూశారుగా.. దీని బరువేకాదు ధర కూడా ఎక్కువే. 180 కిలోల బరువు ఉన్న మేకపోతు ఖరీదు అక్షరాల లక్షన్నర రూపాయలు. అంతే కాదండోయ్.. దీనికి ఇంకో ప్రత్యేకత కూడా ఉంది. దీని మేత కూరగాయలు, బెల్లం మాత్రమే. ఎంతో బలిష్టంగా ఉండి చూపరులను ఇట్టే ఆకట్టుకుంటోంది. బక్రీద్ సందర్భంగా ప్రత్యేకంగా పెంచిన గొర్రెలు, మేకపోతులు అమ్మకానికి మార్కెట్‌కు వచ్చాయి. రేతిబౌలి, రింగ్ రోడ్డు, టోలిచౌకీ చౌరస్తా తదితర ప్రాంతాల్లో ఇంట్లో పెంచిన మేకపోతులు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రత్యేకంగా పెంచిన ఈ మేకపోతులకు మంచి డిమాండ్ ఉంది. హైదరాబాద్ నానల్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి మూడేళ్ల పైబడ్డ వయస్సు ఉన్న ఈ మేకపోతును అమ్మకానికి తెచ్చాడు.

వైద్య విద్యార్థులకు ట్రాఫిక్ క్లాస్


బేగంపేట టీటీఐ ఏసీపీని సన్మానిస్తున్న నిమ్స్ వైద్యులు

బంజారాహిల్స్: ట్రాఫిక్ నియమాలు పాటించండి.. భవిష్యత్తును కాపాడుకోండి అని బేగంపేట ట్రాఫిక్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు వైద్యవిద్యార్థులకు సూచించారు. పంజగుట్ట నిమ్స్ హాస్పటల్ సిబ్బందికి, వైద్య విద్యార్థులకు శనివారం రోడ్డు ప్రమాదాలు–నివారణ అనే అంశంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత అని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, లేదంటే రూ.5 వేల వరకు జరిమానాతోపాటు మూడు నెలల జైలుశిక్ష ఉంటుందన్నారు. రెడ్‌సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలన్నారు. హైదరాబాద్ పోలీసు పరిధిలో 2023లో 65,413, 2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఓం సాయిసతీష్, కాలేజ్ ఆఫ్ అలైడ్ హెల్త్ సైన్స్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు శ్రీరామదాస్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ద్రాక్షాయణి, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రవణ్, టీటీఐ పీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్వారీస్థలం.. ప్రార్థనలకు వేదిక

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజహరుద్దీన్

రహమత్‌నగర్: ఎస్పీఆర్‌హిల్స్‌లోని క్వారీ మైదానంలో బక్రీద్ ప్రార్థనల కోసం జరుగుతున్న ఏర్పాట్లను శనివారం రహమత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎస్.రెడ్డితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజహరుద్దీన్ పరిశీలించారు. అజహరుద్దీన్ మాట్లాడుతూ బక్రీద్ ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ముస్లిం సోదరులకు సూచించారు. ఎస్పీఆర్‌హిల్స్ క్వారీ స్థలం అన్ని మతాల ప్రార్థనలు, వేడుకలకు ఉపయోగకరంగా ఉందన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ బక్రీద్ ప్రార్థనల నిమిత్తం ముస్లింల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. అంతకుముందు జీహెచ్ఎంసీ అందజేసిన ప్లాస్టిక్ కవర్లను ముస్లింలకు అందజేశారు. కార్యక్రమంలో జీటీఎస్ టెంపుల్ చైర్మన్ చిన్న రమేశ్, కాంగ్రెస్ నాయకులు ఎక్బాల్, షేక్ సాబేర్, మన్సూర్, అహ్మద్, షరీఫ్, సంజీవ్ రావు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగురాని ఉద్యోగులకు జూలై 15 నుంచి క్లాసులు

లక్డీకాపూల్: అధికారభాషగా తెలుగును అమలు పరిచే ప్రభుత్వ విధానంలో భాగంగా తెలుగు బోధన కార్యక్రమాన్ని చేపట్టింది. తెలుగురాని ప్రభుత్వ, ప్రభుత్వేతర ఉద్యోగుల కోసం తెలుగు పరిచయ కోర్సులను నిర్వహిస్తున్నట్టు అకాడమి సంచాలకులు ఎ.శ్రీదేవసేన తెలిపారు. 48 రోజులు బోధన కాలవ్యవధి కలిగిన ఈ కోర్సులో ప్రవేశానికి కనీస విద్యార్హత ఎస్ఎస్‌సీగా పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు వచ్చే నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. జూలై 15వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొంటూ తెలుగులో మాట్లాడటం, రాయడం, చదవడం అలవర్చుకోవచ్చన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7.30 గంటల వరకు శిక్షణ ఉంటుందని చెప్పారు.

జీరో జోష్ కొందరికే..

- 200 యూనిట్ దాటితే.. బిల్లు మోతనే..
- బీపీఎల్‌గా గుర్తింపు ఉన్నా... తప్పని సిలిండర్ ధర భారం
- వంటగ్యాస్ సబ్సిడీపై స్పష్టత కరువు

సాక్షి, సిటీ బ్యూరో: 'జీరో'జోష్ కొందరికే. అర్హులందరికీ 'జీరో'లబ్ధి చేకూరడంలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలో భాగంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకం కింద ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద రూ.500లకే గ్యాస్ సిలిండర్ కొందరికే పరిమితమవుతోంది. తెల్లరేషన్ కార్డు కలిగి విద్యుత్ జీరో బిల్లుకు అర్హత సాధించినా.. వంట గ్యాస్ సబ్సిడీ మాత్రం వర్తించని పరిస్థితి నెలకొంది. మహానగర పరిధిలో మొత్తం 52,65,129 గృహ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రజాపాలనలో గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ కోసం 24 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా, 11 లక్షల మంది 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుతున్నట్లు గుర్తించారు. వారికి మార్చిలో జీరో బిల్లు వర్తించినా ఆ తర్వాత ఎండలకు విద్యుత్ వినియోగం 200 యూనిట్లకుపైగా పెరిగింది. గత మేలో కేవలం 8,14,701 మందికే లబ్ధి చేకూరింది.



రూ.52.65 లక్షలపైనే కుటుంబాలు

హైదరాబాద్ నగర పరిధిలో 52.65 లక్షలపైనే కుటుంబాలు ఉన్నట్లు అధికారుల అంచనా. అందులో ఆదాయ వర్గాలు 12.30 లక్షలు మినహా మిగిలిన 40.35 లక్షల కుటుంబాలు పేద, మధ్య తరగతి వర్గాలు ఉన్నట్లు తెలుస్తోంది. మహానగర పరిధిలోని సుమారు 24 లక్షల 74 వేల 325 కుటుంబాల్లో సుమారు 19.01 లక్షల కుటుంబాలు ఉచిత విద్యుత్, రూ.500కు వంటగ్యాస్ సిలిండర్ల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. గ్రేటర్ పరిధిలో ఆహార భద్రత కార్డులు కలిగిన కుటుంబాలు 17.21 లక్షల వరకు ఉన్నాయి. మరో ఐదు లక్షల వలస కుటుంబాలు రేషన్ కార్డులు కలిగి ఉన్నాయి.

గ్యాస్ కనెక్షన్లు ఇలా..

గృహ గ్యాస్ కనెక్షన్లు 30.18 లక్షలుపైగా ఉన్నట్లు ఆయిల్ కంపెనీల అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తుండగా, అనధికారిక కనెక్షన్లు మరో పది లక్షల వరకు ఉండవచ్చని తెలుస్తోంది. మొత్తం కనెక్షన్‌దారుల్లో 60 శాతం వరకు రూ.500లకు సిలిండర్ కోసం దరఖాస్తు సమర్పించినట్లు తెలుస్తోంది. జీరో బిల్లుకు అర్హత సాధించిన కుటుంబాల్లో సైతం 20 శాతం మించి కుటుంబాలకు 500లకు వంటగ్యాస్ వర్తించకపోవడం గమనార్హం. 14.5 కిలోల డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.855 కాగా, కేంద్ర ప్రభుత్వం చమురు సంస్థల ద్వారా సబ్సిడీని రూ.40.71 జమ చేస్తోంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సిలిండర్ ధరలో రూ.500 మినహాయించి మిగిలిన సొమ్మును నగదు బదిలీ ద్వారా వినియోగదారుల ఖాతాలో చేస్తోంది.

సర్కిల్	మొత్తం గృహ విద్యుత్ కనెక్షన్లు	లబ్ధి పొందిన వారు
బంజారాహిల్స్	3,26,831	31,974
సైబర్‌సిటీ	5,56,387	63,963
హబ్సీగూడ	7,75,489	1,15,910
హైదరాబాద్ సెంట్రల్	5,18,139	54,101
హైదరాబాద్ సౌత్	5,68,910	64,594
మేడ్చల్	7,32,176	1,08,148
రాజేంద్రనగర్	4,94,838	1,01,849
సరూర్‌నగర్	6,12,889	93,697
సికింద్రాబాద్	4,36,719	63,128
వికారాబాద్	2,42,764	1,14,455

జోన్	అభయహస్తం దరఖాస్తులు
ఎల్‌బీనగర్	2,35,278
చార్మినార్	5,12,988
ఖైరతాబాద్	3,29,683
కూకట్‌పల్లి	3,17,599
శేరిలింగంపల్లి	1,64,526
సికింద్రాబాద్	2,98,156
కంటోన్మెంట్	43,026

'గురుకుల' పోస్టింగ్స్ ఇవ్వాలని నిరసన

హిమాయత్‌నగర్: గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు దక్కించుకున్న అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వలేదని, ఈ విషయంపై వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి శనివారం ర్యాలీగా ప్లకార్డులతో వై జంక్షన్ కూడలి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ గురుకులాలో 9 వేలకు పైబడి ఉద్యోగాల భర్తీకి అర్హత పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను ప్రకటించిన తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు 8,600 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసిందన్నారు. ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దాదాపు 7,100 మందికి రెండు దఫాలుగా నియామక పత్రాలు అందజేసిందని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ వారికి పోస్టింగ్‌లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, నేతలు మాజీద్ అలీఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్, వంశీ, బాలు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐవైఎఫ్ నేతలు

క్యాంటీన్ సాంబారులో పురుగులు.. జేఎన్‌టీయూలో ఆందోళన

ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు, విద్యార్థుల నిరసన




జేఎన్‌టీయూ క్యాంటీన్‌లోని సాంబారులో వచ్చిన పురుగు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ మంజీరా బాయ్స్ హాస్టల్‌లో శనివారం మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేస్తున్న సమయంలో సాంబార్‌లో పురుగులు రావడంతో అక్కడే ఉన్న మెస్ ఇన్‌చార్జి దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించకపోవటంతో విద్యార్థులు, తోటి విద్యార్థి సంఘాలకు విషయాన్ని తెలిపారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జేఎన్‌టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న మంజీరా హాస్టల్ వార్డెన్ ప్రొఫెసర్ దుర్గా కుమార్ హాస్టల్‌కు విచ్చేసి తమకు ఏమీ సంబంధం లేదనట్లు అక్కడి నుంచి వెళ్లిపోవటంతో విద్యార్థులు అక్కడే నిరసన తెలుపారు. ఆయన వెళ్లే వాహనానికి అడ్డుపడి ప్రశ్నించటంతో దీనికి నేను ఏమి చేయలేను అంటూ చేతులు దులుపుకొని వెళ్లిపోయే ప్రయత్నం చేశారు. విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, గాదె పవన్‌లు మాట్లాడుతూ తినే ఆహారంలో పురుగులు రావటం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంబార్‌లో పురుగు వచ్చిందని కేర్ టేకర్ దగ్గరకు వెళ్లి అడగ్గా అతను ఆ ప్లేట్‌ని డస్ట్‌బిన్‌లో పడవేశాడని విద్యార్థులు మండిపడ్డారు. హాస్టల్ వార్డెన్ వచ్చి తమకు సమాధానం చెప్పకుండా సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. సమాధానం చెప్పలేని వార్డెన్ తమకు వద్దని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి.నరసింహారెడ్డి అక్కడకి వచ్చి విద్యార్థులతో మాట్లాడుతూ ఇలాంటివాటిని పునరావృత్తం కాకుండా చూస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించారు.

ఒకే బడిలో 22 మంది టీచర్ల బదిలీలా?

విద్యాధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే దానం

ఫిలింనగర్: ఫిలింనగర్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల మూకుమ్మడి బదిలీలపై స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆరా తీశారు. 948 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు మాత్రమే మిగిలారని, బదిలీల్లో 22 మంది వెళ్లిపోవడంతో విద్యార్థుల చదువులు ముందుకుసాగడం లేదని శనివారం 'సాక్షి'సమస్యను వెలుగులోకి తీసుకువచ్చింది. సాక్షి కథనంపై స్పందించిన దానం జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణికి ఫోన్ చేశారు. ఒకేసారి ఇంతమంది ఉపాధ్యాయులు ఎందుకు బదిలీ అయ్యారని ప్రశ్నించారు. పాఠశాలలు ప్రారంభం కాకముందే టీచర్లను పంపితే బాగుండేదని, బడి తెరిచిన రెండు రోజులకే మూకుమ్మడి బదిలీల వల్ల విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారంరోజుల్లో ఈ స్కూల్‌లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీ చేయాలని సూచించారు. టీచర్ల కొరత లేకుండా చూడాలని, విద్యార్థుల చదువులకు ఏమాత్రం ఇబ్బందులు కలిగినా సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాలను సందర్శించి ఇక్కడి సమస్యలపై దృష్టి సారించాలన్నారు.

'అగ్రి'లోనే బాలికార్మికులు అధికం

కార్మికశాఖ అదనపు కమిషనర్ గంగాధర్


నెక్లెస్ రోడ్డులో వాకథాన్

బంజారాహిల్స్: వ్యవసాయ రంగంలోనే బాలకార్మికులు అధికంగా ఉన్నారని కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ గంగాధర్ అన్నారు. బడీడు పిల్లలను పనుల్లో కాకుండా పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని విత్తనాల పరిశ్రమలో బాలకార్మికుల గురించి అవగాహన కల్పించడానికిగాను విత్తనాల కంపెనీలు, బాలల హక్కు సంస్థల సహకారంతో శనివారం నెక్లెస్‌రోడ్డులో వాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకార్మికులను పని పెట్టుకోవడం మానుకోవాలని ఎంవీ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్‌రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో అందరి భాగస్వామ్యం అవసరమని గంగాధర్ అన్నారు. ఈసీహెచ్‌వో ఫండింగ్ సభ్యుడు డాక్టర్ దావులూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు దశాబ్దాలలో బాలకార్మికులను గణనీయంగా తగ్గించామన్నారు. కార్యక్రమంలో ఈసీహెచ్‌వో వైస్ ప్రెసిడెంట్, ఈస్ట్–వెస్ట్ సీడ్ ఇండియా కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ యూవీఎల్ ఆనంద్, యునిసెఫ్ ప్రతినిధి డాక్టర్ ఎం.మురళీకృష్ణ, హెచ్ఎం క్లాజ్ మేనేజింగ్ డైరెక్టర్ మనీజ్ బిగ్గా, సీడ్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్‌రామ్, టీసీఎస్ హెచ్ఆర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువ న్యాయవాదులకు 'సహకారం' అవసరం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి, వేదికపై ఇతర న్యాయమూర్తులు

నాగోలు: న్యాయవాదుల పరస్పర సహకార సొసైటీలో యువ న్యాయవాదులను భాగస్వామ్యం చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి అన్నారు. శనివారంరాత్రి నాగోలులోని శుభం కన్వెన్షన్‌లో న్యాయవాదుల పరస్పర సహకార సంఘం రజతోత్సవాల్లో భాగంగా 13వ సాంస్కృతిక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీ ఓ వ్యక్తితో ప్రారంభమై వ్యవస్థగా రూపాంతరం చెందిందన్నారు. రూపాయితో మొదలైన సొసైటీ నేడు రూ. 800 కోట్లుకు చేరుకుందని తెలిపారు. 6 వేల మంది న్యాయవాదులకు ఆరోగ్యపరంగా చేయూతనందిస్తోందని పేర్కొన్నారు. యువ న్యాయవాదులు వృత్తిపట్ల అంకితభావాన్ని ప్రదర్శించి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. న్యాయవాదులు పరస్పరంగా సహకరించుకోవాలని సూచించారు. అనంతర వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన న్యాయవాదుల పరస్పర సహకార సొసైటీ సభ్యుల పిల్లలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి.మాధవిదేవి, జస్టిస్ కె.సురేందర్, జస్టిస్ నాగేష్ భీమపాక, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాస్‌రెడ్డి న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగించారు. తమ సందేశాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రేణుక యారా, సిటీ స్మాల్ కాజెస్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి నందికొండ నర్సింగ్‌రావు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సురేష్, రంగారెడ్డి జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి శశిధర్‌రెడ్డి, మేడ్చల్ సెషన్స్ జడ్జి బాలభాస్కర్‌రావు, వికారాబాద్ జిల్లా జడ్జి శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అనిల్‌కుమార్, కార్యదర్శి చెట్టి రవి, కన్వీనర్ బుచ్చిబాబు, బార్ కౌన్సిల్ సభ్యులు ఫణీంద్ర భార్గవ్, అనంతసేన, కొండల్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, శాయిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ రోగులకు 'భరోసా'

హిమాయత్‌నగర్: ఆకర్ ఆశా ఆస్పత్రి సహకారంతో భరోసా సెంటర్ ఆధ్వర్యంలో నగర పోలీసులు స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. శనివారం బషీర్‌బాగ్‌లోని భరోసా సెంటర్‌లో ఈ క్యాంప్‌ను నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ప్లాస్టిక్ సర్జరీలో సరికొత్త పురోగతిని ఉపయోగించి పుట్టుకతో వచ్చే లోపాలు, బలహీనపరిచే కాలిన గాయాలకు చికిత్స చేయడంలో ప్రసిద్ధి చెందిన ఆకర్ ఆశా హాస్పిటల్ సహకారంతో ఈ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరానికి 150 మందికి పైగా దివ్యాంగులు హాజరయ్యారు. శస్త్ర చికిత్సలు చేయించుకుంటున్న రోగులకు స్క్రీనింగ్ పరీక్షతో పాటు రక్త నమూనాలు, ఇతర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వికలాంగ రోగులను చైతన్యవంతం చేయడంతో పాటు, ఆకర్ ఆశా హాస్పిటల్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించడంలో షీ టీమ్స్, భరోసా సెంటర్‌ల కృషిని అభినందించారు. సీసీఎస్ డీసీపీ ఎన్.శ్వేత, ఉమెన్ సేఫ్టీ వింగ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ డి.కవిత, డాక్టర్ భర్తేందు స్వైన్, డాక్టర్ షాలిని సంప్రీతి, డాక్టర్ తేజస్వి దాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ బడికి పంపలేక.. ప్రైవేట్ ఫీజు చెల్లించలేక..

విద్యార్థుల తల్లిదండ్రుల అవస్థలు: చెన్నోజు


అభివాదం చేస్తున్న ఆయా సంఘాల ప్రతినిధులు

పంజగుట్ట: ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు, నాణ్యమైన విద్య లేకపోవడంతో తల్లిదండ్రులు ప్రైవేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నారని, అక్కడ ఫీజులు కట్టలేక అప్పులపాలు అవుతున్నారని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఎల్‌కేజీ నుంచి ఇంటర్ వరకు ఫీజు నియంత్రణ కమిటీని వేసి విద్యాదోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ, ప్రైవేట్ లెక్చరర్స్ ఆఫ్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగుల నరసింహారెడ్డితో కలిసి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య మొత్తం ప్రైవేటీకరణ, కార్పొరేట్ పరమై పేదవారికి అందని ద్రాక్షలా మారిందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, వెట్టిచాకిరీని ఆపాలని కోరారు. సమావేశంలో వినోద్‌కుమార్, యోగేష్ యాదవ్, వేల్పూరి కామేశ్వర రావు, కృష్ణ, బచ్చు రామకృష్ణ, మహేందర్ రావు, గోపి చంద్ర, విష్ణు తదితరులు పాల్గొన్నారు.





బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో సినీనటి తాప్సీ సందడి చేసింది. ఆమె గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో జోష్ నింపింది. విద్యార్థులు ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. వేడుకలకు తాప్సీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. విద్యార్థులు కన్న కలలను సాకారం చేసుకునేందుకు పట్టుదలతో ముందుకుసాగాలన్నారు. - సనత్‌నగర్



భావోద్వేగాలు.. ఆప్యాయతలు వెల్లివిరిశాయి. ఆత్మీయతలు పెల్లుబికాయి. శనివారం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ సందర్భంగా ఫ్లయింగ్ కేడెట్లు కుటుంబ సభ్యులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లలు భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని కేడెట్ల తల్లిదండ్రులు ఆకాంక్షించారు.













గగన భావోద్వేగం!



నేడు 'ఫాదర్స్ డే'

ఏ కష్టం ఎదురొచ్చినా
కన్నీళ్లు ఎదిరించినా
ఆనందం అనే ఉయ్యాలలో నను పెంచిన
నాన్నకు ప్రేమతో అంకితం నా ప్రతీ క్షణం
నే ఏ దారిలో వెళ్లినా
ఏ అడ్డు నన్నాపినా
నీ వెంట నేనున్నానని నను నడిపించినా
నాన్నకు ప్రేమతో అంకితం నా ప్రతీక్షణం
ఏ తప్పు నే చేసినా
తప్పటడుగులే వేసినా
ఓ చిన్ని చిరునవ్వుతోనె నను మన్నించినా
నాన్నకు ప్రేమతో అంకితం నా ప్రతీక్షణం
ఏ ఊసు నే చెప్పినా
ఏ పాట నే పాడినా
భలే ఉంది మళ్లీ పాడరా అని మురిసిపోయినా
నాన్నకు ప్రేమతో అంకితం నా ప్రతీక్షణం...

ఈ పాట వినగానే గూస్బమ్స్ వస్తాయి.. ఇప్పుడెందుకు ఈ పాట గురించి చెప్పాల్సి వచ్చిందంటే..అదే నండి జూన్ 16న 'ఫాదర్స్ డే'. నేటి హాయ్ నాన్న.. మొదలుకుని.. నాటి 'డాడీ' వరకూ అనేక సినిమాలు నాన్న కూతురు, నాన్న కొడుకుల అనుబంధాన్ని తెలిపేలా చిత్రించారు. ఇది సినిమాలకు మాత్రమే పరిమితం అనుకుంటే పొరపాటే.. ఎందుకంటే.. నిజజీవితంలోనూ మనలో చాలామందికి రోల్ మోడల్ నాన్నే.. పైకి కోపంగా, కటువుగా, గంభీరంగా కనిపించే నాన్న మనసు పొరల్లో దాగున్న ప్రేమ బయటకు చెప్పలేనిది. లోపల ఎంత ప్రేమున్నా.. పైకి చూపిస్తే..పిల్లలపై ప్రభావం పడుతుందనుకునే నాన్నను అర్థం చేసుకునేవాళ్లు తక్కువ మందే.. అందుకే చాలా మందికి చివరి వరకూ నాన్న విలన్ లానే కనిపిస్తాడు. కానీ ఆయన ప్రేమను అర్థం చేసుకున్న వారికి ఆయనే నిజమైన హీరో. అయితే నాన్న ప్రేమను అర్థం చేసుకోవడమూ అంత తేలికేం కాదు...మన కోసం తన కోర్కెలను, ఆశయాలను, ఆలోచనలను, ప్యాషన్‌ను, ఇష్టాలను అన్నీ త్యాగం చేస్తాడు. అలాంటి నాన్నల గురించి ఫాదర్స్ డే సందర్భంగా పలువురిని సాక్షి పలుకరించగా.. వారు పంచుకున్న విశేషాలు...వారిమాటల్లోనే...

నాన్న వల్లనే ఈ స్థాయికి..

చిన్న తనం నుంచి చదువు ఎంత ముఖ్యమో చెప్పేవారు. తాను హెడ్మాస్టర్‌గా పనిచేస్తూ ఉద్యోగవిరమణ చేసినా పిల్లలందరినీ ఉన్నత చదువులకు పట్టుబట్టారు. నాన్న పేరు అంబడపూడి మనోహరం. నాన్నతో గడిపిన క్షణాలు ఇప్పటికీ గుర్తుకొస్తుంటాయి. ఎంతో ప్రేమానురాగాలను పంచేవారు. ఎంత కష్టమైనా ఉద్యోగాలు పొందాలనే అందరికీ చెప్పేవారు. ఆయన ఒత్తిడితోనే గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నాను. ఆడపిల్లలకు నాన్న అంటే భరోసా, కొండంత అండ, అన్నింటికీ నాన్న ఉన్నాడులే అనే భావన ఎప్పటికీ ఆడపిల్లలకు ఉంటుంది. అందుకే నాన్నే నాకు స్ఫూర్తి.

–అంబడపూడి శారద
ప్రిన్సిపల్– సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల గౌలిదొడ్డి

మంచి ఇంజినీర్ కావాలి..





ఆస్తులు అమ్మి అయినా ఖర్చు పెడతా అనేది మా తండ్రి. మహబూబ్‌నగర్ జిల్లా కొకుంట్లలో పేద కుటుంబం మాది. నాన్న జి బాలకిష్టయ్య గౌడ్, అమ్మ లక్ష్మీదేవమ్మ. ఇంట్లో ఆరుగురు అక్కలు పుట్టిన తర్వాత నేను పుట్టడం, అదే రోజు మా వనపర్తి రాజుగా ఉండే రామేశ్వరరావు ఊరికి రావడంతో అయన పేరునే నాకు పెట్టారు. ఏకోపాధ్యాయ పాఠశాలలో తెలుగు మీడియం చదివా. తర్వాత పాలిటెక్నిక్ చేసి ఉద్యోగం చేస్తూ ఇంజినీరింగ్ చదివా. అవసరమైతే ఆస్తులు అమ్మేస్తా... నువ్వు ఇంజినీర్ అయ్యి అందరికీ ఆదర్శంగా ఉండాలనేవారు. నాన్న కల నెరవేర్చేందుకు మా తమ్ముడిని కూడా ఇంజినీరింగ్ చదవించా. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాకు డైరెక్టర్ కావడం నాన్న ప్రోద్బలమే.. ఆయన ఎక్కువగా చదువుకోలేదు కాబట్టి నలుగురూ చదువుకునేలా ప్రోత్సహించాలనేవారు నాన్న. ఇప్పటికీ నాన్న మాటలు నా చెవులకు వినిపిస్తుంటాయి.

–డాక్టర్ జి రామేశ్వరరావు డైరెక్టర్ ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా

అందరూ చదవాలి....



ఎంతకష్టమైనా పడతా...చదవండి అనే వారు నాన్న... అనంతపురం రాయదుర్గంలో టైలర్ మహ్మద్ అనీఫ్ నాన్న. కుటుంబంలో చదువుకున్నవారుంటే ఆ కుటుంబంతోపాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది. అందుకోసం ఎంత కష్టమైనా పడతా చదవండి అంటూ మమ్మల్ని ప్రోత్సహించారు. ఒకరిని నేవీలో ఉన్నతస్థాయికి చేరేలా ప్రోత్సహించారు. అక్క మంచి గైనకాలజిస్ట్‌గా గుర్తింపు పొందారు. నన్ను కూడా చదివించగా అనంతపురం జేఎన్‌టీయూలో ఎంటెక్‌లో గోల్డ్ మెడల్ సాధించాను. అనంతరం ఏపీపీఎస్సీ పరీక్షలు రాసి 1999లో రాయదుర్గం జీఐఎల్‌టీలో లెక్చరర్‌గా చేరా. ప్రస్తుతం ప్రిన్సిపల్‌గా కొనసాగుతున్నాను. ఇప్పటికీ రాయదుర్గంలో ఉంటూ ఫోన్ చేస్తే మొదట పిల్లలు ఎలా చదువుతున్నారని అడుగుతారు.

–షేక్ ఎక్బాల్ హుస్సేన్
ప్రిన్సిపల్, గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ–రాయదుర్గం

నా ఇష్టాలను గౌరవిస్తారు...



నాన్న అడక్కుండానే అన్నీ ఇచ్చేవారు. మొదట సినిమాల గురించి అడిగితే అస్సలు ఒప్పుకోలేదు. దీంతో టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేశా. ఆ సమయంలోనే ఓ షార్ట్‌ఫిల్మ్ కాంటెస్ట్‌లో చేయడం, అది పెద్దగా హిట్ అవ్వడంతో సుకుమార్ నన్ను రంగస్థలానికి ఎంపికచేశారు. ఈ విషయాన్ని ఇంట్లో చెప్పలేదు. ప్రీమియర్‌కి పిలిచినప్పుడే చెప్పా. యాక్టింగ్ చూశాక హ్యాపీగా ఫీల్ అయ్యారు. అప్పటి వరకూ ఒప్పుకోరనుకున్నా.. మా నాన్నే నా లైఫ్‌లో రియల్ హీరో.. ఇండస్ట్రీకి ఓ అమ్మాయి వెళ్తుందంటే చాలా విమర్శలు ఎదుర్కోవాలి. కానీ నా ఇష్టాన్ని గౌరవించి ప్రోత్సహించారు. రూమర్స్‌ని అస్సలు పట్టించుకోరు.. నా ఎదుగుదల చూసి గర్వపడతారు..

–పూజిత పొన్నాడ, హీరోయిన్

ఆయన అలవాట్లే నాకొచ్చాయి..



మాది ఉమ్మడి కుటుంబం. తాత కొండా వెంకటరంగారెడ్డి. నాన్న పేరు జస్టిస్ కొండా మాధవరెడ్డి. మాది పెద్ద కుటుంబం కావడంతో అంతా కలిసి భోజనం చేసే వాళ్లం. చిన్నప్పటి నుంచి నాన్ననే చూస్తూ పెరిగాను. ఆయనంటే భయం కన్నా గౌరవమే ఎక్కువ. ఆయన చెప్పిన ప్రతి అంశాన్నీ విధిగా పాటించేవాడిని. నాపై ఆయన కోపం చేసిన సందర్భాలు చాలా తక్కువ. ఆయన ఎంత బిజీగా ఉన్నా...కుటుంబ సభ్యులకు సమయం ఇచ్చేవారు. ప్రతి రోజు కలిసే డిన్నర్ చేసేవాళ్లం. ఈ సమయంలో జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలపైనే కాకుండా శాస్త్ర, సాంకేతిక అంశాలపై పెద్ద చర్చే జరిగేది. ఆయన అలవాట్లే నాకూ వచ్చాయని అంతా అంటుంటారు. భోజనం తర్వాత స్వీటు తినే అలవాటు ఆయన నుంచి వచ్చినదే. కోపం కూడా ఆయన మాదిరే. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారు. జడ్జిగా పని చేస్తూ వ్యవసాయ పనులు చూసుకునే వారు. సాంస్కృతిక కేంద్రాలు. విద్యా సంస్థలు నిర్వహించారు. చాలా అంశాల్లో నాన్నే ఆదర్శం. ప్రతి అంశాన్నీ విశ్లేషించడమేకాదు..వాటి పరిణామాలనూ చెప్పేవారు.

– చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

నాన్నే స్ఫూర్తి..



స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా. కుటుంబంతో కలిసి సోమాజీగూడలోనే స్థిరపడ్డాం. ఖైరతాబాద్ నాసర్ స్కూల్లోనే 12వ తరగతి వరకూ చదువుకున్నా. అమ్మ సుజాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఉద్యోగిని. నాన్న చార్టెడ్ అకౌంటెంట్ అయినప్పటికీ ఆఫీస్ మా ఇంటి పక్కనే ఉండేది. మధ్యాహ్నం 1.30 గంటలకు స్కూల్ అయిపోయేది. దీంతో నాన్నే వచ్చి చూసుకునే వారు. ఆయన ప్రోత్సాహంతోనే స్కూల్ టాపర్‌గా మారా.

❖ నాన్న వారసురాలిగా 2011లో సీఏ పూర్తి చేసి చార్టెడ్ అకౌంటెంట్ అయ్యా. నాన్నకు చిన్న తనం నుంచి సివిల్స్‌పై ఆసక్తి ఉండేది. వ్యవసాయ కుటుంబం కావడంతో సాధ్యంకాలేదు. నాకూ చిన్నప్పటికీ నుంచి సివిల్స్‌పై ఆసక్తి ఉండేది. మొదటి రెండు ప్రయత్నాల్లో సరైన గైడెన్స్ లేక అర్హత సాధించలేకపోయా. మూడో ప్రయత్నంలో నేను చేసిన తప్పు వల్ల అవకాశం కోల్పోయా. అప్పుడు నాన్న చెప్పిన మాటలు ఇప్పటికీ గుర్తున్నాయి. 'నా కోసం వద్దు. నీకు పూర్తి ఆసక్తి ఉంటే విఫల్యాలను మర్చిపోయి మరింత దీక్ష, ప్రణాళికతో ముందుకెళ్లు' అంటూ స్ఫూర్తి నింపారు. 2016లో జాతీయ స్థాయిలో 103వ ర్యాంకుతో ఇండియన్ ఫారెన్ సర్వీస్‌కు ఎంపికయ్యా. ఆ తర్వాత అనేక విభాగాల్లో పని చేశా. గడిచిన ఆరు నెలలుగా సికింద్రాబాద్ ఆర్పీఓగా సేవలు అందిస్తున్నా. నా భర్త రోహిత్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) అధికారి. మా పాప సహస్రను ఆయనే చూసుకుంటారు. నాన్నకు సహస్ర మరో స్నేహజ. 'నేను స్నేహజ ఫాదర్' అంటూ నాన్న గర్వంగా చెప్పుకుంటుంటే ఎంతో సంతోషంగా అనిపిస్తుంది.

–స్నేహజ, ఆర్పీఓ సికింద్రాబాద్

ఆత్మీయ అనురాగాలకు నిదర్శనం..



నాన్న ఉన్నప్పుడు ఆయన విలువ మనకు తెలియకపోవచ్చు. ఆయన మరణించిన తర్వాత ఆ పాత్ర ప్రతిక్షణం కనిపిస్తూనే ఉంటుంది. మాది కోనసీమజిల్లా చెయ్యేరు అగ్రహారం. దార్ల లంకయ్య(అబ్బాయిగారు), తల్లి దార్ల పెదనాగమ్మకు మేము ఐదుగురు సంతానం. అయినా ప్రతి ఒక్కరినీ ఎంతో ప్రేమతో చూసేవారు. తాను చదువుకోకపోయినా మమ్మల్ని ఉన్నత చదువులు చదివించి ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడేలా చేశారు. నాన్న ఎన్నో రాత్రులు ఆకలితో పస్తులున్నా మా కడుపులు నిండాలని తపించేవారు. అందరికీ ఉద్యోగాలు వచ్చాయి.. ఆ ఫలితాలను అనుభవించడానికి ఆయన లేకపోవడం మాకు తీరని లోటు. మా చిన్నప్పుడు తన భుజాలపై ఎత్తుకుని నాటకాలకీ, సినిమాలకీ తీసుకెళ్లేవారు. ఆహార పదార్థాలను తన చేతి రుమాలలో మూటగట్టుకొని తెచ్చిన రోజుల్ని మర్చిపోలేము. మా నాన్నని అందరూ ముచ్చటగా 'అబ్బాయి' అని పిలిచేవారు. అసలు పేరుకంటే అదే స్థిరపడిపోయింది. అదే మానాన్న ఆత్మీయానురాగాలకు గొప్ప నిదర్శనం. నాన్న జ్ఞాపకార్థం హెచ్‌సీయూలో ప్రతి ఏటా ఎంఏ తెలుగు విద్యార్థులకు ఒక గోల్డ్ మెడల్ ఇస్తున్నాను. –ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు–హెచ్‌సీయూ



తారల తళుక్

ప్రముఖ సినీతారలు నందితా శ్వేతా, డింపుల్ హయతి నగరంలో సందడి చేశారు. మియపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అమ్జద్ హబీబ్ ప్రీమియం సెలూన్‌ను ప్రారంభించారు. 'మనం ఎంత సంతోషంగా ఉంటే అంత అందంగా ఉంటామని' డింపుల్ అన్నారు. కాగా ఆత్మవిశ్వాసమే అందాన్ని మరింత పెంచుతుందని నటి నందితా శ్వేతా పేర్కొన్నారు.

వీనుల విందు.. గానకచేరీ..



ప్రముఖ క్లాసికల్ సంగీతకారిణి రోంకిణి గుప్తా హైదరాబాద్‌లో గాన కచేరీ నిర్వహించనున్నారు. సూరమండల్, తెలంగాణ పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్‌లో (జేఎన్ఏఎఫ్ఏయూ) జూన్ 22న సాయంత్రం 6.30 గంటలకు జరగనుంది. ఈమె హిందుస్తానీ సంగీతంలో నిష్ణాతురాలు. పలు సినిమాల్లో ఆమె పాడిన పాటలకు మూడు ఫిల్మ్ ఫేర్ అవార్డులు అందుకున్నారు. ఇటీవలె ప్రతిష్టాత్మక లతా మంగేష్కర్ అవార్డు అందుకున్నారు. ఇదే వేదికపై పండిట్ జయతీర్థ్ మేవుండి, హరిహరన్, ఉస్తాద్ రషీద్ ఖాన్, అనుప్ జలోటా ప్రదర్శన ఇవ్వనున్నారు.



సిటీలో.. మాస్టర్ చెఫ్స్..

నగరంలోని సోహో కేఫ్ వేదికగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ చెఫ్‌ల మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఇటీవల ముంబైలో చిత్రీకరించిన మాస్టర్‌చెఫ్ ఇండియా–తెలుగు సీజన్లో పాల్గొన్న రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన చెఫ్‌లు ఇందులో పాల్గొన్నారు. వారి పాక శాస్త్ర నైపుణ్యాలపై వినూత్న ప్రదర్శన ఇచ్చారు. మాస్టర్‌చెఫ్ ఇండియా – తెలుగు పోటీదారులు శాయం, అశ్విని, రోహిత్, నీతూ, అమ్జాద్ లాలా, అఖిల్, రాగాలతో పాటు విజేతగా నిలిచిన అనంతపూర్‌కు చెందిన మహబూబ్ విన్ బాషా పాల్గొన్నారు.

సిటీ విత్ ఎంగేజ్

బ్రంచ్ విత్ డాడ్...

మన జీవితాన్ని నవ్వులతో, వినోదంతో నింపిన తండ్రికి ఛీర్స్ చెబుదాం రండి అంటూ ఆహ్వానిస్తోంది మెర్క్యురీ హోటల్. స్పెషల్ బ్రంచ్‌ను సమర్పిస్తోంది.
స్థలం: మెర్క్యురీ హోటల్, సోమాజిగూడ
తేదీ: జూన్ 16 (నేడు), మధ్యాహ్నం 1 గంట నుంచి 4గంటల వరకూ

మారథాన్ ఫర్ ఫాదర్...

ఇంటర్నేషనల్ ఫాదర్స్ డేను పురస్కరించుకుని ఇంటర్నేషనల్ మారథాన్ పేరిట ఆర్‌జె 14 స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో వర్చువల్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. తండ్రి మనకు అందించిన మద్దతుకు కృతజ్ఞతగా 5 కి.మీ మొదలుకుని 42కి.మీ వరకూ వాకింగ్, రన్నింగ్, సైక్లింగ్...ఏదైనా సరే తమకు అనుకూలమైన ప్రదేశంలో నిర్ణీత వ్యవధిలో పూర్తి చేసి ఆ వీడియోలను తమకు వాట్సప్ చేయాలని/ వెబ్‌సైట్‌కు పంపాలని నిర్వాహకులు కోరారు. ప్రతిగా పూర్తి చేసిన వారి పేర్లతో ట్రోఫీ, మెడల్, సర్టిఫికెట్.. వంటివి అందజేస్తామన్నారు. వివరాలకు వాట్సప్ నెంబర్ 8447861997 సంప్రదించాలన్నారు.

కామెడీ జామ్..

ఫన్నీ సైడ్ అప్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నగరానికి చెందిన టాప్ కమెడియన్స్ అభిజిత్, హృదయ్ రంజన్, సర్వేష్ జానీ, మాయాంక్ పరేఖ్, కీర్తిరాజ్, సాకిల్ అన్సాన్...తదితరులతో ఫుడ్ కామెడీ షో నిర్వహిస్తున్నారు.
వేదిక: గ్యారేజ్ మోటో కేఫ్, జూబ్లీహిల్స్
తేదీ: జూన్ 16, సమయం: రాత్రి 7గంటలు..

భక్తి, శక్తి సంగమ్

భక్తులను మైమరపించే మరాఠీ, దేశభక్తి గీతాల పట్ల, మరాఠా సంస్కృతీ సాంప్రదాయాల పట్ల ఆసక్తి కలిగిన వారి కోసం భక్తి శక్తి సంగమ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
తేదీ: జూన్ 16, సమయం ఉదయం 10గంటల నుండి
వేదిక: కెఎమ్ఐటి ఆడిటోరియం, నారాయణగూడ

కరావోకె లైవ్ మ్యూజిక్

పాటలు విని ఆనందించడంతో పాటు పాటలు పాడి ఆనందించే సరదా ఉన్నవారి కోసం కరావోకె లైవ్ మ్యూజిక్ నిర్వహిస్తున్నారు.
తేదీ: జూన్ 16, సమయం సాయంత్రం 5గంటల నుంచి
వేదిక: కృష్ణా స్టూడియో, గచ్చిబౌలి

ఆగని టీడీపీ దాడులు.. పెరిగిన విధ్వంసం

తీరు మారలేదు!

- మాజీ మంత్రి పేర్ని నాని ఇంటివైపు దూసుకెళ్లేందుకు టీడీపీ శ్రేణుల యత్నం
- రాళ్ల దాడి చేయడంతో పోలీసులకు గాయాలు
- పుంగనూరులో దళిత, బీసీ నేతలపై దాడి.. హత్యాయత్నం
- విజయవాడలో వైఎస్సార్‌సీపీ నేతల ఇళ్లు, దుకాణాల కూల్చివేత



పల్నాడు జిల్లా గొట్టిపాళ్లలో టీడీపీ నాయకులు ధ్వంసం చేసిన వైఎస్సార్‌సీపీ నాయకుడి ఇల్లు

■ టీడీపీ నేతల దాడులు, దౌర్జన్యాలు, ఇళ్లు, శిలాఫలకాల ధ్వంసం వంటి దుశ్చర్యలు ఆగటం లేదు. మచిలీపట్నంలో విజయోత్సవ ర్యాలీ ముసుగులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. మాజీ మంత్రి పేర్ని నాని ఇంటి వైపు రాళ్లు విసరగా.. పోలీసులకూ రాళ్ల దెబ్బలు తగిలాయి. కర్నూలు జిల్లా దిగువచింతలకొండలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సోమశేఖర్‌పై టీడీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో దళిత నేత, ఇద్దరు బీసీ నాయకులపై టీడీపీ నేతలు, కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారు. బీసీ నేత వెంకటరెడ్డి యాదవ్‌పై ఇనుప రాడ్లతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. అనంతపురం జిల్లా మురడిలో పోలీసుల సమక్షంలోనే వైఎస్సార్‌సీపీ కార్యకర్త రవీంద్రనాథ్‌రెడ్డిపై దాడికి తెగబడ్డారు. ఇంట్లోకి చొరబడి సామగ్రిని ధ్వంసం చేశారు. విజయవాడలో వైఎస్సార్‌సీపీ నేతల ఇళ్లు, దుకాణాల కూల్చివేశారు. మాజీ డిప్యూటీ మేయర్, మరో నాయకుడి కార్ల అద్దాలను ధ్వంసం చేశారు. టీడీపీ నేతల ప్రోద్బలంతో విజయవాడ నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆక్రమణల పేరిట వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఇళ్లను కూల్చివేశారు. పల్నాడు జిల్లా గొట్టిపాళ్లలో వైఎస్సార్‌సీపీ నేతల గృహాల్లోని సామగ్రిని దహనం చేశారు.

ఆగని ధ్వంసరచన

ఏపీలో కొనసాగుతున్న సచివాలయం, ఆర్‌బీకే శిలాఫలకాలు, ఆర్చిల ధ్వంసం

- తణుకు మండలం మండపాకలో సచివాలయం, ఆర్‌బీకే శిలాఫలకాల ధ్వంసం
- నూజివీడులో అభివృద్ధి పనుల శిలాఫలకాలు కూల్చివేత
- ప్రకాశం జిల్లా చినమనగుండంలో టీడీపీ శ్రేణుల దుశ్చర్య
- చీమకుర్తి నూతన మునిసిపల్ కార్యాలయంపై వైఎస్సార్ పేరు తొలగింపు

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

చినబాబు బ్యాచ్ చిత్రహింసలు!

మోకాళ్లపై మోకరిల్లి లోకేష్ ఫ్లెక్సీ ఎదుట క్షమాపణ చెప్పాలని బెదిరించారు

- సీజేఐ, హైకోర్టు సీజే, మానవ హక్కుల కమిషన్‌కు బాధితుడు పాలేటి రాజ్‌కుమార్ ఫిర్యాదు
- నన్ను కిడ్నాప్ చేసి రాత్రంతా చిత్రహింసలకు గురి చేశారు
- ఆ దృశ్యాలను చిత్రీకరించి సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేశారు
- స్కూల్‌లో చదివే నా పిల్లలు అవమాన భారంతో ఇంటికొస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ మద్దతుదారులపై విచ్చలవిడిగా దాడులు
- మానవ హక్కులు, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని విన్నపం

సాక్షి, అమరావతి: మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ అనుచరులు ఈనెల 9వతేదీన తనను కిడ్నాప్ చేసి రాత్రంతా చిత్ర హింసలకు గురి చేసినట్లు పెదవడ్లపూడికి చెందిన బాధితుడు పాలేటి రాజ్‌కుమార్ సుప్రీం కోర్టు, హైకోర్టు, జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశాడు. లోకేష్ ఫ్లెక్సీ ఎదుట మోకాళ్లపై కూర్చోబెట్టి బెదిరించి క్షమాపణ చెప్పించి చిత్రీకరించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి తన కుటుంబాన్ని మానసిక క్షోభకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నాడు. వీటి ప్రభావంతో పాఠశాలలో చదువుతున్న తన పిల్లలు అవమానభారంతో ఇంటికొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. టీడీపీ నేతలు పదే పదే బెదిరింపులకు దిగుతున్నారని, తక్షణమే జోక్యం చేసుకుని అరికట్టకుంటే తన కుటుంబానికి ఆత్మహత్యే శరణ్యమని విన్నవించుకున్నాడు. ఈ మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, జాతీయ మానవహక్కుల సంఘానికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదుపై చట్టప్రకారం పోలీసులతో విచారణ జరిపి వ్యక్తిగత, భావ ప్రకటన స్వేచ్ఛ, మానవ హక్కులను పరిరక్షించాలని కోరాడు. ఫిర్యాదులో ముఖ్యాంశాలు ఇవీ..

- మంగళగిరి నియోజకవర్గంలో 2019–24 మధ్య వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను మా కుటుంబంతో కలసి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశా. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నేతలపై దాడులకు పాల్పడుతూ చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఆస్తులను ధ్వంసం చేస్తూ భయోత్పాతం సృష్టిస్తున్నారు. నారా లోకేష్ అండదండలతో మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలు పేట్రేగిపోతున్నారు.
- ఈ నెల 9వతేదీన సాయంత్రం 4.30 గంటల సమయంలో నారా లోకేష్‌కు సన్నిహితుడైన జవ్వాడి కిరణ్‌చంద్ అనుచరులు నరేంద్ర, షేక్ బాజీ, జానీ తదితరులు నేను మా అత్త ఇంట్లో ఉన్న సమయంలో మారణాయుధాలతో దాడి చేశారు. ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ఏపీ 39 జీబీ 3333 వాహనంలో నన్ను కిడ్నాప్ చేసి గుర్తు తెలియని ప్రాంతానికి తరలించి రాత్రంతా చిత్రహింసలకు గురిచేశారు. నా చొక్కా విప్పించి నారా లోకేష్ ఫ్లెక్సీ ఎదుట మోకాళ్లపై మోకరిల్లి ముకుళిత హస్తాలతో క్షమాపణ చెప్పాలని బెదిరించి వీడియో చిత్రీకరించారు. ఈనెల 10వతేదీ తెల్లవారు జాము 4 గంటలకు బోయపాలెం వద్ద జాతీయ రహదారిపై వదిలేసి వైఎస్సార్ సీపీకి మద్దతు పలికితే ఎవరికైనా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు.
- నాపై దాడి చేసిన వారిపై అదే రోజు మధ్యాహ్నం 3.30 గంటలకు పల్నాడు జిల్లా చిలకలూరిపేట రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు (ఎఫ్‌ఐఆర్ నెంబరు 78/2024) చేశా. ఫిర్యాదు వాపసు తీసుకోవాలంటూ టీడీపీ మద్దతుదారులు పదే పదే ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గిన పోలీసులు నా ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.
- మానవ హక్కులను కాలరాయడంపై తక్షణమే జోక్యం చేసుకుని టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి నాకు, నా కుటుంబానికి రక్షణ కల్పించాలి. నా ఫిర్యాదుపై చట్టప్రకారం విచారణకు ఆదేశించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించుకుంటున్నా.

'సెర్చ్' ఏదీ ?

- వర్సిటీల వీసీల ఎంపికకు ఇంకా భేటీ అవ్వని కమిటీలు
- మూడువారాలుగా ఐఏఎస్‌ల చేతుల్లోనే ఇన్‌చార్జ్ బాధ్యతలు



సెర్చ్ కమిటీలు ఏమైనట్టు?

సాక్షి, హైదరాబాద్ : యూనివర్సిటీల వీసీల నియామకంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. రాష్ట్రంలోని పది విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్ల(వీసీ) ఎంపికకు సంబంధించి ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీలు ఇప్పటివరకూ ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. అన్ని వర్సిటీల్లోనూ ఐఏఎస్‌లే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వారికి ఇతర బాధ్యతలు ఉండటంతో వర్సిటీలపై పెద్దగా దృష్టి పెట్టలేకపోతున్నారు. సాధారణ కార్యకలాపాలకు కూడా అధికారుల అనుమతి తీసుకోవాల్సి వస్తోంది. ఐఏఎస్‌లంతా హైదరాబాద్‌లోనే ఉండటంతో వర్సిటీల్లోని సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. విద్యా సంవత్సరం మొదలవ్వడంతో వర్సిటీలు కీలకమైన బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. జేఎన్‌టీయూహెచ్‌లో అనుబంధ గుర్తింపు, కోర్సుల మార్పిడి వంటి వాటి విషయంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రైవేట్ కాలేజీలు అంటున్నాయి. మరోవైపు ఐఏఎస్‌లు అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఉన్నత విద్యామండలి కూడా యూనివర్సిటీ వ్యవహారాలపై ముందుకెళ్లే పరిస్థితి లేదు. కొత్త కోర్సులు, వాటికి సంబంధించిన బోధన ప్రణాళికపై ఏ నిర్ణయం తీసుకునే అవకాశం లేకుండాపోయిందని మండలివర్గాలు అంటున్నాయి. వీసీల పదవీ కాలం మే 21తో ముగిసింది. దీంతో కొత్తవారి నియామకానికి ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకూ ఐఏఎస్ అధికారులకు వీసీలుగా అదనపు బాధ్యతలు అప్పగించింది.


వీసీ ఎంపికకు గత నెలలోనే ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసింది. నిపుణులతో కూడిన ఈ కమిటీలు వచ్చిన దరఖాస్తులను వడపోయాలి. అంతిమంగా ముగ్గురిని ఎంపిక చేసి, ప్రభుత్వానికి సిఫార్సు చేయాలి. ఇందులోంచి ఒకరిని ప్రభుత్వం వీసీగా నియమిస్తుంది. మూడు వారాలైనా ఇంతవరకూ సెర్చ్ కమిటీల భేటీ జరగలేదు. వీసీల ఎంపికలో తీసుకోవాల్సిన ప్రామాణిక అంశాలేమిటో ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. పెద్దఎత్తున దరఖాస్తులు రావడం, అందరూ సాంకేతికంగా వీసీ పోస్టులకు అర్హులే కావడంతో సెర్చ్ కమిటీ స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే అవకాశం కనిపించడం లేదని తెలుస్తోంది. వీసీల ఎంపికలో ప్రభుత్వానికి కొన్ని రాజకీయ ప్రాధాన్యతలూ ఉంటాయని నిపుణులు అంటున్నారు. సామాజిక ప్రాధాన్యత ఇందులో కీలకమని భావిస్తున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఎంపిక జరగాల్సి ఉన్నప్పుడు స్పష్టత లేకుండా మేమేం చేయగలమని వారు అంటున్నారు.

ఒత్తిడే కారణమా...?

- ప్రధాన యూనివర్సిటీల వీసీల కోసం పెద్దఎత్తున ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి వస్తున్నట్టు తెలుస్తోంది.
- అత్యధికంగా ఇంజనీరింగ్ కాలేజీలకు గుర్తింపు ఇచ్చే జేఎన్‌టీయూహెచ్ వీసీ కోసం కేంద్ర స్థాయిలో కాంగ్రెస్ పెద్దల నుంచే సిఫార్సులు వచ్చినట్టు సమాచారం. నల్లగొండ జిల్లాకు చెందిన ఓ మంత్రి వీసీ పోస్టుకు దరఖాస్తు చేసిన ఓ వ్యక్తి కోసం పట్టుబడుతున్నారు. మరోవైపు నిజామాబాద్‌కు చెందిన మరో కాంగ్రెస్ కీలకనేత మైనారిటీకి చెందిన మరో ప్రొఫెసర్‌కు ఇప్పించేందుకు ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం. జేఎన్‌టీయూహెచ్ వీసీ పోస్టుకు ఎస్‌బీటీలో పని చేస్తున్న రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి పట్ల సీఎంకు సానుకూలత ఉన్నట్టు తెలిసింది. అయితే, తన మాట కన్నా పార్టీలో పెద్దవారికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితి ఉందని సమాచారం. ఈ కారణంగానే ఇక్కడ సెర్చ్ కమిటీ ఇంతవరకూ భేటీ అవ్వలేదని తెలుస్తోంది.
- ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పోస్టుకు ఓ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కోసం విద్యాశాఖ ఉన్నతాధికారి కూడా పావులు కదుపుతున్నారు. సామాజిక కోణంలో ఈ ప్రతిపాదన తీసుకొస్తున్నా, యూనివర్సిటీ వర్గాల నుంచి ఆయనపై తీవ్ర వ్యతిరేకత ఉందని తెలుస్తోంది.
- బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వీసీ పోస్టుకు కూడా జాతీయ, రాష్ట్ర స్థాయి నేతల చేత పైరవీలు జోరుగా సాగుతున్నాయి. ఈ తరహా ఒత్తిడి రావడంతోనే ప్రభుత్వం సెర్చ్ కమిటీలకు అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వలేకపోతోందని ఉన్నతవిద్య వర్గాలు చర్చించుకుంటున్నాయి.

వనపర్తి జిల్లాలో పండిత గల్లు, ఆత్మాహుతి శిల్పం





సాక్షి, హైదరాబాద్: వనపర్తి జిల్లాలో పండిత గల్లు, మహిళ ఆత్మాహుతి శిలలు వెలుగు చూశాయి. ఇందులో పది/పదకొండు శతాబ్దికి చెందిన పండిత శిల అరుదైనది కావటం విశేషం. శత్రువులు, క్రూర జంతువులతో ఆయా ప్రాంతాలను రక్షించే క్రమంలో.. మరణించేవా రికి గుర్తుగా అప్పట్లో వీరగల్లులు ఏర్పాటు చేసేవారు. అదే తరహాలో ఆయా ప్రాంతాల్లో అసమాన ప్రతిభ కనబరిచిన పండితులకూ గుర్తింపు శిలలను ఏర్పాటు చేసేవారు. ఇవి చాలా అరుదుగానే వెలుగు చూస్తున్నాయి. తాజాగా వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న సూగూరు గ్రామం పాటిగడ్డమీద ఇది కనిపించింది. కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు చంద్రశేఖర్, శ్యాంసుందర్‌లు దీన్ని గుర్తించారు. సమీపంలోనే, ఆత్మాహుతి చేసుకుని భక్తురాలి స్మారక శిల కూడా కనిపించింది.

'బంధం' తెగిపోతోంది!

దేశంలో నానాటికీ పెరుగుతున్న విడాకుల శాతం

పెళ్లయిన ఏడాది, రెండేళ్లకే విడిపోతున్న జంటలు

మహారాష్ట్రలో అత్యధికంగా 18.7 శాతం, తర్వాతి స్థానాల్లో కర్ణాటక, యూపీ..

6.7 శాతం విడాకులతో ఏడో ప్లేస్‌లో ఉన్న తెలంగాణ

వివాహ వ్యవస్థ ఒత్తిళ్లకు గురవడం, సామాజిక–సంప్రదాయ విలువలు, భావాల మధ్య సంఘర్షణే కారణం



సాక్షి, హైదరాబాద్: పెళ్లంటే నూరేళ్ల పంట అని, దంపతులు జీవితాంతం కలిసి ఉండటమే లక్ష్యమనేది ఎన్నాళ్లుగానో ఉన్న అభిప్రాయం. కానీ ఇప్పుడా పరిస్థితి మారిపోతోంది. ఎన్నో జంటలు పెళ్లయిన ఏడాది, రెండేళ్లకే విడాకులు తీసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఒకప్పుడు సెలబ్రిటీలు, సంపన్నవర్గాల్లోనే కొంతవరకు కనిపించిన ఈ ట్రెండ్.. ఇప్పుడు అన్నివర్గాల్లోనూ సాధారణమైపోయింది. గత రెండు దశాబ్దాల కాలంలో దేశంలో విడాకుల శాతం గణనీయంగా పెరిగిపోయిందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. విడాకులు అనగానే అదేదో మంచి పద్ధతి కాదని చాలా మందిలో తొలుత అభిప్రాయం వ్యక్తమవుతున్నా.. వ్యక్తిగత స్వేచ్ఛ, సాధికారికంగా జీవించడమనే భావన దానిని అధిగమిస్తోంది.

విడాకుల్లో టాప్ రాష్ట్రాలివీ

రాష్ట్రం	విడాకుల శాతం
మహారాష్ట్ర	18.7
కర్ణాటక	11.7
యూపీ	8.8
పశ్చిమబెంగాల్	8.2
ఢిల్లీ	7.7
తమిళనాడు	7.1
తెలంగాణ	6.7
కేరళ	6.3

పరస్పర అంగీకారానికి దూరమై..

వైవాహికపరమైన వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించే ప్రయత్నాలు జరగకపోవడం.. ఇతర మార్గాలను అన్వేషించకుండానే కోర్టు మెట్లు ఎక్కడం.. ఆధునిక సమాజంలో మారుతున్న కాలంతో వివాహ వ్యవస్థ, కుటుంబ విలువలు ఒత్తిళ్లకు గురవడం.. సామాజిక–సంప్రదాయ విలువలు, భావాల మధ్య సంఘర్షణ వంటివి విడాకులు పెరగడానికి కారణమని నిపుణులు చెప్తున్నారు. గణాంకాలను బట్టి 2022 చివరినాటికి విడాకుల శాతంలో.. మహారాష్ట్ర టాప్‌లో ఉండగా, తెలంగాణ ఏడో స్థానంలో నిలిచింది. కోర్టుల్లో ఏళ్లకేళ్లు సాగుతున్న కేసుల నేపథ్యంలో.. అనధికారికంగానే విడిగా ఉంటున్న జంటలూ పెద్ద సంఖ్యలోనే ఉన్నారని నిపుణులు చెప్తున్నారు.

విడాకులు పెరగడానికి ప్రధాన కారణాలివీ

- → దంపతుల మధ్య సరైన కమ్యూనికేషన్ లేకపోవడం.. కుటుంబంలో ఆర్థికపరమైన ఇబ్బందులు
- → వివాహ బంధంలో భావోద్వేగం కొరవడటం
- → ఒకరి పట్ల మరొకరికి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లడం.. జీవనం సాగిస్తున్న తీరుపై అసంతృప్తి, అభద్రతా భావం, కుంగుబాటు
- → భిన్నమైన కుటుంబ నేపథ్యం, విలువలు కలిగి ఉండటం.. వ్యక్తిగత స్వేచ్ఛ, స్వతంత్రంగా ఉండాలని కోరుకోవడం
- → ఇద్దరు పనిచేసే వేళల్లో అంతరాలు ఉండటం
- → మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లు

విడాకుల లెక్కలివీ..

- → 2022 చివరి నాటికి దేశవ్యాప్తంగా ఫ్యామిలీ కోర్టుల్లో 11.4 లక్షల విడాకుల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.
- → ఇండోర్ ఫ్యామిలీ కోర్టులో 8,400 కేసులు పెండింగ్‌లో ఉండగా.. అందులో 5,500 విడాకుల కోసం వచ్చినవే. ఇందులోనూ మూడు వేల కేసులు పెళ్లయిన ఏడాదిలో పెట్టిన కేసులే.
- → దేశంలో అత్యధిక అక్షరాస్యత ఉన్న కేరళలో గత పదేళ్లలో విడాకులు 350 శాతం పెరిగాయి.
- → పంజాబ్, హరియాణా, ఢిల్లీల్లోనూ విడాకులు బాగా పెరిగాయి.
- → ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి పెద్ద నగరాల్లో విడాకుల కేసులు ఎక్కువగా ఉంటున్నాయి.

ఆర్థిక స్వేచ్ఛ, బాధ్యతల భారంతో..

కొన్నేళ్లుగా దేశంలో ఉద్యోగావకాశాలు పెరిగాయి. మహిళలకూ ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగింది. అటు ఆఫీసులో, ఇటు ఇంట్లో బాధ్యతలు, గిల్లికజ్జాలు, చికాకులు, ఇబ్బందులు, సమస్యలతో వివాహ బంధాన్ని కొనసాగించడం కంటే.. విడిపోవడమే మేలనే భావనకు వస్తున్నారు. పాత, సంప్రదాయ పద్ధతుల్లో ఆలుమగల సంబంధాలు ఉండాలని పెద్దవాళ్లు కోరుకుంటుండటం, కొన్నిసార్లు ప్రతీ చిన్న విషయంలో కలుగజేసుకోవడంతో ఘర్షణలు పెరుగుతున్నాయి. తాము అబ్బాయిల కంటే ఏ విషయంలోనూ తక్కువ కాదనే భావన అమ్మాయిల్లో బలపడడం.. దానిని అంగీకరించేందుకు అబ్బాయిలు సిద్ధంగా లేకపోవడం విడిపోవడానికి దారితీస్తున్నాయి.

– సి.వీరేందర్, సీనియర్ సైకాలజిస్ట్

విడిపోవడానికే మొండి పట్టు

ఈ మధ్యకాలంలో వారానికి ఏడెనిమిది కేసులైనా విడాకుల కోసం మా దగ్గరకు వస్తున్నాయి. వారిలో కొందరు కౌన్సెలింగ్‌తో వెనక్కి తగ్గుతుంటే.. చాలా మంది మొండిగా విడిపోవడానికే పట్టుపడుతున్నారు. విడాకులకు కారణాల్లో తల్లిదండ్రుల పాత్ర కూడా ఎక్కువగా ఉంటోంది. చదువుకున్నారు, సంపాదిస్తున్నారు మీకేం తక్కువ అంటూ వారు రెచ్చగొడుతుండటంతో పరిస్థితులు తెగే దాకా వస్తున్నాయి. కుటుంబ విలువలు, సంబంధాలు తగ్గిపోవడం, పరస్పర అవగాహన, ఆకర్షణ లేకపోవడం, అనుమానాలు పెరగడం వంటివి విడాకులకు దారితీస్తున్నాయి. పరస్పరం తప్పులను ఎత్తిచూపకుండా ఉండటం, పాత విషయాలను పదేపదే ప్రస్తావనకు తేకపోవడం, గొడవల్లోకి తల్లితండ్రులు, తోబుట్టువులను తీసుకురాకుండా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకుంటే.. దంపతుల మధ్య సర్దుబాటుకు అవకాశాలుంటాయి.

– అనిత, ఫ్యామిలీ కౌన్సెలర్, భాస్కర మెడికల్ కాలేజీ క్లినికల్ సైకాలజిస్ట్

అమరావతితో పోలిస్తే హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం

- పక్క రాష్ట్రంలో వేరే ప్రభుత్వం వచ్చిందని మన దగ్గర ఏదో జరుగుతుందనే అపోహ వద్దు
- రియల్ ఎస్టేట్ రంగానికి హైదరాబాద్ అనువైన సురక్షిత ప్రదేశం
- టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్‌పోలో మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు
- హెచ్‌ఎండీఏలోకి ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు



మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్‌పోని ప్రారంభించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మాదాపూర్: హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి అనువైన ప్రాంతమని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పునరుద్ఘాటించారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన టైమ్స్ హోమ్ హంట్ ప్రాపర్టీ ఎక్స్‌పోని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అమరావతి, హైదరాబాద్‌తో పోలిస్తే హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రక్క రాష్ట్రంలో వేరే ప్రభుత్వం వచ్చిందని, మన దగ్గర ఏదో జరుగుతుందని అపోహ వద్దన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి హైదరాబాద్ సేఫెస్ట్ ప్లేస్ అని వ్యాఖ్యానించారు. బిల్డర్స్‌కు న్యాయమైన అన్ని విషయాల్లో సపోర్ట్ చేస్తామని హామీనిచ్చారు. హైదరాబాద్ అభివృద్ధిలో కీలకమైన ఆర్ఆర్ఆర్ రీజినల్ రింగ్ రోడ్, మెట్రో డెవలప్‌మెంట్, మూసీ డెవలప్‌మెంట్‌పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ల విషయంలో కంపెనీల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామనీ, రెండు రోజుల్లో ఈ అంశాలపై చర్చిస్తామని మంత్రి తెలిపారు. పాలసీల విషయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

పెట్టుబడిదారులకు సానుకూల వాతావరణం

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దేశ, విదేశాల దిగ్గజ సంస్థలు మరింతగా హైదరాబాద్‌కు వస్తున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆదిభట్లలో ఫాక్స్‌కాన్ కార్యకలాపాలను ప్రారంభించనుందని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడిదారులకు మరింత సానుకూల వాతావరణం కనిపించేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు ఆర్ఆర్ఆర్ పరిధిలోకి వచ్చే ప్రాంతాలన్నీ పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. కొండాపూర్, పటాన్‌చెరువు, శంషాబాద్, కోకాపేట ప్రాంతాల్లో ఇప్పటికే ఇళ్లు, భూములకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. తాజాగా ఉప్పల్, ఎల్బీనగర్, మేడ్చ ల్ ప్రాంతాల్లో డిమాండ్ పెరుగుతోందన్నారు.

మెట్రో విస్తరణపై పక్కాగా ప్రణాళికలు

హైదరాబాద్ మెట్రోప్రాజెక్టు విస్తరణపై ప్రభుత్వం వద్ద ప్రణాళికలు ఉన్నాయని మంత్రి పొంగులేటి వెల్లడించారు మూసీ పరిసర ప్రాంతాలన్నీ అద్భుతంగా రూపుదిద్దుకోనున్నాయని చెప్పారు. ఫార్మాసిటీ, సెమీకండక్టర్ పాలసీ హెల్త్‌సెక్టార్, పర్యాటక రంగాల ప్రోత్సాహానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఓఆర్ఆర్ పరిధిలోకి వచ్చే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు హెచ్‌ఎండీఏ పరిధిలోకి రానున్నాయని తెలిపారు. శివారు ప్రాంతాలలో ఉండే గ్రామాలన్నీ హైదరాబాద్ నగర పరిధిలోకి వస్తాయని స్పష్టం చేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల అమలులో అవకతవకలు

- ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆరోపణలు
- మంత్రి దామోదర రాజనర్సింహతో చర్చలు

కాచిగూడ (హైదరాబాద్): ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల అమలులో పలు అవకతవకలు జరిగాయని, జీవో నెంబర్ 550ని సక్రమంగా అమలు చేయకపోవడంతో 262 మంది విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లు దక్కకుండా పోయాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆయన నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, టి.రాజ్‌కుమార్, నంద గోపాల్‌తో కూడిన ప్రతినిధి బృందం శనివారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి రిజర్వేషన్లలో జరిగిన అవకతవకలపై చర్చలు జరిపింది. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి ఆర్.కృష్ణయ్య అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మెడిసిన్, ఎంసెట్ కౌన్సెలింగ్‌లో అన్యాయం జరుగుతోందని, ఈ విషయంలో హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించామని చెప్పారు. సుప్రీంకోర్టులో కేసు గెలిచిన తర్వాతనే జీఓ నెంబర్ 550ని ప్రభుత్వం జారీ చేసిందని, గత 19 సంవత్సరాలుగా ఈ జీవో ప్రకారమే మెడిసిన్, ఇంజనీరింగ్, పీజీ అడ్మిషన్లు జరిగాయన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని ఆయన కోరారు.

కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండాలి

- బీసీ కులగణన జరపాల్సిందే
- స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలి
- ధర్నాలో బీసీ సంఘాల డిమాండ్



ధర్నాలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రాజారాంయాదవ్ తదితరులు

కవాడిగూడ (హైదరాబాద్): కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, తక్షణమే సమగ్ర కులగణన చేపట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పలు బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద బీసీ జనసభ, బీసీ కులసంఘాలు కులగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం మహాధర్నా నిర్వహించాయి. బీసీ జనసభ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కులగణన చేస్తామని హామీని ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కాలయాపన చేస్తోందని విమర్శించారు. చట్టసభలలో బీసీల జనాభా లెక్కల ప్రకారం 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఓటర్ లిస్టు ఆధారంగా కులగణన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అయితే ఓటరులిస్టు, ఆధార్ కార్డుల్లో కులప్రస్తావన ఉండదని, ఓటరు లిస్టు ద్వారా కులగణన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేయడానికి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు దత్తాత్రి, కొంపల్లి రాజు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, ఎంబీసీ నాయకుడు కొండూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'కుల సర్వే తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి'

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కుల సర్వే నిర్వహించి ఫలితాలను ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీకి అనుగుణంగా కుల సర్వే చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు చేపట్టాలన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి ఈనెల 19న హైదరాబాదులో 'సమగ్ర కులగణన సవాళ్లు– స్వతంత్ర కమిషన్ ఏర్పాటు, బీసీ రిజర్వేషన్ల పెంపు'అనే అంశంపై బీసీ మేధావులతో సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

వ్యవసాయ శాఖలో పదోన్నతులు చేపట్టాలి

సాక్షి, హైదరాబాద్: వ్యవసాయ శాఖలో పదోన్నతులు చేపట్టాలని తెలంగాణ అగ్రి డాక్టర్స్ సంఘం నూతన కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు శనివారం సచివాలయంలో అగ్రి డాక్టర్స్ నూతన కార్యవర్గం, చైర్మన్ రాములు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సమస్యలు వివరించారు. టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇవ్వాలన్నారు. అగ్రి డాక్టర్స్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాల్‌మోన్ రాథోర్, తిరుపతి నాయక్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

సాక్షి
ఫ్యామిలీ
హైదరాబాద్
ఆదివారం ॥ 16-6-2024

వైరల్



బ్యూటీఫుల్ ఫాదర్ అండ్ డాటర్

ఆటవిడుపులో భాగంగా సెలబ్రిటీలు కుటుంబంతో గడిపే సంతోష సమయాలు వారికి మాత్రమే పరిమితమైనవి కాదు. అభిమానులకు కూడా సంతోషం కలిగిస్తాయి. 'క్రికెటర్‌గా రోహిత్‌శర్మ ఏమిటి?' అని చెప్పడానికి బోలెడు సమాచారం ఉంది. 'తండ్రిగా రోహిత్ ఏమిటి?' అని చెప్పడానికి ఈ వైరల్ ఫొటో ఒక్కటి చాలు. 'ఫాదర్స్ డే' సందర్భంగా నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. సముద్రపు ఒడ్డున తన కూతురు సమైరతో కలిసి రోహిత్‌శర్మ ఇసుకలో పిచ్చుక గూడు కడుతున్న ఫొటో 'ఆహా' అనిపిస్తోంది. ఈ ఫొటోకు 'ఫ్యామిలీ టైమ్ ఈజ్ ది బెస్ట్ టైమ్' అని కాప్షన్ ఇచ్చారు నెటిజనులు.

'ది ఫాదర్, ది కెప్టెన్, ది హిట్‌మ్యాన్, ది భయ్యా, ది ఓపెనర్' అని ఒక యూజర్ కామెంట్ పెట్టాడు.

మరో యూజర్ 'బ్యూటీఫుల్ డాటర్ అండ్ ఫాదర్. లవ్ యూ మై మ్యాన్' అని కామెంట్ పెట్టాడు.

కన్నా... నేనున్నా



తల్లి ఎదురుగా ఉంటే ఎంతమంది ఉంటే మాత్రం ఏమిటి? సంప్రదాయ నృత్య దుస్తులు ధరించిన అమ్మాయి భయం భయంగా స్టేజీ ఎక్కింది. ఎదురుగా ఎంతోమంది జనం. తన వైపే చూస్తున్నారు. 'భయపడవద్దు' అన్నట్లుగా సైగ చేసింది తల్లి. అంతేకాదు...మ్యూజిక్ స్టార్ట్ కాగానే డ్యాన్స్ స్టెప్స్‌ను ఆటిస్టిక్ కుమార్తెకు చూపెట్టడం మొదలుపెట్టింది. స్టేజీ ముందు ఉన్న తన తల్లిని నిశితంగా గమనిస్తూ అందంగా, అద్భుతంగా డ్యాన్స్ చేసింది ఆ అమ్మాయి. 'స్పెషల్-నీడ్స్ చిల్డ్రన్ ఆలనా పాలనకు ఎంతో ఓపిక, అంకితభావం కావాలి. అవి ఈ తల్లిలో కనిపిస్తున్నాయి' అని నెటిజనులు స్పందించారు. అపర్ణ అనే యూజర్ 'ఎక్స్'లో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్ అయింది.

మస్కా మజాకా!

తన 'తప్పట్టం' సినిమా పోస్టర్‌ను 'వరల్డ్-ఫేమస్' చేసినందుకు ఎలాన్ మస్క్‌కు కృతజ్ఞతలు తెలియజేశాడు తమిళ చిత్ర నిర్మాత ఆదమ్ భవా. 'హౌ ఇంటెలిజెన్స్ వర్క్స్' కాప్షన్‌తో డిజైన్ చేసిన మీమ్ పోస్టర్‌ను 'ఎక్స్'లో షేర్ చేశాడు మస్క్. ఈ పోస్టర్‌లో ఇద్దరు నటులు కొబ్బరి నీటిని షేర్ చేసుకుంటూ కనిపిస్తారు. ఈ కొబ్బరినీటి షేరింగ్‌ను యాపిల్, ఓపెన్ ఏఐల మధ్య డేటా షేరింగ్ డైనమిక్స్‌తో పోల్చుతుంది ఈ మీమ్. అంత పెద్ద ఎలాన్ మస్క్ 'ఎక్స్'లో పోస్ట్ చేయడంతో 'తపట్టం' సినిమా పోస్టర్ రాత్రికి రాత్రే వైరల్ అయింది. లక్షల వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఈ పోస్టర్ పుణ్యమాని యాపిల్-ఓపెన్ ఏఐ భాగస్వామ్యం గురించి చర్చ కూడా జరుగుతుంది.



ఫాదర్స్ డే స్పెషల్

నాన్న ఇచ్చిన రెక్కలు

ఇంటి గడప దాటకూడని ఆంక్షలు
అక్కడా ఇక్కడా ఇంకా కొనసాగుతున్నా
నేడు భారతీయ యువతులు
ఆకాశమే హద్దుగా ఎదుగుతున్నారు.
ఎగురుతున్నారు.
కొడుకు ఎంతో కూతురూ అంతే
అనే ఎరుక కలిగిన తల్లిదండ్రులు
వారిని ప్రోత్సహిస్తున్నారు.
అమ్మ ఆశీస్సులు ఉన్నా నాన్న ప్రోత్సాహమే
తమను ముందుకు నడిపిందని
ఈ మహిళా ఫ్లయింగ్ ఆఫీసర్లు అంటున్నారు.
దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో
శనివారం నిర్వహించిన
పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్న
మహిళా ఫ్లయింగ్ ఆఫీసర్ల విజయగాథలు ఇవి.



తండ్రి శ్రీకాంత్, తల్లి ప్రజ్ఞతో శ్రీప్రియ

నాన్న మాటే ఇంధనం

నా పేరు శ్రీప్రియ మోదలే. మాది మహారాష్ట్రలోని పూణే. నాన్న శ్రీకాంత్ మోదలే. అమ్మ ప్రజ్ఞ మోదలే. మా తల్లిదండ్రులకు నేను ఒక్కదాన్నే సంతానం. అయినా కూడా మా తల్లిదండ్రులు నన్ను ఎంతో ప్రోత్సహించారు. మా నాన్న పెట్రోల్ పంపులకు సంబంధించిన చిన్న వ్యాపారం చేస్తారు. అమ్మ ఇంట్లోనే ఆహారం తయారు చేసి అమ్ముతుంది. ఇలా దిగువ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినా నా తల్లిదండ్రులు నన్నెప్పుడూ నిరాశపర్చలేదు. మా నాన్నైతే నీకు నచ్చిన వృత్తిలో వెళ్లు అని వెన్నుతట్టి ప్రోత్సహించారు. నేను పూణే యూనివర్సిటీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాను. ఆ తర్వాత ఎట్మాస్ఫియరిక్ సైన్సెస్‌లో ఎంటెక్ చేశాను. ఆ తర్వాత రీసెర్చ్ అసోసియేట్‌గా, స్విమ్మింగ్ కోచ్‌గా, జాతీయ స్థాయి కరాటే ప్లేయర్‌గా, సెల్ఫ్ డిఫెన్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా రకరకాల పనులు చేశాను. ఇన్ని చేసినా ఎక్కడో అసంతృప్తి నాలో ఉండేది. దేశసేవలో భాగం అయ్యేందుకు నాకున్న బలాలను, అవకాశాలను ఆలోచించాను. దేశ రక్షణ కోసం పనిచేసే ఉద్యోగం కరెక్ట్ అనిపించింది. అందుకే నేను భారత వాయుసేన వైపు రావాలని నిర్ణయించుకుని కష్టపడ్డాను. చివరకు ఫ్లయింగ్ ఆఫీసర్‌గా శిక్షణ పూర్తి చేయడం సంతోషాన్ని, ధైర్యాన్ని ఇచ్చింది. వాయుసేన ఆపరేషన్స్ అన్నింటికీ వాతావరణ సమాచారం అత్యంత కీలకమైంది. వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అందించే కీలక బాధ్యతలు దక్కడం నాకు సంతోషంగా ఉంది.

– శ్రీప్రియ, ఫ్లయింగ్ ఆఫీసర్



తండ్రి శివ్‌నారాయణ్, సంతోషికుమారిలతో నందిని సొరిత్

నాన్నే నాకు స్ఫూర్తి

నా పేరు నందినీ సొరిత్. హర్యానాలోని పల్వల్ జిల్లా మా స్వస్థలం. నాన్న శివ్‌నారాయణ్ సొరిత్, అమ్మ సంతోషికుమారి సొరిత్. మా నాన్న ఫ్లయిట్ లెఫ్టినెంట్‌గా పని చేసి రిటైర్ అయ్యారు. చిన్నప్పటి నుంచి అన్ని విషయాల్లో ఆయనే నాకు స్ఫూర్తి. మా తల్లిదండ్రులకు నేను ఒక్కగానొక్క సంతానం. పైగా అమ్మాయిని అయినా నాన్న నాకు ఎప్పుడూ ఎలాంటి ఆంక్షలూ లేకుండా పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. మా నాన్న కోరిక వల్లే నేను ఎయిర్ ఫోర్స్‌లో చేరాను. 'నా కూతురు ఎంతో ఉన్నతంగా అందరికంటే ఎత్తులో ఉండాలి' అని నాన్న నాకు చెబుతూ ఉండేవారు. అదే నాలో చిన్ననాటి నుంచి స్ఫూర్తి నింపింది. నేను ఎన్‌సీసీ కేడెట్‌ను. జాతీయ స్థాయిలో అథ్లెట్‌ను. భారత వాయుసేనలో చేరిన తర్వాత శిక్షణ సమయంలో ఇవి నాకు ఎంతో ఉపయోగపడ్డాయి. కఠోర శిక్షణ పూర్తి చేసి ఈ రోజు నేను ఫ్లయింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకోవడం ఎంతో గర్వంగా ఉంది. నా తల్లిదండ్రులు ఇప్పుడు నా పక్కన ఉండడం నాకు మరింత సంతోషంగా ఉంది. నేను శిక్షణలో ఆర్డర్ ఆఫ్ మెరిట్‌తో ఎడ్యుకేషన్ బ్రాంచ్‌కు ఎంపికయ్యాను. వాయుసేనకు సంబంధించిన కీలక బాధ్యతలు అవి.

– నందినీ సొరిత్, ఫ్లయింగ్ ఆఫీసర్

– నాగోజు సత్యనారాయణ, స్టేట్ క్రైం రిపోర్టర్, హైదరాబాద్.
ఫొటోలు: నోముల రాజేశ్

నాన్నే దేశసేవ చేయమన్నారు

మాది ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. శామిలి జిల్లా. పుట్టిపెరిగింది అంతా ఢిల్లీలోనే. అక్కడే కేంద్రీయ విద్యాలయ్‌లో చదువుకున్నాను. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీకామ్ పూర్తి చేశాను. మా నాన్న రవీందర్‌కుమార్ ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసర్, అమ్మ అంజేష్ గృహిణి. ఎయిర్‌ఫోర్స్‌లో చేరడానికి ముందు నేను ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుండేదాన్ని.'ఆ ఉద్యోగాలు చేసేందుకు అందరూ ఉత్సాహపడతారు. కాని దేశ సేవ కోసం కొందరే ముందుకు వస్తారు. నువ్వు దేశ సేవ చేయమ్మా' అని నాన్న అన్నారు. నా మొదటి



తండ్రి రవీందర్‌కుమార్, తల్లి అంజేష్‌లతో మాన్వి

ప్రయత్నంలోనే ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు ఎంపికయ్యాను. మా కుటుంబంలో భారత సైన్యంలోకి వచ్చిన మొదటి ఆఫీసర్‌ని నేనే. అందుకు నాకు గర్వంగా ఉంది. శారీరకంగా, మానసికంగా ఎంతో గొప్ప ఉద్యోగం ఇది. అకాడమీకి రాక ముందు, ఇప్పుడు ట్రైనింగ్ పూర్తి చేసిన తర్వాత నాలో నేనే ఎంతో మార్పు గమనించాను. ఇక్కడ వృత్తిగతంగానే కాదు వ్యక్తిగత జీవితానికి సంబంధించి కూడా ఎన్నో అంశాలు నేర్చుకున్నాను. నాపై నాకు ఆత్మవిశ్వాసం పెరిగింది. నేను అకౌంట్స్ బ్రాంచ్‌లో ఉత్తమ కేడెట్‌గా నిలిచాను. నాకు ఇప్పుడు అకౌంట్స్ బ్రాంచ్ ఇచ్చారు.

– మాన్వి, ఫ్లయింగ్ ఆఫీసర్

హెల్త్

గర్భవతులు మరింత బరువు పెరిగితే..?



గర్భధారణ సమయంలో కొందరు మహిళలు బరువు పెరగడం మామూలే. అది పరిమితంగానే ఉంటే పర్లేదు. కానీ మరీ ఎక్కువగా బరువు పెరిగితే కొన్ని అనర్థాలు రావచ్చు. అవి తల్లికీ, బిడ్డకూ సమస్యలు తెచ్చిపెట్టవచ్చు.

● గర్భవతుల్లో స్థూలకాయం అంటే...

గర్భవతులు కొంత బరువు పెరగడం సాధారణమే అయినప్పటికీ... బాడీ మాస్ ఇండెక్స్ ప్రకారం... ఆ మహిళ ఎత్తుకు తగినట్లుగా ఉండాల్సిన బరువు కంటే (బీఎమ్‌ఐ 30 కంటే) ఎక్కువ ఉంటే దాన్ని ఒబేసిటీగా పరిగణించవచ్చు.

● గర్భిణుల్లో దుష్ప్రభావాలు...

సాధారణ సమస్యలు: ఇతర మహిళలతో పోలిస్తే బరువు పెరుగుతున్న గర్భిణుల్లో సాధారణ ఆరోగ్య సమస్యలైన గుండెమంట, ఛాతీలో మంట, కొన్ని మామూలు ఇన్ఫెక్షన్ల వంటివి వచ్చే అవకాశాలు కాస్త ఎక్కువ.

జెస్టేషనల్ డయాబెటిస్: గర్భవతిగా ఉన్న టైమ్‌లో ఒంట్లో చక్కెర మోతాదులు పెరగడం వల్ల వచ్చే డయాబెటిస్‌ను 'జెస్టేషనల్ డయాబెటిస్' అంటారు. ఈ సమస్య వచ్చినప్పుడు కడుపులోని బిడ్డ బరువు పెరగడంతో తల్లికి ప్రసవం కష్టం కావడం.

ప్రీ-ఎక్లాంప్సియా: గర్భంతో ఉన్నప్పుడు వచ్చే అధిక రక్తపోటు (హైబీపీ / హైపర్‌టెన్షన్)ను 'ప్రీ-ఎక్లాంప్సియా' అంటారు. ఒంట్లోకి చేరిన ద్రవాలు అదే స్థాయిల్లో బయటకు వెళ్లకపోవడం వల్ల ఒంట్లో వాపు వచ్చి 'ప్రీ-ఎక్లాంప్సియా'తో కొన్నిసార్లు కడుపులోని చిన్నారికి రక్తప్రసరణ తగ్గడం.

నొప్పులు చాలాసేపు రావడం: బరువు పెరిగిన మహిళల్లో ప్రసవం నొప్పులు చాలాసేపు వస్తూనే ఉండటం.

సిజేరియన్‌కు అవకాశాలు పెరగడం: మామూలు ప్రసవానికి అవకాశాలు తగ్గడంతో కొన్నిసార్లు సిజేరియన్ తప్పకపోవడం.

● బిడ్డలకు కలిగే అనర్థాలు

మ్యాక్రోసోమియా: కడుపులో బిడ్డ అసూహ్యంగా బరువు పెరగడంతో ప్రసవ మార్గం (బర్త్ కెనాల్) నుంచి తేలిగ్గా ప్రసవం కాకపోవడంతోపాటు... బర్త్‌కెనాల్ నుంచి బిడ్డ భుజాలు రావడం కష్టం. ఇలాంటి సందర్భాల్లో బిడ్డకు గాయాలయ్యే (షోల్డర్ డిస్టోసియా) ప్రమాదం ఎక్కువ.

బిడ్డలో ఎదుగుదల / వికాసం లోపించడం: ప్రసవం తేలిగ్గా జరగకపోవడంతో ఫోర్‌సెప్స్ డెలివరీ వంటివి జరిగినా లేదా ప్రసవం వెంటనే జరగక బిడ్డ మెదడుకు తగినంత ఆక్సిజన్ అందకపోవడంతో బిడ్డ ఎదుగుదల / మెదడు వికాసంలో లోపాలు.

న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్: బిడ్డ వెన్నుపాము ఎదుగుదల సాధారణ స్థాయిలో జరగకపోవడం వల్ల కలిగే సమస్యను 'న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్' అంటారు. బిడ్డ పుట్టుకకు ముందుగా మహిళలు తగినంత ఫోలిక్ యాసిడ్ తీసుకోని సందర్భాల్లో ఫోలిక్ యాసిడ్ లోపం ప్రెగ్నెన్సీ టైమ్‌లో బరువు పెరుగుతున్న మహిళల్లోనూ ఈ ప్రమాదం ఏర్పడే అవకాశం.

పిల్లల్లో స్థూలకాయం : తల్లికి స్థూలకాయం ఉంటే పిల్లల్లోనూ ఊబకాయం వచ్చి, పెద్దయ్యాక కూడా అది కొనసాగే అవకాశమెక్కువ. భవిష్యత్తులో గుండె సమస్యలు వచ్చే అవకాశాలూ ఎక్కువే.

● వైద్య పరీక్షలు...

గర్భిణులు రొటీన్‌గా చేయించే పరీక్షలతోపాటు బిడ్డలో న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్స్ తెలుసుకునేందుకు గర్భధారణ తర్వాత మూడోనెలలో అల్ట్రాసౌండ్ పరీక్ష ద్వారా గుర్తించవచ్చు. (స్థూలకాయం ఉన్నవారిలో... వారి కడుపులోని కొవ్వు పొరల కారణంగా... కొన్ని సమస్యలు స్పష్టంగా తెలియకపోవచ్చు. ఈ రకంగా చూసినా గర్భిణుల్లో బరువు పెరగడం, లావెక్కడం ప్రమాద సూచికలే.)

● నివారణ / మేనేజ్‌మెంట్...

● గర్భవతిగా ఉన్నవారు మరీ ఎక్కువ బరువు పెరగకుండా జాగ్రత్త తీసుకోవడం.

● ఆ టైమ్‌లో తీసుకోవాల్సిన మంచి సమతులాహారం, చేయాల్సిన వ్యాయామాలపై అవగాహన కలిగి ఉండటం.


● ముందునుంచే ఎక్కువ బరువు ఉండేవారు గర్భధారణ తర్వాత అకస్మాత్తుగా బరువు తగ్గకూడదు. అలా తగ్గితే బిడ్డకు అందాల్సిన క్యాలరీలు, పోషకాలు అందకపోవచ్చు. అందుకే ఆ సమయంలో పిండం ఎదుగుదలకు కావాల్సినంత ఆహారం తీసుకుంటూ ఉండాలి. బిడ్డలో తెలివితేటలు, వికాసానికి అడ్డుపడే న్యూరల్ ట్యూబ్ సమస్యల నివారణకు ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకున్నప్పటి నుంచే 'ఫోలిక్ యాసిడ్' టాబ్లెట్లు క్రమం తప్పకుండా తీసుకుంటూ ఉండటం.



డాక్టర్ బి. రూప
ఆబ్‌స్టెట్రీషియన్ & గైనకాలజిస్ట్

● మయాల్జియా

కండరాల నొప్పులూ... ఒంటి నొప్పులు!



ప్రతి ఒక్కరూ ఏదో ఒక దశలో ఒళ్లు నొప్పులతో బాధపడటం సహజం. వైద్యపరిభాషలో 'మయాల్జియా'అని పిలిచే ఈ ఒళ్లు నొప్పులనేవి ఒక వ్యాధి కాదు... ఎన్నో రుగ్మతల్లో కనిపించే ఒక లక్షణం మాత్రమే. నిజానికి అది కండరాల నొప్పి, మృదుకణజాలంలో నొప్పి, ఎముకల్లో నొప్పులు, నరం లాగడం... ఇలా అది ఏదైనా... అవన్నీ ఒళ్లు నొప్పుల రూపంలోనే బయటపడతాయి. అందువల్ల ఒళ్లునొప్పులు వచ్చినప్పుడు అందుకు కారణమేమిటో తెలుసుకుని దానికి తగిన చికిత్స అందించాలి.

ఒళ్లు నొప్పులకు మామూలుగా అపాయకరం కాని కారణాలు మొదలుకొని తీవ్రమైన అస్వస్థత వరకు కారణాలేమైనా కావచ్చు. ఉదాహరణకు... పరిమితికి మించి శ్రమపడ్డప్పుడు, ఒంట్లో క్యాల్షియమ్, మెగ్నీషియమ్ వంటి లవణాలూ, బి12, డి వంటి విటమిన్లు తగ్గినప్పుడు; ఏదైనా ప్రమాదంలో గాయపడ్డప్పుడు ఒళ్లు నొప్పులు రావడాన్ని సాధారణ కారణాలుగా చెప్పుకోవచ్చు. ఇక అపాయకరమైన కారణాల విషయానికి వస్తే ఆటో ఇమ్యూన్ వ్యాధులతో పాటు రాబ్డోమయోలైసిస్ వంటి జబ్బులతో బాధపడుతున్నప్పుడు, జీవక్రియల్లో లోపాలతో వచ్చే మెటబాలిక్ డిసీజ్‌లతో... ఇలా రకరకాల పరిస్థితుల్లో కండరాల నొప్పులు లేదా ఒళ్లునొప్పులు వస్తాయి. అలాంటి కొన్ని సందర్భాలివి...

కొన్ని వ్యాధులు / ఆరోగ్య సమస్యల్లో...

■ డెంగీ వంటి కొన్ని వైరల్ ఇన్ఫెక్షన్స్‌లో. ■ జ్వరం తగ్గాక వచ్చే ఒళ్లునొప్పులు. (వీటిని పోస్ట్ వైరల్ మయాల్జియాస్ అంటారు) ■ ట్రికినోసిస్ వంటి పరాన్నజీవులు ఒంట్లోకి చేరడం వల్ల వచ్చే ఇన్ఫెక్షన్స్‌లో ■ స్పాండిలోసిస్ వంటి కేసుల్లో నరం నొక్కుకుపోతున్నప్పుడు.

కొన్ని మందులతో... ■ కొన్ని టీకాలు తీసుకున్నప్పుడు. ■ ఫైబ్రేట్స్ లేదా స్టాటిన్స్, ఏసీఈ ఇన్హిబిటార్స్, హెచ్‌ఐవీ మందుల వంటివి కొన్ని వాడుతున్నప్పుడు.

అపోహ... వాస్తవం:

■ కండరం గాయపడటం వల్ల నొప్పి వచ్చినప్పుడు దాంతో మళ్లీ బాగా పని చేయించినప్పుడు అది బాగవుతుంది, నొప్పి తగ్గుతుంది అనేది అపోహ. అలాగే జిమ్‌లో వ్యాయామం చేస్తున్నప్పుడు పట్టేసిన కండరం కూడా మళ్లీ అదే ప్రక్రియ చేస్తున్నప్పుడే రిలాక్స్ అవుతుందన్నది కూడా అపోహే. నొప్పి వస్తున్నప్పుడు అదే కండరంతో పదే పదే పనిచేయిస్తే అది మరింత గాయపడుతుంది. ఆ గాయాన్ని 'రిపిటీటివ్ స్ట్రెయిన్ ఇంజురీ' అంటారు. గాయపడి నొప్పిగా ఉన్న కండరానికి నొప్పి తగ్గేవరకు విశ్రాంతి ఇవ్వాలి.

కొన్ని మందుల వాడకం ఆపినప్పుడు...

■ కొన్ని రకాల మందులు ముఖ్యంగా కార్టికోస్టెరాయిడ్స్, ఓపియాయిడ్స్, బార్బిట్యురేట్స్, బెంజోడయజిపైన్స్ వంటి వాటిని అకస్మాత్తుగా ఆపినప్పుడు.

ఆటో ఇమ్యూన్ డిసీజెస్ వల్ల... సొంత వ్యాధినిరోధకత సొంత కణాలపై ప్రతికూలంగా పనిచేసే ఆటో ఇమ్యూన్ వ్యాధులైన సిస్టమిక్ ల్యూపస్ అరిథమెటోసస్ (ల్యూపస్); పాలీమయాల్జియా రుమాటికా; పాలీమైయోసైటిస్; డెర్మటోమయోసైటిస్; మల్టిపుల్ స్క్లిరోసిస్ వంటి కేసుల్లో.

జీవక్రియల్లో లోపాలతో వచ్చే మెటబాలిక్ డిసీజెస్‌లో... దేహంలో జీవక్రియలన్నీ ఒక క్రమపద్ధతిలో జరగకుండా అస్తవ్యస్తంగా జరుగుతున్నప్పుడు వచ్చే వ్యాధులైన మెటబాలిక్ డిసీజెస్‌లో... ఉదాహరణకు హైపర్ థైరాయిడిజమ్; హైపో థైరాయిడిజమ్; తగినంత ఎడ్రినాలిన్ స్రావాలలోపం (అడ్రినాలిన్ ఇన్‌సఫిషియెన్సీ); కార్నిటిన్ పాల్మిటైల్ ట్రాన్స్‌ఫరేజ్ లోపం; కాన్స్ సిండ్రోమ్ వల్ల.

లక్షణాలు...

మొదటి లక్షణం ఒంటినొప్పులు. వాటితో పాటు... ■ నొప్పి కారణంగా దేహంలోని ఆ భాగం కదలలేకపోవడం (కాళ్లూ, చేతుల్లో) ■కండరం బిగుసుకుపోవడం లేదా లాగినట్టుగా తీవ్రమైన నొప్పి ■ కండరం తీవ్రమైన అలసట (ఫెటీగ్) లేదా నీరసానికి గురై ఆ అవయవాన్ని కదిలించలేకపోవడం ■ నొప్పి కారణంగా నిద్రపట్టకపోవడం ■కండరాల్లో మంట లేదా సూదితో పొడుస్తున్నట్లుగా నొప్పి. (ఇది ఒకే చోట గానీ లేదా నొప్పి వస్తున్న పరిసరాలంతటిలోనూ వచ్చే నొప్పి) ■ తీవ్రమైన నొప్పి కారణంగా డిప్రెషన్‌కు లోనుకావడం.

నివారణ: ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా...
■ అన్ని పోషకాలతో సమతులాహారం
■ క్రమం తప్పని వ్యాయామం ■ కంటి నిండా నిద్ర

చికిత్స: ■ ఉపశమనం కోసం డాక్టర్ల సలహా మేరకు ఎన్ఎస్ఏఐడీ (నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్) ■ ఒళ్లునొప్పులు లేదా కండరాల నొప్పులు వస్తున్నప్పుడు... అందుకు సరైన కారణాన్ని కనుగొని, వ్యాధి నిర్ధారణ తర్వాత ఏ కారణం వల్ల ఆ నొప్పులు వస్తున్నాయన్నది గుర్తించి, దానికి తగిన చికిత్స తీసుకోవడం.

■ **శస్త్రచికిత్సలు:** స్పాండిలోసిస్, సయాటికా లేదా నడుము భాగంలోని వెన్నుపూసల అరుగుదల వంటి సందర్భాల్లో నరం నొక్కుకుపోయి వచ్చే నొప్పులు ఎంతకీ తగ్గనప్పుడు చివరి ప్రత్యామ్నాయంగా శస్త్రచికిత్స చేయాల్సి రావచ్చు.



డాక్టర్ కె. శివరాజు
సీనియర్ ఫిజీషియన్

మెడి టిప్

ఆప్నియా... గురక నివారణ ఇలా...



మామూలు గురకకూ, ఆప్నియాకు కాస్త తేడా ఉంటుంది. అదేమిటంటే... గురక వస్తుంటే ఆప్నియా ఉన్నట్లు కాదు. కానీ... ఆప్నియా ఉంటే మాత్రం గురక తప్పక వస్తుంది. ఆప్నియా అంటే... దానివల్ల గుండెకు, మెదడుకు ఆక్సిజన్ అందకుండా పోయే ప్రమాదం ఉంది. అలా ఆక్సిజన్ అందనప్పుడల్లా... మెలకువ వచ్చేలా మెదడు దేహాన్ని ఆదేశిస్తుంటుంది. రాత్రి నాణ్యమైన నిద్ర ఉండకపోవడంతో పగలంతా జోగుతూ డల్‌గా ఉంటారు. ఈ ఆప్నియా రక్తపోటు పెరగడానికి, డయాబెటిస్ బాధితుల్లో చక్కెరలు నియంత్రణలో లేకపోవడానికీ, పక్షవాతానికీ దారితీసే ప్రమాదం ఉన్నందున దాన్ని నివారించుకోవాల్సిన అవసరముంది.

ఇలా తగ్గుతుంది... ● మంచి జీవనశైలితో ఆప్నియాను చాలావరకు నివారించవచ్చు ● స్థూలకాయం ఉన్నవారు ఆరోగ్యకరమైన వ్యాయామంతో బరువు తగ్గడం ● ఆల్కహాల్ అలవాటు ఉన్నవారు పూర్తిగా మానేయడం.



భారత్ X దక్షిణాఫ్రికా

భారత మహిళల క్రికెట్ జట్టు కొత్త సీజన్‌ను సొంతగడ్డపై మొదలు పెట్టనుంది. దక్షిణాఫ్రికా ప్రత్యర్థిగా వన్డే సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ సేన సిద్ధమైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా నేడు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో తొలి వన్డే జరుగుతుంది. దీని తర్వాత సఫారీ టీమ్‌తోనే 3 టి20 మ్యాచ్‌ల సిరీస్ కూడా జరుగుతుంది. గత జనవరిలో ఆస్ట్రేలియా చేతిలో వన్డే, టి20 సిరీస్ కోల్పోయిన భారత మహిళలు... ఆ తర్వాత బంగ్లాదేశ్‌ను టి20ల్లో 5-0తో చిత్తుగా ఓడించారు. బ్యాటింగ్‌లో హర్మన్‌తో పాటు స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్ కీలకం కానున్నారు.

ఫైనల్లో సుమీత్ నగాల్

పెరుగియా ఓపెన్ ఏటీపీ-125 చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో భారత ఆటగాడు సుమీత్ నగాల్ ఫైనల్లోకి ప్రవేశించాడు. ఇటలీలో జరుగుతున్న ఈ టోర్నీ సెమీఫైనల్ మ్యాచ్‌లో శనివారం ఆరో సీడ్ నగాల్ 7-6 (7/2), 1-6, 6-2 స్కోరుతో బెర్నబ్ జపటా మిరాల్స్ (స్పెయిన్)పై విజయం సాధించాడు. 2 గంటల 38 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో ఐదు సార్లు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసిన నగాల్...తన సర్వీస్‌ను 6 సార్లు నిలబెట్టుకున్నాడు.

న్యూజిలాండ్ నెగ్గింది

- చిత్తుగా ఓడిన ఉగాండా
- 5.2 ఓవర్లలో 41 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన కివీస్


సౌతీ

తరుబా: టి20 ప్రపంచకప్‌లో పేలవ ప్రదర్శనతో ఇప్పటికే సూపర్-8 దశకు దూరమైన 2021 రన్నరప్ న్యూజిలాండ్... క్రికెట్ కూన ఉగాండాపై బంతి, బ్యాట్‌తో చెలరేగింది. శనివారం జరిగిన గ్రూప్ 'సి' మ్యాచ్‌లో కివీస్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టోర్నీలో రెండు ఓటముల తర్వాత కివీస్‌కు ఇదే తొలి విజయం. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేపట్టిన ఉగాండా 18.4 ఓవర్లలో 40 పరుగులకే కుప్పకూలింది. ఈ టోర్నీలో ఇదివరకే వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉగాండా 39 పరుగులకే ఆలౌటైంది. కివీస్ పేస్, స్పిన్ ఉచ్చులో పడి బ్యాటర్లు చేతులెత్తేయగా... కెన్నెత్ వయిస్వా (11) ఒక్కడే రెండంకెల స్కోరు చేశాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' టిమ్ సౌతీ (4-1-4-3)తో పాటు బౌల్ట్, రచిన్, సాన్‌ట్నర్ తలా 2 వికెట్లతో ఉగాండాను దెబ్బ కొట్టారు. చిన్న లక్ష్యాన్ని న్యూజిలాండ్... పవర్‌ప్లే ముగియక ముందే 5.2 ఓవర్లలో వికెట్ నష్టపోయి 41 పరుగులు చేసి ఛేదించింది. ఓపెనర్ అలెన్ (9) అవుట్ కాగా... డెవాన్ కాన్వే (15 బంతుల్లో 22 నాటౌట్; 4 ఫోర్లు), రచిన్ రవీంద్ర (1 నాటౌట్) చకచకా ముగించారు.

అయ్యో నేపాల్..!


ఓటమి అనంతరం నేపాల్ ఆటగాళ్లు సోంపాల్, గుల్షన్‌ల నిర్వేదం

దక్షిణాఫ్రికాపై చేజారిన సంచలన విజయం

- పరుగు తేడాతో గట్టెక్కిన సఫారీ టీమ్


షమ్సీ

కింగ్స్‌టౌన్: ప్రపంచ క్రికెట్‌లో దక్షిణాఫ్రికా గట్టి ప్రత్యర్థి. అలాంటి జట్టుపై సంచలన విజయం సాధించే స్వర్ణావకాశాన్ని నేపాల్ జట్టు కోల్పోయింది. మ్యాచ్ ఆఖర్లో ఆ జట్టును దురదృష్టం వెంటాడింది. చివరకు సఫారీ అతి కష్టమ్మీద పరుగు తేడాతో గట్టెక్కి ఊపిరి పీల్చుకుంది. చివర్లో ఉత్కంఠభరిత క్షణాలు మ్యాచ్‌ను ఒక్కసారిగా ఆసక్తికరంగా మార్చేశాయి. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 116 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 17వ ఓవర్ ముగిసేసరికి నేపాల్ 98/3 స్కోరు చేసింది. ఇక 18 బంతుల్లో 18 పరుగులు కావాలి. చేతిలో 7 వికెట్లున్న నేపాల్‌కే ఈ దశలో విజయావకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక్కడే డ్రామా షురూ... 18వ ఓవర్ వేసిన షమ్సీ 2 పరుగులిచ్చి... దీపేంద్ర సింగ్ (6)తో పాటు క్రీజులో పాతుకుపోయిన ఆసిఫ్ షేక్ (49 బంతుల్లో 42; 4 ఫోర్లు, 1 సిక్స్)నూ అవుట్ చేశాడు. 19వ ఓవర్లో నోర్జే... కుశాల్ మల్లా (1)ను పెవిలియన్ పంపినా, ఒక సిక్స్ సహా 8 పరుగులిచ్చాడు. 6 బంతుల్లో 8 పరుగుల సమీకరణంతో ఆఖరి ఓవర్ ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. బార్ట్‌మన్ వేసిన ఈ ఓవర్లో తొలి రెండు బంతులు డాట్ బాల్స్ అయ్యాయి. 3, 4 బంతుల్లో గుల్షన్ ఝా 4, 2 పరుగులు సాధించాడు. ఇక 2 బంతుల్లో 2 పరుగులు నేపాల్ వైపే ఆశల్ని రేకెత్తించాయి. కానీ ఐదో బంతికి పరుగు రాలేదు. ఆఖరి బంతి కూడా నేరుగా కీపర్ డికాక్ చేతుల్లోకి వెళ్లింది. సింగిల్ తీసి స్కోరును సమం చేసే ప్రయత్నంలో నేపాల్ పరుగు తీయబోయింది. అయితే కీపర్ డికాక్ నాన్‌స్ట్రయిక్ ఎండ్‌లో రనౌట్ చేసేందుకు త్రో విసిరాడు. కానీ బంతి గుల్షన్ ఝాకు తగిలి... క్లాసెన్ దగ్గరకు వచ్చింది. క్షణంలోనే క్లాసెన్ వికెట్లను గిరాటే వేయడంతో గుల్షన్ (6) రనౌటయ్యాడు. పరుగు తేడాతో దక్షిణాఫ్రికా హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంది. దీంతో గ్రూప్ 'డి'లో ఆడిన నాలుగు మ్యాచ్‌లనూ గెలిచి సఫారీ టీమ్ సంపూర్ణ విజయాన్ని అందుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా... నేపాల్ స్పిన్నర్ల ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 115 పరుగులే చేయగలిగింది. హెండ్రిక్స్ (49 బంతుల్లో 43; 5 ఫోర్లు, 1 సిక్స్), స్టబ్స్ (18 బంతుల్లో 27 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. కుశాల్ భుర్టెల్ 4, దీపేంద్ర 3 వికెట్లు తీశారు. తర్వాత నేపాల్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 114 పరుగులు చేసి గెలుపు వాకిట బోర్లా పడింది. ఆసిఫ్‌తో పాటు అనిల్ సాహ్ (24 బంతుల్లో 27; 3 ఫోర్లు, 1 సిక్స్) మెరుగ్గా ఆడాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' తబ్రేజ్ షమ్సీ (4/19) ప్రత్యర్థిని దెబ్బ తీశాడు. మరో వైపు రేప్ కేసునుంచి బయటపడినప్పటికీ సందీప్ లమిచానెకు అమెరికా రెండు సార్లు వీసా తిరస్కరించడంతో అక్కడ జరిగే మ్యాచ్‌ల్ని ఆడలేకపోయాడు. ఎట్టకేలకు ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్ ఆడే అవకాశం దక్కింది. వికెట్లు తీయకపోయినా...పొదుపుగా (0/18) బౌలింగ్ చేశాడు.



భారత్ పోరు వర్షార్పణం

కెనడాతో ఆఖరి మ్యాచ్ రద్దు

లాడర్‌హిల్: టి20 ప్రపంచకప్‌లో టీమిండియా జైత్రయాత్రను వరుణుడు అడ్డుకున్నాడు. గ్రూప్ 'ఎ'లో భారత్ ఆఖరి లీగ్ మ్యాచ్ వర్షార్పణమైంది. శనివారం కెనడాతో జరగాల్సిన మ్యాచ్ రద్దయ్యింది. భారత కాలమానం ప్రకారం ముందుగా రాత్రి 7.30 గంటలకు తొలిసారి మైదానాన్ని పరిశీలించారు. మైదానం సిద్ధం కాకపోవడంతో టాస్ ఆలస్యమైంది. అయితే ఆ తర్వాతా పరిస్థితి మెరుగుపడలేదు. చివరి సారిగా రాత్రి 9 గంటలకు పిచ్, అవుట్ ఫీల్డ్‌ను పూర్తి స్థాయిలో సమీక్షించిన ఫీల్డు అంపైర్లు ఇక ఆట జరిగే పరిస్థితి లేదని తేల్చేశారు. మరో సమీక్షకు తావు లేకుండా మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ దక్కింది. గ్రూప్ దశలో ఆడిన నాలుగు మ్యాచ్‌లు గెలిచి సంపూర్ణ విజయం సాధించే అవకాశం రాకపోయినా... ఇదివరకే సూపర్-8కు చేరిన భారత్ 7 పాయింట్లతో గ్రూప్ 'ఎ' టాపర్‌గా నిలిచింది. కెనడా లీగ్ దశలో ఐర్లాండ్‌పై ఏకైక విజయాన్ని అందుకుంది. ఇక ఈ మెగా ఈవెంట్‌లో భారత ఆటగాళ్ల ప్రదర్శన సంతృప్తికరమనే చెప్పొచ్చు. కోహ్లి (1, 4, 0) మూడు మ్యాచ్‌ల్లోనూ నిరాశపరిచినా... దీన్ని భూతద్దంలో చూడాల్సిన పనిలేదు. సూపర్-8లో అతను కీలక ఇన్నింగ్స్‌లు ఆడతాడని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. కెప్టెన్ రోహిత్ ఒక అర్ధ సెంచరీ బాదగా, రిషభ్ పంత్ వన్‌డౌన్‌లో మెరుగ్గా ఆడాడు. ఐర్లాండ్, పాక్‌లతో విఫలమైన హిట్టర్లు సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబేలిద్దరు అమెరికాతో జరిగిన పోరులో టచ్‌లోకి వచ్చారు. ఇక బౌలింగ్‌లో అనుభవజ్ఞుడైన బుమ్రా, హార్దిక్, సిరాజ్‌లతో పాటు అర్ష్‌దీప్ రాణించాడు. స్పిన్నర్లు ఫర్వాలేదనిపించారు. దీంతో విజయాల జట్టును మార్చకుండానే బరిలోకి దిగింది. సూపర్-8లోనూ ఇదే పంథా కొనసాగించే అవకాశాలే ఉన్నాయి. గ్రూప్ 'ఎ' నుంచి భారత్‌తో పాటు అమెరికా ముందంజ వేయగా, గత రన్నరప్ పాక్ లీగ్ దశతోనే సరిపెట్టుకుంది.

టి20 ప్రపంచకప్‌లో నేడు

ఆస్ట్రేలియా X స్కాట్లాండ్
వేదిక: గ్రాస్ ఐలెట్: ఉ.గం.6.00 నుంచి
పాకిస్తాన్ X ఐర్లాండ్
వేదిక: లాడర్‌హిల్; రాత్రి గం. 8 నుంచి
స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

సూపర్-8లో భారత్ మ్యాచ్‌లు

జూన్ 20 - అఫ్గానిస్తాన్‌తో (బ్రిడ్జ్‌టౌన్)
జూన్ 22 - బంగ్లాదేశ్ (లేదా) నెదర్లాండ్స్‌తో (నార్త్‌సౌండ్)
జూన్ 24 - ఆస్ట్రేలియాతో (గ్రాస్ ఐలెట్)


విట్జ్

జర్మనీ శుభారంభం

యూరో కప్ ఫుట్‌బాల్

మ్యూనిచ్: సొంతగడ్డపై ప్రారంభమైన ప్రతిష్టాత్మక యూరో కప్-2024 ఫుట్‌బాల్ టోర్నీలో జర్మనీ విజయంతో మొదలు పెట్టింది. గ్రూప్ 'ఎ'లో భాగంగా జరిగిన టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో జర్మనీ 5-1 గోల్స్ తేడాతో స్కాట్లాండ్‌పై ఘన విజయం సాధించింది. జర్మనీ తరఫున విట్జ్ (10వ నిమిషం), ముసియాల (19వ ని.), హావెట్జ్ (45+1వ ని.), ఫుల్‌క్రుగ్ (68వ ని.), క్యాన్ (90+3వ ని.) గోల్స్ సాధించారు. స్కాట్లాండ్ ఆటగాళ్లలో ర్యూడిగర్ (87వ ని.) ఏకైక గోల్ కొట్టాడు. ఇదే గ్రూప్‌లోని మరో మ్యాచ్‌లో స్విట్జర్లాండ్ 3-1తో హంగేరీని ఓడించింది. స్విస్ తరఫున దువా (12వ నిమిషం), ఎబిషర్ (45వ ని.), ఎంబోలో (90+3వ ని.) గోల్స్ కొట్టగా... హంగేరీ తరఫున వర్గా (66వ ని.) గోల్ సాధించాడు.

పురుషుల జట్టుకూ నిరాశ

ఆర్చరీ ఒలింపిక్ క్వాలిఫయర్

అంటల్యా (టర్కీ): పారిస్ ఒలింపిక్స్ ఆర్చరీ ఆఖరి క్వాలిఫయర్ ఈవెంట్‌లో భారత పురుషుల జట్టు కూడా మహిళల టీమ్ బాటలోనే పయనించింది. భారత పురుషుల జట్టు క్వార్టర్ ఫైనల్లో ఓటమిపాలైంది. దాంతో పారిస్ మెగా ఈవెంట్‌కు అర్హత సాధించాలంటే జట్టు ర్యాంకింగ్‌పైనే ఆధారపడి ఉంటుంది. ఈ టోర్నీలో టాప్-3లో నిలిచే జట్లకు నేరుగా ఒలింపిక్స్ అవకాశం దక్కేది. క్వార్టర్స్‌లో వరల్డ్ నంబర్ 2 భారత పురుషుల జట్టు 4-5 (57-56, 57-53, 55-56, 55-58), (26-26) స్కోరుతో మెక్సికో చేతిలో పరాజయాన్ని ఎదుర్కొంది. తొలి రెండు సెట్‌లను గెలిచి ఆధిక్యంలో నిలిచిన భారత్ మూడో సెట్‌లో సమంగా నిలిచినా సెమీస్ చేరేది. కానీ ఒక పాయింట్ తేడాతో సెట్‌ను కోల్పోయిన జట్టు తర్వాతి సెట్‌ను కూడా మెక్సికోకు అప్పగించింది. అయితే షూటౌట్‌లో భారత్ మ్యాచ్ కోల్పోయింది. మెక్సికో ఆర్చర్లు లక్ష్యానికి అతి సమీపంగా బాణాలను సంధించి పైచేయి సాధించారు.

ముజీబ్ స్థానంలో హజ్రతుల్లా

గ్రాస్ ఐలెట్: టి20 వరల్డ్ కప్ సూపర్-8 దశకు ముందు అఫ్గానిస్తాన్ కీలక బౌలర్ సేవలు కోల్పోయింది. ఆఫ్ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రహమాన్ వేలికి గాయంతో టోర్నీ నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో మరో ఆటగాడిని ఎంపిక చేసేందుకు అనుమతి ఇచ్చింది. అయితే అఫ్గాన్ జట్టు బౌలర్‌కు బదులుగా టాపార్డర్ బ్యాటర్‌ను ఎంచుకుంది. ముజీబ్ స్థానంలో హజ్రతుల్లా జజాయ్ జట్టులోకి వచ్చాడు. జజాయ్ జాతీయ జట్టు తరఫున 43 టి20 మ్యాచ్‌లు ఆడి 1138 పరుగులు చేశాడు. అతని ఖాతాలో అంతర్జాతీయ సెంచరీ (162 నాటౌట్) ఉండటం విశేషం.

సినిమా


'సలార్'లో ప్రభాస్


'దేవర'లో ఎన్టీఆర్


'గేమ్ చేంజర్'లో రామ్‌చరణ్

నాన్న... ఓ సూపర్ హీరో

చిన్నప్పుడు చేయి పట్టుకుని నడిపించి, జీవితంలో మెట్టు మెట్టు పైకి ఎక్కించే నాన్నని చాలామంది తమ 'సూపర్ హీరో'లా భావిస్తారు. అందుకే కొందరు నాన్న ప్రేమను, ఆస్తిని మాత్రమే కాదు పగను కూడా పంచుకుంటారు. నాన్నని కష్టాలపాలు చేసినవారిపై పగ తీర్చుకుంటారు. మొత్తానికి నాన్నతో ఓ ఎమోషనల్ బాండింగ్ పెంచుకుంటారు. రానున్న కొన్ని చిత్రాల్లో తండ్రీ కొడుకుల రివెంజ్, ఎమోషనల్ డ్రామా వంటివి ఉన్నాయి. నేడు 'ఫాదర్స్ డే' సందర్భంగా ఆ చిత్రాల గురించి తెలుసుకుందాం.

■ 'సలార్'లో తండ్రీకొడుకుగా ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలోని తొలి భాగం 'సలార్: సీజ్‌ఫైర్' గత డిసెంబరులో విడుదలైంది. ఈ చిత్రంలో కొడుకు దేవా పాత్రలో ప్రభాస్ కనిపించారు. మలి భాగం 'సలార్: శౌర్యాంగపర్వం'లో దేవా తండ్రి ధారా పాత్రకు చెందిన విషయాలు ఉంటాయి. తండ్రికి దక్కాల్సిన ఖాన్సార్ సామ్రాజ్యాధికారం, గౌరవాన్ని తాను తిరిగి తెచ్చుకునేందుకు దేవా ఏం చేస్తాడనేది మలి భాగంలో ఉంటుందని భోగట్టా. ఫస్ట్ పార్ట్‌లో కొడుకు పాత్రలో కనిపించిన ప్రభాస్ మలి భాగంలో తండ్రీకొడుకుగా కనిపిస్తారట.

■ తండ్రికి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకునే కొడుకు పాత్రలో ఎన్టీఆర్‌ను 'దేవర' చిత్రంలో చూడబోతున్నామట. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో రెండు భాగాలుగా రూపొందుతున్న సినిమా 'దేవర'. భారతదేశంలో విస్మరణకు గురైన తీర ప్రాంతాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో తండ్రీ కొడుకుగా ఎన్టీఆర్ నటిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. మరి.. దేవర (తండ్రి పాత్ర)ను ఎవరు మోసం చేశారు? ఎందుకు చేశారు? అనేది థియేటర్స్‌లో చూడాలి. తొలి భాగం సెప్టెంబరు 27న రిలీజ్ కానుంది. తొలి భాగంలో కొడుకు పాత్ర ప్రస్తావన ఎక్కువగా, చివర్లో తండ్రి పాత్ర గురించిన పరిచయం ఉండి, రెండో భాగంలో తండ్రి పాత్ర చుట్టూ ఉన్న డ్రామాను రివీల్ చేయనున్నారట.

■ తండ్రి ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లే కొడుకు పాత్రలో రామ్‌చరణ్ నటిస్తున్నారని తెలిసింది. శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న పొలిటికల్ యాక్షన్ మూవీ 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో ఐఏఎస్ ఆఫీసర్ రామ్‌నందన్ పాత్రలో రామ్‌చరణ్ కనిపిస్తారని భోగట్టా. రామ్‌నందన్ తండ్రి పేరు అప్పన్న (ప్రచారంలో ఉన్న పేరు). అప్పన్న రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటాడు. కానీ అతని స్నేహితులు కొందరు మోసం చేస్తారు. ఈ క్రమంలోనే అప్పన్న చనిపోతాడట. ఆ తర్వాత అతని కొడుకు ఐఏఎస్ ఆఫీసర్‌గా ఛార్జ్ తీసుకుని, తన తండ్రికి అన్యాయం చేసినవారికి ఎలా బుద్ధి చెప్పాడు? అన్నదే 'గేమ్ చేంజర్' కథ అని ప్రచారం సాగుతోంది. ఈ చిత్రంలో తండ్రీకొడుకుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారని తెలిసింది.


'రామం రాఘవం'లో ధన్‌రాజ్, సముద్ర ఖని

■ మా నాన్న సూపర్ హీరో అంటున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. అభిలాష్‌రెడ్డి కంకర ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. తండ్రీతనయుల మధ్య సాగే అనుబంధాల నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని యూనిట్ పేర్కొంది.


'మా నాన్న సూపర్ హీరో' పోస్టర్

■ హాస్యనటుడు ధన్‌రాజ్ దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా 'రామం రాఘవం'. తండ్రీ కొడుకు మధ్య నెలకొన్న బలమైన భావోద్వేగాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో తండ్రి పాత్రలో సముద్ర ఖని, కొడుకు పాత్రలో ధన్‌రాజ్ నటిస్తున్నారు. తనయుడు బాధ్యతగా ఉండాలని తాపత్రయపడే తండ్రిగా సముద్ర ఖని, తనను తన తండ్రి అర్థం చేసుకోవడం లేదని బాధపడే కొడుకుగా ధన్‌రాజ్ కనిపిస్తారు. ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.

■ కరోనా నేపథ్యంతో తండ్రీకొడుకుల ఎమోషన్ ప్రధాన ఇతివృత్తంగా రూపొందిన సినిమా 'డియర్ నాన్న'. ఈ చిత్రంలో తండ్రి పాత్రలో సూర్యకుమార్ భగవాన్ దాస్, కొడుకు పాత్రలో చైతన్యా రావ్ నటించారు. యష్ణ చౌదరి, సంధ్య జనక్, శశాంక్, మధునందన్ ఇతర లీడ్ రోల్స్‌లో నటించిన 'డియర్ నాన్న' శుక్రవారం నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది.

ఇలా తండ్రి భావోద్వేగం ప్రధాన ఇతివృత్తంగా రూపొందుతున్న చిత్రాలు మరికొన్ని ఉన్నాయి.


'డియర్ నాన్న'లో చైతన్యా రావ్, సూర్య


నాని

అతనితో పెట్టుకున్నవారి పాలిట యమడవుతాడు... గొడ్డలి చేత పట్టాడా అంతే సంగతులు. శత్రువులను పరుగులు పెట్టించి మరీ రఫ్ఫాడేస్తాడు. 'సరిపోదా శనివారం'లో నాని చేస్తున్న సూర్య క్యారెక్టర్ ఇలానే ఉంటుంది. నాని హీరోగా వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్న చిత్రం ఇది. ఈ చిత్రంలోని 'గరం గరం... ' అంటూ సాగే తొలి పాటను విడుదల చేశారు. 'గరం గరం యముడయో.. సహనాల శివుడయో..' అంటూ ఈ పాట సాగుతుంది. హీరో ఏ స్థాయిలో ఉగ్రరూపం దాల్చుతాడో ఈ పాటలో నాని లుక్స్, చేసే ఫైట్ ద్వారా చూపించారు. సంగీతదర్శకుడు జేక్స్ బిజోయ్ స్వరపరచిన ఈ పాటకు సహపతి భరద్వాజ్ సాహిత్యం అందించగా విశాల్ దద్లానీ పాడారు. ప్రియాంకా మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో ఎస్‌జె సూర్య కీలక పాత్ర చేస్తున్నారు. ఆగస్టు 29న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.

ఇస్మార్ట్ నిర్ణయం


రామ్

ఇస్మార్ట్ (తెలివి)గా ఆలోచించి, ఓ నిర్ణయం తీసుకుంది 'డబుల్ ఇస్మార్ట్' టీమ్. ఈ చిత్రం విడుదల తేదీని తెలివిగా నిర్ణయించింది. రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'. ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేయనున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించారు. ''ఆగస్టు 15 గురువారం సెలవు. అలాగే సోమవారం రక్షాబంధన్. మధ్యలో శని, ఆదివారాల వీకెండ్ కలిసొస్తుంది. ఇలా మా 'డబుల్ ఇస్మార్ట్' విడుదలకు ఆగస్టు 15 పర్ఫెక్ట్ డేట్'' అని చిత్రబృందం పేర్కొని, రామ్ కొత్త పోస్టర్‌ని విడుదల చేసింది. రామ్ సరసన కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. రామ్-పూరి కాంబినేషన్‌లో వచ్చిన సూపర్ హిట్ మూవీ 'ఇస్మార్ట్ శంకర్'కి సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్' రూపొందుతోంది. పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

ఆ ఎమోషన్‌కి కనెక్ట్ అయ్యా! - నిర్మాత సుబ్రహ్మణ్యం

సుధీర్ బాబు, మాళవికా శర్మ జంటగా జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'హరోం హర'. సుబ్రహ్మణ్యం, సుమంత్. జి నాయుడు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదలైంది. శనివారం విలేకర్ల సమావేశంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ– ''సినిమాలపై ఆసక్తితో ఇండస్ట్రీకి వచ్చాను. మా అబ్బాయిని (సుమంత్ జి. నాయుడు) ఇండస్ట్రీలో నిలదొక్కుకునేలా చేయడమే మా ప్రయత్నం. 'హరోంహర' సినిమాకు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడం సంతోషాన్నిచ్చింది. ప్రేక్షకులకు ఓ మంచి సినిమా అందిస్తామని చెబుతూ వచ్చాం. ఆ మాటను నిజం చేశాం. వసూళ్లు బాగున్నాయి. 'హరోంహర'లోని తండ్రీ కొడుకుల ఎమోషన్‌కు నేను బాగా కనెక్ట్ అయ్యాను'' అన్నారు. ''మా నాన్న బిజీగా ఉండటంతో 'హరోంహర' నిర్మాణాన్ని వంద శాతం నేనే చూసుకున్నాను. నాకు ప్రభాస్, రామ్‌చరణ్‌గార్లంటే చాలా ఇష్టం. స్టెప్ బై స్టెప్ ఎదిగి, అవకాశం వస్తే వారితో సినిమాలు చేయాలని ఉంది'' అన్నారు సుమంత్.


సుమంత్, సుబ్రహ్మణ్యం

ఫీల్ గుడ్ లవ్


సదన్, ప్రియాంకా ప్రసాద్

ప్రముఖ నటుడు అలీ ఫ్యామిలీ నుంచి 'ప్రణయ గోదారి' చిత్రం ద్వారా సదన్ హీరోగా పరిచయం కానున్నారు. ఇందులో ప్రియాంకా ప్రసాద్ హీరోయిన్. పీఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో పీఎల్‌వీ క్రియేషన్స్‌పై పారమళ్ల లింగయ్య నిర్మించారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను, నిర్మాణ సంస్థ లోగోను తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రిలీజ్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. జెడ్‌పిటిసి సభ్యులు సురేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ''ఫీల్ గుడ్ లవ్ మూవీగా రూపొందించాం. నేచురల్ లొకేషన్స్‌లో చిత్రీకరించాం. గోదారి అందాలు కనువిందుగా ఉంటాయి. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం'' అన్నారు లింగయ్య.



జీవితంలో ఏ సినిమాను మర్చిపోలేను - ఉపేంద్ర

ఉపేంద్ర నటించి, దర్శకత్వం వహించిన సినిమా 'ఏ'. ఉపేంద్ర సరసన చాందిని నటించారు. 1998లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. పాతిక సంవత్సరాల తర్వాత ఈ సినిమాను తెలుగులో రీ రిలీజ్ చేస్తున్నారు. ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై ఈ చిత్రం తెలుగులో 4కేలో ఈ నెల 21న రీ రిలీజ్ కానుంది. ఈ సినిమా రీ రిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఉపేంద్ర మాట్లాడుతూ– ''నా జీవితంలో నేను మర్చిపోలేని సినిమా 'ఏ'. ఈ సినిమాను థియేటర్స్‌లో చూసి, ఈ తరం ప్రేక్షకులు షాక్ అవుతారు'' అన్నారు. ''ఛత్రపతి, యోగి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను రీ రిలీజ్ చేశాం. ఇప్పుడు 'ఏ' సినిమాను విడుదల చేస్తున్నాం'' అని చెప్పుకొచ్చారు చందు ఎంటర్టైన్మెంట్ స్థాపకుడు లింగం యాదవ్. ''ఏ' రిలీజ్ ప్రమోషన్స్ కోసం ఓ చిన్న వీడియో కావాలని ఉపేంద్రగారిని అడిగితే, స్వయంగా హైదరాబాద్ వచ్చి సినిమాను ప్రమోట్ చేస్తానని చెప్పి ఆశ్చర్యపరిచారు'' అన్నారు నిర్మాత సైదులు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



క్రిస్టియన్ మాల/31 / 5'8" / B.Tech/ SWE / Hyd / 1 Lakh.PM / అందమైన వరుడికి వధువు కావలెను. అర్జెంట్. Ph: 8919759359 [HA-14386]

హిందూ మాల/కట్నప్రసక్తి లేదు/ B.Tech /Govt.Asst. ఇంజినీర్/జెన్కో/ 14 Lakhs. PA/6'ఎత్తు/29 సంగల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-14386]

కుల పట్టింపు లేదు/49yr 2వ మ్యారేజ్ ప్రైవేట్ జాబ్ మంచి జీతం కలిగిన వరునకు 40 సంగ పై బడిన విడో & డైవర్స్ గల వధువు కావలెను (మధ్య తరగతి వారికి ప్రాధాన్యత) డైరెక్ట్ సంప్ర : 9492373784 [H-778866]

కుల పట్టింపులేదు/2nd మ్యారేజ్/BC/ 51y/ 5'6"/ 10th క్లాస్/ టైలరింగ్ బిజినెస్/ సొంత ఇల్లు గల వెల్‌సెటిల్డ్ వరుడుకి అందమైన, సాంప్రదాయ బద్ధమైన వధువు కావలెను. Ph: 8074835109 [H-796302]

క్రిస్టియన్ మాదిగ / M.Tech, Ph.D/ Govt. సైంటిస్ట్/అగ్రికల్చర్ Dept/1 Lakh. PM / 5'11" ఎత్తు/30 సంగల వరుడికి వధువు కావలెను. Ph: 6305007091 [HA-14386]

వడ్డెర /కట్నప్రసక్తి లేదు/B.Tech/ C. Govt.బ్యాంక్ మేనేజర్/SBI/80,000/-PM/ 5'10" ఎత్తు/29 సంగల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14386]

యాదవ /కట్నప్రసక్తి లేదు/B.Tech (సివిల్)/C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 85000/-PM/5'8"ఎత్తు/28 సంగల వరునికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-14386]

క్రిస్టియన్ మాల /కట్న ప్రసక్తి లేదు/29/ 5'10"/ B.Tech/ C.Govt.Asst.ఇంజినీర్/ HPCL/1 Lakh. PM/అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14386]

SC మాదిగ & క్రిస్టియన్/M.Tech/ C. Govt. కస్టమ్స్ ఇన్స్‌పెక్టర్/14 Lakhs. PA/ 5'8"ఎత్తు/28 సంగల వరునికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 6304407230 [HA-14387]

కమ్మ /B.Tech, IIIT/గ్రూప్-A ఆఫీసర్/ C.Govt. R&D ఆర్గనైజేషన్/2 Lakhs. PM/5'10"ఎత్తు/30 సంగల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618579861 [HA-14387]

SC మాల /కట్న ప్రసక్తి లేదు/M.Tech, IIT/ C. Govt. Asst. మేనేజర్ /ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్/2 Lakhs. PM/5'9" ఎత్తు/29 సంగల వరుడికి వధువు కావలెను. Ph: 8897389698 [HA-14387]

కుల ప్రసక్తి లేదు /2వ పెళ్లి/విడోయర్/ B.Sc / Ownబిజినెస్/1 Lakh. PM/5'8" ఎత్తు/45 సంగల వరునికి వధువు కావలెను. పిల్లలున్నా OK. డైరెక్ట్. Ph: 9391354049 [HA-14387]

2వ: కమ్మ MBA, ఆస్తి, IT జాబ్ గల వరునికి చదువు ఆస్తి కుల పట్టింపు లేదు. 32 సంగల లోపు వధువు కావలెను. డైరెక్ట్. Ph: 8978609410 [HA-14376]

35 YEARS: అబ్బాయి, 60 Lakh, PA కల్గిన అబ్బాయికి తగిన వధువు కావలెను CNB, డైరెక్ట్ సంప్రదించండి: Ph: 9182213897 [HA-778740]

36 సంగల: బిజినెస్ చేస్తున్న వరుడుకి రెండోవ/విడో పిల్లలు ఉన్న వారు అయిన సంప్రదించండి. డౌరీ, కుల ప్రసక్తి లేదు. ఫోన్: 6301943220, 9866724586 [HA-97645]

రెడ్డి, 40Yrs/5'.10"/Fair/Pvt Company Manager గల వరుడికి కుల, మత, వయస్సు ప్రసక్తి లేని వధువు కావలెను. (ఇల్లరికం OK) సెల్: 9133857101. [T-1235480]

Reddy Groom- 27/5'9"/MD (General) Final Year, Fair, Seeks Bride Any PG Doctor. Contact : 9391198332 [H-778740]

★

వధువు కావలెను. డైరెక్ట్ కాంటాక్ట్, పద్మశాలీ, 32 Yr/ 5'5"/Qly : B.Sc., Comp. Diploma DOA, Occup : బిజినెస్, 2వ పెళ్లి, వెల్ సెటిల్డ్. సెల్ - 94413 86713, 99481 19207. [M-1185251]

No Brokers: Divorced, 42, BC. D, MA, B.Ed, 30,000, ఇల్లు, పిల్లలు లేని వరునికి, పిల్లలు లేని 2వ వధువు కావలెను. కులం, ఆస్తి ప్రసక్తి లేదు. వరంగల్. 9392850846 [W-1242486]

కోమట్ల అమ్మాయి కావలెను. 1,2 కోమట్ల అబ్బాయి, ప్రైవేట్ లెక్చరర్ M.Sc., వ్యవసాయం నల్లగొండ, వీరయ్య- 9121325068, M9HB, మునుగోడ్ రోడ్. [Y-798335]

★★

కమ్మ, 31 సంగ, 3 కోట్లు ఆస్తి కలిగి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వరునకు అందమైన కమ్మ వధువు కావలెను. ✆ 95537 05643 [B-190517]


క్రిస్టియన్-శ్రీవైష్ణవులు,(BC-D) ప్రభుత్వ ఉద్యోగి, జీతం: 56 వేలు వయస్సు 46 సంగ, 2వ, ఎత్తు 5'6", టీచర్ వరునకు హౌస్‌వైఫ్‌గా ఉండతగిన క్రిస్టియన్ వధువు కావలెను."నోబ్రోకర్స్" డైరెక్ట్, ✆ : 99632 13831 [R-6772]

కుల పట్టింపు లేదు, M.B.A., 40Y, 5.8 ఎరువు, సొంత బిజినెస్, రూ. 30 కోట్ల ప్రాపర్టీ, ఒంటరి వరునికి విడో, ఒంటరి, లేటు, డైవర్సీ 40 సంగలోపు వధువు కావలెను. (నో బ్రోకర్స్)సంప్ర:9908382425,9533242696 [B-1239279]

కమ్మ 35/5.9/70K PM/ బిజినెస్ చేయు వరుడుకి తగిన 1వ, 2వ, వితంతు వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు, పిల్లలు ఉన్నా ఓకే. ఫోన్: 83283 03662 [V- 786760]

రెడ్డి/వాల్మీకి: 36Yrs/ 6feet / B.Com Salary: 30,000/- ప్రైవేట్ జాబ్ గల వరుడికి అందమైన వధువు కావలెను. నోబ్రోకర్స్, డైరెక్ట్ సం.ప్ర: 95501 37911. [L-792233]

వరుడు కావలెను



కుల, ఆస్తి పట్టింపు లేదు/ జాబ్/ వ్యాపారం/ ఫ్లాట్స్/5L/PMవెల్ సెటిల్డ్/5 కోట్ల ప్రాపర్టీ గల అందమైన సాంప్రదాయ వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ఇల్లరికం OK. ముఖాముఖి కల్పించి త్వరగా కుదుర్చబడును. 7207636129 [H-796302]

రెడ్డి/ 2nd మ్యారేజ్: కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/Age: 29/డిగ్రీ/సొంత వ్యాపారం గల అందమైన వధువుకి వరుడు కావలెను. 1st/2nd (ఇల్లరికం OK) Ph: 9515673252 [HA-14387]

కుల పట్టింపు లేదు/విడో/46y/NPPA Department/1 L PM/ Own House/ 30 ఎగ తోటలు/కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా వెల్ సెటిల్ వధువుకు వరుడు కావలెను. Ph: 9849632087 [H-796078]

కుల ప్రసక్తి లేదు/విడో/58y/Fair/ ఆంధ్ర/Govt. Rtd పెన్షనర్/40,000/-PM/Real Estate, Lands, Own House పిల్లలు లేని ఏ బాదర బందీలేని వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. Ph: 8519803423 [H-796078]

డాక్టర్స్ వధువులు/29, PG, రెడ్డి. *28, PG, రెడ్డి *27, PG, బలిజ, (Caste No Bar) *Divorce 31, PG, రెడ్డి తగిన వరులు కావలెను. * డాక్టర్స్ సంబంధాల కోసం కాంటాక్ట్/Whatsapp: 6304826162 [H-796078]

బ్రాహ్మణ/47yr /5'4"/ 2nd మ్యారేజ్/కుల పట్టింపు లేదు/PG/Govt. ఎంప్లాయ్ 1 లక్ష (PM) & 2 సొంత ఇల్లులు కలిగి పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8341101996 [H-778866]

కమ్మ-రెడ్డి/కుల పట్టింపు లేదు/ఏజ్ 58yrs/ 2nd మ్యారేజ్ & లేట్ మ్యారేజ్ అయినా ఓకే/ 5'4"/ ఫెయిర్/Govt. జాబ్ 90K (PM)/ ఒంటరి/ ప్రాపర్టీస్ కలవు/ఇల్లరికం కావలెను. # 9581120134 [H-778866]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 29, 6' 2", SWE, 310 K, H1, USA, 100 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6', Engineer, 300 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 33, 5' 11", SWE, 295 K, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Atlanta, BE, MS, 31, 6' 1", Sr SWE, 110 K, H1, 10 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MD, 28, 5' 2", Residency Doctor, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 2", SWE, 130 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5'6", Developer, 10 Crores, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 26, 5' 3", SWE, 30 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 29, 5' 11", SWE, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 30, 5' 11", 130 K, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 11", PG Doctor, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 32, 5' 10", SWE, 350 K, H1, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 4", SWE, 120 K, H1, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, BE, MS, 26, 5' 7", Amazon, 129 K, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 27, 5' 4", USA, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MS, 32, 5' 7", Data Manager, 200 K, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

కమ్మ/40yr/ఫెయిర్/కుల పట్టింపు లేదు/ Govt. ఎంప్లాయ్ 60K (PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ 2 సొంత ఇల్లులు & బిజినెస్ కలిగిన వధువుకి వరుడు కావలెను. (1st, 2nd మ్యారేజ్ & ఇల్లరికం OK) సంప్ర : 9640133485 [H-778866]

రెడ్డి/50yr/ కుల పట్టింపు లేదు/ఫెయిర్/Govt. ఎంప్లాయ్ 3 లక్షలు(PM), వెల్ సెటిల్డ్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8374802603 [H-778866]

కాపు/విడో/ 60y/ ప్రభుత్వ రిటైర్డ్/ Own House/ 4 ఎకరముల వరి పొలము గల ఒంటరి వధువుకు స్నేహపూర్వకమైన వరుడు కావలెను. కులపట్టింపులేదు. Ph: 8897763439 [H-796302]

కమ్మ/విడో/ 60y/5'5"/ V.Fair/ Govt. (HM) రిటైర్డ్/ పెన్షనర్/ సొంత ఇల్లు & రెంట్స్ 28 ఎకరాల వంట పొలం, ఏ బాధరాబందీలేని వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-796302]

రెడ్డి/కుల పట్టింపులేదు/ 2వ పెళ్లి/56y/ విడో/ సొంత ఇల్లు & రెంట్స్/ పిల్లలులేరు/ సొంత ప్రాపర్టీ/ ఎలాంటి బాధరాబందీలేని వధువుకు వరుడు కావలెను (అర్జెంట్). (ఇల్లరికం Ok) (నో బ్రోకర్స్). Ph: 7799083500 / 7386660643 [H-796302]

2వ పెళ్లి/ Govt Job, 39 Years, 2,75,000. PM/ కలిగిన అమ్మాయికి, అందమైన వరుడు కావలెను. పిల్లలు ఉన్నా OK కుల ప్రసక్తి లేదు, సంప్ర: 9182213897 [H-778740]

కులపట్టింపు లేదు: Age: 44 Q: B.Ed Govt Job, 80K Salary(p.m) Widow. Own House undi Well Setill గల వధువుకు తగిన వరుడు కావలెను పిల్లలు ఉన్న ఇల్లరికం అయినా OK అర్జెంట్ సంప్ర: 7286031653 [H-778740]

రెడ్డి: 36 Yrs/5'5"/ ఫెయిర్/కులపట్టింపు లేదు/B-tech/ సెంట్రల్ Govt ఎంప్లాయ్ 85k (PM), వెల్ సెటిల్డ్ & సొంత ఇల్లు కలిగిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9133672661 [H-778740]

యాదవ/B.Tech, IIT/C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/Airport/80,000/-PM/5'5" ఎత్తు/26 సంగల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14386]

క్రిస్టియన్ మాల/25 /5'4" /B.Tech/ C. Govt.Asst.మేనేజర్/ఇండియన్ బ్యాంక్ /60,000/-PM అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-14386]

SC మాల & క్రిస్టియన్/ఏకైక కుమార్తె/ B.Tech, MBA/C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 65000/-PM/5'4"ఎత్తు/25 సంగల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-14386]

రజక/B.Tech/C.Govt. బ్యాంక్ క్లర్క్ & క్యాషియర్/SBI/45000/-PM/5'4"ఎత్తు /25 సంగల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14386]

రెడ్డి/2nd మ్యారేజ్ (కుల, మత, ఆస్తి) ప్రసక్తి లేదు/ Age: 32/ప్రైవేట్ టీచర్, సొంత ఇల్లు, 1 ఎకరం ల్యాండ్ వెల్ సెటిల్డ్ అందమైన సాంప్రదాయ వధువుకి 1వ లేదా 2వ వరుడు కావలెను. (ఇల్లరికం OK) Ph: 9908279018 [HA-14387]

రెండోపెళ్ళి/59y&58y&56y&55y&53y&52y&50y&49y&47y&46y&44y&43y&41y&40y&38y&37y&35y&33y&31y&30y&28y&27y&25y&24y/ "మా సేవ" (Since 1998): PH/WA: 9291503949 [HA-14387]

వయసు: 35yrs/ఎత్తు 5'5" గవర్నమెంట్ జాబ్, 1.5 Laks జీతం కలిగిన అందమైన అమ్మాయికి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. పిల్లలున్నా OK. Ph: 9515970322 [HA-14387]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc *27/5'4"/ MBA *30/ 5'3"/B.Sc *27/5'2"/ ఇంటర్/32/5'2"/ఇంటర్ వధువు లకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్/ పురోహితులకు త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [HA-14387]

Andhra Sunni Muslim Parents Settled at Hyderabad invite alliance for their only Daughter 30 years. M.Tech 5'4" beautiful, Property holder, Widow with 4 years daughther. Groom Should be educated, employed in Hyderabad, below 36 years. Shall Whats App Photo and biodata to 7337047741 [H-778915]

★

రెండవ సంబంధం : గౌడ్/33/5'2"/MBBS, MD *31/5'3"/OPT/USA *32/5'4"/M.Tech / B.ED/Asst Professor/31/5'4"/MBA/HYD *35/ 5'6"/MBA DAT/HYD *29/5'3"/M.Tech/ LWB పిల్లలు లేని గౌడ్ అమ్మాయిలకు పిల్లలు లేని తగిన గౌడ్ అబ్బాయిలు కావలెను. నంగ "శుభమస్తు" DSNR, HYD. S.రాములు గౌడ్. 8790690309 [H-796303]

★★

క్రిస్టియన్/మాల / 1991 / MDS / కోటిపై గా ఆస్తి / స్వంత క్లినిక్ / త్వరలో Govt. జాబ్ పొందే అందమైన వధువుకు వెల్ సెటిల్డ్ SWE/ తగిన Govt. ఎంప్లాయ్ / డాక్టర్ వరుడు కావలెను. డైరెక్ట్ ✆ 94416 12898 B-1264394]

మాల క్రిస్టియన్స్, 2nd మ్యారేజ్, వయస్సు 37, H.5'3" చదువు MBA, బ్యాంక్ మేనేజర్,వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్/ Govt ఎంప్లాయి కావలెను. ✆ : 77949 11019 [R-1229016]

వేదికలు



సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8555980066 [H-796078]

రెండవ పెళ్లి సంబంధాలు మాత్రమే. అన్ని కులాలకు వయస్సుతో నిమిత్తం లేకుండా మంచి పేరు, సాంప్రదాయ పద్ధతి మరియు ఇల్లరికం సంబంధాలు కలవు. Ph: 9346631045 [H-796078]

మధుర మ్యారేజెస్, రెడ్డి, కాపు మరియు BC ఇతర కులాల 1వ, 2వ, డాక్టర్స్, ఇంజనీర్స్, Govt, NRI, సాఫ్ట్‌వేర్, బిజినెస్ మరియు మీరు కోరిన సంబంధాలు చూపబడును. 8125831394 [HA-14387]

శ్రీ రిజిస్ట్రేషన్స్ అన్ని కులాల Govt/ SWE/ డాక్టర్స్/ NRI/ బిజినెస్/ PVT/2ndపెళ్లి సంబంధాలకై నిజాయితీగా సర్వీస్. ఈ ప్రకటన 100% నిజం Ph: 9866775306 [H-14341]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 14-07-2024న ఉగ 9 గంగలకు 65వ ఆర్య వైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మగ 2 గంగలకు 20వ పునర్ వివాహ పరిచయ వేదిక, విజయవాడ, K.B.N. కాలేజీలో జరుగును. మరియు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ కూడా కలదు. ✆ 99895 00130 [B-284]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14391]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14391]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14391]

Brahmin, Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14391]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14391]

ఫాస్ట్ సెటిల్‌మెంట్-ప్రత్యేక శ్రద్ధతో. అన్ని కులాలు, అన్ని ప్రాంతాలు, సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ , VIP వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-2950]

శ్రీ లలిత వివాహ వేదిక. కేవలం సేవాభావంతో అన్ని శాఖల బ్రాహ్మణ వధువు, వరుల సంబంధముల కొరకు ఉచితంగా నడుపుతున్న సంస్థ శ్రీమతి గౌరిదేవి ✆ 94410 51100 [B-112]

★

Free Register హిందూ మాల/ మాదిగ & క్రిస్టియన్ వధూవరుల online స్వయంవరం July 14th bhavanimatrimony, Hyd. 9704656103/ 9533608887 [HA-878]

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt., Doctors, MNC Matches, Late &2nd Matchesకై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-841]

మాదిగ వివాహ పరిచయ వేదిక, ఆదివారం (16-6-24) 10AM-6PM * మంచిర్యాల ఫీ: 1 వెయ్యి Ph: 9347046175 నిర్వహణ : స్వప్న వివాహ వేదిక [H-800496]

★★

తోడు ద్వితీయ వివాహ వేదిక: ఒంటరి ఉద్యోగులు మరియు పెన్షనర్లకు... OC, BCల వారికి సేవాదృక్పథంతో వివాహ సంబంధములు చూడబడును. ✆ 94906 58699, 90598 27307 [B-190518]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: (Chennai + Bengaluru + Delhi + Mumbai) 1800/- for 4 Lines 485/- Extra Line
Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line
Telangana (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
* Color 25% Extra
గమనిక: ప్రకటనలపై 5% GST అదనం
హైదరాబాద్ : 99122 25453
వరంగల్ : 99516 02872
మెదక్ : 99122 25456
నల్గొండ : 95055 08382
నిజామాబాద్ : 99122 20764
మహబూబ్‌నగర్ : 99516 02829
కరీంనగర్ : 97059 33396
ఖమ్మం : 99516 02868
Cell : 9912225453

నాణ్యత ప్రమాణాలు లేకుంటే సీజ్ చేయాల్సిందే

- ఫుడ్ బిజినెస్ ఆపరేటర్స్‌పై నిరంతర నిఘా ఉంచాలి
- రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 2 వందల శాంపిల్స్ సేకరించి పరీక్షించాలి
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో నాణ్యత, ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. నాణ్యత లేకుండా ఇష్టానుసారంగా నిర్వహించే ఫుడ్ యూనిట్లను ఏమాత్రం సంకోచం లేకుండా సీజ్ చేయాలన్నారు. రాష్ట్రంలో ఫుడ్ బిజినెస్ ఆపరేటర్స్ తప్పకుండా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్-2006కు లోబడి నిర్వహించాలన్నారు. శనివారం సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి రాజనర్సింహ ఫుడ్ సేఫ్టీ అంశంపై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ఆహార పదార్థాలను విక్రయించి ఇతర రాష్ట్రాలతో తెలంగాణ ఆదర్శంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆహార తనిఖీ బృందాలు నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తూనే ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా రోజుకు 180 నుంచి 200 ఫుడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలు నిర్వహించాలని, ఏమాత్రం లోపాలు గుర్తించినా వెంటనే సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్టల్స్, ప్రైవేటు బోర్డింగ్ రెసిడెన్షియల్ స్కూల్స్, బేకరీలు, డెయిరీ ఫుడ్ తయారీదారులు, రెస్టారెంట్లు, హోటళ్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ యూనిట్లు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరుపై మంత్రి దామోదర తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు ప్రతి శనివారం మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా చేపట్టిన పరీక్షల వివరాల నివేదికను తనకు అందించాలన్నారు. ఫుడ్ సేఫ్టీపై ఫుడ్ బిజినెస్ ఆపరేటర్స్‌తో అవగాహన సదస్సులను నిర్వహించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా, రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ శివలీల, స్టేట్ ఫుడ్ ల్యాబ్స్ హెడ్ లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల పంపిణీపై నివేదిక ఇవ్వండి

- మంత్రి కొండా సురేఖ ఆదేశాలు
- బీఆర్ఎస్ హయాంలో అనర్హులకు కేటాయించినట్టు ఆరోపణలు
- కొత్తగా పోడు భూములు ఆధీనంలో తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- పోడు భూముల సమస్యపై సమీక్షా సమావేశం
- హాజరైన మరో మంత్రి సీతక్క



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏళ్లుగా పోడు సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ భరోసానిచ్చారు. అయితే చట్టాలకు విరుద్ధంగా కొత్తగా పోడు భూములను ఆధీనంలోకి తీసుకున్నట్లయితే కఠినచర్యలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో అనర్హులకు పోడు భూముల కేటాయింపు జరిగిన విషయం తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన పోడు భూముల పంపిణీపై నివేదికను సమర్పించాలని అటవీశాఖ ఉన్నతాధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో ఎఫ్ఆర్ఓ, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లపై గిరిజనులు చేసిన దాడిని మంత్రి ప్రస్తావించారు. పోడు సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాలు అటవీశాఖ అధికారులకు ఎలాంటి హానీ తలపెట్టవద్దని, దాడులకు దిగితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. పోడు సమస్యకు పరిష్కారం వెదకాలని సీతక్క పలుమార్లు చెప్పగా, అదే విషయాన్ని మంత్రి కొండా సురేఖ ప్రస్తావిస్తూ ఏళ్లుగా కొనసాగుతున్న పోడు భూముల చిక్కు సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు ఈ సమావేశాన్ని ప్రాథమిక సమావేశంగా భావిస్తున్నామని వ్యాఖ్యానించారు.

ఛత్తీస్‌గఢ్ నుంచి వలసలను నివారించండి

ఛత్తీసగఢ్ నుంచి రాష్ట్రంలోకి వస్తున్న గిరిజనులు అటవీ భూములను ఆక్రమించుకుంటున్న విషయాన్ని అధికారులు మంత్రులకు వివరించారు. దీనికి మంత్రులు స్పందిస్తూ, ''పక్క రాష్ట్రాల నుంచి గిరిజనులు మన ప్రాంతానికి వస్తే ఇక్కడ ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటాయి. భవిష్యత్‌లో ఇలాంటి వలసలు కొనసాగకుండా కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి కచ్చితమైన మార్గదర్శకాలను రూపొందించాలి. ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలు దెబ్బతినకుండా చూడాలి''అని అధికారులను ఆదేశించారు.

అభివృద్ధి పనులు కొనసాగించండి: సీతక్క

అటవీ ప్రాంతాల్లో కొత్తగా వెలుస్తున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు అటవీశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసినా, ఏళ్లుగా కొనసాగుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులను కొనసాగించేలా అధికారులకు ఆదేశాలివ్వాలని మంత్రి కొండా సురేఖను మంత్రి సీతక్క కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పథకాల అమలులో అటవీశాఖ మార్గదర్శకాలు ప్రతిబంధకాలుగా మారుతున్న నేపథ్యంలో... ఈ దిశగా కేంద్రంతో సంప్రదింపులు జరిపి పోడు భూముల సమస్యపై పరిష్కారాన్ని రాబట్టేలా చర్యలు చేపట్టాలని కోరారు. అటవీ భూములను కాపాడుకుంటూనే, పోడు రైతులకు ప్రయోజనం కలిగేలా పోడు భూముల్లో ఉద్యానవన శాఖ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టి వారికి ప్రయోజనాలను కలిగించాలని ఆమె కోరారు. ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా పలు రకాల మొక్కలను పెంచడం, పామాయిల్ చెట్ల సాగు వంటి చర్యల ద్వారా పోడు రైతులకు ప్రయోజనాలను కలిగించవచ్చని సురేఖ అధికారులకు సూచించారు.

యాదాద్రిలో గిరిప్రదక్షిణ

- 18న నాలుగు వేల మంది భక్తులతో నిర్వహించాలని నిర్ణయం
- గిరి ప్రదక్షిణ భక్తులకు నేరుగా దర్శనం
- సంప్రదాయ దుస్తులతో ఆర్జిత సేవలు

సాక్షి, యాదాద్రి: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి గిరి ప్రదక్షిణ ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈనెల 18న దేవస్థానం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనుంది. శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున భక్తులు గిరి ప్రదక్షిణ చేస్తారు. దేవస్థానం ఉద్యోగులు, సిబ్బంది, వ్యాపారులు, భక్తులు అంతా కలిపి సుమారు 4 వేల మందితో ప్రత్యేక గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం 2.6 కి.మీ. మేర దారిని సిద్ధం చే స్తున్నారు. గత నెల స్వాతి నక్షత్రం రోజున దేవస్థానం ఉద్యోగులు గిరి ప్రదక్షిణ చేసిన విషయం విదితమే.

అరుణాచలం తరహాలో...

తమిళనాడులోని అరుణాచలం, ఆంధ్రప్రదేశ్‌లోని సింహాచలం అప్పన్న స్వామి ఆలయం చుట్టూ భక్తులు గిరి ప్రదక్షిణ చేస్తుంటారు. అదే తరహాలో యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణ ప్రాముఖ్యతను చాటి చెప్పే కార్యక్రమం చేపట్టారు. గిరిప్రదక్షిణ చేసి వచ్చే భక్తులకు నేరుగా స్వామివారి దర్శనం కల్పిస్తారు. ప్రతి నెలా స్వాతి నక్షత్రం రోజున జరిగే గిరి ప్రదక్షిణ రోజున శ్రీ స్వామివారికి సహస్ర కళశాభిషేకం చేస్తారు. ఇందులో పాల్గొనడానికి భక్తులు సంప్రదాయ దుస్తులతో రావాల్సి ఉంటుంది.



గతనెల స్వాతి నక్షత్రం రోజున గిరి ప్రదక్షిణ చేస్తున్న దేవస్థానం ఉద్యోగులు

యాదాద్రికి పెరిగిన భక్తులు

యాదగిరిగుట్ట ఆలయంలో వసతులు మెరుగైన నేపథ్యంలో మూడు నెలలుగా భక్తులు సంఖ్య కూడా పెరుగుతోంది. రోజూ 30 వేలు ఉండగా, వారాంతపు సెలవులు, ఇతర ప్రాముఖ్యతగల రోజుల్లో 50 వేల మంది వరకు స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆదాయం కూడా పెరుగుతోంది. క్యూలైన్లలో ఉన్న భక్తులు స్వామి వారి ఆర్జిత సేవలు తిలకించేలా కొండపైన ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. తిరుమల మాదిరిగా దేవాలయంలో శుక్ర, శనివారాల్లో సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు సంగీత, సాహిత్య, నృత్య కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎండవేడిమి తగలకుండా ఉండేందుకు దాతల సహకారంతో పర్మినెంట్ షెడ్ ఏర్పాటు చేశారు. 500 మందికి కల్పించే అన్నప్రసాద వితరణ భక్తుల సంఖ్యను వెయ్యికి పెంచారు.

విత్తన కంపెనీల టార్గెట్‌పై విజిలెన్స్

- కంపెనీల వారీగా నిర్దేశించిన లక్ష్యం, పురోగతిపై తనిఖీలు నిర్వహిస్తాం: తుమ్మల
- ఫలితాలివ్వని ఆయిల్‌పామ్ కంపెనీలకు నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు



సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలోని విత్తన కంపెనీలు విత్తనాలను సరఫరా చేయాల్సిందేనని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. విత్తన కంపెనీలకు నిర్దేశించిన లక్ష్యాల సాధనను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి చాంబర్‌లో వ్యవసాయ, సహకార శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తన ప్యాకెట్లు కంపెనీ నుంచి రైతులకు చేరే వరకు నిఘా వ్యవస్థ కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. పచ్చిరొట్ట విత్తనాల పంపిణీపై వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హరిత వివరిస్తూ రూ.61.15 కోట్లు విలువ గల 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలను రైతులకు అందచేశామని వివరించారు. గతేడాది జూన్15 నాటికి 64,34,215 పత్తి ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచగా, ఈసారి 1,02,45,888 ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని, రైతులు ఇప్పటికే 62 లక్షల ప్యాకెట్లు కొనుగోలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో 7,97,194 మెట్రిక్ టన్నుల యూరియా, 75,278 మెట్రిక్ టన్నుల డీఏపీ, 4,27,057 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 26,396 మెట్రిక్ టన్నుల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు.

పంటల నమోదు పారదర్శకంగా ఉండాలి

రాష్ట్రంలో పంటల నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా సజావుగా జరపాలని మంత్రి తుమ్మల సంబంధింత అధికారులను ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాల మేర ఫలితాలు చూపని ఆయిల్ పామ్ కంపెనీలకు నోటీసులు ఇవ్వాలని ఉద్యానవన శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. డ్రిప్, స్ప్రింక్లర్స్ సౌకర్యం కేవలం ఆయిల్ పామ్ పంటలకే కాకుండా ఇతర పంటలకూ వర్తింపజేయాలని సూచించారు.

వ్యవసాయశాఖలో మూడు కార్పొరేషన్లు క్లోజ్

- ఆగ్రోస్, హాకా, రైతుబంధు సమితిలు ఉండవ్

సాక్షి, హైదరాబాద్: వ్యవసాయశాఖలోని మూడు కార్పొరేషన్లను క్లోజ్ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆగ్రోస్, హాకా, రైతుబంధు సమితులను ఆయిల్ ఫెడ్‌లో విలీనం చేయాలని వ్యవసాయ శాఖ సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ విషయంపై శనివారం ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ కార్పొరేషన్లకు చెందిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ మూడు కార్పొరేషన్లు నష్టాల్లో ఉన్నందున వీటిని విలీనం చేయడమే పరిష్కారమని మంత్రి తుమ్మల అన్నట్లు తెలిసింది. అందులోని ఉద్యోగులను ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్‌లో కలిపేలా చర్యలు తీసుకోవాలని, ఆ మేరకు సన్నాహాలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయితే ఆయా కార్పొరేషన్ల ఉద్యోగులు మాత్రం విలీనం ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే ఆయా సంస్థలు నష్టాల్లో ఉన్న విషయాన్ని గుర్తించాలని వారంటున్నారు. మరోవైపు మార్క్ ఫెడ్ కార్పొరేషన్ కూడా నష్టాల్లోనే ఉంది. ప్రస్తుతం వేలకోట్ల అప్పుల్లో ఉంది.

ఆ ఆరుగురూ.. మృత్యుంజయులు

- కువైట్ అగ్ని ప్రమాదం నుంచి బయటపడిన నలుగురు తెలుగువారు, ఇద్దరు కేరళ వాసులు
- కిటికీ బద్ధలుకొట్టి భవనంపై నుంచి బయటకు దూకాం..
- 'సాక్షి'తో మాట్లాడిన బాధితులు

మోర్తాడ్ (బాల్కొండ): అప్పుడు సమయం వేకువ జామున 4 గంటలు. కువైట్‌లోని ప్రజలందరూ గాఢ నిద్రలో ఉన్నారు. అక్కడి మంగాఫ్ ప్రాంతంలోని ఓ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ మాత్రం బయట వైపు ఎర్రని మంటలతో తగలబడుతోంది. కాంప్లెక్స్‌లోని గదుల్లో మాత్రం చిమ్మ చీకటి, దట్టమైన పొగ. ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. అందులోని ఆరుగురు భారతీయ వలస కార్మికులు భవనంపై నుంచి దూకి మృత్యుంజయులయ్యారు. మంచిర్యాల్ జిల్లా లక్షెట్టిపేట్ మండలం పాత కొమ్ముగూడెంకు చెందిన కొట్టె గంగయ్యతో పాటు సిరిసిల్ల జిల్లా నేరెళ్లకు చెందిన ఒకరు, మెదక్ జిల్లా దుబ్బాకకు చెందిన మరొకరు, ఏపీకి చెందిన మరో వ్యక్తితో పాటు కేరళ వాసులు ఇద్దరు తీవ్ర అగ్ని ప్రమాదం నుంచి బయటపడ్డారు. వారిలో ఒకరైన గంగయ్యను 'సాక్షి' ఫోన్‌లో పలకరించగా వారి అనుభవాలను పంచుకున్నాడు. గంగయ్య అతని స్నేహితుల అనుభవాలు ఇలా ఉన్నాయి. 'అప్పుడే డ్యూటీకి వెళ్లడానికి సిద్ధమైన నా స్నేహితుడైన కేరళ వాసి స్నానం చేసి రూంలోకి వచ్చిన వెంటనే కరెంటు పోయింది. దట్టమైన పొగ నిండిపోవడం, చిమ్మచీకటిగా ఉండటంతో ఏం చేయాలో అర్థం కాలేదు. కేవలం అరుపులు, కేకలు విని సెల్‌ఫోన్ టార్చ్‌ను ఆన్ చేసుకున్నాం. అయినా ఏమీ కనబడలేదు. గోడలు పట్టుకుని కిటికీ వద్దకు వచ్చి బద్దలు కొట్టి అక్కడ ఉన్న ఒక కేబుల్ సాయంతో రేకుల షెడ్డుపై దూకాం. అప్పటికే బయట ఉన్న వారు మాకు సాయం చేసి ఆస్పత్రికి తరలించారు. మాకంటే కింది పోర్షన్‌లో ఉన్న మరో ఇద్దరు తెలంగాణ వాసులు కిటికీలోంచి కిందికి దూకడంతో వారికి కాళ్లు విరిగాయి. వారికి చికిత్స అందిస్తున్నారు'అని గంగయ్య చెప్పారు.



కువైట్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొట్టె గంగయ్య, మంచిర్యాల్ జిల్లా (కువైట్)

క్షిపణి ఇంధన తయారీ ఇక సులువు

కొత్త పద్ధతిని ఆవిష్కరించిన ఐఐసీటీ

సాక్షి, హైదరాబాద్: చైనా నుంచి దిగుమతులను తగ్గించేందుకు జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) కీలకమైన ముందడుగు వేసింది. రాకెట్లు, క్షిపణుల్లో ఉపయోగించే సీఎల్–20 ఇంధనం తయారీలో కీలకమైన ఓ పదార్థాన్ని సులువుగా తయారు చేసే పద్ధతిని ఆవిష్కరించింది. చైనా లేక్ –20.. క్లుప్తంగా సీఎల్–20 అనేది రాకెట్లు, క్షిపణుల్లో ఉపయోగించే శక్తిమంతమైన ఇంధనం. దీని తయారీ ప్రక్రియలో టీఏడబ్ల్యూ అనే పదార్థం కీలకం. ఖరీదైన కొన్ని జడ రసాయనాలను ఉపయోగించి మూడు దశల్లో దీనిని తయారు చేస్తారు. సీఎల్–20 తయారీ కోసం భారత్ ఇప్పటివరకూ ఈ పదార్థాన్ని చైనా నుంచి దిగుమతి చేసుకుంటోంది. ఈ క్రమంలో ఐఐసీటీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.లింగయ్య నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం ఇప్పుడు ఈ పదార్థం తయారీని సులువు చేసే పద్ధతిని ఆవిష్కరించింది. పైగా ఈ పద్ధతి పర్యావరణానికి తక్కువ హాని చేసే ది కూడా కావడం గమనార్హం. ఈ కొత్త పద్ధతిని అమలు చేసే దేశం వ్యూహాత్మక రంగాల్లో చైనాపై ఆధారపడటం కొంతైనా తగ్గుతుందని, రాకెట్లు, క్షిపణులకు అవసరమైన ఇంధనాన్ని చౌకగా దేశంలోనే తయారు చేసుకునే వీలు ఏర్పడుతుందని చెపుతున్నారు. ఐఐసీటీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన ఈ కొత్త పద్ధతికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్‌కే చెందిన ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్ కంపెనీకి అందజేస్తున్నట్లు ఐఐసీటీ శనివారం తెలిపింది.

సీడీఎఫ్, ఐబ్రిక్‌ప్లస్ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పన సదస్సు

సాక్షి, హైదరాబాద్: సెంటర్ ఫర్ డీఎస్‌ఏ ఫింగర్ ప్రింట్ అండ్ డయాగ్నొస్టిక్స్ (సీడీఎఫ్‌డీ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ (ఎన్ఐఏబీ), ఐబియోటెక్నాలజీ రీసెర్చ్ ప్లస్ ఇన్నోవేషన్ రీసెర్చ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం 'స్టూడెంట్ ప్లేస్‌మెంట్ కాన్‌క్లేవ్'(ఉద్యోగ కల్పన సదస్సు) సీడీఎఫ్‌డీలో నిర్వహించింది. లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ వంటి విభిన్న రంగాలలో పీహెచ్‌డీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ఇది ఉపయోగపడనుంది. సదస్సులో భాగంగా విభిన్న పరిశ్రమలు, విద్యావేత్తలు, విధాన రూపకర్తల నుంచి సీనియర్ డాక్టరల్ విద్యార్థులు, రిక్రూటర్‌లు, నిపుణులను ఒకచోట చేర్చింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ఫ్లాష్ చర్చలు, పోస్టర్ సెషన్‌లు, నిపుణులతో ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించారు. కేంద్ర బయోటెక్నాలజీ విభాగం కార్యదర్శి రాజేశ్ గోఖలే ఈ సందర్భంగా మాట్లాడుతూ పీహెచ్‌డీ ప్రోగ్రామ్ పూర్తి చేసిన తర్వాత అందుబాటులో ఉన్న విభిన్న అవకాశాలను వివరించారు.



శనివారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి



మీకు తెలుసా?

ప్రళయమొచ్చినా.. ఈ ఐదూ బతికేస్తాయట!


ఏదైనా అత్యంత భయానక ప్రకృతి విపత్తు వస్తేనో, ఏదైనా పెద్ద ఆస్టరాయిడ్ ఢీకొంటేనో.. భూమ్మీది జీవరాశిలో చాలా వరకు నామరూపాలు లేకుండా పోవడం ఖాయం. కానీ ఓ ఐదు రకాల జీవులు మాత్రం బతికి ఉండగలుగుతాయట. వాటికి ఉన్న ప్రత్యేక లక్షణాలు, కఠిన పరిస్థితులను తట్టుకోగల సామర్థ్యమే దీనికి కారణమని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. అవేమిటో తెలుసుకుందామా..

టాప్‌లో టార్డిగ్రేడ్‌లు..


జీవులన్నింటిలో అత్యంత కఠిన పరిస్థితులను తట్టుకుని బతకగలిగే అతి చిన్న జీవులు టార్డిగ్రేడ్లు. నీటిలో జీవిస్తుండటం, ఎలుగుబంటిని పోలి ఉండటంతో వీటిని వాటర్ బేర్‌లు అని కూడా పిలుస్తారు. 150 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలను, మైనస్ 70 డిగ్రీల వరకు తీవ్ర చలిని ఇవి తట్టుకోగలవు. ఆక్సిజన్, ఆహారం, నీళ్ల లేని పరిస్థితుల్లోనూ వారాలకు వారాలు బతికేస్తాయి. అందుకే ప్రళయమొచ్చినా బతికే జీవుల్లో టార్డిగ్రేడ్లు టాప్‌లో ఉన్నాయి.

బొద్దింకలూ బతికేస్తాయి..

మనను నానా చికాకు పెట్టే బొద్దింకలను అంత ఈజీగా తీసుకోవద్దు. ఎందుకంటే ఎన్నో విపత్కర పరిస్థితులను తట్టుకునే శక్తి వాటి సొంతం. డైనోసార్లతో కలిసి జీవించిన బొద్దింకలు.. భూమిని ఆస్టరాయిడ్ ఢీకొన్నప్పుడు డైనోసార్లు అంతమైపోయినా బతకగలిగాయి. మట్టిలో, రాళ్లలో, మరెక్కడైనా దూరిపోయి దాక్కోవడం, ఏది దొరికితే దాన్ని తిని బతికేయడం, చాలా వరకు విషపదార్థాలను, రేడియేషన్‌ను కూడా తట్టుకోగలగడం వీటి స్పెషాలిటీ. అందుకే ఎంత తీవ్ర విపత్తు వచ్చినా బొద్దింకలు బతికే అవకాశాలు ఎక్కువట.



రాబందులను తక్కువగా చూడొద్దు



భూమ్మీద ప్రకృతి విపత్తు వచ్చే స్థాయిని బట్టి కొన్ని రకాల జంతువులకు లాభమూ జరుగుతుంది. అలాంటి వాటిలో రాబందులు ఒకటి. ఆస్టరాయిడ్ భూమిని ఢీకొనడం వంటివి జరిగితే.. గాల్లో అంతెత్తున, చాలా దూరం ప్రయాణించి తప్పించుకోగలవు. విపత్తుల మరణించే జంతువుల మాంసాన్ని తింటూ బతికేయగలవు. కుళ్లిన మాంసంలో పెరిగే బ్యాక్టీరియాను, ఇతర సూక్ష్మజీవులను కూడా డైజెస్ట్ చేయగల యాసిడ్లు రాబందుల జీర్ణాశయంలో ఉత్పత్తి అవుతాయి.

షార్క్‌లకు విపత్తులంటే లెక్కే లేదు..

భూమ్మీది పురాతన జీవుల్లో షార్క్ చేపల జాతి కూడా ఒకటి. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం.. భూమ్మీద చెట్లు ఏర్పడకముందే సముద్రాల్లో షార్క్‌ల జాతి ఉద్భవించి జీవిస్తున్నాయి. తర్వాత జరిగిన ప్రకృతి ఉత్పాతాల్లో డైనోసార్లు సహా ఎన్నో జీవజాతులు అంతరించినా షార్క్‌లు మాత్రం బతికేస్తూనే ఉన్నాయి. సముద్రాల్లో అత్యంత లోతున, ఎలాంటి వెలుగు ప్రసరించని చోట, తీవ్ర పీడనాన్ని తట్టుకుని బతకగలగడం షార్క్‌ల స్పెషాలిటీ. ఇప్పుడు మరో విపత్తు వచ్చినా అవి తట్టుకుని బతికేయగలవు మరి.






ఎంపరర్ పెంగ్విన్లకూ చాన్స్ ఎక్కువే..

అంటార్కిటికా ఖండంలో ఉండే అత్యంత శీతల పరిస్థితులను, గంటకు 200 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులను తట్టుకుని జీవిస్తున్న జంతువులు ఎంపరర్ పెంగ్విన్‌లు. వాటి శరీరంలో గణనీయంగా కొవ్వు ఉంటుంది. కొన్నివారాల పాటు ఆహారం లేకున్నా బతికేయగలవు. పైగా అవి ఉన్న ప్రాంతాల్లో విపత్తులు ఏర్పడే అవకాశాలూ తక్కువని, నిక్షేపంగా ఉంటాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

బరాజ్‌లు కట్టిన సబ్ కాంట్రాక్టర్లు ఎవరు?

వివరాలివ్వాలని నిర్మాణ సంస్థలను కోరిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్

- ఇవ్వకుంటే వాటి పదేళ్ల ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ల ఆడిటింగ్‌కు నిర్ణయం
- 15 మంది సబ్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించినట్టు ఆరోపణలు
- బరాజ్‌ల సాంకేతిక అంశాలపై తుది అంకానికి చేరిన విచారణ ప్రక్రియ
- అఫిడవిట్ల సమర్పణకు 27తో కమిషన్‌కు ముగియనున్న గడువు
- అఫిడవిట్ల పరిశీలన తర్వాత మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌ను విచారణకు పిలిచే అవకాశం
- న్యాయమూర్తులు అన్ని ఆధారాలను పరిశీలించక ముందే ఓ నిర్ణయానికి రాబోరని స్పష్టం చేసిన జస్టిస్ పినాకి చంద్రఘోష్



సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను కాంట్రాక్టులు దక్కించుకున్న నిర్మాణ సంస్థలే నిర్మించాయా? లేక కాంట్రాక్టు నిబంధనలను విరుద్ధంగా సబ్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించాయా? అనే అంశంపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ఆరా తీస్తోంది. మూడు బరాజ్‌ల నిర్మాణ పనుల్లో కనీసం 15 మంది సబ్ కాంట్రాక్టర్లు పాల్గొన్నట్టు కమిషన్‌కు కొందరు ఆధారాలు సమర్పించినట్టు సమాచారం. గత ప్రభుత్వంలో ముఖ్యమైన పదవిలో ఉన్న ఓ నేత దగ్గరి బంధువుకి సంబంధించిన ఓ కంపెనీ సైతం బరాజ్‌ల పనులను సబ్ కాంట్రాక్టుగా తీసుకుని నిర్వహించినట్టు తెలిసింది. దీంతో సబ్ కాంట్రాక్టర్ల వివరాలను సమర్పించాలని బ్యారేజీల నిర్మాణ సంస్థలను కమిషన్ ఆదేశించింది. సబ్ కాంట్రాక్టర్ల వివరాలను నిర్మాణ సంస్థలు సమర్పించకుంటే.. గత పదేళ్ల ఫైనాన్షియల్ స్టేట్మెంట్లను సమర్పించాలని నిర్మాణ సంస్థలను కమిషన్ ఆదేశించనుంది. నిర్మాణ సంస్థలు అనుమానిత సబ్ కాంట్రాక్టర్లకు డబ్బులను చెల్లించినట్టు ఈ ఫైనాన్షియల్ స్టేట్మెంట్లలో ఉండే అవకాశముంది. ఫైనాన్షియల్ స్టేట్మెంట్లను సైతం నిర్మాణ సంస్థలు సమర్పించని పక్షంలో కేంద్ర పరిశ్రమల శాఖ నుంచి ఆ వివరాలను తెప్పించుకోవాలని నిర్ణయించినట్టు తెలిసింది.

మేడిగడ్డ నిర్ణయం కేసీఆర్‌దే..

తుమ్మిడిహెట్టికి బదులు మేడిగడ్డ వద్ద బరాజ్ నిర్మించాలనే నిర్ణయం నాటి సీఎం కేసీఆర్‌దేనని జస్టిస్ చంద్రఘోష్‌కి రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. గోదావరిపై నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులపై అధ్యయనం కోసం రిటైర్డ్ సీఈలు బి.అనంతరాములు, వెంకటరామారావు, ఎస్.చంద్రమౌళి, రిటైర్డ్ ఎస్ఈలు జి.దామోదర్ రెడ్డి, ఎం.శ్యామ్‌ప్రసాద్ రెడ్డితో 2015లో నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కమిటీని శనివారం జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ బీఆర్‌కేఆర్ భవన్‌లోని తన కార్యాలయంలో విచారించింది. శ్యామ్ ప్రసాద్ రెడ్డి మినహా మిగిలిన ఇంజనీర్లు కమిషన్ ముందు హాజరై తమ అభిప్రాయాలను తెలియజేశారు. మేడిగడ్డ వద్ద బరాజ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ తాము నివేదిక సమర్పించగా.. దానిని నాటి సీఎం కేసీఆర్, ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు తిరస్కరించారని, వాటిపై సంతకాలు సైతం చేయలేదని వివరించారు. కేసీఆర్ సూచనల మేరకే మేడిగడ్డ వద్ద బరాజ్ నిర్మించినట్టు తెలిపారు. మహారాష్ట్రను ఒప్పించి తుమ్మిడిహెట్టి వద్ద 150–151 మీటర్ల ఎత్తులో బరాజ్ నిర్మించాలని సిఫారసు చేస్తూ అప్పట్లో సమర్పించిన ఈ నివేదిక ప్రతిని కమిషన్‌కు అందజేశారు.

27 తర్వాత కేసీఆర్, హరీశ్‌ను పిలిచే అవకాశం

బరాజ్‌ల నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ నిర్వహిస్తున్న విచారణ తుది అంకానికి చేరింది. బరాజ్‌ల నిర్మాణంతో సంబంధం ఉన్న ఈఎన్‌సీ నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి వరకు అధికారులందరినీ ఆయన పిలిపించి ప్రశ్నించారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇతర రిటైర్డ్ ఇంజనీర్లను సైతం ప్రశ్నించారు. విచారణలో పేర్కొన్న అంశాలను ఈ నెల 27లోగా అఫిడవిట్ రూపంలో సమర్పించాలని వారందరినీ ఆదేశించారు. అఫిడవిట్ల పరిశీలన పూర్తైన తర్వాత తదుపరిగా ఎవరెవరిని విచారించాలన్న అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావుతో పాటు బ్యారేజీల డీపీఆర్‌లను ఆమోదించిన కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) ఇంజనీర్లు, ఇతర అధికారులను సైతం పిలిపించి విచారించే అవకాశముంది. తదుపరి దశలో బహిరంగ విచారణ నిర్వహించి.. అఫిడవిట్లలో వివిధ వ్యక్తులు సమర్పించిన సమాచారం ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించేందుకు కమిషన్ సిద్ధమవుతోంది.

కమిషన్‌కు ఈఎన్‌సీలు రావద్దు..

విచారణ కమిషన్ కార్యాలయానికి నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు అనవసరంగా రావద్దని జస్టిస్ పి.చంద్రఘోష్ ఆదేశించినట్టు తెలిసింది. వారి అవసరముంటే నోటిసులు జారీ చేసి పిలిపిస్తామని ఆయన స్పష్టం చేసినట్టు సమాచారం. విచారణ కమిషన్‌కు హాజరు కావాల్సిన ఇంజనీర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరస్పర విరుద్ధ సమాధానాలు ఇవ్వకుండా ఒకే తరహా సమాధానాలివ్వాలని శిక్షణ ఇచ్చినట్టు కొందరు ఈఎన్‌సీలపై ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.

ముందస్తు నిర్ణయానికి రావడం ఉండదు.. జస్టిస్ చంద్రఘోష్


జడ్జిలు అన్ని డాక్యుమెంట్లు, ఆధారాలను పరిశీలించక ముందే ఒక నిర్ణయానికి రారని జస్టిస్ పి.చంద్రఘోష్ స్పష్టం చేశారు. విచారణ మధ్యలోనే ఒక అభిప్రాయం ఏర్పరచుకోవడం ఉండదన్నారు. అన్ని ఆధారాలను పరిశీలించి సంబంధిత వ్యక్తులందరినీ క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించిన తర్వాతే నివేదిక ఇస్తామన్నారు. తన కార్యాలయంలో శనివారం ఆయన తనను కలిసిన మీడియాతో కొద్దిసేపు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

రమేశ్ కార్తీక్ నాయక్‌కు సాహిత్య అకాడమీ అవార్డు

- యువ పురస్కారానికి ఎంపికైన బంజారా రచయిత
- చంద్రశేఖర్ ఆజాద్‌కు బాల సాహిత్య పురస్కారం
- 47 మంది రచయితలకు అవార్డులు ప్రకటించిన కేంద్ర సాహిత్య అకాడమీ



సాక్షి, న్యూఢిల్లీ/ నిజామాబాద్ అర్బన్: రాష్ట్రానికి చెందిన బంజారా రచయిత రమేశ్ కార్తీక్ నాయక్‌ను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం వివేక్‌నగర్ తండాకు చెందిన ఆయన.. 2021లో తెలుగులో రాసిన 'ఢావ్లో'గోర్ బంజారా కథలకుగాను అకాడమీ యువ పురస్కారానికి ఎంపికయ్యారు. బంజారా సమాజానికి సంబంధించిన జీవనశైలిపై రమేశ్ తన రచనలు చేశారు. రమేశ్ కార్తీక్ వయసు 26 ఏళ్లు. ఆయన తల్లిదండ్రులు సేవంత, మోజీరాం వ్యవసాయం చేస్తారు. పదో తరగతిలోనే కవిత్వం రాయడం మొదలుపెట్టిన రమేశ్.. గిరిజనుల జీవితాలు, మనస్తత్వాలు, కష్టసుఖాలు అంశాలుగా కవిత్వం, కథలు రాయడం ప్రారంభించాడు. 'బల్దేర్ బండి'పేరిట మొదటి కవిత సంపుటి రాశాడు. సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైన రమేశ్ కార్తీక్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు.



రమేశ్ కార్తీక్ రాసిన కథా సంపుటి

చంద్రశేఖర్ ఆజాద్‌కు బాలసాహిత్య పురస్కారం

'మాయాలోకం'తెలుగు నవల రాసిన రచయిత పి.చంద్రశేఖర్ ఆజాద్ అకాడమీ బాల సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. 1955లో గుంటూరు జిల్లా భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో జన్మించిన పమిడిముక్కల చంద్రశేఖర్ ఆజాద్ ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. ఆయన అనేక కథలు, నవలల పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. ఆయన నవలలు పలు పత్రికల్లో సీరియళ్లుగా ప్రచురితమయ్యాయి.

మొత్తంగా 47 మందికి అవార్డులు

కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ అధ్యక్షతన జరిగిన ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో 23 మంది రచయితలను ప్రతిష్టాత్మకమైన సాహిత్య అకాడమీ యువ పురస్కారానికి, 24 మంది రచయితలను బాల సాహిత్య పురస్కారానికి ఎంపిక చేశారు. సంస్కృతం మినహా మిగిలిన అన్ని భాషలకు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. ఈ మేరకు సాహిత్య అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. సాహిత్య అకాడమీ యువ పురస్కారానికి 35 ఏళ్లలోపు వయసున్న రచయితల రచనలను పరిగణనలోకి తీసుకుంటారు. 2011లో ప్రారంభమైన సాహిత్య అకాడమీ యువ పురస్కారానికి ఎంపికైన రచయితకు రూ.50 వేల నగదు, రాగి ఫలకం, ప్రశంసా పత్రం అందిస్తారు.

ట్రైనీ ఐఏఎస్ కూతురుకు ఎస్పీ హోదాలో తండ్రి సెల్యూట్

సాక్షి, హైదరాబాద్: కుమార్తె విజయం.. ఆ కన్నతండ్రికి గర్వకారణమైంది. ఎంసీహెచ్ఆర్‌డీలో శిక్షణ పొందుతున్న 2023 బ్యాచ్‌కు చెందిన ఏడుగురు ఐఏఎస్ ప్రొబేషనర్లు ఎంసీహెచ్ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయెల్ సూచనల మేరకు ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం రాష్ట్ర పోలీస్ అకాడమీని సందర్శించారు. ఈ సందర్భంగా వికారాబాద్‌కు చెందిన ప్రొబేషనర్ ఐఏఎస్ అధికారి ఎస్. ఉమాహారతికి ఆమె తండ్రి, ఎస్పీ హోదాలో ఉన్న పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛంతో ఆహ్వానించి గర్వంగా సెల్యూట్ చేయడం హృదయాలను హత్తుకొంది. కాగా, పోలీస్ అకాడమీ జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్లు ఎస్.వెంకటేశ్వర్లు, సి.నర్మద ఇతర సీనియర్ అధికారులను ఏడుగురు ఐఏఎస్ ప్రొబేషనర్లు కలిశారు. అనంతరం సచివాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. ఆ తర్వాత రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై భూ రికార్డులు తదితర వివరాలను తెలుసుకున్నారు.


18న జీడబ్ల్యూ, యూఎల్‌బీ ఉద్యోగార్థుల ధ్రువపత్రాల పరిశీలన: టీజీపీఎస్సీ వెల్లడి

సాక్షి, హైదరాబాద్: పురపాలన పట్టణాభివృద్ధి(ఎంఏయూడీ) శాఖ పరిధిలో పట్టణ స్థానిక సంస్థ(యూఎల్‌బీ)ల్లో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఉద్యోగాలు, భూగర్భ జలవనరుల శాఖ (గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్)లో గెజిటెడ్ అధికారి ఉద్యోగాల భర్తీకి సంబంధించి రెండో విడత ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 18వ తేదీన ఉంటుందని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఉదయం 10గంటల నుంచి టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో జరుగుతుందని తెలిపింది. ఈ ఉద్యోగాలకు ప్రాథమికంగా ఎంపికైన అభ్యర్థుల జాబితా కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని పేర్కొంది. అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరింది.



ఆధునిక యుద్ధ సవాళ్లకు సిద్ధం కావాలి

- ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి
- దుండిగల్ అకాడమీలో 235 ఫ్లయింగ్ ఆఫీసర్లకు ముగిసిన శిక్షణ



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి

సాక్షి, హైదరాబాద్: ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు యువ ఫ్లయింగ్ అధికారులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని భారత వాయుసేన చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి సూచించారు. 'సైబర్ సవాళ్లను ఎదుర్కొనేందుకు నాయకులుగా మిమ్మల్ని మీరు మరింత తీర్చిదిద్దుకోవాలి'అని పేర్కొన్నారు. భారత వైమానిక దళంలోని ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ శాఖలకు చెందిన తొమ్మిది మంది మహిళా కేడెట్లు సహా మొత్తం 235 ఫ్లైట్ కేడెట్ల శిక్షణ విజయవంతంగా ముగిసిన సందర్భంగా శనివారం ఉదయం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఫ్లయింగ్ కేడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఫ్లయింగ్ ఆఫీసర్ హ్యాపీ సింగ్ పైలట్ కోర్సులో మొదటి స్థానంలో నిలిచినందుకు రాష్ట్రపతి ఫలకం, చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ స్వోర్డ్ ఆఫ్ హానర్‌ను అందుకున్నారు. అనంతరం వీఆర్ చౌదరి మాట్లాడుతూ, భారత వాయుసేన కీర్తిని యువ అధికారులు మరింత పెంచాలని, విధి నిర్వహణలో చివరి శ్వాస వరకు దేశరక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ ఎయిర్ మార్షల్ నగేశ్ కపూర్, దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ కమాండెంట్, ఎయిర్ మార్షల్ ఎస్ శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నాన్నతోపాటు నేనూ ఎయిర్‌ఫోర్స్‌లో..

మా స్వస్థలం మహబూబ్‌నగర్‌లో వీరన్నపేట్.. కొత్తగంజ్. నాన్న వెంకటరాజు భారత వాయుసేనలో మెయింటెనెన్స్ బ్రాంచ్‌లో ఉద్యోగి. నాన్న సర్వీస్‌లో భాగంగా పలు చోట్ల వాయుసేన కార్యాయాల్లో పనిచేశారు. మేం ఎయిర్ ఫోర్స్ క్వార్టర్స్‌లో ఉండడం, రోజూ సాయంత్రం ఫ్లయింగ్ ఆఫీసర్ల డ్రిల్, వారి శిక్షణను చూస్తూ పెరగడంతో నాకు కూడా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో చేరాలన్న లక్ష్యం ఏర్పడింది. ఎన్‌డీఏ ఎగ్జామ్ రాసి, నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరాను. అక్కడి నుంచి ఇప్పుడు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేరాను. ఇప్పుడు నేనూ నాన్నతోపాటు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగిగా చేరడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. నేను లాజిస్టిక్స్ బ్రాంచ్‌కు ఎంపికయ్యాను. అక్కడ అన్ని సవాళ్లకు సిద్ధంగా ఉన్నాను.

– ఫ్లయింగ్ ఆఫీసర్ కామర్తి విష్ణు

ప్రాణం కాపాడిన 'లొకేషన్'

ఖమ్మం క్రైం: ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న ఓ వ్యక్తి తన తండ్రికి వాట్సప్‌లో వీడియో పంపించగా.. ఆయన ఇచ్చిన సమాచారంతో పోలీసులు లొకేషన్ కనుక్కొని ప్రాణాలు కాపాడారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సముద్రాల అనిల్ తన భార్య కాపురానికి రావడం లేదన్న మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని శనివారం ఖమ్మం వచ్చాడు. వీడియో రికార్డ్ చేసి జమ్మికుంటలోని తన తండ్రికి వాట్సప్‌లో పంపాడు. దీనితో తండ్రి జమ్మికుంట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు లొకేషన్ ట్రాక్ చేసి అనిల్ ఖమ్మంలో ఉన్నట్లు గుర్తించి, ఖమ్మం త్రీటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడి పోలీసులు ఫోన్ లొకేషన్ ట్రాక్ చేస్తూ అనిల్ ఉన్న చోటికి వెళ్లారు. అప్పటికే రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్యకు సిద్ధమైన అనిల్‌ను కాపాడి కౌన్సిలింగ్ ఇచ్చారు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.